# Janapada Sahityam - Sthree

(Geya Sahityam)

A thesis submitted to the unviersity of Hyderabad
in partial fulfillment of the requirements for the award of
Doctor of Philisophy in Telugu

Research by
**D. VIJAYA KUMARI**

Supervisor
**Dr. N.S. Raju**

**DEPARTMENT OF TELUGU**
SCHOOL OF HUMANITIES
**UNIVERSITY OF HYDERABAD**
**HYDERABAD - 500 046**
**AUGUST - 2004**

# జానపద సాహిత్యం - స్త్రీ

## (గేయ సాహిత్యం)

పరిశోధన

డి. విజయ కుమారి

పర్యవేక్షణ

డా॥ నడుపల్లి శ్రీ. రామరాజు

హైదరాబాదు కేంద్రీయ విశ్వ విద్యాలయానికి

పి.హెచ్.డి. పట్టంకోసం

సమర్పించిన పరిశోధన వ్యాసం

ఆగష్టు - 2004.

DEPARTMENT OF TELUGU
SCHOOL OF HUMANITIES
UNIVERSITY OF HYDERABAD
HYDERABAD - 500 046- INDIA

## *CERTIFICATE*

Dated: 30-08-2004

This is to certify that I, ***D. VIJAYA KUMARI*** have carried out the research embodied in the present thesis entitled ***JANAPADA SAHITYAM - STHREE (GEYA SAHITYAM)*** for the full period prescribed under Ph.D ordinances of the University.

I declare to the best of my knowledge that no part of this thesis was earlier submitted for the award of any degree, to any other Institution or University.

D Vijayakumari
***(D. VIJAYA KUMARI)***
**96HTPH 03**

***Research Supervisor***

***Head***
***Deapartment of Telugu***

Probal D. 3-9-04
DEAN
School of Humanities
University of Hyderabad
Central University P O.
- 500 046.

# Janapada Sahityam - Sthree

(Geya Sahityam)

A thesis submitted to the unviersity of Hyderabad
in partial fulfillment of the requirements for the award of
Doctor of Philisophy in Telugu

Research by
**D. VIJAYA KUMARI**

Supervisor
**Dr. N.S. Raju**

**DEPARTMENT OF TELUGU**
SCHOOL OF HUMANITIES
**UNIVERSITY OF HYDERABAD**
**HYDERABAD - 500 046**
**AUGUST - 2004**

# జానపద సాహిత్యం - స్త్రీ

## (గేయ సాహిత్యం)

పరిశోధన

డి. విజయ కుమారి

పర్యవేక్షణ

డా॥ నడుపల్లి శ్రీ రామరాజు

హైదరాబాదు కేంద్రీయ విశ్వ విద్యాలయానికి

పి.హెచ్.డి. పట్టంకోసం

సమర్పించిన పరిశోధన వ్యాసం

ఆగస్ట్ - 2004.

DEPARTMENT OF TELUGU
SCHOOL OF HUMANITIES
UNIVERSITY OF HYDERABAD
HYDERABAD - 500 046- INDIA

# *CERTIFICATE*

Dated: 30-08-2004

This is to certify that I, ***D. VIJAYA KUMARI*** have carried out the research embodied in the present thesis entitled ***JANAPADA SAHITYAM - STHREE (GEYA SAHITYAM)*** for the full period prescribed under Ph.D ordinances of the University.

I declare to the best of my knowledge that no part of this thesis was earlier submitted for the award of any degree, to any other Institution or University.

D Vijayakumari
***(D. VIJAYA KUMARI)***
**96HTPH 03**

***Research Supervisor***

***Head***
***Deapartment of Telugu***

Probal D. 3-9-04
DEAN
School of Humanities
University of Hyderabad
Central University P O.
HYDERABAD - 500 046.

# కృతజ్ఞతలు

నేను ఎమ్.ఏ.లో జానపద సాహిత్యాన్ని అభిమానాంశంగా చదువుకున్నాను. అప్పటినుంచి జానపద గేయాలపై పరిశోధన చేయాలనే అభిలాష ఉంది. ఎమ్.ఫిల్. లో 'కాటమరాజుకథలు- ప్రధాన స్త్రీ పాత్రలు' అనే అంశంపై పరిశోధన చేసే అవకాశం కలిగింది. దానిలో కాటమరాజు కథలలోని స్త్రీ పాత్రలకు సంబంధించి జానపద కవి చేసిన చిత్రణను పరిశీలించి చూపాను. ఆ సందర్భంగా గేయాలు, గేయగాథలతోను పరిచయం ఎక్కువైంది. అప్పుడు స్త్రీ పాత్రలు ప్రకటించిన మనోభావాలను సామాజిక నేపథ్యంలో చూడడం అలవాటు చేసుకున్నాను. ఆవిధంగా ప్రస్తుతం పిహెచ్.డి. పరిశోధనలో జానపద గేయ సాహిత్యంలోని స్త్రీ గురించి విశ్లేషించి చూపడానికి నిశ్చయించుకున్నాను. దీనిలో కొంతవరకు స్త్రీవాద దృక్పథంతో చెప్పడానికి ప్రయత్నించాను.

నాకు ఈ పరిశోధనాంశాన్ని సూచించి పిహెచ్.డి. పూర్తిచేయడానికి నన్ను ప్రోత్సహించి అన్నివిధాల సహకరించినవారు పర్యవేక్షకులు డా॥ ఎన్.ఎస్.రాజుగారు. విశ్వవిద్యాలయం కేటాయించిన సమయం దాటిపోయినప్పటికి పిహెచ్.డి. పూర్తిచేసే అవకాశం కల్పించినవారు ఆచార్య ఎమ్. వీరభద్రయ్యగారు, ఆచార్య పి.రామనరసింహం గారు వీరికి నా కృతజ్ఞతలు. సహృదయతతో ప్రోత్సహించినవారు డా॥ శరత్‌జ్యోత్స్న గారు, డా॥ పి. రాములుగారు, డా॥ అరుణకుమారిగారు, అవసరమైన పుస్తకాలను ఇస్తూ తగుసూచనలు చేసినవారు ఆచార్య చేకూరి రామారావుగారు, డా॥ వసుంధరా రెడ్డి గారు. వీరందరికి నా కృతజ్ఞతలు.

అన్ని సమయాల్లోను సహకారాన్నందించిన శ్రీ పరమేశ్వర్, శ్రీ నరసింహులు, శ్రీకిషన్ గార్లకు నా కృతజ్ఞతలు.

పరిశోధనా సమయంలో కేంద్ర విశ్వవిద్యాలయం, తెలుగు విశ్వవిద్యాలయం, సుందరయ్య విజ్ఞానమందిరం గ్రంథాలయాల ఉద్యోగులు కావలసిన గ్రంథాల్ని అందించి సహకరించారు. వీరందరికి నాకృతజ్ఞతలు.

నా పరిశోధన మొదలుపెట్టిన దగ్గరనుండి ఎంతో శ్రద్ధ తీసుకొని, ఎన్ని అవాంతరాలు వచ్చినా ధైర్యం చెప్పి, ప్రోత్సహించి, నాపరిశోధన పూర్తికావడానికి కారకులైనవారు నాభర్త శ్రీ శంకర్. ఆయన సంపూర్ణ సహకారమే లేకపోయినట్లైతే నా పిహెచ్.డి. పూర్తి అయ్యేదికాదు. ఆయనకి కృతజ్ఞతలు ఎలా చెప్పినా తక్కువే.

డి. విజయకుమారి

30-8-2004

# జానపద సాహిత్యం - స్త్రీ
## (గేయ సాహిత్యం)

### విషయ సూచిక


| క్ర.సం. | వివరాలు | పుట |
| --- | --- | --- |
| | భాగం-1 | |
| 1. | ఉపోద్ఘాతం | |
| | 1.1 పరిచయం | 1 |
| | 1.2 పరిధి | 1 |
| | 1.3 పరిశోధన ఉద్దేశ్యం | 2 |
| 2. | జానపద సాహిత్యం | |
| | 2.1 పరిచయం | 4 |
| | 2.2 సంప్రదాయ సాహిత్యంలో జానపద సాహిత్య ప్రస్తావన | 4 |
| | 2.3 జానపద విజ్ఞానం | 5 |
| | 2.3.1. జానపద సాహిత్యం | 7 |
| | 2.3.2. జానపద గేయాలు | 9 |
| 3. | సంప్రదాయ సాహిత్యంలో స్త్రీ | 11 |
| | భాగం-2 | |
| | 4. పౌరాణికం | |
| | 4.0. విభాగ స్వరూపం | 13 |
| | 4.1. ప్రతిఘటన | 14 |
| | 4.1.1 భర్త తప్పును ఎత్తి చూపిన భార్య | 14 |
| | 4.1.2 పరపురుషుని ధిక్కరించిన స్త్రీ | 15 |
| | 4.1.3 పురుషుణ్ణి నిలదీసిన స్త్రీ | 16 |

5.1.5 శీలమ్మ 55
5.1.6 అగుమంచి 58
5.1.6.1 సమదృష్టిగల స్త్రీ అగుమంచి 58
5.1.6.2 స్వతంత్రురాలు అగుమంచి 60
5.1.6.3 పాలనాదక్షురాలు అగుమంచి 61

5.2 స్త్రీ స్వాతంత్ర్యం
5.2.1 వ్యవహారదక్షతగల స్త్రీ 62
5.2.2 బాధ్యతగల స్త్రీ 65
5.2.3 ఆడబడుచుగా స్త్రీ సామర్థ్యం 67

5.3 మూఢవిశ్వాసం
5.3.1 మూఢవిశ్వాసాన్ని లెక్కచేయని స్త్రీ 69

5.4 పురుష దృక్పథం
5.4.1 పురుషుని ఇష్టాన్నిబట్టి మరణించిన స్త్రీ 70

5.5 ఆర్థిక సంబంధాలు
5.5.1 ఆస్థిలో సమాన వాటా 72

6.సామాజికం

6.1 గృహహింస
6.1.1 అత్తింటి అగచాట్లు 75
6.1.2 ఇంట్లోనే రక్షణలేని స్త్రీ 76
6.1.3 అత్తపెట్టే ఆరళ్ళు 77
6.1.4 అత్త ఆదరణలేని కోడలు 80
6.1.5 కోడరికం 82

4.2. పురుషదృక్పథం

4.2.1 స్త్రీ ఆధిక్యాన్ని ఓర్వలేకపోవడం 17

4.2.2 పరస్త్రీని దండించడం 19

4.2.3 పతిభక్తి భావన 19

4.2.4 స్త్రీ తక్కువతనం 20

4.2.5 ఆడది బుట్టితే వీటికీ చేటు 21

4.2.6 స్త్రీబుద్ధి ప్రళయాంతకం 22

4.2.7 ఆడవారి మాట నమ్మరాదు 22

4.2.8 భర్త నిర్లక్ష్యానికి గురైన స్త్రీ 24

4.3 స్త్రీ ఆధిక్యం

4.3.1 పురుషుని కంటే స్త్రీ అధికురాలు 25

4.3.2 భర్తకు కర్తవ్యాన్ని గుర్తుచేసిన స్త్రీ 28

4.4 వీర వనిత

4.4.1 వీరనారిద్రౌపది 29

5. చారిత్రకం

5.1 వీరవనితలు

5.1.1 గున్నమ్మ 31

5.1.2 మల్లమ్మ 35

5.1.2.1 యుక్తిపరురాలు మల్లమ్మ 35

5.1.2.2 రాజనీతిజ్ఞురాలు మల్లమ్మ 37

5.1.2.3 వీరనారి మల్లమ్మ 39

5.1.3 మాంచాల 41

5.1.4 నాగమ్మ 47

5.1.4.1 యుక్తిపరురాలు నాగమ్మ 47

5.1.4.2 రాజనీతికోవిదురాలు నాగమ్మ 51

5.1.5 శీలమ్మ 55

5.1.6 అగుమంచి 58

5.1.6.1 సమదృష్టిగల స్త్రీ అగుమంచి 58

5.1.6.2 స్వతంత్రురాలు అగుమంచి 60

5.1.6.3 పాలనాదక్షురాలు అగుమంచి 61

5.2 స్త్రీ స్వాతంత్ర్యం

5.2.1 వ్యవహారదక్షతగల స్త్రీ 62

5.2.2 బాధ్యతగల స్త్రీ 65

5.2.3 ఆడబడుచుగా స్త్రీ సామర్థ్యం 67

5.3 మూఢవిశ్వాసం

5.3.1 మూఢవిశ్వాసాన్ని లెక్కచేయని స్త్రీ 69

5.4 పురుష దృక్పథం

5.4.1 పురుషుని ఇష్టాన్నిబట్టి మరణించిన స్త్రీ 70

5.5 ఆర్థిక సంబంధాలు

5.5.1 ఆస్థిలో సమాన వాటా 72

6.సామాజికం

6.1 గృహహింస

6.1.1 అత్తింటి అగచాట్లు 75

6.1.2 ఇంట్లోనే రక్షణలేని స్త్రీ 76

6.1.3 అత్తపెట్టే ఆరళ్ళు 77

6.1.4 అత్త ఆదరణలేని కోడలు 80

6.1.5 కోడరికం 82

4.2. పురుషదృక్పథం
4.2.1 స్త్రీ ఆధిక్యాన్ని ఓర్వలేకపోవడం 17
4.2.2 పరస్త్రీని దండించడం 19
4.2.3 పతిభక్తి భావన 19
4.2.4 స్త్రీ తక్కువతనం 20
4.2.5 ఆడది బుట్టితే వీటికీ చేటు 21
4.2.6 స్త్రీబుద్ధి ప్రళయాంతకం 22
4.2.7 ఆడవారి మాట నమ్మరాదు 22
4.2.8 భర్త నిర్లక్ష్యానికి గురైన స్త్రీ 24

4.3 స్త్రీ ఆధిక్యం
4.3.1 పురుషుని కంటే స్త్రీ అధికురాలు 25
4.3.2 భర్తకు కర్తవ్యాన్ని గుర్తుచేసిన స్త్రీ 28

4.4 వీర వనిత
4.4.1 వీరనారిద్రౌపది 29

5. చారిత్రకం

5.1 వీరవనితలు
5.1.1 గున్నమ్మ 31
5.1.2 మల్లమ్మ 35
5.1.2.1 యుక్తిపరురాలు మల్లమ్మ 35
5.1.2.2 రాజనీతిజ్ఞురాలు మల్లమ్మ 37
5.1.2.3 వీరనారి మల్లమ్మ 39
5.1.3 మాంచాల 41
5.1.4 నాగమ్మ 47
5.1.4.1 యుక్తిపరురాలు నాగమ్మ 47
5.1.4.2 రాజనీతికోవిదురాలు నాగమ్మ 51

5.1.5 శీలమ్మ 55

5.1.6 అగుమంచి 58

5.1.6.1 సమదృష్టిగల స్త్రీ అగుమంచి 58

5.1.6.2 స్వతంత్రురాలు అగుమంచి 60

5.1.6.3 పాలనాదక్షురాలు అగుమంచి 61

5.2 స్త్రీ స్వాతంత్ర్యం

5.2.1 వ్యవహారదక్షతగల స్త్రీ 62

5.2.2 బాధ్యతగల స్త్రీ 65

5.2.3 ఆడబడుచుగా స్త్రీ సామర్థ్యం 67

5.3 మూఢవిశ్వాసం

5.3.1 మూఢవిశ్వాసాన్ని లెక్కచేయని స్త్రీ 69

5.4 పురుష దృక్పథం

5.4.1 పురుషుని ఇష్టాన్నిబట్టి మరణించిన స్త్రీ 70

5.5 ఆర్థిక సంబంధాలు

5.5.1 ఆస్థిలో సమాన వాటా 72

6.సామాజికం

6.1 గృహహింస

6.1.1 అత్తింటి అగచాట్లు 75

6.1.2 ఇంట్లోనే రక్షణలేని స్త్రీ 76

6.1.3 అత్తపెట్టే ఆరళ్ళు 77

6.1.4 అత్త ఆదరణలేని కోడలు 80

6.1.5 కోడరికం 82

6.2 ప్రతిఘటన

6.2 1 వేశ్యావృత్తిని తిరస్కరించిన స్త్రీ 83
6.2.2 భర్తకి బుద్ధి చెప్పిన స్త్రీ 85
6.2.3 మెట్టినింటికి తిరిగిరానన్న స్త్రీ 86
6.2.4 యజమానిని ఎదిరించిన స్త్రీ 88
6.2.5 భూస్వామిని ధిక్కరించిన స్త్రీ 89
6.2.6 కూలికై భూస్వామిని నిలదీసిన స్త్రీ 90
6.2.7 అత్తను ఎదిరించిన కోడలు 91
6.2.8 అత్తింటివారి చావు కోరిన స్త్రీ 92

6.3 ప్రబోధం

6.3.1 భర్తను సన్మార్గంలోకి నడిపించిన స్త్రీ 93
6.3.2 ఆడదాని బ్రతుకు అరిటాకు వంటిది 95
6.3.3 మద్యపానం వద్దని హితవు చెప్పిన స్త్రీ 96
6.3.4 వేశ్యల వద్దకు పోవద్దని హితవు చెప్పినస్త్రీ 97
6.3.5 కూతురికి తల్లి హితబోధ 99

6.4 విజ్ఞత

6.4.1 భర్తకు నష్టాలను తెలియజేసిన స్త్రీ 100
6.4.2 భర్తకు ఉపాయం చెప్పిన స్త్రీ 102
6.4.3 స్వతంత్రమైన ఆలోచనలున్న స్త్రీ 104

6.5 సామర్థ్యం

6.5.1 స్వతంత్రంగా నిలబడి కష్టాలు ఎదుర్కొనే స్త్రీ 105
6.5.2 ఆర్థికంగా నిలబడగలిగిన స్త్రీ 107
6.5.3 సమష్టి కుటుంబ భారం వహించే కోడలు 108

6.6 అమాయకత్వం
6.6.1 మెట్టినిల్లే మేలంటున్న స్త్రీ 109
6.6.2 కుటుంబానికి బంధీ అయిన స్త్రీ 111
6.6.3 పెళ్లిలో స్వాతంత్ర్యంలేని స్త్రీ 113
6.6.4 ఆడపిల్ల పుట్టిందని భయపడిన స్త్రీ 115
6.6.5 పెళ్లిపేరుతో బంధీ అయిన స్త్రీ 117

6.7 స్వేచ్ఛ - సాహసం
6.7.1 ప్రణయంలో స్వేచ్ఛ 119
6.7.2 కులాంతర ప్రణయం 120
6.7.3 మెట్టినింట్లో కష్టాలు - పునర్వివాహం 121
6.7.4 భర్త నిరాదరణ - పునర్వివాహం 123
6.7.5 తెగువలేని పురుషుడు - సాహసవతి స్త్రీ 125

6.8 అసహాయత
6.8.1 అసమర్థుడైన భర్తను భరించే స్త్రీ 127
6.8.2 ప్రణయంలో స్త్రీ బలహీనత 128
6.8.3 తల్లిదండ్రుల అహంకారానికి బలైన స్త్రీ 129
6.8.4 ముసలి భర్తతో మోడు వారిన స్త్రీ 132
6.8.5 పెళ్లిలో అంగడి వస్తువైన స్త్రీ 133
6.8.6 భర్తను సరిదిద్దలేక ఆత్మహత్య చేసుకున్న స్త్రీ 134

6.9 స్త్రీ ఆధిక్యం
6.9.1 ధనంతో గౌరవం పెరిగిన స్త్రీ 135
6.9.2 శీలమే సంపదగా భావించిన స్త్రీ 136
6.9.3 భర్త చేత పని చేయించిన స్త్రీ 137
6.9.4 భర్త చేత సేవ చేయించుకునే స్త్రీ 138

6.10 మోసగింపబడడం

6.10.1 మేస్త్రిచే మోసగింపబడిన స్త్రీ 140

6.10.2 యజమానిచే మోసగింపబడిన స్త్రీ 141

6.10.3 ధనికునిచే మోసగింపబడిన స్త్రీ 142

6.10.4 భూస్వామిచే మోసగింపబడిన స్త్రీ 143

6.11 మూఢవిశ్వాసాలు

6.11.1 అపశకునాలు 144

6.11.2 మందు పెట్టడం 145

6.12 శ్రమైక జీవనం

6.12.1 భర్తను పోషించే భార్య 146

6.12.2 మెట్టినింట్లో స్త్రీ కష్టాలు 147

6.12.3 కుటుంబానికి అంకితమైన స్త్రీ 149

6.12.4 భర్తకంటె బతుకు ముఖ్యమనుకున్న భార్య 150

6.13 ఆర్థిక సంబంధాలు

6.13.1 కూరల వ్యాపారం చేసే స్త్రీ 152

6.13.2 పాల వ్యాపారం చేసే స్త్రీ 153

6.13.3 వ్యవసాయం చేసే స్త్రీలు 153

6.13.4 ఆభరణాలపై వ్యామోహం 155

6.13.5 ఓలి తిరిగి ఇవ్వవలసిరావడం 157

6.14 పురుషాహంకారం

6.14.1 భర్త చేతిలో బందీ అయిన స్త్రీ 158

6.14.2 అత్యాచారానికి గురైన స్త్రీ 159

6.14.3 భర్త అనుమానానికి గురైన స్త్రీ 160

6.14.4 భార్య సంపాదనను దండుకొనే భర్త 162

6.14.5 పోషణ భారం వహించి హింసకు గురయ్యే స్త్రీ 163

6.14.6 సంపాదన ఉండి భర్త దౌష్ట్యానికి బలైన స్త్రీ 164
6.14.7 భర్త హింసించిన భార్య 165
6.14.8 పురుషుల దౌష్ట్యానికి బలైన స్త్రీ 166

6.15 వివాహేతర సంబంధం
6.15.1 కప్పిపుచ్చుకోవడం 167
6.15.2 పశ్చాత్తాప పడడం 168
6.15.3 గోప్యంగా జీవించడం 170
6.15.4 పసిబిడ్డ అడ్డుని తొలగించుకోడం 171
6.15.5 కొడుకుని హత్యచేసి భయంతో ప్రవర్తించడం 173
6.15.6 కొడుకుని హత్య చేయడం 175
6.15.7 ఆర్థిక సహాయం పొందడం 176
6.15.8 హత్యకు దారితీసిన సంబంధాలు 177

6.16 మచ్చపడిన స్త్రీ
6.16.1 సవతి 178
6.16.2 కోడలు 179
6.16.3 అత్త 181

సింహావలోకనం 183-185
ఉపయుక్త రచనల సూచి I - V

భాగం-1

# ఉపోద్ఘాతం

## భాగం - 1

# 1. ఉపోద్ఘాతము

### 1.1 పరిచయం

తెలుగులో జానపద సాహిత్య సేకరణ పరిశీలనలు చాలా విస్తృతంగా జరుగుతున్నాయి. జానపద సాహిత్యంలో ఎక్కువ భాగం గేయ రూపంలోనే ఉంటుంది. ప్రాచీన సంప్రదాయ సాహిత్యం ఎక్కువగా పురుషులు రచించిందే. స్త్రీలు రచించింది, నామమాత్రంగా ఉంటుంది. జానపద సాహిత్యం కేవలం పురుషులు రచించింది తక్కువగా ఉండి, పురుషులు కలిపి రచించింది కేవలం స్త్రీలు రచించింది విస్తృతంగా ఉంటుంది. జానపద గేయాలలో స్త్రీల పాటలకు ప్రత్యేక విభాగాన్ని గుర్తించడమే దీనికి నిదర్శనం. అటువంటి జానపద గేయాలలో స్త్రీ గురించి చెప్పుకొనే అవకాశం ఎక్కువగా ఉంటుందని భావించవచ్చు.

నేటి సమాజంలో స్త్రీ అనేక రంగాలలో పురుషులతో సమానంగా అభివృద్ధి సాధిస్తోంది. ఇంకా సాధించవలసింది ఎంతోఉంది. అన్ని రంగాలలోను తన ఉనికిని నిలుపుకోడంకోసం పరిశ్రమిస్తోంది. అనసరమైనచోట్ల పోరాడుతోంది కూడ. స్త్రీ పురుషులు సమంగా పురోగమిస్తేనే అది సరియైన పురోగతి అవుతుంది. ఇపుడు ఈవిధంగా సమాజ గమనం ఉందని చెప్పలేము. తరతరాలుగ స్త్రీ వెనుకబాటుతనంతో ఉండి ఇపుడిపుడే తన స్థితిని తాను మెరుగు పరుచుకోడానికి కృషి చేస్తోంది. తనకు తాను నిలదొక్కుకొని వ్యవస్థను ప్రశ్నించిన సంఘటనలు అక్కడక్కడ కనిపిస్తాయి. దీనిని స్త్రీవాద ఉద్యమాలు, స్త్రీవాద సాహిత్యం ద్వారా తెలుసుకోవచ్చు. సాహిత్యం అనగానే మనకు సంప్రదాయ సాహిత్యమే ఎక్కువగా కనిపిస్తుంది. స్త్రీవాద దృక్పథం నుంచి చూసినపుడు సంప్రదాయ సాహిత్యంలోని స్త్రీ పురుషస్వామ్య భావజాలానికి గురై ఒక జీవచ్ఛవంలా ఉన్నట్లు కనిపిస్తుంది. (కాత్యాయనీ విద్మహే. 1998)

మన సమాజంలో జానపద సాహిత్యం కూడ సంప్రదాయ సాహిత్యానికి సమాంతరంగా ఒక పాయలా వికసించింది. దానిని పరిశీలిస్తే జానపద సమాజంలో

స్త్రీ కొంత స్వేచ్ఛాయుత వాతావరణంలో బ్రతుకుతోందని అనిపిస్తుంది. అటువంటి జానపదగేయ సాహిత్యాన్ని స్త్రీకోణం నుంచి పరిశీలించినట్లైతే దానిలో స్త్రీ పురుష సంబంధాలు, స్త్రీస్వేచ్ఛ పురుషాధిక్య భావజాలానికి గురైన స్త్రీ స్థితిగతులు మొ॥నవి తెలుస్తాయి. ఈదృష్టితో తెలుగు జానపద గేయ సాహిత్యంలో స్త్రీ అనే అంశానికి పరిమితమై ఈపరిశోధన కొనసాగింది.

## 1.2. పరిధి

(జానపద సాహిత్యంలో గేయరూపంలో ఉన్న రచనలే ఎక్కువగా ఉంటాయి. ఇవి మౌఖిక రూపంలో జానపదులు పాడుకునే పాటలుగా ఒకరినుండి మరొకరికి అందుతూ ఉంటాయి. ఇవి తమ అనుభవాలకు జానపదులు సాహిత్య రూపం కల్పించిన పాటలు. వీటిలో సామాజిక దృక్పధం గలవే ఎక్కువ. సంప్రదాయ సాహిత్య ప్రభావంతో రామాయణ భారతాలకు సంబంధించిన పాటలు కూడా ఉన్నాయి. వీటిలో చారిత్రక గేయ గాధలకు విశిష్టస్థానం ఉంది) రామాయణ భారతాల ప్రభావంతో వచ్చిన గేయాలలోను, చారిత్రక గేయాలలోను స్త్రీ పురుష పాత్రలను జానపదులు తమ అనుభవాలతో చిత్రిస్తారు. జానపద గేయ సాహిత్యంలో అంతటా జానపదుల జీవితం, ఆలోచనా విధానం ప్రతిబింబిస్తాయి. అందుచేత జానపదగేయాలలో ఉండే స్త్రీని స్త్రీకోణంలలో విశ్లేషించి చూపడం ఈపరిశోధనలోని ముఖ్యోద్దేశ్యం.

జానపద గేయాలు సంకలనాల రూపంలో ముద్రితమై లభిస్తున్నాయి. కొందరు జానపద పరిశోధకులు గేయ సాహిత్యాన్ని సేకరించి తమ తమ దృక్కోణాలలో పరిశీలించి చూపారు. వాటి ద్వారా కొన్ని గేయాలు దొరుకుతున్నాయి. ఈవిధంగా ముద్రితమై లభిస్తున్న జానపద గేయాలను ప్రస్తుత పరిశోధనకు ఆధారంగా తీసుకోడం జరిగింది.

జానపద సాహిత్యంలో రచనాపరంగా గేయాల కున్న నిర్దిష్టరూపం వచనరూపంలో ఉండే పొడుపు కథలు మొదలైనవాటికి ఉండదు. గేయాలు వస్తువులోను రచనలోను స్పష్టమైన రూపంతో ముద్రణ పొందుతాయి. అవి గేయరూపంలో ఉండడమే దానికి కారణం. జానపద వచన సాహిత్యానికి, రచనకు సంబంధించి నిర్దిష్ట రూపం

ఉండదు. సంఖ్యాపరంగా గేయాలకంటే వచన రూప రచనలు తక్కువగా ఉంటాయి. అందుకే జానపద సాహిత్యమంటే జానపద గేయాలనే ప్రసిద్ధి. అందువల్ల జానపద సాహిత్యంలోని గేయ విభాగమే ప్రస్తుత పరిశోధనకు పరమితం చేసుకోడం జరిగింది.

## 1.3. పరిశోధన ఉద్దేశం

జానపద గేయాలలో ఎక్కువగా స్త్రీలు పాడుకునే పాటలే ఉంటాయి. శ్రామిక గేయాలవంటివి స్త్రీ పురుషు లిద్దరు పాడుకుంటారు. ఈగేయాలలో ఎక్కువగా సమాజ లక్షణాలు ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. అంటే స్త్రీ పురుష సంబంధాలు ఆర్థిక సామాజిక సమస్యలుల వాటిలో స్త్రీ పురుషుల స్థానం మొ॥ ప్రతిబింబితమై ఉంటాయి. సాహిత్యాన్ని స్త్రీ దృక్పథంతో విశ్లేషించినట్లైతే సామాజికంగా స్త్రీ ఎదుర్కొంటున్న సమస్యలకు ఉండే చారిత్రక, సాంస్కృతిక నేపథ్యం తెలియగలదు. ఈదృష్టితో సంప్రదాయ సాహిత్యాన్ని ఇప్పటికే విశ్లేషించి చూపడం కొంతవకు జరిగింది. (కాత్యాయనీ విద్మహే. 1998) జానపద సమాజంలో స్త్రీ కొంత స్వేచ్ఛగా బ్రతుకుతున్నట్లుగాను స్త్రీ పురుష సమానత్వం ఉన్నట్లుగాను ఊహిస్తాము. వారిలో స్త్రీపురుషు లిద్దరూ సమంగా శ్రమించడం దానికి కారణం. అందువల్ల జనపద సాహిత్యంలో ఆ లక్షణం ప్రతిబింబించే అవకాశం ఉంది. స్త్రీల పాటలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి స్త్రీని చెప్పడానికి మరింత అవకాశం ఎక్కువ. ఈ నేపథ్యంలో జానపదగేయ సాహిత్యాన్ని పరిశీలించి దానిలో వర్ణింపబడిన స్త్రీస్థితిగతుల కున్న సామాజిక చారిత్రక కారణాలను తెలుసుకోడం ఈ పరిశోధనలో ఉద్దేశింపబడింది.

# జానపద సాహిత్యం

# 2. జానపద సాహిత్యం

ప్రస్తుత పరిశోధన జానపద గేయాలను పరిశీలించడం కాబట్టి జానపద సాహిత్య స్వరూపాన్ని దానిలోని భేదాలను సంగ్రహంగా పరిచయం చేసుకోవాలి.

## 2.1. పరిచయం

తెలుగు సాహిత్యంలో నన్నె చోడుడు, పాల్కురికి సోమనాథుడు మొ॥నవారి రచనల ద్వారా మార్గదేశి అనే రచనా భేదాలు ఉన్నట్లుగా తెలుస్తోంది నిర్దిష్టమైన భాష, ఛందస్సు, కవిత్వ లక్షణాలతో పండిత కవులచే రచింపబడిన సాహిత్యం మార్గ అని, విద్యావంతులుకాని సామాన్యుల అభిరుచుల కనుగుణంగా దేశీయ లక్షణాలతో మౌఖిక ప్రచారంలో ఉండే గేయాత్మక రచనలు దేశి సాహిత్యమని ప్రసిద్ధి.

దేశి సాహిత్యంలోని కొన్ని రకాల కవిత్వ లక్షణాలు, ఛందస్సులను (పద్యాలు) పండితకవులు స్వీకరించారు. ఇలా స్వీకరింపబడిన దేశికవితతో కూడిన మార్గకవిత సంప్రదాయ సాహిత్యంగా ఏర్పడింది. తెలుగులో నన్నయ, తిక్కన, ఎఱ్ఱన మొ॥న వారితో ప్రారంభమైన సంప్రదాయ కవిత్వంలో కొందరి రచనల్లో కనిపిస్తున్న కొన్ని కథావస్తువులు, కందం, సీసం, ద్విపద వంటి ఛందోరీతులు జానపదుల దేశిసాహిత్యం నుంచి పండితులు గ్రహించినవే. ఇలా పండితాదరణకు నోచుకోకుండ జానపదులలో ప్రచారంలో ఉన్న పదాలు, పాటలు, కథలు మొ॥నవి ప్రాచీనకాలం నుంచి పరంపరగా వస్తూనేఉన్నాయి. ఇలా జానపదుల మౌఖిక ప్రచారంలో ఉన్న సాహిత్యం జానపద సాహిత్యంగా పరిగణింపబడుతోంది.

## 2.2. సంప్రదాయ సాహిత్యంలో జానపద సాహిత్య ప్రస్తావన

తెలుగులో ప్రాఙ్నన్నయ కాలంనుంచి జానపద సాహిత్య రచనలు అసంఖ్యాకంగా ఉన్నట్లు సాహిత్య చరిత్రవలన తెలుస్తుంది. ఇపుడు ప్రచారంలో ఉన్న జోలపాటలు, మంగళ హారతులు మొ॥న రచనలు ప్రాచీనకాలం నుంచి ఉన్నట్లు ఊహించవచ్చు. పండితారాధ్య చరిత్రలో పాల్కురికి సోమనాథుడు ఆకాలం నాటి కొన్ని జానపద రచనలను ఈకింది విధంగా పేర్కొన్నాడు.

"పదములు తుమ్మెద పదముల్ ప్రభాత
పదములు బర్వత, పదము లానంద
పదములు శంకర పదములు సంజ .
వర్ణన మఱి గణవర్ణన పదము
లర్ణవ ఘోషణ ఘూర్ణిలుచుండ
బాడుచు నాడుచు బరమ హర్షమున
గూడి సద్భక్తి సంకుల మేగుదేర''

పైన పేర్కొన్న పదకవితలు జనులు పాడుకుంటూ తోడురాగా పండితారాధ్యుడు వెలనాటి చోళరాజసభకు వెళ్ళినట్లుగా పాల్కురికి సోమనాధుడు చెప్పడం ద్వారా ఆకాలంనాటికి ఎన్నో జానపద రచనలు వ్యాప్తిలో ఉన్నట్లు వాటికి పండితాదరణకూడా ఉన్నట్లు తెలుస్తుంది. ఇది పన్నెండవ శతాబ్దినాటి జానపద గేయాల ఉనికిని తెలియజేస్తుంది. పదునాల్గవ శతాబ్దికి చెందిన విన్నకోట పెద్దన కావ్యాలంకార చూడామణిలో 'తలకొని తలఁబ్రాలు దంపెడు చోట తరుణులచే సొంపు దనరు దర్వోజ' అని గుర్తించడం చేత సంప్రదాయ సాహిత్యంలో కనిపించే తరువోజ పద్యానికి ఆధారం దంపుళ్ళపా అని తెలుస్తోంది. ద్విపద, త్రిపది, షట్పది మొ॥ దేశిచ్ఛందోరీతులకు జానపదాగేయాలే ఆధారం అని పండితులు నిర్ధారించడం గుర్తించదగింది. (శ్రీరామరాజు 1985: 14-16) ఈవిధంగా జానపదగేయ సాహిత్యం శిష్ట సాహిత్యంలోని కొన్ని లక్షణాలకు ఆధారంగా ఉండి ప్రాచీనకాలం నుంచి తన ఉనికిని నిలుపుకుంటోంది.

### 2.3. జానపద విజ్ఞానం

Folklore అనే పదాన్ని మొట్టమొదట W.J. Thoms క్రీ.శ. 1846లో సూచించారు. విద్యావంతులుకాని గ్రామీణుల సాంప్రదాయక విజ్ఞానం అనే అర్థంలో అతడు ఆపదాన్ని ప్రయోగించాడు. దానికి సమానార్థకంగా తెలుగులో జానపద విజ్ఞానం అని వ్యవహరిస్తున్నారు (సుబ్బారావు టి.వి. 1976 : 1). జానపద విజ్ఞానాన్ని శాబ్దికకళ

లేగా, వాగ్రూప కళ అని 'William R Bascom' అనే పరిశోధకుడు పేర్కొన్నాడు. B A Botkin అనే ఆయన "శుద్ధమై వాగ్రూపమైన సంస్కృతి ఏదైనా జానపద విజ్ఞానమే" అని అభిప్రాయపడ్డాడు. A M Espinosa అనే పండితుడు "జానపద విజ్ఞానం లేదా జనప్రియ విజ్ఞానం (Popular knowledge) మానవుడు తరతరాలుగా సంపాదించిన, అనుభవించిన సాంప్రదాయక నిధి, ఇది విజ్ఞాన శాస్త్రం (scientific knowledge) కంటే భిన్నమైనది" అని నిర్వచించాడు (మోహన్ జి.యస్. 2001 : 25). పై నిర్వచనాలు ఆధారంగా ఒక సమాజానికి చెందిన సాంస్కృతికాంసాలు అన్నీ జానపద విజ్ఞానం కిందకు వస్తాయని భావించవచ్చు. ఒక సమాజానికి చెందిన మనుష్యులలో మౌఖిక ప్రసరణగా ఒక తరం నుంచి మరో తరానికి అందే కథలు, ఆచారాలు, అలవాట్లు విశ్వాసాలు, వినోదాలు కొన్ని వస్తువులు మొ॥వన్నీ జానపద విజ్ఞానం కిందకి వస్తాయి.

ఈవిధంగా ఉన్న జానపద విజ్ఞానాన్ని ఐదు భాగాలుగా విభజించవచ్చును. అవి 1. జానపద సాహిత్యము లేక శాబ్దిక కళలు (folk literature verbalarts) 2. జానపద భాష (folk language) 3. జానపద కళలు లేక శాబ్దికేతరకళలు (folk arts or non-verbal arts) . 4 జానపద శాస్త్రములు (folk sciences) 5. వస్తు సంస్కృతి లేదా జానపద పరికరములు ( Material culture of folk accessories) (సుబ్బారావు టి.వి. 1976 : 6) జానపదుల గద్యకథనం (folk narates) గేయ రూపంలో ఉండే కవిత్వం (folk poetry) (Songs Ballads) పొడుపు కథలు, సామెతలు మొ॥ జానపద సాహిత్యం కిందికి వస్తాయి. వ్యక్తుల పేర్లు, నుడికారాలు, గ్రామాలపేర్లు, మాండలికాలు మొ॥ భాషా విభాగం కింద పరిశీలింపదగినవి. జానపదుల నృత్యం, సంగీతం చిత్రకళ, వాస్తుకళ, చేతి పనులు ముగ్గులు మొ॥ సాంఘిక కార్యకలాపాలన్ని జానపద కళలకింద గ్రహించవచ్చు. సాంఘిక ఆచారాలకే సంబంధించిన విశ్వాసాలు, పూజలు, ఆచార వ్యవహారాలు, మంత్రతంత్రాలు వైద్యం మొ॥ సాంఘిక వ్యవహారాలు జానపద శాస్త్ర విభాగం కింద గ్రహించవచ్చు. జానపదులు నిత్యం వాడుకునే వస్తువులు, ఇంట్లో ఉపయోగించుకునే వస్తువులు, వ్యవసాయానికి ఉపయోగించుకునే వస్తువులు, వ్యవసాయానికి ఉపయోగించుకునే వస్తువులు, మొ॥ వస్తు సంస్కృతి కింద పరగణింపబడతాయి. ఈవిధంగా జానపదులకు సంబంధించినవన్ని జానపద విజ్ఞానం

కింద లెక్కింప బడతాయి. ఇవన్నీ నిర్దిష్టమైన రూపం, లక్షణాలు లేకుండ పరంపరగా వస్తూ ఉంటాయి. ఒక్కొక్క తరంలో జానపదులు తమకు అందిన విజ్ఞానాన్నిబట్టి రూపొందుతూ మార్పు చేర్పులను సంతరించుకుంటూ అభివృద్ధి చెందుతాయి.

2.3.1. జానపద సాహిత్యం

జానపద గేయ సాహిత్యాన్ని డా. బిరుదురాజు రామరాజుగారు (1958 :) ఈ కింది విధంగా విభజించారు.

1. పౌరాణిక గేయాలు

2. చారిత్రక గేయాలు

3. మత సంబంధ గేయాలు

4. పారమార్థిక గేయాలు

5. స్త్రీల పాటలు

6. శ్రామిక గేయాలు

7. పిల్లలపాటలు

8. శృంగార గేయాలు

9. అద్భుతరస గేయాలు

10. కరుణరస గేయాలు

11. హాస్యపు పాటలు

పై వర్గీకరణలో గేయరూపంలోఉన్న జానపద సాహిత్యమే గ్రహింపబడింది. గేయగాథలు, పొడుపు కథలు, సామెతలు మొ॥ వాటిని కలిపినట్లైతే జానపద సాహిత్య వర్గీకరణను పూర్తిగా చూపినట్లవుతుంది. జానపద సాహిత్యంలో నూటికి తొంభైతొమ్మిది పాళ్ళు గేయాలే కాబట్టి ఆచార్య రామరాజుగారు పైవిధంగా వర్గీకరించారు.


తంగిరాల వెంకట సుబ్బారావుగారు (1976 : 6) జానపద సాహిత్యాన్ని

ఈకింది విధంగా విభజించారు.

గద్యాఖ్యానాలు
. జానపద గేయాలు
. వీరగాధలు
. పొడుపు కధలు
. సామెతలు

పై వర్గీకరణలో పౌరాణిక గేయాలు పారమార్ధిక గేయాలు, స్త్రీల పాటలు, శ్రామిక గేయాలు, మొ॥వి జానపద గేయాలు, వీరగాధలు అనేవాటికింది గ్రహింపబడుతున్నాయి. చారిత్రక గేయాలను వీరగాధల కింద, ఇతర గేయాలను జానపద గేయాల కింద సుబ్బారావుగారు గ్రహించిఉంటారు.

శ్రీమతి నాయనికృష్ణకుమారిగారు జానపద వాఙ్మయాన్ని ఈకిందివిధంగా విభజించారు. గేయశాఖ, వచనశాఖ, దృశ్యశాఖ అని విభజించి గేయశాఖను కధారహితము కధాసహితము అని విభజించారు. దీనిని ఈకింది విధంగా చూపవచ్చు.




(కృష్ణకుమారి. 1974 . IX)

పైవిధంగా పరిశోధకులు చూపిన విభాగాలలో జానపద గేయాలు ఉంటాయి. ముద్రిత గేయాలలో శ్రామిక గేయాలు, స్త్రీలపాటలు, కౌటుంబిక గేయాలు, శృంగారగేయాలు, వీరగాథలు ఎక్కువగా కనిపిస్తాయి. జానపదుల మనోభావాలు, జీవిత అనుభవాల నేపథ్యంలో గేయాలు వెలువడతాయి. కాబట్టి కుటుంబంలోను, సమాజంలోను స్త్రీకి ఉన్న స్థానాన్ని, స్త్రీ ఎదుర్కొనే సమస్యలు వ్యక్తమవుతాయి. వీటిని స్త్రీకోణం నుంచి పరిశీలించి చూసినట్లైతే వాటికున్న కారణాలను ఆసమాజ లక్షణాలను చెప్పగలుగుతాము. ఈవిధంగా లభిస్తున్న గేయాలు ఆధారంగా స్త్రీ స్వభావాన్ని, స్త్రీ స్థానాన్ని గుర్తించవలసి ఉంది.

### 2.3.2. జానపద గేయాలు

జానపదగేయాలు వైయక్తికంగాను, గుంపులుగాను పాడుతూ ఉంటారు. ఒకరిని చూసి మరొకరు వింటూ అనుకరిస్తూ పాడడం ఉంటుంది. రచయిత గురించిగాని, భాషారూపం గురించిగాని వారేమి పట్టించుకోరు. ఈవిధంగా జానపదగేయం అజ్ఞాత కర్తృత్వము, సామూహిక కర్తృత్వము అనే లక్షణాన్ని కలిగి ఉంటుంది. అదేవిధంగా వీటి కాలనిర్ణయం చేయడం కూడా కష్టమే. కొన్ని గేయాలలో కన్పించే వస్తువునుబట్టి, భాషనుబట్టి స్థూలంగా స్థలకాలాదులకు సంబంధించిన కొంత ఊహ చేయవచ్చు. కాని నిశితంగా రచయిత గురించి అవి వెలువడిన ప్రదేశం గురించి, కాలంగురించి స్పష్టంగా చెప్పలేము. గేయాలు ఒకతరం నుంచి మరో తరానికి మౌఖిక రూపంలో ప్రచారంలో ఉంటాయి. కాబట్టి అవి గానయోగ్యంగా ఉండడం ఓ విశిష్ట లక్షణంగా కనిపిస్తుంది. అంటే ఈగేయాలలో కవిత్వము సంగీతము కలిసి ఉంటాయి. లయానుగుణ్యమైన గేయరూపంలో ఉండడం చేతనే జానపద కవిత్వం గేయరూపంలోనే ప్రచారంలో ఉంటుంది. గేయత్వం వాటి స్వరూపాన్ని కొంతవరకూ నిలుపుతూ ఉంటుంది. అయినా గానం చేసేవారు మౌఖిక సంప్రదాయం మీదే ఆధారపడి ఉంటారు. కాబట్టి అక్కడక్కడ పదాలను, పాదాలను తాముగా కూరుస్తూ ఉంటారు కేవలం జ్ఞాపకశక్తి జ్ఞానశక్తి మీద ఆధారపడి ఉంటాయి. కాబట్టి వస్తువులోను స్వరూపంలోను మార్పులు, చేర్పులు చోటుచేసుకుంటాయి. గాయకులు విద్యావంతులు కాకపోవడంచేత

భాషలో నిరాడంబరమైనశైలి, మాండలిక లక్షణాలు కనిపిస్తాయి. గేయం పాడేటపుడు గుర్తుచేసుకోడంకోసం గాని, ముందు వెనుకలుగా ఉండే సంఘటనలను అనుసంధించడానికి గాని, అనిన వాక్యాలనే మళ్ళీ పలకడం కూడా ఉంటుంది. జానపదుల జీవితాలలో స్పష్టంగా కనిపించే శృంగారం, కరుణ, వీరం అనే గుణాలే గేయాలలో ఎక్కువగా కవిత్వరూపాన్ని పొందుతాయి. ఈవిధంగా జానపదగేయాలు కొన్ని ప్రత్యేక లక్షణాలను కలిగిఉండి జానపదుల మనోభావాల ప్రకటనకు దర్పణాలుగా ఉంటాయి.

ఈవిధంగా ఉన్న జానపదగేయాలను ప్రధానంగా పురుషుల పాటలు, స్త్రీల పాటలు, స్త్రీ పురుషోభయ పాటలు, పిల్లల పాటలు అని నాలుగు ప్రధాన భాగాలుగాను వాటిని కొన్ని అంతరవిభాగాలుగాను పరిశోధకులు చూపారు. (మోహన్ జి.ఎస్. 2001:51) ప్రస్తుత పరిశోధనకు గ్రహించిన గేయాలలో స్త్రీల పాటలు, స్త్రీ పురుషోభయ పాటలు ఉన్నాయి. వీటిలో శ్రామిక గేయాలు, పౌరాణిక గేయాలు, స్త్రీల భక్తి పాటలు, వేడుక పాటలు వినోద గేయాలు ఉన్నాయి. ఇవే కాకుండా వీరగాధలుగా చెప్పుకునే కాటమరాజుకథలు, పల్నాటి వీరచరిత్ర, బొబ్బిలి యుద్ధం కూడా ఉన్నాయి.

ఈవిధంగా గ్రహించిన జానపదగేయాలు ఆధారంగా స్త్రీ గురించి తెలుసుకునే సందర్భంలో సంప్రదాయ సాహిత్యంలో ప్రతిబింబితమైన స్త్రీ గురించి పరిచయమాత్రంగా తెలుసుకోడం సముచితంగా ఉంటుంది.

# సంప్రదాయ సాహిత్యంలో స్త్రీ

# 3. సంప్రదాయ సాహిత్యంలో స్త్రీ

తెలుగు సంప్రదాయ సాహిత్యంలో అక్కడక్కడ సమాజలక్షణాలు ప్రతిబింబితమైనట్లు తెలుస్తుంది. అలాగే మానవ స్వభావాలు కూడ వెల్లడి అయ్యే అవకాశం ఉందని శతక సాహిత్యం ద్వారాను మరికొన్ని ఇతర రచనల ద్వారాను తెలుసుకోవచ్చు. కవిత్రయ భారతం మొదలుకొని ఆధునిక యుగంలో వస్తున్న పద్యకావ్యాల వరకు చాలా స్త్రీ పాత్రలు కనిపిస్తాయి. వివిధ సన్నివేశాలలో కనిపించే ఈ స్త్రీపాత్రలు ప్రవర్తించే తీరును స్త్రీవాద దృక్పథంతో పరిశీలించినట్లైతే కుటుంబంలోను, సమాజంలోను స్త్రీకి ఉండే పరిస్థితులకు గల కారణాలు తెలుస్తాయి. ఈ దృష్టితో సంప్రదాయ సాహిత్యంలోని స్త్రీని కాత్యాయని విద్మహేగారు సంప్రదాయ సాహత్యం- స్త్రీవాద దృక్పధం విశ్లేషించి చూపారు. ఆవిధంగా సంప్రదాయ సాహిత్యంలోని స్త్రీని తెలుసుకుంటే జానపద గేయాలలోని స్త్రీ గురించి కొంతవరకు తెలుసుకోగలుగుతాము. అందువల్ల సంప్రదాయ సాహిత్యంలోని స్త్రీ గురించిన సంగ్రహ పరిచయం ఇక్కడ అవసరం.

“మహా భారతంలోని బహుభార్యాత్వం సామాజిక గౌరవాన్ని పొందింది. బహుభర్తృత్వం, ఏకపత్నీత్వం కూడ ఉన్నాయి. గాంధారి ధృతరాష్ట్రుల వివాహంలోను, తపతీ సంవరణుల వివాహంలోను స్త్రీకి స్వాతంత్ర్యం లేదు. శర్యాతిమహారాజు కూతురు సుకన్యకు చ్యవనునితోను విరాటరాజు కూతురు ఉత్తరకు అభిమన్యునితోను జరిగిన వివాహాలలో స్త్రీకి ఏమాత్రము స్వాతంత్ర్యం లేదు. ఇక్కడ అన్నిచోట్లా తండ్రి అయినా, భర్త అయినా పురుషుల ఇష్టాలతోనే వివాహాలు జరిగాయి. స్త్రీలు నిమిత్తమాత్రులుగానే ఉన్నారు. ఇది పురుషాధిక్య భావం బలపడి పెళ్ళి విషయంలో కూడ స్త్రీని అస్వతంత్రురాలినిగా చేసిందని చెప్పడానికి నిదర్శన. ఇలాగే గంగా శంతనుల, సత్యవతీశంతనుల, శకుంతలాదుష్యంతుల వివాహాలలో స్త్రీలు కుదుర్చుకున్న ఒప్పందాలు పురుషస్వామ్య లక్షణాన్ని, కుటుంబంలో స్త్రీకి రక్షణ కరువవడాన్ని తెలియజేస్తున్నాయి. భారతంలోని స్త్రీపర్వంలో చిత్రింపబడిన గాంధారి, కుంతీ పాత్రలు

పితృస్వామ్య సమాజంలో చిక్కుకుపోయిన స్త్రీ ఎదుర్కొనే కష్టాలను తెలుపుతున్నాయి".

'మొల్ల రామాయణం ఆధారంగా పురుషస్వామ్య వ్యవస్థ స్త్రీని భోగవస్తువుగా చేయడాన్ని శూర్పణఖపాత్ర, పురుషుని ఆనందంకోసమే స్త్రీ అనే అభిప్రాయాన్ని కైక పాత్ర వెల్లడి చేస్తున్నాయి. సుందరకాండలో కనిపించే రావణపాత్ర పురుషాహంకారానికి, సీత పాత్ర స్త్రీని అబలగా నిరూపించడానికి ఉదాహరణలు. ఇంకా సీతపాత్ర భర్తను రక్షకుడుగాను, దైవంగాను భార్య భావించడానికి, భర్తసొత్తు భార్య అనే అభిప్రాయం ఏర్పడడానికి ఉదాహరణ. రామాయణంలో లంకనుంచి తీసుకొనివచ్చిన సీత శీలాన్ని రాముడు శంకించడం, ఆమెచేత అగ్నిపరీక్ష చేయించడం, మళ్ళీ శీలంమీద పడిన మచ్చ కారణంగానే ఆమెను అడవులపాలు చేయడం మొ॥ వాటివల్ల పురుషస్వామ్య దురహంకారానికి బలైపోయిన స్త్రీ పడిన బాధలు తెలుస్తున్నాయి. ఇలాగే పతిభక్తికి ప్రతిరూపాలైన సావిత్రి, దమయంతి రుక్మిణుల కథలు పురుషాధిక్యభావజాలానికి అధీనులైన స్త్రీల చరిత్ర. భారతంలో ప్రద్వేషిణి గాంధారి, పల్నాటివీరచరిత్రలో మాంచాల, కేయూరబాహుచరిత్రలో నిపుణిక, హంసవింశతిలో విశాల వంటి పాత్రలు తమ నిరసనలను బాహాటంగా తెలియజేసినవి. వేశ్యావ్యవస్థ, పతివ్రతభావన, పుత్రసంతానాన్ని కోరుకోడం అవేవి పురుషస్వామ్య భావనకు బందీ అయిన స్త్రీ చరిత్రలోని భాగాలు.

ఈవిధంగా సంప్రదాయ సాహిత్యంలోని స్త్రీపాత్రలు చాలావరకు పురుషాధిక్య భావ జాలానికి గురైన స్త్రీ సమాజానికి ప్రతీకలుగా కనిపిస్తాయి.

భాగం-2

# పౌరాణికం

# భాగం - 2
## 4 పౌరాణికం
### 4.0. విభాగ స్వరూపం

జానపదగేయాలను విశ్లేషించి వాటిలో స్త్రీ గురించి పరిశీలించడానికి ముందుగా గేయాలలోని స్త్రీపాత్రలను కొన్ని తరగతులుగా విభజించుకోవాలి. సాధారణంగా జానపదగేయాల విభజనను శ్రామికగేయాలు బాలగేయాలు, స్త్రీల పాటలు మొదలైన విధంగా పూర్వ పరిశోధకులు చూపారు. (చూడు : 2.3.1 ) ప్రస్తుత పరిశోధనలో గేయాలలో వర్ణించిన కథ లేదా సంఘటనలు ఆధారంగా స్త్రీపాత్రలను విభజించాలి. పరిశోధనకు తీసుకున్న గేయాలలో స్త్రీ పాత్రలు పౌరాణికం, చారిత్రకం, సామాజికం అని మూడు తరగతులుగా ఏర్పడుతున్నాయి. రామాయణ భారతాలకు చెందిన సీత, కైక, ద్రౌపది వంటి పాత్రలు పౌరాణికం పల్నాటి వీరచరిత్ర, కాటమరాజుకథ, బొబ్బిలియుద్ధం, బుడ్డా వెంగళరెడ్డి చరిత్రలకు చెందిన మల్లమ్మ, తిమ్మమాంబ, మాంచాల, ఐతమ్మ, నాగమ్మ, అగుమంచి, శీలమ్మ వంటి పాత్రలు చారిత్రకం. ఇక ఏలాంటి పౌరాణికమైన లేదా చారిత్రకమైన ఆధారాలు లేకుండా పూర్తిగా జానపద సమాజంలోని కుటుంబాలకు చెందిన స్త్రీపాత్రలు సామాజికం స్త్రీపాత్రలు ఏ తరగతికి చెందినా గేయాలు జానపదులు రచించినవి కాబట్టి, పాత్రల మనోభావాలు ఒకరితే మరొకరి సంబంధాలు, వివిధ సందర్భాలలో ప్రవర్తించిన తీరు ఒక్కటిగానే ఉంటాయి. అన్నిపాత్రలు జానపద సమాజ నేపథ్యంలోంచి పుట్టినవిగానే ఉంటాయి. అందుచేతనే కథనుబట్టి సీత, కైక వంటి పాత్రలు పౌరాణికంగాను నాగమ్మ మాంచాల వంటి పాత్రలు చారిత్రకంగాను విభజించినా ఆపాత్రలను పరిశీలించినప్పుడు ఆ స్త్రీలు సాధారణ సమాజంలోని స్త్రీలలాగే కనిపిస్తారు. ఈ గేయాలలోని స్త్రీలు కుటుంబపరమైన సమాజ పరమైన సమస్యలకు గురవుతారు. ప్రత్యక్షంగా పురుషుల పెత్తనానికి లోబడి బతుకుతారు ఆయా సందర్భాలలో స్త్రీలు ఒక్కొక్కచోట ఒక్కొక్క విధంగా ప్రవర్తించినట్లుగా కనబడతారు. ఆ సన్నివేశాలను స్త్రీకోణం నుంచి పరిశీలిస్తే స్త్రీ కొన్నిచోట్ల ప్రతిఘటించింది. మరికొన్నిచోట్ల సామర్థ్యాన్ని ప్రకటించింది, ఇతరులకు ప్రబోధం చేసింది విజ్ఞతను ప్రదర్శించింది, అమాయకత్వంగాను అసహాయ స్థితిలోను

బతికింది, స్వేచ్ఛ సాహసాలను ప్రకటించింది, ఆధిక్యతను నిరూపించుకొంది పురుషాహంకారానికి బలైంది, ఆర్థిక సంబంధాలలో చిక్కుకుపోయింది. శ్రమైక జీవనాన్ని అనుభవించింది. వీర వనితగా జీవించింది. మచ్చపడిన స్త్రీగా మోసపోయింది. ఇలా కనిపించే స్త్రీలు పౌరాణికం, చారిత్రకం, సామాజికం అనే క్రమంలో విభాగాలుగా పరిశీలింపబడ్డారు.

## 4.1 ప్రతిఘటన

### 4.1.1. భర్త తప్పును ఎత్తి చూపిన భార్య

సీతను రావణుడు చెరబట్టి లంకకు తీసుకొస్తాడు. అపుడు పరస్త్రీని ఎత్తుకురావడం మంచిదికాదని రావణునికి మండోదరి హితవు చెబుతూ ఈ కింది వాక్యాలు పలుకుతుంది.

"ఆయుస్సు మూడుటకు లంక జెడుటకునూ
ధరణిపతి యుసురంత దనుజునకు దగుల
పుత్ర మిత్రులతోటి బుగ్గియగుటకునూ
భూ పుత్రి దెస్తివా బుద్ధి హీనుండ
మనుజుల పోరు మనకేల చెపుమీ"

(కృష్ణశ్రీ. 1986 :12)

మరణం సంభవించడానికి, లంక నాశనమవడానికి, సీత ఉసురు తగలడానికి, పుత్రులు మిత్రులు మసి అవడానికి సీతను తీసుకొని వచ్చావు. నీవు బుద్ధిహీనుడవు. మనుష్యులతో మనకెందుకు యుద్ధం. అని రావణునితో మండోదరి అంటుంది. సమాజంలో సాధారణంగా పురుషుడు అధర్మ మార్గంలో ప్రవర్తిస్తున్నపుడు అతనిని భార్య సన్మార్గంలో పెట్టడం కనిపిస్తుంది. పురుషుడు అక్రమ ప్రవర్తనలో ఉంటే అది తన కుటుంబానికి హాని అని బాధ పడుతుంది. ఇటువంటి భావమే పై పంక్తులలో మండోదరి పాత్ర ద్వారా వ్యక్తమయింది.

సాధారణంగా సంపన్నుడు బలాఢ్యుడు అయిన భర్తకు భార్య లొంగి ఉంటుంది. అతడు బలహీనుడైనపుడే భార్య హితవు చెప్పగలుగుతుంది. ఈ విధంగా భర్తల తప్పుని ఎత్తిచూపి వారిని నిందించిన భార్యలు నాగరిక సమాజంలో చాలా తుక్కువమంది ఉంటారు. జానపద సమాజంలో అయితే స్త్రీకి ఎక్కువ స్వేచ్ఛ ఉండి భర్తను మందలించడానికి వెనుకాడదు. స్త్రీలలో ఇటువంటి భావాలు బలీయంగా ఉండడం చేత వారు పై రామాయణపు పాటలోని మండోదరి పాత్ర ద్వారా వాటిని వ్యక్తం చేశారు. భర్తకు బెదరకుండ చేసిన తప్పు చెప్పి అతనికి కనువిప్పు కలిగించేలా మండోదరిని చిత్రించారు. ఇది కుటుంబంలో స్త్రీ ఆధిక్యానికి నిదర్శనం.

### 4.1.2. పరపురుషుని ధిక్కరించిన స్త్రీ

రావణుడు సీతను చెఱబట్టి లంకకు తీసుకొస్తాడు. అప్పుడు సీత ఈ కింది వాక్యాలు రావణునితో పలుకుతుంది.

దొంగ కుక్కావలె చొచ్చితెచ్చితివి
అగ్ని మీదను ఈగలు వాలునాయన్న
చీంబో తులెన్నయిన ఏనుగుతొ సరియౌన
కుక్క లెన్నయినాను కరచునా సింహము
సింహము పిల్లలు కొంగ కలుసౌన!
పట్టి పారదోలి విసరునోయన్న
ఘళ్ళు నిమిషముగాను గడచూనోయన్న!

(కృష్ణశ్రీ. 1986 : 13)

కుక్క దొంగతనంగా ఏవిధంగా ఇంటిలోకి చొరబడుతుందో ఆవిధంగా చొరబడి నన్ను తీసుకొచ్చావు. నేను నిప్పుతో సమానం. నువ్వు ఈగవంటి వాడవు. నిప్పు మీద ఈగలు వాలగలవా? నువ్వు నాశనం అయిపోతావు సుమా! దున్నపోతులు ఎన్నయినా సరే ఏనుగుతో సమానం కావు. ఎన్ని కుక్కలైనా సరే సింహాన్ని కరవ గలవా? సింహం పిల్లలు కొంగకు చులకన కాలేవు. కొంగనే అవి దూరంగా విసరివేయగలవు. అని రావణుని అథమునిగా చేసి తన ఆధిక్యాన్ని ప్రకటిస్తూ తగిన ఉపమానాలతో సీత

పలుకుతుంది. పరపురుషుడు చెరపట్టినపుడు ఏ స్త్రీ అయినా నిస్సహాయంగా ఉండిపోయి రోదించడం చాలా సందర్భాలలో కనిపిస్తుంది. పై జానపద గేయంలో అలాకాకుండ రావణాసురుణ్ణి సీత ఎదిరించినట్లుగా జానపదులు ఊహించారు. సంప్రదాయ పురాణాలలో భర్త ఆధిక్యాన్ని వర్ణించి అతడు వచ్చి శత్రువును సంహరిస్తాడని స్త్రీ పాత్రలు పలకడం తరచుగా కనిపిస్తుంది. ఈ గేయంలో స్త్రీ పాత్ర ధైర్యశాలి. తనను ఎత్తుకొని వచ్చిన రావణాసురుని చూచి ఏమాత్రం భయపడకుండా అతన్ని మాటలతో శిక్షిస్తుంది. చిట్టచివరకు సీత ఏమీ చేయలేక రావణుని సంహరించి తనను తీసుకొని వెళ్ళమని రాముణ్ణి ప్రార్థిస్తుంది. పై వర్ణన ద్వారా స్త్రీలు తమకు హాని జరుగుతుందని తెలిసినపుడు ఎదుటి వ్యక్తి ఎంతటి వాడైన అతనిని ఎదిరించి తమను తాము కాపాడుకోగలరని, నిస్సహాయ దశలోనే భర్తపై ఆధారపడతారని జానపదుల భావనగా తెలుసుకోవచ్చు.

### 4.1.3 పురుషుణ్ని నిలదీసిన స్త్రీ

సీతారాములు లక్ష్మణుడు అరణ్యావాసం చేస్తున్నప్పుడు రావణుడు సీతను చెరబడతాడు. ఆ సమయంలో సీత రావణునితో ఈ కింది విధంగా పలుకుతుంది.

"ఒకరి భామను నీవు ఒనగోరితెస్తే
గొఱ్ఱెవలె నీగొంతు కోసురాయముడు"

(కృష్ణశ్రీ. 1986 : 13)

పరపురుషుని భార్యను కోరి నీవు తీసుకొస్తే కటికవాడు గొఱ్ఱె గొంతు కోసినట్లుగా యమధర్మరాజు నీ గొంతు కోస్తాడని సీత రావణునితో అంటుంది. శీలానికి స్త్రీ ఎక్కువ విలువ నిస్తుంది. పురుషుడు శీలవంతుడై ఉండాలి. మరొకరి భార్యను కోరడం తగదు. మరొకరి భార్యను బలవంతంగా ఎత్తుకొని వస్తే యముడు కఠినంగా శిక్షిస్తాడు. ఇది జానపదుల భావన.

సాధారణంగా. సమాజంలో స్త్రీ శీలం గురించే ఎక్కువగా చెప్పుకోడం వింటూ ఉంటాము. కానిపై గేయములో కట్టుబాట్లు పురుషులకు కూడ ఉండాలని స్త్రీ పురుషుని నిలదీసి నిందిస్తుంది. పురుష సమాజం స్త్రీని తన అదుపులో ఉంచుకోడంచేత స్త్రీ శీలం గురించి చెప్పడమే ఎక్కువగా కనిపిస్తుంది. పురుషుని శీలం గురించి

సమాజంలో అంతగా పట్టించుకున్నట్లు కనిపించదు. కాని పతివ్రతల కథలు ఉన్నట్లుగానే ఒక సతికి కట్టుబడిన పురుషునికి సంబంధించిన కథలు కూడ ఉండవలసిన ఆవశ్యకాన్ని పై సన్నివేశం తెలియజేస్తుంది. పురుషుడు ఆవిధంగా లేకుండా పరస్త్రీని కోరినట్లైతే యముడివల్ల శిక్ష తప్పదని పురుషుని ప్రయత్నాన్ని స్త్రీ తప్పుబడుతుంది.

## 4.2 పురుషదృక్పథం

### 4.2.1. స్త్రీ ఆధిక్యాన్ని ఓర్వలేకపోవడం

దుర్యోధనునితో ద్రౌపది ఆడిన జూదంలో ధర్మరాజు ఓడిపోయిన వస్తువులన్నిటిని ఆమె గెలుస్తుంది. చివరకు రాజ్యాన్ని పతులను కూడ గెలుస్తుంది. దుర్యోధనుడు పూర్తిగా ఓడిపోయి విచారంతో ఉంటాడు. ఆసందర్భంలో శకుని అక్కడికి వచ్చి దుర్యోధనునితో ఇలా పలుకుతాడు.

అంతలోనేవచ్చి ఆ మాయా శకుని
ఆడవారితో జూదమాడితివి నీవు
అటుగాక పాంచాలి తోడ నాడితివా
ఆడవారే కార అతివలేకార
ఆడవారికి యగ్ని సహాయమేగదా
ఉడికేటి అన్నములు తాకిజూచేను
మండేటి మంటకు మారుమసలేరు
కాలేటి కొరువులు కాల దన్నేరు.
ఇటుగాన పాంచాలి తోడ యాడితివా
ఆడవారేగార అసురులేగారా
అటుగాక పాంచాలి పతివ్రతకాదా!
అని ఇట్లు యా శకుని ఆడుమాటలకు
ఆట జాలించెను రాజెల్లిరాజు

(ధర్మారాజు జూదం. 1970 : 21,22)

జూదమాడడం చాలా ప్రమాదకరం అందులోనూ ఆమె పాంచాలి. ఆడవారు రగులుతున్న అగ్నిలాంటివారు. అటువంటి స్త్రీలలో పాంచాలి పతివ్రత కూడా. అందుచేత ఆమెతో జూదమాడడం వల్ల నీకు హాని కలుగుతుంది. అని దుర్యోధనునితో శకుని పలుకుతాడు. దీని వలన స్త్రీ గెలుపును హర్షించలేని పురుష మనస్తత్వం వ్యక్తమవుతుంది. స్త్రీ పురుషులు సమానమనే భావన ఉన్నప్పటికీ స్త్రీ ఆధిక్యాన్ని సహించలేకపోవడం కూడా జానపద సమాజంలో ఉందనడానికి ఇది ఒక నిదర్శనం.

ద్రౌపది దుర్యోధనులు ఆడిన జూదంలో దుర్యోధనుడు ఓడిపోగా శకుని వచ్చి స్త్రీతో జూదమాడడం తగదని అతణ్ని వారిస్తాడు. ద్రౌపది గెలుపును ఓర్వలేని లక్షణాన్ని ప్రకటిస్తాడు. ఆ సందర్భంలో ధృతరాష్ట్రుడు వాళ్ళ జూదాన్ని నిరాకరిస్తూ ద్రౌపదితో సేనను, రాజ్యాన్ని, పతులను తీసుకొని వెళ్ళవలసిందిగా వరాలను ప్రకటిస్తాడు. ఆ సందర్భంలో ధర్మరాజు ఇలా పలుకుతాడు.

అనిఇట్టు నారాజు ఆడు మాటలకు
ఆమాట ధర్మజులు విని యాదరించె
ఆడవారి రాజ్యములు ఏలంగదగునా
సతిగూడి వనములకు పోయెదమనుచు
పతులను గూడుకొని పాంచాలితాను
అరణ్యావాసమునకు అతివేగజనెను

(ధర్మారాజు జూదం. 1970 : 21,22)

ధృతరాష్ట్రుని మాటలు విన్న ధర్మరాజు ఆడవారి ద్వారా పొందిన రాజ్యాన్ని అనుభవించనని భార్యా సోదరులతో కూడి అడవులకు వెళతానని ప్రకటించడం ద్వారా ఎంతో సామర్థ్యం గల స్త్రీని గుర్తించలేని పురుష స్వభావం వ్యక్తమవుతుంది. స్త్రీ ఏవిధంగాను పురుషుని కంటే తక్కువకాదు అన్న దృక్పథం ద్రౌపది పాత్ర ద్వారా వ్యక్తమవుతూ ఉన్నప్పటికి స్త్రీ ద్వారా గౌరవాన్ని పొందడం ఓర్వలేని పురుష దృక్పథం ధర్మరాజు పాత్ర ద్వారా తెలుస్తుంది.

### 4.2.2. పరస్త్రీని దండించడం

రావణుడు సీతను లంకకు తీసుకువచ్చినపుడు ఆమె రాముని గొప్పతనాన్ని చెబుతూ రావణుణ్ని తక్కువ చేసి మాట్లాడుతుంది. అప్పుడు అతడు ప్రవర్తించిన తీరు ఈకింది వాక్యాలలో కనబడుతుంది.

కాలాగ్ని రుద్రుడయి బ్రహ్మపుత్రుండు
యింద్రాదులిచ్చినా చంద్రాయుధమ్ము
చంద్రవదనను గొట్ట చెయ్యెత్తి జూపె
మండోదరి మొదలగు మగువలందరునూ
పణతుల జంపుట బహుదోషమాని
వద్దు వద్దనుచునూ పారదోలీరి

(కృష్ణ శ్రీ. 1986 :12)

రావణుడు కోపంతో సీతను చంద్రాయుధంలో కొట్టడానికి చెయ్యి పైకెత్తుతాడు. అప్పుడు మండోదరి మొ॥వారు స్త్రీలను చంపడం పెద్ద దోషమని అతణ్ని వారిస్తారు. పురుషుడు స్త్రీని కొట్టడం అందులోను పరస్త్రీని కొట్టడానికి ప్రయత్నించడం అనేది అక్కడక్కడ సంఘంలో కనిపిస్తుంది. ఇలా స్త్రీపై పురుషుడు చెలాయించే ఆధిపత్యానికి ప్రతీక ఇక్కడి రావణ పాత్ర ద్వారా తెలుస్తోంది. సమాజంలో స్త్రీకి ఒక ప్రత్యేక స్థానం ఉండడంచేత, స్త్రీ సహజంగా పురుషునికంటే బలహీనురాలు అవడంచేత స్త్రీని చంపడం పాపం అనే భావం వ్యాపించింది. జానపద స్త్రీలు పాడుకునే పాటలో వ్యక్తమైన పై అభిప్రాయం ద్వారా పురుషాధిక్య ప్రభావం, సమాజంలో స్త్రీ బలహీనురాలై పురుషుని ఆధిపత్యానికి దౌష్ట్యానికి లొంగిపోవడం అనేవి తెలుస్తున్నాయి.

### 4.2.3. పతిభక్తి భావన

సీతా రామ లక్ష్మణులు వనవాసంలో ఉండగా సీతను రావణుడు చెరబడతాడు. ఆమెలేని లోటును తలచుకొని రాముడు దుఃఖిస్తాడు. ఆసందర్భంలో రాముని తలపు ఈ కింది విధంగా ఉంది.

బంగారు చెంబుతో వుదకంబు దెచ్చి
పాదములు కడుగుటకు పణతి రావేమె
చలువ మడతలు దెచ్చి తళ్ళొప్పనొత్తి
వీవన విసరనూ యింతి రావేమె

(కృష్ణ శ్రీ. 1986 : 13)

బంగారం చెంబుతో నీళ్ళు తెచ్చి కాళ్ళు కడగడానికి, మెత్తని బట్టతో తడిని ఒత్తి విసిన కర్రతో విసరడానికి సీత లేదే అని రాముడు తలచుకొని వాపోతూ ఉంటాడు. ఇక్కడ భార్య దూరమయిందనే బాధ లేకుండా సేవ చేయడానికి ఆమె లేదని మాత్రమే రాముడు బాధపడుతున్నట్లు తెలుస్తుంది. దీనివలన సమాజంలో భార్యను ఒక సేవకురాలుగానే భావించడాన్ని గుర్తించవచ్చు. పురుషుడి అవసరాలు తీర్చడానికి స్త్రీని ఉపయోగించుకున్నట్లు తెలుస్తుంది. మరొక ఘట్టంలో రాముడు సీతకోసం దుఃఖించడం ఉంది. అయినా ఇక్కడ రాముడు ఆమె సేవలు లేవని తలచుకోడం ద్వారా పురుషుడికి స్త్రీ సేవచేయాలనే భావన స్త్రీలలో పాతుకుపోవడాన్ని వ్యక్తం చేస్తోంది. పురుషాధిక్య సమాజం స్త్రీలకు కల్పించిన పతిభక్తి భావనకు ఇదొక ఉదాహరణ.

### 4.2.4. స్త్రీ తక్కువతనం

సీతను రావణుడు చెరబట్టినప్పుడు రాముడు సీతకోసం దుఃఖిస్తూ ఉంటాడు. అప్పుడు లక్ష్మణుడు రామునితో ఈ కింది వాక్యాలు పలుకుతాడు.

పతులకొరకు సతులు హడలుదురుగాని
యేలోక మందయిన పతులు హడలుదుర
దేవీలోకము నీకు యేగినా గాని

(కృష్ణశ్రీ. 1986 : 12)

భర్తలకోసం భార్యలు దుఃఖించడం లోకరీతి. భర్తలు భార్యలకోసం దుఃఖించరు. అని లక్ష్మణుడు రామునితో అంటాడు. స్త్రీకి దేనిలోను స్వాతంత్ర్యం లేకపోవడం వల్ల ఆర్థికంగాను శారీరకంగాను పురుషుని మీద ఆధారపడి జీవిస్తుంది. భర్త చనిపోతే తనకు అండ పోయిందని భార్య దుఃఖిస్తుంది. భర్త అన్నివిధాల స్వతంత్రుడు

కాబట్టి భార్యకోసం దుఃఖించడు. ఇక్కడ లక్ష్మణుని వాక్యాలద్వారా పై అభిప్రాయం వెల్లడి అవుతుంది. పురుషాధిక్య సమాజం స్త్రీని అస్వతంత్రురాలుగాను అన్నిటికీ పురుషుని మీదే ఆధారపడేటట్లుగాను తయారుచేసింది. పురుషాధిక్యమూ స్త్రీ న్యూనతా స్పష్టంగా తెలిసే సన్నివేశం ఇది.

### 4.2.5. అడది బుట్టితే వీటికీ చేటు

సీతా రామ లక్ష్మణులు అరణ్యావాసం చేస్తున్నపుడు సీత బంగారులేడిని చూసి అది తనకు కావాలని రాముణ్ణి అడుగుతుంది. అప్పుడు అది రాక్షసులు మాయ . ఇన్ని పర్వతాలు నదులు మనము తిరిగాముగాని ఎక్కడైనా బంగారులేడిని చూశామా! అని లక్ష్మణుడు రాముని ప్రశ్నిస్తూ ఈ కింది విధంగా పలుకుతాడు.

ఆడది బుట్టితే వీటికీ చేటు
సతినేల దెచ్చివి దండకాటవికీ
అడిగిన వస్తువులు యివకుంటిమయినా
అయోధ్య అడవిగా ఆ వనిత జూచు
కోరినవస్తువులు తరుణికివకుంటె
దవళాక్షి తనవార్ని తలుచుతూనుండు
మనసయిన యట్టివీ మగువకివకుంటె
కాంత లోలోపల గోజిల్లుచుండు.

(కృష్ణ శ్రీ. 1986 : 9)

ఆడపిల్ల జన్మిస్తే చెడుకలుగుతుంది. అటువంటప్పుడు భార్యని దండకారణ్యానికి ఎందుకు తీసుకొచ్చావు. సీత అడిగిన వస్తువులు ఇవ్వకపోతే ఆమె అయోధ్యను అడవిగా భావిస్తుంది. తనవారిని పదే పదే మనసులో తలచుకుంటూ ఉంటుంది. మనస్సులో లోలోపల బాధపడుతూ ఉంటుంది, అని లక్ష్మణుడు రామునితో అంటాడు. పై పంక్తులలో లక్ష్మణుని మాటలద్వారా పురుషుల దృష్టిలో స్త్రీలపట్ల ఉన్న తక్కువ భావం కనిపిస్తుంది. స్త్రీ మనస్తత్త్వచిత్రణ కనిపిస్తుంది. రాముడితో లక్ష్మణుడు స్త్రీని తక్కువ చేసి మాట్లాడుతూ స్త్రీ స్వభావాన్ని వర్ణించాడు. స్త్రీకి కోరిక లెక్కువ

వస్తువుల పట్ల  కాంక్ష ఎక్కువ అవి నెరవేరక పోతే ఎన్ని సౌకర్యాలున్నప్పటికి ఇంటిని అడవిగా తలుస్తుందని, సదా పుట్టింటినే తలచుకుంటూ ఉంటుందని, మనసులో మథనపడుతూ ఉంటుందని పైవాక్యాలవల్ల తెలుస్తుంది. దీనిని స్త్రీ స్వభావంగా  గాని, స్త్రీలగురించి పురుషులు ఆవిధంగా అనుకుంటూ ఉంటారు అనిగాని అనుకోవచ్చు. స్త్రీల గురించిన ఇటువంటి భావాలు సమాజంలో బలంగా ఉండడం చేతనే ఇవి స్త్రీలు పాడుకొనే పాటలలో కనిపిస్తున్నాయి.

స్త్రీ పుట్టుక ఊరికి చేటు. అటువంటి స్త్రీని అడవులకు తీసుకొనివచ్చావు. ఇంకేమి కీడు కలుగుతుందో అని అనడం ద్వారా  స్త్రీ పట్ల పురుషునిలో బలంగా పాతుకుపోయిన చులకన భావం తెలుస్తోంది. పురుషాధిక్య సమాజం స్త్రీకి ఇచ్చిన స్థానం అది. ఆమెకు కావలసిన వస్తువుల నిచ్చి స్త్రీకి కోరిక లెక్కువ అని ఆమెన నిందించడం పురుషుడు స్త్రీని మరోసారి చులకన చేయడమే. ఈ విధంగా పురుషాధిక్య సమాజంలో స్త్రీ తక్కువతనానికి గురైంది.

### 4.2.6 స్త్రీ బుద్ధి ప్రళయాంతకం

దశరధుడు రాముడికి పట్టాభిషేకం చేస్తున్న సమయంలో కైక తన కుమారుడైన భరతునికి పట్టాభిషేకం చేయమని, రాముణ్ణి పదునాలుగు సంవత్సరాలు అరణ్యానికి పంపమని దశరధునితో అంటుంది. అపుడు దశరధుడు ఈ విధంగా అంటాడు.

స్త్రీ బుద్ధి ప్రళయాంతకమను మాంట యిపుడె
నిజమయ్యెనో భామ నిలువెల్ల విషము
నీకు నిర్మించెనే యా కమలభవుడు

దీని కొనసాగింపు 22(క) లో (కృష్ణశ్రీ. 1986 : 4)

### 4.2.7 ఆడవారిమాట నమ్మరాదు

శ్రీరామ పట్టాభిషేక సమయంలో అందరూ కొలువు దీరి ఉన్నప్పుడు లక్ష్మణునికి నిద్ర వస్తుంది. అప్పుడు లక్ష్మణుడు తనలోనే నవ్వుకుంటాడు.

వాక్యం పురుషాధిక్య సమాజం ప్రభావం స్త్రీలపై ఎక్కువగా ఉందనడానికి నిదర్శనం. పురుషుణ్ణి ఉద్దేశించి ఈ విధమైన వాక్యాలు ఎక్కడా చెప్పబడినట్లు కనిపించదు. పురుషుడు ఎక్కువ స్త్రీ తక్కువ అనే భావం సమాజంలో జీర్ణించుకుపోయింది. అందువల్లే పురుషుడు స్త్రీసమాజం మొత్తం గురించి పైవిధమైన వ్యాఖ్యలు చేశాడని తెలుస్తుంది. పురుషుడు చేసిన ఏపనివల్లనైన కుటుంబానికి షోనిగలిగితే దానికి ఆ పురుషు డొక్కడే కారణమంటారు కాని మొత్తం పురుష సమాజాన్ని నిందించరు. కాని స్త్రీ చేసిన ఏపనివల్లనైనా కుటుంబానికి షోని కలిగినట్లైతే మొత్తం స్త్రీ సమాజాన్నంతటిని నిందించడం కనిపిస్తుంది. స్త్రీబుద్ధి ప్రళయాంతకము అనేమాట పురుష సమాజపు మాట. ఇది పురుషాధిక్య సమాజ ప్రభావంతో మనలో పూర్తిగా జీర్ణించుకుపోవడం చేత స్త్రీలు కూడా అప్రయత్నంగా తమ పాటలలో ఇదే భావాన్ని పక్రటించారు. D Vijayakumari

ఈ సం... ర్భంలో సభలో ఉన్న వారందరూ తమను చూసి నవ్వుతున్నాడేమో అని ... గారు. తనను చూసి అతను నవ్వుతున్నాడేమో అని సీత భావించిన వైనం ... గేయంలో కనిపిస్తుంది.

> కారడవిలో దశకంఠునిచేత పట్టుపడ్డట్టి సతి తొడలమీద !
> పెట్టుకొని యున్నాడు సృష్టీశ్వరు డనుచు అతివ యారు నెలలుబాసి యీరాజు
> ప్రాణములు యెట్లుండె యో కోమలాంగి ! ఆడరాని మాటలాడితి వనుచు
> ఆడవారీమాట నమ్మరాదనుచు ! ...చి లక్ష్మణ నేడుతా నవ్వె ననుచు !
> ధాత్రిస ...లో తలవంచుకొనెను
>
> (కృష్ణశ్రీ . 1986 : 220)

అరణ్యవాస సమయంలో రావణుని చేత చెరపట్టబడిన సీతను రాముడు ... పై కూర్చోబెట్టుకున్నాడు అని, ఆమెను విడిచి రాముడు ఆరునెలలు ఎలా ఉన్నాడోఅని సీత తనను అనరాని మాటలని దూషించిందని ఆడవారి మాటలు నమ్మదగినవి కావని తలచుకొని లక్ష్మణుడు నవ్వుకుంటున్నాడు. అని ఈవిధంగా సీత లక్ష్మణుని నవ్వుకు కారణం ఊహిస్తుంది. రావణుని చెరలో సీత ఆరు నెలలు ఉండి వచ్చింది. ఆమె పతివ్రతయేనా, ఆడవారి మాటలు నమ్మదగినవి కావు అనే భావన లక్ష్మణుని నవ్వుకు అర్థంగా సీత భావించి సభలో తలవంచుకొని కూర్చుంటుంది. ఈ సందర్భంలో ఆడవారి మాటలు నమ్మరాదని లక్ష్మణుడు భావించినట్లు సీత అనుకోడం గుర్తింపదగింది.

పైగేయంలో స్త్రీ ఆవిధంగా ఆలోచించడానికి కారణం పురుషుడే. సాధారణంగా తరతరాలుగా పురుషుడు స్త్రీని అనుమానిస్తున్నాడు అనడానికి 'ఆడవారి మాటలు నమ్మరాదు' అనే లోకోక్తి వంటి వాక్యమే ఒక నిదర్శనం. ఇటువంటి లోకోక్తులు పుట్టడం, స్త్రీ మనసులో అవి జీర్ణించుకుపోయి ఉండడం వలన స్త్రీ ఈవిధమైన బేల తనానికి గురవుతున్నట్లు తెలుస్తుంది. అందుచేతనే స్త్రీ తప్పు చేయకపోయినప్పటికి చేసిందేమోనని అందరూ అనుకుంటున్నారని స్త్రీని స్త్రీయే అనుమానించే స్థితికి స్త్రీని పురుషుడు తీసుకువచ్చా డనడానికి ఇది ఒక తార్కాణం.

ఇక్కడ రెండు అంశాలు తెలుసుకోదగినవి. ఆడదాని మాటలు నమ్మదగినవి కావని లక్ష్మణుడు అనుకోడం మొదటిది. ఆవిధంగా లక్ష్మణుడు అనుకుంటున్నాడని సీత అనుకోడం రెండవది. లోకంలో స్త్రీ మాటలు నమ్మదగినవికావు అనే అభిప్రాయం వ్యాప్తిలో ఉన్నట్లుగా పై మాటవల్ల భావించవచ్చు. పై ఘట్టంలో రాముని పట్టాభిషేక సమయంలో ఆరునెలలు రావణుని చెంత ఉన్న సీతను రాముడు తీసుకొనివచ్చి హాయిగా ఏలుకుంటున్నాడు అని అన్న తరువాత ఆడవారి మాటలు నమ్మరాదు అని అనడంలో ఒక్క సీత పట్లేకాకుండ స్త్రీ జాతిని నిందించడం కనిపిస్తుంది. ఆరునెలలపాటు పరపురుషుడి దగ్గర ఉన్న సీత తాను పతివ్రతనని రాముడు నమ్మేటట్లు చెప్పి ఉంటుంది అని లక్ష్మణుడు అనుమానించి ఉంటాడు. అటువంటి సీతను రాముడు ఏలుకుంటున్నాడు అని లక్ష్మణుడు భావించి ఉంటాడు. అందువల్లే అతను నవ్వుతున్నాడు అని సీత అనుకుంటుంది.

సమాజంలో స్త్రీ శీలం గురించి పురుషుడు అనుమానంతో ఉంటాడు. ఆమె ఎప్పుడూతననుతాను పతివ్రతగా ఋజువు చేసుకోవలసివస్తుంది. ఇది బలంగా పాతుకు పోయిన అభిప్రాయం. అటువంటి సన్నివేశాలలో స్త్రీ మాటలను పురుషుడు నమ్మకపోవడం కూడా ఉంటుంది. ఇటువంటి పరిస్థితి పురుషుడి పట్ల లేకపోవడం చేత పురుషుడు స్త్రీని తన అధీనంలో ఉంచుకోడాన్ని పై భావం సూచిస్తుంది. ఇటువంటి భావం సమాజంలో ఉండడమే లక్ష్మణుడు ఆవిధంగా అనుకోడానికి కారణం. పై విధమైన అభిప్రాయం స్త్రీ సమాజంలో కూడా బలంగా పాతుకుపోవడాన్ని లక్ష్మణుడు అనుకున్న మాట సీత మాటగా అనిపించడానికి కారణం. ఈవిధంగా సీత భావనను బట్టి సమాజంలోని స్త్రీ పురుష సంబంధాలు పురుషాధిక్యభావన స్త్రీ బలహీనస్థితి వెల్లడవుతున్నాయి.

### 4.2.8 భర్త నిర్లక్ష్యానికి గురైన స్త్రీ

సీతారాములతో అరణ్యావాసం చేయడానికి లక్ష్మణుడు బయలుదేరతాడు. అప్పుడు ఊర్మిళ కూడ భర్త లక్ష్మణునితో అరణ్యానికి వెళ్లడానికి సిద్ధపడుతుంది. దానికి లక్ష్మణుడు అంగీకరించక ఆమెను వద్దని వారిస్తాడు. వెంటనే ఊర్మిళ **14**

ఏళ్లపాటు నిద్రపోయినట్లు సీత మాటల ద్వారా కింది పంక్తులలో తెలుస్తోంది.

ముందు మన మడవులకును పోగాను ముద్దు మరిది వెంటనూ!
పయనమైరాగ జూచి తనచెలియ! పయనమాయెను ఊర్మిళా!
వద్దు నీ వుండమనుచు సౌమిత్రి! మనల సేవింప వచ్చే
నాడు మొదలు శయ్యపై కనుమూసి నాతి పవళించుచున్నది!

(కృష్ణ శ్రీ. 1986 : 242)

పై ఘట్టం ఆధారంగా లక్ష్మణుడిని పురుష స్వభావానికి, ఊర్మిళను స్త్రీ స్వభావానికి నిదర్శనగా తీసుకోవచ్చు. సాధారణంగా సమాజంలో పురుషుడు స్త్రీ మాటను లెక్కచేయక తన ఇష్టానుసారం ప్రవర్తిస్తూ ఉంటాడు. స్త్రీ భర్త ఆజ్ఞను ఏమాత్రం దాటకుండా అతనికి లోబడి జీవిస్తూ ఉంటుంది. పై ఘట్టంలో సీతారాములతో లక్ష్మణుడు కూడా అడవులకు వెళతాడే గాని భార్యను గుర్తించడు. ఆమె కూడా లక్ష్మణునితో అడవులకు వెళతానంటుంది. అప్పుడాతడు భార్యను వద్దంటాడు. నాటినుంచి భర్త తిరిగి వచ్చేవరకు ఆమె నిద్రపోయి ఉన్నట్లుగా సీత మాటల ద్వారా వెల్లడి అవుతుంది. దీని ఆధారంగా భార్యను భర్త లెక్కచేయక పోవడాన్ని భార్య తన ఇష్టానుసారం నడుచుకోడమే తప్ప ఆమె ఉనికిని కూడా అతడు గుర్తించకపోవడాన్ని తెలుసుకోవచ్చు. భార్య తనతో వస్తానని అన్నపుడు భర్త నిరాకరించడం ద్వారా ఆమె అసహాయురాలై ఒంటరిగా అచేతనంగా ఉండిపోతుంది. ఆవిధంగా స్త్రీ జీవితం పురుషుడి నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. భర్తచేత నిరాకరింపబడి అస్వతంత్రము అచేతనము అయిన జీవితాన్ని వెళ్ళబుచ్చుతున్నటు వంటి స్త్రీకి, పదునాలుగేళ్ళు నిద్రలోకి వెళ్ళిపోయినట్లుగా వర్ణింపబడిన ఊర్మిళ సంకేతం.

## 4.3. స్త్రీ ఆధిక్యం

### 4.3.1. పురుషుని కంటె స్త్రీ అధికురాలు

ధర్మరాజు జూదం అనే పాటలో దుర్యోధనుడు ధర్మరాజుతో జూదమాడిన ఘట్టం వర్ణింపబడింది. ఆ జూదంలో ధర్మరాజు సర్వస్వాన్ని ఓడిపోతాడు. అప్పుడు

ద్రౌపది దుర్యోధన దుశ్శాసనులను సంహరిస్తానని ప్రతిజ్ఞ పూనుతుంది. వెంటనే తన అధిక్యాన్ని ప్రకటిస్తూ తానే స్వయంగా దుర్యోధనునితో జూదమాడుతుంది. ఈ ఘట్టాన్ని జానపదులు ఈ కింది విధంగా భావించారు.

ధర్మరాజుతో జూదము నాడితివిగాని
తనతోటి జూదమ్ము ఆడుమని పలికెను
పాంచాలితోటి తా ఆడెద ననుచూ
ఉల్లాసనమున నుండెరా రాజు అపుడు
హస్తినాపురములో అంగళ్లలోను
పలుకయును బలపమును తెప్పించి రపుడు
యీవల వెయించె సింహాసనమ్ము
ఆవల వేయించె కూర్మాసనంబు
సింహాసనంమీద రాజు కూర్చుండె
కూర్మాసనం మీద పాంచాలి యుండె
పాపకర్ముని ముఖము తా జూడననుచు
నడుమను వేయించె గండభారాము
రారాజు తన చేత వేసె పాచికలు
పాంచాలి తన కాలితో ద్రోసె పాచికలు
ఒక్క పలకకే వస్త్రములు గెలిచె
తన పలక గెల్చుకొని తలపట్టుకొనెనూ
రారాజు తన చేత వేసె పాచికలు
పాంచాలి తనకాల్తో ద్రోసె పాచికలు
మూడో పలకకే హారములు గెల్చె
తన పలక గెల్చుకొని తలపట్టుకొనెను
ఆ రాజు తన చేత వేసె పాచికలు
పాంచాలి తన కాల్తో ద్రోచె పాచికలు

నాలుగో పలకకే కొడుకులను గెలిచె
తన పలక గెల్చుకొని తలపట్టుకొనెను
రారాజు తన చేత వేసె పాచికలు
పాంచాలి తన కాల్తో ద్రోసె పాచికలు
అయిదవ పలకకే అందరిని గెలిచె
తన పలక గెల్చుకొని తల పట్టుకొనెను
ఆ రాజు తన చేత వేసె పాచికలు
పాంచాలి తన కాల్తో ద్రోసె పాచికలు
ఏడో పలకకే ఏవుర్ని గెలిచి
తన పలక గెల్చు కొని తలపట్టుకొనెను
ఆ రాజు తన చేత వేసె పాచికలు
పాంచాలి తన కాలితో ద్రోసె పాచికలు

(ధర్మరాజు జూదం. : 23)

దుర్యోధనునితో ద్రౌపది సంభాషిస్తూ నువ్వు ఇంతవరకు ధర్మరాజుతోనే జూదమాడావు ఇప్పుడు నాతో ఆడు అని పలకడం ద్వారా ద్రౌపది పురుషుని ఓడించాలనే పట్టుదలగల స్త్రీగాను, కొలువుకూటంలో దుర్యోధనుడు ధర్మరాజు మొ॥ పురుషులతో సమమైన స్థానం కలదిగాను తెలుస్తుంది. ఆమె జూదం ఆడే సందర్భంలో దుర్యోధనుడు పాపాత్ముడు అనే భావంతో అతని ముఖం తాను చూడనని అడ్డుగా తెరకట్టు కుంటుంది. దుర్యోధనుడు చేతితో పాచికలు వేస్తే ద్రౌపది కాలితో పాచికలను తోస్తుంది. ఈ విధంగా కాలితోనే పాచికలాడుతూ ధర్మరాజు ఓడిపోయిన వస్తువుల నన్నిటిని ద్రౌపది గెలుస్తుంది. ఆరవసారి ఆటలో రాజ్యాలు గెలుస్తుంది. ఏడవసారి ఆటలో పాండవులు ఐదుగురిని గెలుస్తుంది. ప్రతిసారీ ఓడిపోతున్న దుర్యోధనుడు తలపట్టుకొని విచారిస్తూ ఉంటాడు. ఇలా వర్ణింపబడిన పై గేయం ద్వారా జానపదుల హృదయాలలో దుర్యోధనుని కంటె ద్రౌపదియే అధికురాలు అనే భావం ఉన్నట్లు తెలుస్తుంది. ఇక్కడ స్త్రీ పురుషునితో పాచికలాడడం, పురుషుడు చేతితో పాచికలు వేస్తే స్త్రీ కాలితో తోస్తూ

పాచికలు ఆడడం, స్త్రీ చేతిలో పురుషుడు ఓడిపోవడం, భర్త పోగొట్టుకున్న రాజ్యాన్ని తన భర్తలను స్త్రీ గెలుపొందడం అనే వాటి ద్వారా జానపదుల హృదయాలలో స్త్రీ పురుషు లిద్దరిలోను స్త్రీకి ఉన్న ఉన్నత స్థానం తెలుస్తుంది. అన్ని విషయాలలోను స్త్రీ పురుషులు సమానం, పురుషుడు ఏ విధంగాను స్త్రీ కంటె అధికుడుకాడు అనే జానపదుల భావనకు పై గేయం నిదర్శనం.

### 4.3.2 భర్తకు కర్తవ్యాన్ని గుర్తుచేసిన స్త్రీ

సీతారాములు లక్ష్మణుడు ముగ్గురు కలిసి అరణ్యావాసం పూర్తి చేసుకుని అయోధ్యకు వస్తారు. అప్పుడు శ్రీరామునికి పట్టాభిషేకం జరుగుతుంది. ఆ సమయంలో శ్రీరాముని ఉద్దేశించి సీత పలికిన మాటలు ఈకింది పంక్తులలో చూడవచ్చు

పతిముఖము చూచినిలచి
వినయమున పట్టి అంజలిగ్రక్కున
ధరణీశుడవతరించ, ఒక చిన్న మనవికద్దని పలికెను
దేవదేవేంద్ర వినుమా! విన్నపముతెలిపేను చిత్తగింపు !
ముందు మనమడవులకును! పోగాను ముద్దు మరిది వెంటనూ!
పయనమై రాగజూచితన చెలియ ! పయనమాయెను ఊర్మిళా!
వద్దు నీవుండమనుచు సామి త్రిమనల సేవింప వచ్చే
నాడు మొదలు శయ్యపైకనుమూసి! నాతి పవళించుచున్నది
యికనైన యానతిచ్చి తమ్ముని ! యిందు ముఖికడకంపుడి
ప్రాణ పత్ని యీలాగున కూర్మితో, పలుకంగ విని రాముడు

(కృష్ణ శ్రీ. 1986 : 242)

'మనము అడవులకు బయలుదేరినపుడు లక్ష్మణుడు కూడా బయలు దేరినాడు.అప్పుడు లక్ష్మణుని భార్య ఊర్మిళ కూడ బయలుదేరింది. ఆమెను రావద్దని ఇంటివద్దనే ఉండిపొమ్మని లక్ష్మణుడు వారించి మనతో వచ్చేశాడు. అప్పటి నుండి మనం అరణ్యావాసం పూర్తిచేసుకొని వచ్చేంత వరకు ఊర్మిళ నిద్రిస్తూనే ఉంది. కాబట్టి

ఇప్పటికైన లక్ష్మణుడిని అతని భార్య దగ్గరకు పంపించండి అని రాముడితో సీత చెబుతుంది. ఈ సందర్భంలో సీత వినయంతో దోసిలి ఒగ్గి చెబుతుంది. దేవ దేవేంద్ర అని సంబోధిస్తూ తన విన్నపాన్ని తిలకించమంటుంది. నీవు ధరణీశుడవు కాబట్టి నాదొక మనవి ఉందని ప్రార్థన పూర్వకంగా పలుకుతూ ప్రేమతో అంటుంది. దీనినిబట్టి తోడికోడలిపట్ల సీతకు ఉన్న అనురాగం వ్యక్తమవుతుంది. తన భర్త రాజ్యాధిపతి అయినప్పటికి కర్తవ్యాన్ని సూచించగల ధైర్యం, నేర్పు సీతకు ఉన్నట్లుగా తెలుస్తుంది. స్త్రీకి తోడికోడలి పట్ల ప్రేమతో పాటు భర్తచేత కార్యం చేయించగల సామర్థ్యం కూడ ఉందనడానికి పై గేయ భాగంలోని సీత పాత్ర నిదర్శనం.

సాధారణంగా స్త్రీలు తోడికోడలిపట్ల వైరం కలవారుగాను భర్తకులోబడి అమాయకంగా బతుకుతూ ఉన్నట్లుగాను జానపద సాహిత్యంలో తరచుగా కనిపిస్తారు. దీనికి భిన్నంగా పై గేయంలో సీత పాత్రద్వారా స్త్రీ చాలా తెలివైనది, భర్తతో తన అభిమతానికి అనుకూలంగా పనిచేయించగల నేర్పు గలది, తోడికోడలిపట్ల అనురాగం గలది అని వెల్లడిఅవుతుంది.

## 4.4 వీరవనిత

### 4.4.1 వీరనారి ద్రౌపది

భారతంలో ధర్మరాజు దుర్యోధనుడు శకుని జూదం ఆడిన ఘట్టంలో ధర్మరాజు అన్నీ ఓడిపోయినట్లుగాను, ఆ సందర్భంలో దుర్యోధన దుశ్శాసనుల చేత ద్రౌపది పరాభవింపబడినట్లుగాను విపులంగా వర్ణింపబడింది. అప్పుడు ద్రౌపది పరాభవానికి భీముడు తీవ్రంగా స్పందిస్తూ దుర్యోధనుణ్ణి దుశ్శాసనుణ్ణి మట్టు పెడతానని ప్రతిన బూనుతాడు. కాని 'ధర్మరాజు జూదం' అనే గేయంలోని కింది పంక్తులలో ద్రౌపది ప్రతిన బూనినట్లుగా మనకు కనిపిస్తుంది.

హస్తినాపురములో అంగళ్ళలోను
అమ్మనీ కురులు ముడుచు కొమ్మనెను

తన తొడలు యెకుమన్న ఆ రాజు తొడలు

చిల్పించక తలముడువను నేను

తన శిఖ బట్టి నా దుశ్శాసనుని చేతులా

తోరణాలు గుచ్చుకను తల ముడవనని

- - - - -

- - - - -

ధర్మరాజు జూదం.(1970 : 21,22)

పై పంక్తులు ఆధారంగా జానపదకవి దృష్టిలో ద్రౌపది పరాక్రమవంతురాలు అని తెలుస్తోంది. ధర్మరాజు భీముడు మొ॥నవారిచేత యుద్ధం చేయించి శత్రువులను సంహరించేటట్లు చేయించిన చతురురాలు ధీరురాలు ద్రౌపది అని కూడా జానపదకవి భావించినట్లుగా తెలుస్తోంది.

ద్రౌపదిని కొప్పు పట్టుకొని సభలోనికి ఈడ్చుకొని వచ్చినవాడు దుశ్శాసనుడు. అప్పుడు దుర్యోధనుడు ఆమెను తన తొడలపై కూర్చోమని గేలిచేస్తాడు. తన కురులను, దుర్యోధనుని తొడలు చీల్పించకుండాను దుశ్శాసనుని చేతులను తోరణాలుగా గుచ్చేటంత వరకును ముడివేయనని ద్రౌపది శపథం పట్టినట్లుగా పై పంక్తులలో వర్ణింపబడింది. ఈ శపథం భీముడు చేసినట్లుగా శిష్ట సాహిత్యంలో ఉంటుంది. దీనికి భిన్నంగా పై పంక్తులలో ఆ శపథాలు ద్రౌపది చేయడం మూలంగా స్త్రీ పురుషునితో సమానమైనదిగాను, పరాక్రమం సాహసం వంటి గుణాలు కలదిగాను తెలుస్తుంది. తనకు అపకారం చేసిన వాణ్ణి తానే తుదముట్టించగల నేర్పుఉన్న స్త్రీగా ద్రౌపదే వర్ణింపబడింది. హాని ద్రౌపదే జరుగుతుంది. అందుచేత ద్రౌపదీ పగబడుతుంది. సమాజంలో కనిపించే ఇటువంటి ఒక సహజ లక్షణం స్త్రీ పరంగా జానపద సాహిత్యంలో కనబడుతుంది. అన్నిటా స్త్రీ సమర్థురాలు పురుషులకంటే ఏ విధంగాను తక్కువకాదు అనే భావం జానపద సమాజంలో ఉండడంచేతనే ద్రౌపది శపథం చేసినట్లు పై గేయంలో వర్ణింపబడింది.

# చారిత్రకం

# 5. చారిత్రకం

## 5.1. వీరవనితలు

### 5.1.1 గున్నమ్మ

1940 సంవత్సరానికి చెందిన ఒక వాస్తవ గాథ ఆధారంగా ఒక జానపద కథాగేయం వచ్చింది. విశాఖపట్టణం జిల్లా  మందసా ఎస్టేట్‌లో నూటపదహారు గ్రామాలున్నాయి. ఎస్టేటు జమీందారు ఎక్కువ మొత్తం పన్నులు వసూలు చేసేవాడు. అందువల్ల జానపదులకు అడవి నుంచి స్వేచ్ఛగా కట్టెలు తెచ్చుకొనే అవకాశం లేకపోయింది. పక్కనే ఉన్న బండారు సింగు ఎస్టేటులో బండికి అర్ధరూపాయి పన్ను వసూలు చేస్తే మందసా గ్రామంలో రూపాయిపన్ను వసూలు చేసేవారు. ప్రజలు తక్కువ పన్ను ఉన్న బండారు సింగు ఎస్టేటుకు వెళ్ళి కట్టెలు తెచ్చుకోడం మొదలుపెడతారు. దీనిని గమనించిన మందసా తాసీల్దారు రాజపురం గ్రామానికి చెందిన రైతులపై దొంగ కేసులు పెడతాడు.

30.2.1940 వ తేదీన సబ్ కలెక్టర్, డిప్యూటి సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు రాజపురం గ్రామప్రజలలో కొందరిని ఆరెస్టు చేస్తారు. దివాన్ జామీను ఇవ్వకపోవడంతో మిగిలినవారు ఏమీ చేయలేక  వెనుదిరుగుతారు. ఈ సంఘటన చూసిన గున్నమ్మ అనే వనిత గ్రామప్రజలను సంఘటితపరిచి వారికి జరిగిన అన్యాయాన్ని తెలియజెప్పి ధైర్యం చెప్పి వారిని తిరుగుబాటుకు ప్రేరేపిస్తుంది. దానికి ఆమె నాయకత్వం వహిస్తుంది. గున్నమ్మకు ముగ్గురు అన్న లుంటారు. ఆమెకు వివాహమైన ఏడాదికే భర్త చనిపోతాడు. ఆసమయంలో ఆమె గర్భిణిగా ఉంటుంది. అయినా ఆమె రైతులను సమావేశపరచిన దృశ్యాన్ని జానపద కథకుడు ఇలా వర్ణించాడు.

నాయిన ! అన్నలారా . . . . . మీరు తమ్ములారమీరు
మంత్రకోట అడవిలోకి. . . బళ్ళునేమొపుయ్యండి
బండి అశీల్లేకుండ . . .  కలప కొట్టు కొద్దాము

అని గున్నమ్మ రైతులతో చెబుతుంది. ఆమె మాటవిని రైతులందరూ బళ్ళు కట్టుకొని బయలుదేరారు. దానిని జానపద కధకుడు ఇలా వర్ణించాడు.

నాయిన - బళ్ళను జూసి . . ఛళ్ళున నవ్వింది సాసుంబిల్లిగున్నమ్మ
సుంకర పెదవిరిసి - సిక్కున నవ్వింది
అదిగో - బంగరు పెదవిప్పి - సిక్కున నవ్వింది
అదిగో - బంగరు పెదవిప్పి - పక్కున నవ్వింది
ఓరె - అన్నోరె మా యన్నా
సాసుబిల్లి రామన్నా
యింటిరో మాయన్నా
యీ వార్త రోరన్నా
- - - - - - - - - - -
- - - - - - - - - - -

పైపంక్తుల ద్వారా గున్నమ్మ రైతులను ఆడవిలో చెట్లు కొట్టమని ప్రోత్సహించిన తీరు వ్యక్తమవుతోంది. ఆమె ఒక వీరవనితగా రైతులకు నాయకురాలిగా ఉన్న తీరు తెలుస్తోంది. రైతులు బళ్ళన్ని కలపతో నింపి కడుపార భోజనంచేసి బళ్ళను ఇంటి దారిపట్టించారు. మధ్యబండిలో గున్నమ్మ కూర్చుంది అప్పటి వర్ణన ఇలా ఉంది.

ఒరే అన్నలార మీరు . . . తమ్ముళ్లారయేమొ
తరిలితే పదివేలు . . . తగువుకర్సులెడతాను
కానిపోని కలహమొత్తేను . . . . రైతులంత
మనమేమొ . . . కలిసికట్టు గుండాలంది
చెయ్యీ - చెయ్యీ . . . గలిపి సాగమన్నాది.
బరంపురం కచ్చేరికాడ . . . ముగ్గురు ఫారెస్టోలు
నూరు బళ్ళను వాళ్ళు కన్నుల గాంచారా

కలహ మొచ్చినపుడు ప్రజలంతా కలిసిమెలసి ఉండాలని గున్నమ్మ ప్రబోధిస్తుంది. అటవీశాఖాధికారులు బళ్ళను స్వాధీనం చేసుకుంటారు అప్పటి వర్ణన ఇది.

కిటకిటాయని . . . బళ్ళు అటకాయించారు
బళ్ళు టిక్కెట్లేవి? బళ్ళు లైసెన్సులేవి?

మీయబ్బగారడివాని... బళ్ళు తోలుకొచ్చారు
మీతాత గారడివని... బళ్ళు తోలుకొచ్చారా
నడం బండేనున్న . . సాసుబిల్లి గున్నమ్మ
ఓరే . దమ్మిడీజీతగాడ- దగుల్బాజీ ఫారెస్టోడ
పెక్కుమాట లాడితే - పేణాలు దక్కవని
బండి మొత్తానుంచి - చెంగునా దూకింది.
బండిలోనా బడితె . . . చర్రున దీసింది ॥ సాగు ॥
ఫారెస్టుజామాన్లా . . . పిలకలందుకున్ననా
తాపులు . . . కిళ్ళ . .లేమొ . . తన్నుచున్నదోయ్

ఇక్కడ రైతులకు ధైర్యం చెప్పడంతోపాటు ఫారెస్ట్ గార్డులను ఎదిరించిన గున్నమ్మవీరత్వం తెలుస్తోంది.

జవాన్లు బళ్ళను అప్పగించి నపుడు గున్నమ్మ బండిమీద నుంచి కిందికి దూకుతుంది. జవాన్లను దమ్మిడీ జీతగాడా అని సంబోధిస్తూ వారిజుట్టు పట్టుకొని కాళ్ళతో వారిని తన్నుతుంది. అపుడా జవాన్లు గున్నమ్మకు దండం పెట్టి ప్రాణాలతో విడువమని ప్రాధేయపడతారు. ఆమె వారిని విడిచిపెడుతుంది. వారు కలెక్టరు దగ్గరకు వెళ్ళి గున్నమ్మ వంద బళ్ళ కలపను తీసికొని వెళ్ళుతోందని, అడ్డగించిన తమను దండించిందని చెబుతారు. అది విన్న కలెక్టరు గున్నమ్మను బంధించి తెమ్మని 63 మంది జవాన్లను పంపుతాడు. వారు చాటుగా బళ్ళను అడ్డగిస్తారు. కలెక్టర్ బంధించి తీసుకు రమ్మన్న వార్త ఆమె వింటుంది. అప్పటి ఆమె ప్రవర్తన ఇలా ఉంది.

ఆమాట లిన్నాదోయ్ . . . సాసుబిల్లి గున్నమ్మ
ఎర్రని కళ్ళకేమొ. . . ఎక్కినాది కోపము
నీలంకళ్లకేమొ . . నిండినాది కోపము
దమ్మిడి జీతగాడ . . . దగుల్బాజి జమాను
నా ఆడదాని దెబ్బ . . యదిజూసుకోరా - అని
బండిమొత్తా నుండి . . చెంగున దూకింది
బండిలోనా బడితి . . చర్రున దీసింది
ఎర్రపాగాలాను . . ఎగర గొట్టింది

ఎనక దిరిగిన జమాన్లా .. ఎంటాదగిలిందీ

ఆవిధంగా జవాన్లను తరిమి జాగ్రత్తగా కలప తీసికెళ్లి ఎవరింటిలోవారు కుప్పలేయండని, మళ్ళీ పోలీసులు రావచ్చు భయపడవద్దని రైతులతో చెబుతుంది. ఆమె కబురుపెట్టినపుడు రైతులందరిని ఒకచోట చేరుకొండని చెప్పి ఆరాత్రి అమె ఇంటికొస్తుంది.

తెల్లావారే సరికి పన్నెండు మంది జవాన్లు వచ్చి కలెక్టర్ ఆమెను బంధించి తీసుకురమ్మన్నాడని బేడిలు చూపుతారు. ఆమె ఒక సంకేత స్థలాన్ని చెప్పి అక్కడికి కలెక్టర్‌ని రమ్మనమని జవాన్లతో చెబుతుంది. కలెక్టర్‌తో జావాన్లు గున్నమ్మ తోటకు రమ్మన్న విషయం చెబుతారు. అపుడు కలెక్టర్ పన్నెండు వందల మంది పోలీసులు, తాసీల్దారు, మేజిస్ట్రేటుతోకలిసి తోటకొస్తాడు. వారికి గున్నమ్మ పది గొర్రెపోతులు, బియ్యంబస్తాలు పంపుతుంది. అక్కడకు మేడూరు పైతుల్లి పిలిపిస్తుంది. తన అన్నదమ్ములను గూడ బయలు దేరతీస్తుంది.

"అడ్డెడు వడ్రగుండ . . అడ్డుకొంగు వేసిందిసాగు
బడితి కఱ్ఱనేమొ . . చేతనుబట్టింది.. . . . సాగు
శబ్దభేదిలాగ . . ఎల్లూచున్నాటి . . . సాగు
కడాలుకదలాడగా . . . . . . మంత్రకోటకేమో సాగు

ఈవిధంగా అలంకరించుకొని గున్నమ్మ బయలుదేరి వస్తుంది. అందరిని సిద్ధంగా ఉండమని కలెక్టర్ జవాన్లను హెచ్చరిస్తాడు. గున్నమ్మ రైతులు తోటకు రాగానే జవాన్లు రైతులతో కలబడతారు. యుద్ధం మొదలవుతుంది అప్పటి వర్ణన.

అపుడు . . . . .
అట్టెడు వడ్రగుండ . . . చేతులదీసిందీ
కలకటేరు .. మేస్ట్రేటు - కళ్ళలో జల్లిందీ
మేస్ట్రేటు . . కలకటేరు . . మెడలిరగొట్టింది
గంటల జంపినాది . . . కంపెనీ జమానోల్ని"

(కోటేశ్వరమ్మ, 1992; 72, 78)

ఆమె కలెక్టర్‌ని, మేజిస్ట్రేటుని జవాన్లను ఒకగంటలో చంపుతుంది. ఈ యుద్ధంలో రైతులు కూడ కొంతమంది చనిపోతారు. అపుడామె నీళ్ళు తాగడానికి నదికి వెళ్ళినపుడు రామిరెడ్డి అనే జవాను చెట్టుచాటు నుండి గున్నమ్మను కాలుస్తాడు. అమె వెంటనే మరణిస్తుంది. తరువాత అతనామెకు నమస్కరిస్తాడు.

పై కథలో గున్నమ్మ ఒకగొప్ప వీరవనిత అని తెలుస్తోంది. అంగ్లేయులు ప్రజలపై ఎక్కువ పన్నులు విధిస్తున్నపుడు గున్నమ్మ వ్యతిరేకిస్తుంది? పురుషులలో అల్లూరి సీతారామరాజు వంటివారు ఉన్నట్లే స్త్రీలలో గున్నమ్మను చెప్పుకోవచ్చు. పై కథ ద్వారా జానపద వనితలలో కొందరు అత్యంత ధైర్యసాహసాలు గలిగి యుద్ధంలో ఆరితేరి ఉంటారని తెలుస్తోంది. ఇటువంటి వీరవనితలు ఉన్నట్లు మనం జానపద గేయసాహిత్యం ఆధారంగానే చెప్పగలుగుతాము. పురుషాధిక్య ప్రభావం లేని సమాజంలో స్త్రీలు అన్నిటా పురుషులకు ఏమాత్రం తీసిపోరనడానికి గున్నమ్మ నిదర్శనం.

## 5.1.2. మల్లమ్మ

### 5.1.2.1. యుక్తిపరురాలు మల్లమ్మ

విజయనగర పాలకులకు, బొబ్బిలి పాలకులకు ఒకరిపై మరొకరికి ద్వేషం కలిగి పరస్పరం యుద్ధం చేసుకుంటారు. వీరి మధ్య తగవుకు ఫ్రెంచి సైన్యాధిపతి బుస్సీదొర కారణమవుతాడు. బుస్సీ విజయనగరరాజుకు సహాయం చేయగా, బొబ్బిలిరాజు యుద్ధంలో ఓటమి దశకు చేరుకుంటాడు. ఆసందర్భంలో ఒకనాడు బొబ్బిలిరాణి మల్లమ్మదేవి బిడ్డ నెత్తుకొని భర్త రంగారావు వద్దకు వస్తుంది. అప్పుడు రంగారావు తన కుటుంబం శత్రువులకు చిక్కకూడదనే ఉద్దేశంతో కొడుకును చంపడానికి ప్రయత్నిస్తాడు. అక్కడ మల్లమ్మ వంశాన్ని నిలపడానికి చేసిన ప్రయత్నం ఈ కింది పంక్తులలో చూడవచ్చు.

గోడుగోడున దు:ఖ పడుతుంది దేవి మల్లమ్మ।

కుమారుని చంక బెట్టుకొని రంగారాయని కచేరి కొచ్చింది.

పేటుగ వుండి చంకను వున్న వెంకట్రాయని కచేరినిదించింది.

చేతులార మరియెత్తుకొన్నాడు రంగారాయడు
కారణాలు యీలాగు నుండెనో మానాయన నీకు
మా తండ్రిగారి పేర్పెట్టుకొంటిని వెంకట్రాయడా
కోటలోపల అదృష్టవంతులు వొకరూ లేరైరి
గడెకో గడెకో పరాసు అన్నము తినక తీరదేమి
ఇంకా మీరు బ్రతికి యెందుకు వెంకట్రాయడా
మొలలోవున్న పచ్చల బాకు జరేల్న వొరదూసి
ఎగురవేసి తా నరక బోయెను వెంకట్రాయణ్ని
చేతిలో బాకూ వొడిసి పట్టెను దేవి మల్లమ్మ
ఎంత వెర్రివారయ్యా మీరు వెలమదొరల్లారా
చామర్లకోటకు నీలాద్రిరావు తులసిమొక్క కాడా
విజేనగరాని కానందరావు తులసిమొక్క కాడా
మనము చస్తే మన బొబ్బిలికోటకు వెంకట్రావు తులసిమొక్క
చామర్లకోటలో (వుంది) నాకు చెల్లెలు జగ్గమ్మ
జగ్గమ్మ వద్దకు పంపుదునయ్య వెంకట్రాయణ్ని
- - - - - -
- - - - - -

(బొబ్బిలియుద్ధం. 1956 : 55, 56)

తాము ఓడిపోతామని నిర్ణయాని కొచ్చిన రంగారావు, శత్రురాజుకు తన కొడుకు బందీగా దొరకడం ఇష్టంలేక అతణ్ణి చంపబోతాడు. అప్పుడు మల్లమ్మ సాహసంతో రంగారావు చేతిలోని బాకుని పట్టుకొని అతణ్ణి వారిస్తుంది. సామర్లకోట, విజయనగరం సంస్థానాలకు రాబోయేతరంలో పాలకులుగా చిన్నపిల్లలు ఉన్నట్లుగానే మనకు కూడా చిన్నపిల్లవాడైన వెంకట్రావు వంశాంకురంగా మిగులుతాడు. ఇతణ్ణి సామర్లకోటలో ఉన్న

తన చెల్లెలు జగ్గమ్మ దగ్గరకు పంపుతాను, అని మల్లమ్మ రంగారావుతో అంటుంది. ఇక్కడ మల్లమ్మ చంపబోతున్న భర్త చేతిలోని బాకుని పట్టుకునే నేర్పు, సాహసం తెలుస్తున్నాయి. మగవాళ్ళు ఎక్కువ ఆవేశంతో ఉంటారని స్త్రీలు ఆలోచనాపరులై సమయానికి తగిన సూచనలు చేసే సామర్థ్యం కలిగి ఉంటారని పై సన్నివేశం వల్ల తెలుస్తుంది. అందుకే ఆమె కొడుకును తన చెల్లెలి దగ్గరికి పెంపకానికి పంపించే ఏర్పాటు చేసి బొబ్బిలి రాజవంశం వర్ధిల్లడానికి కారణమైంది. ఈ విధంగా బొబ్బిలికథా రచయిత మల్లమ్మను పురుషులతో సమానమైన ధీరురాలిగాను యుక్తి పరురాలుగాను చిత్రించాడు.

### 5.1.2.2. రాజనీతిజ్ఞురాలు మల్లమ్మ

విజయనగరం, బొబ్బిలి సంస్థానాలకు జరిగిన యుద్ధంలో బొబ్బిలి సంస్థానం ఓటమి దశకు చేరుకుంటుంది. ఆ సందర్భంలో ఒకరోజున రంగారావు భార్య మల్లమ్మ విజయనగర పాలకుడైన విజయ రామరాజుకు తమ సంస్థానాన్ని కాపాడమని కోరుతూ ఒక లేఖ పంపుతుంది. ఇది "బొబ్బిలికథ"లో ఈ విధంగా వర్ణింపబడింది.

"పూసపాటి వారిల్లు నాకు పుట్టిల్లనుకొంటి.
నేనుతోడబుట్టిన తోడును సుమ్మీ విజేరామరాజ
అన్నదేవ నిను చాల నమ్మితి అన్నయ్య దొరగారు
నేను పుట్టినాను చామర్లకోటలో విజేరామరాజ
నేను పెరిగినాను బొబ్బిలికోటలో తఖ్తుమీదనేమి
బొబ్బిలికోటా విజయనగరమూ కావటికుండలుగా
ఈ కావిటికుండలు బోర్లదొయ్యకు కళింగపెదరాజు
నాప్రేళ్లమట్టెలు నీళ్లగలపకు అన్నయ్య దొరగారు
నా చేతెడు గాజులు చెక్కుచెయ్యకు అన్నయ్య దొరగారు
నీకు చేతెడు గాజులు నిలిపినకీర్తిజగతిని వుంటుంది

చీరలు రవికెలు పసుపు కుంకుమ పంపించుమ అన్నయ్య దొరగారు
బొబ్బిలి దీపము నిలుపవయ్యా పూసపాటిరాజ
నీవర్ధానికి జడియబోకుమా అన్నయ్య దొరగారు
అంతగా నీదివాణానికి లేమిడివస్తే విజేరామరాజ
నాపుట్టింటివారు దామెర్లవారు యిచ్చినరవికుండె
ఆ రవికె వక్కటే నలభైవేలకు తాకట్టెట్టి నేను
గోనెలతో పదార్థమైతే విజనగరమేతోలి పంపుతాను
- - - - - - - - - - - - - - - - - - - - - - - - -
- - - - - - - - - - - - - - - - - - - - - - - - -"

(బొబ్బిలియుద్ధం. 1956 : 57)

మల్లమ్మ విజయనగరం రాజుకి పంపిన లేఖలో విజయరామరాజు తనకు అన్నవంటివాడని ఆయిల్లు తనకు పుట్టిల్లు వంటిదని రాసి వారి ఆప్యాయతను పొందుతుంది. బొబ్బిలి విజయనగర సంస్థానాలు కావడి కుండలవంటివని ఏది పగిలినా రెండవదానికి కూడా నష్టమని సూచిస్తుంది. తన మట్టెలు గాజులు కాపాడుమని అతడు సోదరుడు కాబట్టి తనకు చీరలు, రవికలు, పసుపుకుంకాలు పంపించమని విజయరామరాజును కోరుతుంది. అతని దివాణంలోకి తక్కువైతే తన పుట్టింటి వారిచ్చిన విలువైన రవిక ఉంది. దానిని తాకట్టుపెట్టగా వచ్చే నలభైవేలు అతనికి పంపిస్తాను అని విజయరామరాజుని అర్ధిస్తుంది. ఈ విధంగా బొబ్బిలి ఆస్థానంలో రాణి అయిన మల్లమ్మ రాచకార్య నిర్వహణలో తెలివితేటలు ప్రదర్శిస్తుంది. శత్రురాజులైనా బాగా పరిచయమున్న సంస్థానం కాబట్టి విజయరామరాజును అన్నగా సంబోధించి తమ సంస్థానాన్ని నిలబెట్టడానికి ప్రయత్నించి, చివరకు పుట్టింటి వారిచ్చిన వస్తువు నమ్మి ఆడబ్బును పంపుతానంటుంది. ఇది ఆమె చాతుర్యానికి నిదర్శనం. ఈవిధంగా బొబ్బిలికథా రచయిత, మల్లమ్మలో పురుషుల కేవిధంగాను తీసిపోని గొప్ప రాజనీతిజ్ఞురాలిని చూపించాడు.

### 5.1.2.3 వీరనారి మల్లమ్మ

విజయనగర సైన్యం బొబ్బిలిని ముట్టడించినపుడు, ఆడవారిని తీసుకొని పాలకొండకు వలస వెళ్ళమని రంగారాయుడు అతని తమ్ముడైన వెంగళరాయుడికి చెబుతాడు. అతడు వదిన మల్లమ్మదేవి దగ్గరకు వచ్చి పాలకొండకు వలస వెళ్ళడానికి బయలుదేరమంటాడు. అపుడు కోపంతో మల్లమ్మ ఈ కింది విధంగా పలుకుతుంది.

ఆ మాటలకు బహుతామస మొచ్చెను మల్లమ్మకేమి
మూతిన మీసము లేదా మీకు వెలమదొరల్లార
ఆ పాలకొండకు వలసలుపోతే మనము అందరము
ఆ పాలకొండకు ఆణిదారుడు పూసపాటిరాజు
మనవెంటనే ఆడకు రాజు దౌడంపకపోడు
సిపాయి కొక్క స్త్రీని కట్టడా విజేరామరాజు
ఒకరి చేతిలో చచ్చేటందుకు కారణమేమనెను
మీరు రామ రామ రామనంతకాలము రాజ్యము యేలేర
యుగములు జగములు గలంతకాలము భూములు యేలేర
తిరిగిపోయి మీతల్లి కడుపున మల్లా పుట్టేర
చస్తేను మనపేరుండును బ్రతికితేను లేదు
చస్తేను మన కోట లోపల మనమే చావవలె

(బొబ్బిలి యుద్ధం. 1956 : 60)

మల్లమ్మ కోపాన్ని ప్రదర్శిస్తూ వెలమదొరలు పరాక్రమం లేనివారా అని వెంగళరాయుడిని నిలదీస్తుంది. పాలకొండకు వెళ్ళినా విజయనగర సైన్యం అక్కడికి కూడా వచ్చి మనల్ని చంపకుండ విడిచిపెట్టదు. మనం ఒకరి చేతిలో చచ్చేకంటె మన కోట లోపలే మనం చావడం మేలు అని అంటుంది. ఈవిధంగా మల్లమ్మ మగవారి కంటె ఎక్కువగా పరాక్రమాన్ని ప్రదర్శించి వెంగళరాయుడికి, రంగారావుకి ఎదురుతిరిగి

నిలబడుతుంది. యుద్ధ సమయంలో తమ వంశప్రతిష్ఠను నిలపడంకోసం రాజుకంటె మిన్నగా ఆలోచించిన రాణిగ మల్లమ్మ కనిపిస్తుంది.

ఆత్మరక్షణ కోసం రాజు రంగారావు సూచనమేరకు పాలకొండ వెళ్ళడానికి తిరస్కరించిన రాణి మల్లమ్మ ఆగ్రహంతో రాజు కొలువుకి వచ్చి ఈ విధంగా పలుకుతుంది.

పెనిమిటిగారికచ్చేరి కొచ్చె దేవి మల్లమ్మ
వెనుకా ముందు చూడక తాను కచ్చేరెక్కినది
- - - - - -
- - - - - -
వెలమ దొరలు కారటయ్యా మీరు వెలమ దొరల్లారా
మూతిన మీసం లేదా మీకు వెలమ దొరల్లారా
పరాసుకూడు తినిపిస్తారా ఆడువారికెల్ల
కొయ్యమని గొంతుకు చాపెను దేవి మల్లమ్మ
కాళ్లూ చేతులూ ఆడవాయెను రంగారాయణికి
పడమటి సీమ వెలమలు విన్నా పరువుదక్కబోదు
నేను బొబ్బిలికి వచ్చి ముగ్గురు బిడ్డల తల్లిని అయినాను
ఎన్నడైన నీకు మొగమి నేమాటలాడినానా
ఇన్నాళ్లకు మాట్లాడించెను విజేరామరాజు
కొయ్యమని గొంతుకు చాపెను దేవి మల్లమ్మ

(బొబ్బిలి యుద్ధం . 1956: 96)

వెంగళరావు ద్వారా రంగారావు పంపిన వర్తమానాన్ని ధిక్కరించిన మల్లమ్మ రంగారావుతో మీకు పరాక్రమం లేదా ఆడవారికి పరాసుకూడు తినిపిస్తారా అని, దానికంటే మరణించడమే మేలని, తన గొంతుక కోయమని అతని ముందు నిలబడుతుంది. ఆ సందర్భంలో అక్కడ ఉన్న కూతురు, అల్లుడు, సంస్థానంలోని ఇతర స్త్రీ లందరు తమను చంపమని ముందుకొస్తారు. రంగారావు మొ॥ మగవారు

గత్యంతరం లేక వారిని సంహరిస్తారు. ఈ విధంగా శత్రురాజులకు లొంగిపోవడానికి ఇష్టంలేని వారందరు స్వచ్ఛంద మరణానికి సిద్ధపడేటట్లు మల్లమ్మ పురికొల్పుతుంది. బొబ్బిలి వంశ ప్రతిష్ఠను నిలపడానికి ప్రయత్నించిన ఆత్మత్యాగానికి వెనుదీయని వీరవనిత రాణీ మల్లమ్మ.

### 5.1.3. మాంచాల

బాలచంద్రుడి భార్య మాంచాల వివాహమైనప్పటి నుండి పుట్టింటిలోనే ఉంటుంది. బాలచంద్రుడు వేశ్యాలోలుడు. అతడు ఒకరోజు బొంగరాలాట ఆడుతుండగా బొంగరం ఒక వేశ్యాంగనకు తగులుతుంది. ఆమె బాలచంద్రుడు కార్యమపూడి యుద్ధంలో మరణించాలని శపిస్తుంది. అప్పుడు తండ్రి యుద్ధానికి వెళ్ళాడని తెలుసుకొని అతడు తల్లి ఐతమ్మ దగ్గరకు వెళ్ళి తాను కూడా యుద్ధానికి వెళతానని అంటాడు. తల్లి అనేకవిధాల కొడుకుని భయపెట్టి యుద్ధానికి వెళ్ళకుండా ఉండేటట్లు ప్రయత్నిస్తుంది. అయినప్పటికి బాలచంద్రుడు తల్లి మాట నిరాకరించడంతో చివరకు ఆమె చేసేదిలేక నీ భార్య అనుమతి తీసుకొని వెళ్ళమని చెబుతుంది. తరువాత జరిగిన వైనం కింది గేయంలో చూడవచ్చు.

"మాయత్త తన కొడుకు మగటిమి మీరి
ఘనత కార్యమపూడికలనికి బోవ
ఆలి దీవనగొని యరుగుమీయనిన
అణకువ చేరాక అటు తల వంచె
పిలిపింపుమని వచ్చి ప్రీతితో తనని
బ్రహ్మ గూర్చెను మమ్ము బాలు రమపుడు
సమరంబులో నతడు సమసిన వెనుక
వెంటనేగెదగాని, వినుము నామాట
పంపుము పుత్రుని బ్రవరంబునకును

అనిన భీతిల్లుచు నైతమ్మ పలికె
పరమ పతివ్రత పావనమూర్తి
పతిభక్తి గలిగిన పద్మాయతాక్షి
నేనరుదెంచుట నీమది దెలిసె
వలవదీలాగున వచియించుటకును
సాధ్వి ప్రేమయె పతికిగల సకల సాధకము
కావున మనసున కరుణయు నుంచి
నేరంబు లతనిపై నిలుపకు మిపుడు
రట్టుచేసిన నిటకు రాడు నా సుతుడు
నిన్ను జూచిన యపుడె నిలువంగ గలడు
- - - - - - - - - - - - - - - - - - - -
- - - - - - - - - - - - - - - - - - - -

(పల్నాటి వీరచరిత్ర. 1961 : 334, 335)

బాలచంద్రుడు యుద్ధరంగానికి వెళ్ళకుండా చేయమని ఐతమ్మ కోడలితో చెబుతుంది. అంతేగాక అప్పటివరకు భర్త ఆమెవద్దకు రాలేదన్న విషయాన్ని మాట్లాడవద్దని ఆవిధంగా చేస్తే అతడామెవద్దకు రాడని చెబుతుంది. మాంచాలకు పతివ్రతా లక్షణాన్ని ప్రభోదించి భర్తపట్ల భక్తితో మెలగుతూ అతడు యుద్ధానికి వెళ్ళకుండా వారించమని ఇలా భర్తను తనకు అనుకూలంగా తిప్పుకోవడమే స్త్రీ ధర్మంగా ప్రబోధిస్తుంది. ఇటువంటి అత్తకు మాంచాల ఏవిధంగాను భయపడకుండా నిజాయితీగా తన హృదయాన్ని వెల్లడించిన వైనం కింది పంక్తులలో కన్పిస్తుంది.

ఇసుమంత నాపుణ్య మెరుగడు నీదు
తనయుడు అత్తరో దైవంబు కెరుక
పాపపు మాటలు పలుకంగ నేల

వేశ్య వారింట నేవేళ భుజియించు
విడియంబు చేయుట వెలియాలి యింట
సానికూతురు తోడ సకల భోగములు
నానోము ఫలమేమొ నలినజు డతని
ననుబాపి వేశ్యయౌ నాతి కొప్పించి
మేలనుభవించెడి వెలతలు వారు
చావనోచిన యట్టి సకియను నేను
సరిచేసి యీమాట సభనెన్నరాదు
నీపుత్రు నడవడి నీచిత్త మెరుగు
ఈమె కర్తవు మాకు నేమి జెప్పుదును
ఆడవలసిన మాట లాడితిగాని
అత్తరో నీమది ననుమానమేల
పంపుమీ కాముని పగదీర్చుటకును
పోయెద ననియెడు బుద్ధి మాన్పింతు
ఏడేండ్ల నుండి తానేమర నట్టి
వేశ్యపై మోహంబు విడువంగజేతు
నీయాన సిద్ధంబు నేకల్ల బలుక

(పల్నాటి వీరచరిత్ర. 1961 : 335)

వేశ్యాగృహంలో భుజిస్తూ తాంబూలాలు స్వీకరిస్తూ వేశ్యకూతురుతో గడిపేవాడు నీకొడుకు. అతని మనసు నీకు తెలుసు. అని మాంచాల అత్తతో చాల ధైర్యంగా పలుకుతుంది. బాలచంద్రుని తన వద్దకు పంపించమని యుద్ధానికి వెళ్ళకుండా చేస్తానని అంటుంది. అప్పుడు ఐతమ తన కుమారుని కోడలి వద్దకు వెళ్ళమని కొంత ధనం ఇచ్చి పంపుతుంది. కాని అతడు ఆధనాన్ని తీసుకొని వేశ్య ఇంటికి వెళతాడు.

వేశ్య అతని దగ్గరనున్న ధనాన్ని తీసుకొని అతనితో రావడానికి నిరాకరిస్తుంది. మిత్రుడు అనపోతు బాలచంద్రుని దూషించి అతని భార్య దగ్గరకు తీసుకొని వెళతాడు. మాంచాలను చెలికత్తెలు అలంకరిస్తారు. అపుడామె తన తల్లితో ఈకింది విధంగా పలుకుతుంది.

"తల్లినీయల్లునితానెరుగలేను
ఎటువలె తెలియదు నేయుపాయంబు
పతియని యితరుల భావించరాదు
అటువలె జేసిన నపరాధినగుదు
హాస్యంబు చేయుదు రక్కడివారు
పంపించు గురిచెప్పి పణతి రోయనిన
మాంకపుడు మాత యిట్లనియె
నీ వటుపోయిన నిను జూచినపుడు
లేతురు మరుదులు లేవడు వరుడు
ఇది గురుతు చెప్పితి నేగు నీవ నిన
తల్లిని సేవించి తానేగె నపుడు

(పల్నాటి వీరచరిత్ర. 1961 : 349)

మాంచాలకు తన భర్త ముఖం ఎలా ఉంటుందో కూడ తెలియదు. అతణ్ని ఏవిధంగా గుర్తించాలో చెప్పమని తల్లి నడుగుతుంది. అపుడు మాంచాల ఎటువెళితే అటే చూసేవాడు, మరుదు లందరు నిలబడతారుకాని కూర్చొని ఉండేవాడు ఎవరో అతనే ఆమె భర్త అని తల్లి చెబుతుంది. మాంచాల భర్త దగ్గరకు వచ్చినపుడు అందరూ బయటకు వెళతారు. అనపోతు బాలచంద్రుడు ఇద్దరు లోపల ఉంటారు. అనపోతుని తనభర్త అనుకుని మాంచాల పన్నీటితో కాళ్ళు కడగబోతుంది. అపుడతడు బాలచంద్రుని చూపిస్తాడు. బాలచంద్రుడు మాంచాల సౌందర్యాన్ని చూసి ఇంతకాలం తాను వేశ్యలతో గడిపినందుకు చింతిస్తాడు. బాలచంద్రుని తమ్ముళ్లు అతణ్ని యుద్ధ

రంగానికి వెళ్ళమని తొందరపెడతారు. అపుడు మాంచాల తన భర్తను దీవించి ఖడ్గాన్ని చేతికిచ్చి యుద్ధరంగానికి పంపుతుంది.

"నవ్వుచూ దీవించితానలినాయతాక్షి
రతిరాజు సౌందర్య! రణరంగధీర
కమలబాంధవ తేజ! కరుణాలవాల
వినతాత్మజుని లావు వెస నీకు గలుగు
సామీరి సమమగు సాహసంబబ్బు
అలరాజు పగదీర్చి యనుజులు నీవు
పటుతర విక్రమ ప్రౌఢిచే మెరసి
శ్రీగిరి లింగంబు చెన్నకేశవుడు
వరము లొసగంగగా వర్ధిల్లగలరు
శాత్రవ విజయంబు సమకూరు మీకు
కలియుగంబున మీకు ఘన పూజలమరు
ఈ యాయుధము నీకు నిచ్చును జయము"
అనియిట్లు ప్రాణేశు నాశీర్వదించి
ఆయుధం బిచ్చిన నతడు గైకొనియె
బాలునితో పల్కె పణతి మాంచాల
"కలహంబునకు మీరు కదలు చున్నారు
జయ మపజయము నీశ్వరునకు తెలియు
విప్రుడీ యనపోతు వెంట వచ్చెడిని
బ్రహ్మహత్య ఘటిల్లు పాపము వచ్చు
బహు జన్మముల కైన బాయదాకీడు
పరమేశ్వరుండగు పార్వతీశుండె
బాపుకోలేకను బహు కష్టపడెను

మనుజు లెంతటివారు మది విచారించి
మగుడంగ బంపు మేమాయచేనైన
అనిన సంతసమంది యపుడు బాలుండు
మాంచాల వీడ్కొని మనసు చలింప
తన యింటి కేగెను దండిశూరుండు"

(పల్నాటి వీరచరిత్ర. 1961 : 356)

బాలచంద్రునికి అతని తమ్ములకు చెన్నకేశవుడు వరాలిస్తాడని, వారికి విజయం చేకూరుతుందని ఆశీర్వదించి మాంచాల భర్తకు ఖడ్గాన్ని ఇస్తుంది. అంతేగాక అనపోతు బ్రాహ్మణుడు కాబట్టి అతణ్ని యుద్ధానికి తీసికెళ్ళవద్దని చెబుతుంది. బ్రహ్మహత్య పాపము ఎన్ని జన్మలకైనా పోదని చెబుతుంది. బాలచంద్రుడు మాంచాల వద్ద సెలవు తీసుకుని తల్లి దగ్గరకు వెళ్ళతాడు.

తల్లికి మ్రొక్కిన తనరదీవించి
సురనాథు విభవంబు సొంపొప్పగలుగు
వీరభద్రునిసాటి విజయంబు గలుగు
వినత పుత్రుని వంటి వేగంబు గలుగు
రఘురాము కెనయైన రాజసమొప్పు
పవనపుత్రునివలె బలియుడవగుము
విచ్చేయుమని తల్లి వేడుక బలికె"

(పల్నాటి వీరచరిత్ర. 1961 : 357)

అని ఐతమ్మ బాలచంద్రుని దీవిస్తుంది. పై ఘట్టాల ద్వారా మాంచాల పతివ్రతగాను వీరవనితగాను యుద్ధనీతి చతురురాలుగాను తెలుస్తుంది. వివాహమైన దగ్గరనుండి భర్త ఆమెను చూడక పోయినప్పటికి ఆమె ధీరురాలుగా నిలబడి అప్పటి కర్తవ్యాన్ని నెరవేరుస్తుంది. అంతకాలం పుట్టింటిలోనే ఉన్న మాంచాల అత్తని గౌరవించి ఆమెకాళ్ళకి నమస్కరిస్తుంది. తనకెంతో అపకారం చేసిన అత్తని నిందించకుండా

ఆమెపట్ల గౌరవాన్ని ప్రదర్శిస్తుంది. ఆమె కోర్కెను మన్నించి కొడుకుని యుద్ధరంగానికి వెళ్ళకుండా ఆపుతానని చెబుతుంది. కాని ఆమె వీరపత్నివలె ప్రవర్తించి బాలచంద్రుని తమ్ముడు వచ్చి పిలిచినపుడు అతనిని యుద్ధరంగానికి వెళ్ళమని దీవించి పంపుతుంది

మాంచాల పెద్దలపై గౌరవం ఉన్న స్త్రీగాను భర్తపై అనురాగం గల స్త్రీగాను కనబడుతుంది. అత్త చెప్పినట్లుగా వినకుండా స్వతంత్రంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోగల స్వతంత్ర భావాలు గలస్త్రీ మాంచాల. తన భర్త మరణిస్తాడని భయపడలేదు. అనపోతు బ్రాహ్మణుడు కాబట్టి అతణ్ని యుద్ధరంగానికి తీసుకొని వెళ్ళవద్దనే నీతిని భర్తకు ఉపదేశిస్తుంది. ఇక్కడ మాంచాల యుద్ధనీతి, రాజనీతి తెలిసిన స్త్రీగాను వ్యవహార దక్షత కలిగిన స్త్రీగాను యుద్ధమంటే భయం లేకుండ భర్తను ప్రోత్సహించిన వీరవనితగాను కనిపిస్తుంది. స్త్రీ వ్యక్తిత్వాన్ని గుర్తించకుండా కొడుకు సుఖాన్ని కోరుకునే యుద్ధమంటే భయపడే అత్తకు మాంచాల పూర్తిగా విరుద్ధమైన స్వభావం కలది. అత్త, భర్త పట్ల గౌరవం, అప్పటి కార్యంపట్ల నిబద్ధత కలిగిన వనిత మాంచాల. స్త్రీ వ్యాక్తిత్వాన్ని నిలిపిన వ్యక్తి మాంచాల. తొలిసారిగా భర్తను చూసినప్పటికి సాధారణ స్త్రీలా కాకుండ అతనిని వెంటనే యుద్ధానికి వెళ్ళేలా ప్రోత్సహించడం ఆమెలోని అసాధారణ వ్యక్తిత్వానికి నిదర్శనం.

## 5.1.4. నాగమ్మ

### 5.1.4.1. యుక్తిపరురాలు నాగమ్మ

పంటరెడ్డివారి ఆడపడుచు, ఆర్వెల్లివారి కోడలు, వీరజగ్గారెడ్డి దత్తపుత్రిక నాగమ్మ. ఒక రోజు అనుగురాజు వేటకు వెళ్ళి వస్తుండగా నాగమ్మ అతనిని విందుకు పిలుస్తుంది. ఆమె ఇచ్చిన విందుకి సంతసించిన అనుగురాజు ఏదైనా కోరిక కోరుకొమ్మని ఆమెతో అంటాడు. అపుడామె తాను ఏడురోజులు పల్నాటి ప్రభువుల వద్ద మంత్రిగా ఉండాలన్న కోరికను వెల్లడిస్తుంది. అనుగురాజు ఆమె కోరినట్లుగా పత్రం వ్రాసిస్తాడు. కొన్నాళ్ళకు అనుగురాజు తన పుత్రుల బాధ్యత బ్రహ్మన్నకు అప్పజెప్పి మరణిస్తాడు. బ్రహ్మన్న నలగాముని పట్టాభిషిక్తుణ్ని చేసి రాజ్యాన్ని పరిపాలిస్తూ ఉంటాడు. ఈ

ఘట్టం ద్వారా కొన్ని కుటుంబాలలోని స్త్రీలు అన్ని వ్యవహారాలలోను పురుషుల సమానమైన ప్రతిపత్తిని కలిగి ఉన్నారని, వారు ఎంతో స్వేచ్ఛతో రాజులను ఆహ్వానిం విందులు చేస్తూ ఉండేవారని వెల్లడి అవుతుంది. తమకు కలిగిన అవకాశాలను లక్షి పూర్వకంగా పొందుతూ ఉండేవారని ఇలా మేధాసంపత్తితో ఎవరికీ తక్కువకాకుం ఉండేవారని తెలుస్తుంది.

అపుడు నాగమ్మ యాత్మ రంజిల్లి
పదపడి యానాటి పగగొన దలచి
దిట్టగా మాల్వాడు ధీరత వెడలి
గురజాల కొలువుకు గొబ్బున చేరి
నలగామరాజుకు నరసింగునకును
కరములు ముకుళించి కడుభక్తితోడ
వామన వాలించి నన్నాదరించి
అనుగయ్య యిచ్చెన యానాటికమ్మ
చదివించు కోరయ్య సర్వజ్ఞులార
పత్రము లోగల పలుకులునరసి
పాడి తప్పక మీరు పాటించ వలెను"
అనవిని నలగాముడా కమ్మచూచి
మగువ నాగమ్మకు మంత్రిత్వమీయ
నాయురాలను బిరుదు నాతివహించి
పలనాటి వారెల్ల పరగకూర్చున్న
కొలువు కూటమ్మును గొబ్బునవీడి
భటులను పిలిపించి పల్కెతానిట్లు"
"నాయాజ్ఞ తలదార్చి నాయునిమాట

వినవద్దు మీకిది విహితమ్ము స్కుండు
ఉడుగక ననుకొర్చి యుండెదరేని
ఉడుగరలిప్పింతు నుర్వీశు చేత
సర్వ సంపదలను సమకూర్చెమనము
మెప్పింప వలె నిప్పు మేదినీశ్వరుని
శీలమ బ్రహ్మన్న చెలికాంఁడ్ర యిండ్ల
కల ధనంబులనెల్ల గైకొని రండు"
అని పంపి మండలాయ తివ తెప్పించి
రాశిగఁ పోయించి రాజుకు చూపి
కవి లెలు చూచి నేకంటి నొక వింత
ఏటేటవచ్చెడి యీహెచ్చు ధనము
మనకు కాకుండగా మంత్రి యౌబ్రహ్మి
చెలికాంఁడ్ర యిండ్లలో చేర్చుచునుండె
సచివుడే మాత్రము స్వామి ద్రోహమ్ము
తలపెట్టు చోనది తగని దోషమ్ము
అనవిని నలగాముడా నాటి నుండి
శీలమ బ్రహ్మిని చేరంబ వెరచె"

(పల్నాటివీరచరిత్ర. 1961 : 49)

నాగమ్మ మంత్రిపదవిని చేజిక్కించుకున్న వెంటనే అంతకు ముందు తనను అగౌరవపరచిన బ్రహ్మన్నపై పగతీర్చుకోడానికి ప్రయత్నిస్తుంది. బ్రహ్మన్న ఇంటికి అతని మిత్రుల ఇళ్ళకు భటులను పంపి ధనాన్ని తెప్పించి రాజు ముందు రాశిగా పోయిస్తుంది. ఆ విధంగా బ్రహ్మన్నపట్ల రాజుకి వ్యతిరేక భావం కలిగేట్లుచేస్తుంది. భటులు తనకు అనుకూలంగా పనిచేసేటట్లు వారిని తన వైపుకి తిప్పుకుంటుంది.

ఈవిధంగా ఒక మహిళ ఎంతో చాతుర్యంతో ఒక సంస్థానాన్ని తన చెప్పుచేతులలోకి తెచ్చుకోడం నాగమ్మ పాత్రలో కనిపిస్తుంది.

ఈ సన్నివేశంలో నాగమ్మ నిర్వహించిన పాత్రను ఈ కింది పంక్తులలో చూడవచ్చు.

"వింటి వాయీవార్త విమల చరిత్ర,
నలగాముడన నెవడు నాయుకురాలెవతె
బాదన్న మాయన్న బవరంబులోన
చందవోలు పతిని చెలగియోడించి
ఇప్పించె రాజ్యంబు నినకులేశునకు
అనుగు భూవరు పత్నులందరిలోన
పట్టపుదేవి యాపడతి విజ్జమ్మ
పుత్రుడు మలిదేవ భూవిభునకును
అర్హకాలంబున నమరు నీ భూమి
అందాక నీ రాజు అవని పాలించు
అని బ్రహ్మి పల్కుచు నాత్మకలుషించి
పుడమింశ తానిప్ప పోతగించెడిని
బ్రహ్మన మనకెపుడు పగవాడెసుమ్ము
ఉడుగక నినుగొల్చి యుండెదనేను"

(పల్నాటివీరచరిత్ర. 1961 : 58)

పై వర్ణనద్వారా నలగామునకు బ్రహ్మనాయునిపట్ల ద్వేషం కలిగేటట్లు నాగమ్మ పన్నిన పన్నాగం తెలుస్తోంది. రాజు దగ్గర తన అధికారాన్ని నిలుపుకోడానికి తగిన ఎత్తులువేయడంలో ఎంతో నైపుణ్యంతో వ్యవహరించిన స్త్రీగా నాగమ్మను పేర్కోవచ్చు.

## 4.2. రాజనీతికోవిదురాలు నాగమ్మ

మలిదేవునకు కల్యాణపురాధీశుడైన వీరసోముని కుమార్తె సిరిదేవికి వివాహం యుస్తారు. అపుడు నలగాముని ఆవివాహానికి ఆహ్వానించడానికి బ్రహ్మన్న గురజాల తాడు. మలిదేవుని పెళ్ళికానుకలు నలగామునికిచ్చి అన్నదమ్ములిద్దరు సఖ్యతతో ండాలని బ్రహ్మన్న కోరతాడు. అది గమనించి నాగమ్మ ఓర్వలేక బ్రహ్మన్నను డిపందానికి రెచ్చగొట్టిన వైనం ఈ కింది పంక్తులలో చూడవచ్చు.

అంతట నాయురాలాత్మరోషించి

నలగాము నెట్లైన నాయుడు తనకు

వశవర్తిగా జేయ వలపన్ను చుండె

అతని నిటనుండియు యంపుటెగాక

మాచెర్ల నుండియు మరలింతుననుచును

మదిలోన తలపోసిమచ్చరించుచును

నలగాము చేరి యునవాతి యిట్లనియె

వినవయ్య యోరాజ విశదంబుగాను

పల్నాడు నీవప్డు పాలింపుచుండు

పంతమ్ముతోడుత బంచుకపోయి

బ్రహ్మితానిప్పుడు బలిసియున్నాడు

బలమైన రాజ్యము ప్రక్కనెయున్న

మనకు క్షేమముకాదు. మాన్యుడావినుము

బ్రహ్మన్న యెపుడు పగవాడెకనుక

తరిచూచి మనమీదదండెత్తగలడు

ఏ తెలంగునసైన నేత్రోపసైన

మాచెర్ల రాజ్యంబు మనము చేపట్టి

పల్నాటినంతయు పాలింపవలయు

ఆతెరగు నుడివెద నవనీశ వినుము

పందెమ్ములన బ్రహ్మపరవశుడగును

కోడిపోరుకు మనము కూర్మితో పిల్చి

బడబరచి యాతని నోడింపవలయు

అనవిని నలగాముముడది కూప దచిన

వలదని చెప్పకు వారింపకనుచు

ఆర్వెల్లి నాయురాలట నుండి కదలి

తన బంటు నొకని తడయక పంపి

కోడిపుంజులు రెండుకోరి తెప్పించి

కాసెపొతయు చుట్టి కత్తులుకట్టి

తనజెట్టి యొక్కటి తాకొకటి పట్టి

విడిపించె బ్రహ్మన్న ఎడిదికెదురుగను

కోడిపోరునుచూడకోర్కెచేమించి

- - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - -

ఓడుగెల్పులు లేని యొట్టిపందెమ్ము

చూచి మీరిపుడు చోద్యంబునొంద

ఇదియేమి పోరాట మీకోళులేమి

బ్రహ్మన్నతో నేను పందెమ్ముగట్టి

పుంజును విడిపించి పోరించినపుడు

మాచెర్లకోళుల మగటిమితెలియె

అనవిని బ్రహ్మి తానతివకిట్లనియె

- - - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - - -

పణముగా రాజ్యమ్ముపందెమొడ్డుదము

వీగిపోయినవారు విడిచిరాజ్యము

వనముల నేడేండ్లు వసియించుగడుపు

చెల్లించి రాజ్యమ్ము చేకొనవచ్చు

ప్రథమ ఏకాదశి పందెమాడుదము

అనవిని బ్రహ్మన్న యటుపందుమొప్పి

రాజుల సెలవొంది రాజసంబొ

పాలకీ యెక్కి తాపంబునమైకదలి

మాచెర్ల పురముకు మగడియేతెంచె"

బ్రహ్మనాయుడు నలగామరాజుకు సన్నిహితుడవుతున్నాడని గమనించిన నాగమ్మ బ్రహ్మనాయుణ్ణి మాచెర్లనుండి పంపించివేసే ఆలోచన చేస్తుంది. నలగాముని వద్దకు వచ్చి ఓరాజా నీవు పాలిస్తున్నప్పుడు రాజ్యాన్ని పంచుకుని వెళ్ళిన మలిదేవుడు

ఇప్పుడు బలమైన రాజ్యాన్ని కలిగి ఉన్నాడు. బలమైన రాజ్యం పక్కన ఉండడం మనకు మంచిది కాదు. బ్రహ్మన్న మనకు ఎప్పుడు పగవాడే. పందెములంటే బ్రహ్మన్నకు ఇష్టం. కాబట్టి కోడిపందెములకు పిలిచి అతణ్ని ఓడించాలి. నీవు వద్దనకు అని నాగమ్మ నలగామునితో చెబుతుంది. వెంటనే నాగమ్మ ఒక బంటుని పంపి రెండు కోడిపుంజులు తెప్పించి కత్తులు కట్టి బ్రహ్మన్న ఉన్న విడిది కెదురుగా వదులుతుంది. ఆ పుంజు బ్రహ్మన్నదని చెప్పి నాగమ్మ గేలిచేస్తుంది. అది చూసిన బ్రహ్మన్న చెన్నకేశవుని ప్రార్ధిస్తాడు. వెళ్ళే కోడి మరల తిరిగి వచ్చి గెలిచిన కోడిని చంపుతుంది. అక్కడున్న వారందరు బ్రహ్మన్నకు జేజేలు పలుకుతారు. అప్పుడు నాగమ్మ బ్రహ్మన్నతో నేను పందెము కట్టి పుంజును వదిలివపుడు మాచెర్ల కోళ్ళు మగతనం తెలుస్తుంది అని పలుకుతుంది. కోడి పందెంపై కోర్కె ఉంటే పందెంలో ఓడిపోయినవారు ఏడు సంవత్సరాలు అరణ్యవాసం చేసి తిరిగి రాజ్యాన్ని ఏలుకోవాలి అని నాగమ్మ పందెం కడుతుంది. తొలి ఏకాదశినాడు పందెమాడుదామని బ్రహ్మన్న అంగీకరించి మాచెర్లకు తిరిగి వెళతాడు. ఈ విధంగా నాగమ్మ తన ఆశయాన్ని నెరవేర్చుకుంటుంది.

ఈ ఘట్టం ఆధారంగా చాలాకాలం బ్రహ్మనాయుణ్ని రాజ్యం నుంచి దూరం చేయడానికి, నలగాముని ఆస్థానంలో తాను శాశ్వతంగా ఉండిపోవడానికి వాగమ్మ వ్యూహం పన్నినట్లుగా తెలుస్తుంది. భారతంలోని శకునివంటి పాత్రలలో తుల్యమైన మేధాసంపత్తి కలిగి పాత్రగా నాయకురాలు నాగమ్మను గుర్తించవచ్చు.

మండాదికి వెళ్ళి రహస్యాలను తెలుసుకొని రమ్మని పంపుతుంది. ఇలా పంపడం ద్వారా నాగమ్మ రాజనీతి చతురత తెలుస్తుంది.

ఈ కింది విధంగా నాగమ్మ సైన్యానికి ధైర్యం చెబుతుంది.

"తెరగొప్ప వెలుగుచేదెబ్బ పడియు

వెనుక మంగళముకు వెరచినయట్లు

పారిపోవంగను పందలెమీరు

మనల పోరున గెల్చు మానవులెవరు

-　-　-　-　-

-　-　-　-　-

కట్టె మోపులవారికల గూరవారి
పశులకాపరులను బలుసుకూరాకు
అని యడవులలోన తిరిగెడువారి
మగువుల గోష్టిచే మానంబు తప్పి
యెదురేమయును లేక యింతులుతాము
తమ గృహంబులలోన తమకించి చాల
తడ బాటు చేతను దాగినవారి
చిన్నారు గుళ్ళలో చేరినవారు
మనసున దయలేక మగపాడి విడిచి
చంపుట దోషము జగము లోపలను
తగవును ధర్మము దయయును విడిచి
చంపుట దోషము జగము లోపలను
తగవును, ధర్మమును దయయును విడిచి
చలమున కోటలు సాధింపరాదు.

-　-　-　-　-

-　-　-　-　-

వినవయ్య బ్రహ్మన్న విశదంబుగాను
జపముకై బ్రహ్మణుల్ చనియెడువేళ
వేగుజామున పాడువ వేగిర పడకు
పదమని సతులను పాడిధేనువుల
పాలకై పొద్దున పరగ నురుతాళ్లు
తలకోలలను పట్టి తనరార పితుక

అగ్ని వాయువు చేత నా పట్టణంబు
భస్మముగా కాలి పసులు సమసినను
అటువంటి దోషమ్ము లణగ వెన్నటికి
పగలెల్ల పొలమున పనిపాటుచేసి
మగడు ధాన్యము కొని మాటలు చేరు
నను నాస బిడ్డలు నతని కుల సతియు
ఎదురు చూచు నందు రిండ్లలో నుండి
అర్ధరాత్రి పోటు అది కాదు వినుము
ఆ వేళ కోటపై నార్చిన నీవు
నిద్ర తెలియక యపుడు నిలుపును లేక
తత్తరపడి భీతి తయాయుధముల
నేమరి నిను చూచి యెల్లవారలును
పోరకున్నను వారిపోడువ దేషమ్మ
అన్నన్న! వారల నావహంబు నను
అనుజులుగా చూడు మతి వేడ్కతోడ
పరగవారిని పొడువ పాపంబు వచ్చు

(పల్నాటి వీరచరిత్ర. 1961 : 191-194)

పశువుల కాపరులను, కట్టెలు కోట్టేవారిని, ఆకులు అలములు తిని అడవులలో ...రిగేవారిని, ఎదిరించలేక ఇళ్ళలో దాక్కున్నవారిని, చెన్నకేశవుని గుడిలో దాక్కున్నవారిని ...ంపడం దోషం. ధర్మాన్ని దయను విడిచి గర్వంతో కోటలు జయించరాదు. అని ...లమ్మ బ్రహ్మన్నకు చెబుతుంది.

ఏయే వేళలలో యుద్ధం చేయరాదో కూడా శీలమ్మ బ్రహ్మన్నకు చెబుతుంది.

-   -   -   -   -

-   -   -   -   -

కట్టె మోపులవారికల గూరవారి
పశులకాపరులను బలుసుకూరాకు
అని యడవులలోన తిరిగెడువారి
మగువుల గోష్టిచే మానంబు తప్పి
యెదురేమయును లేక యింతులుతాము
తమ గృహంబులలోన తమకించి చాల
తడ బాటు చేతను దాగినవారి
చిన్నారు గుళ్ళలో చేరినవారు
మనసున దయలేక మగపాడి విడిచి
చంపుట దోషము జగము లోపలను
తగవును ధర్మము దయయును విడిచి
చంపుట దోషము జగము లోపలను
తగవును, ధర్మమును దయయును విడిచి
చలమున కోటలు సాధింపరాదు.

-   -   -   -   -

-   -   -   -   -

వినవయ్య బ్రహ్మన్న విశదంబుగాను
జపముకై బ్రహ్మణుల్ చనియెడువేళ
వేగుజామున పాడువ వేగిర పడకు
పదమని సతులను పాడిధేనువుల
పాలకై పొద్దున పరగ నురుతాళ్లు
తలకోలలను పట్టి తనరార పితుక

ఆవేళ కోటపై నార్చెనగాని
అగ్ని వాయువు చేత నా పట్టణంబు
భస్మముగా కాలి పసులు సమసినను
అటువంటి దోషమ్ము లణగ వెన్నటికి
పగలెల్ల పొలమున పనిపాటుచేసి
మగడు ధాన్యము కొని మాటలు చేరు
నను నాస బిడ్డలు నతని కుల సతియు
ఎదురు చూచు నందు రిండ్లలో నుండి
అర్ధరాత్రి పోటు అది కాదు వినుము
ఆ వేళ కోటపై నార్చిన నీవు
నిద్ర తెలియక యపుడు నిలుపును లేక
తత్తరపడి భీతి తయాయుధముల
నేమరి నిను చూచి యెల్లవారలును
పోరకున్నను వారిపోడువ దేషమ్ము
అన్నన్న! వారల నావహంబు నను
అనుజులుగా చూడు మతి వేడ్కతోడ
పరగవారిని పొడువ పాపంబు వచ్చు

(పల్నాటి వీరచరిత్ర. 1961 : 191-194)

పశువుల కాపరులను, కట్టెలు కోట్టేవారిని, ఆకులు అలములు తిని అడవులలో తిరిగేవారిని, ఎదిరించలేక ఇళ్ళలో దాక్కున్నవారిని, చెన్నకేశవుని గుడిలో దాక్కున్నవారిని చంపడం దోషం. ధర్మాన్ని దయను విడిచి గర్వంతో కోటలు జయించరాదు. అని శీలమ్మ బ్రహ్మన్నకు చెబుతుంది.

ఏయే వేళలలో యుద్ధం చేయరాదో కూడా శీలమ్మ బ్రహ్మన్నకు చెబుతుంది.

బ్రాహ్మణులు జపతపాలకై వేళ్ళే సమయంలోను, పాడిఆవుల పాలను పితికే సమయంలోను పట్టణాన్ని భస్మం గావించిన పాపం ఎన్నిటికీ పోదు. పగలంతా పొలంలో పనిచేసి భర్త ధాన్యాన్ని తీసుకొని ఇంటికి వస్తాడని భార్యా బిడ్డలు ఎంతో ఆశతో ఎదురుచూస్తారు. అటువంటి సమయంలో యుద్ధం చేయరాదు. నిద్రిస్తున్న వారిని, భయపడేవారిని చంపరాదు. వారిని సోదరులుగా చూడు. బ్రాహ్మణులను భక్తులను, భట్లను, దాసుళ్ళను, జంగమదేవరలను యుద్ధానికి రావద్దని ప్రేమగా చెప్పు అని అంటుంది. గురజాలపై దండెత్తి వస్తున్నట్లుగా చెప్పిన ఏడు రోజుల తరువాత యుద్ధానికి వెళ్ళమని తల్లి శీలమ్మ బ్రహ్మన్నకు హితవు నుపదేశిస్తుంది. దీని ద్వారా శీలమ్మకు ఎక్కువగా యుద్ధనీతి తెలుసునని వ్యక్తమవుతుంది. తన కుమారుడు చిన్నవాడు కాదని తెలిసినా కూడ ఆమె వీరులు పాటించవలసిన యుద్ధ నియమాలను ఉల్లంఘించవద్దని కుమారుని హెచ్చరిస్తుంది. ఎవరితో యుద్ధం చేయవద్దో చెబుతూ ఆమె తన దయాహృదయాన్ని వెల్లడిచేస్తుంది. యుద్ధంలో పాటించవలసిన కనీస ధర్మాలను వ్యక్తం చేస్తుంది.

సాధారణంగా స్త్రీలు కుటుంబ వ్యవహారాలకే పరిమితమైనట్లుగాను, కొంచెం ఎక్కువగా రాజకీయ వ్యవహారాలు తెలిసినట్లుగాను జానపద సాహిత్యంలో చూస్తాము. దానికి మించి పల్నాటివీర చరిత్రలో శీలమ్మ బ్రహ్మనాయుని వంటివానికి యుద్ధ నీతిని బోధిస్తుంది. స్త్రీలు యుద్ధరంగంలో ఆరితేరి ఉండడమే కాకుండ దానిలోని ధర్మాలను కూడ తెలిసిన ఉత్తమ వీరవనితలకు శీలమ్మ ప్రతీక. దీని ద్వారా శీలమ్మ ఒక ధర్మాత్మురాలుగా ఒక యోధురాలుగా రాజనీతికోవిదురాలుగా వ్యక్తమవుతుంది. కొడుకును ఉత్తమపురుషునిగా తీర్చిదిద్దిన తల్లి ఆమె.

## 5.1.6. అగుమంచి

### 5.1.6.1 సమదృష్టిగల స్త్రీ అగుమంచి

సిరిదేవి పోలురాజుల కూతురు అగుమంచి, కొడుకులు అయితమరాజు, భక్తిరన్నలు. అగుమంచి భర్త పుత్తమరాజు. ఈ అగుమంచి కాటమరాజుకు పిన తల్లి కూతురు.

సిరిదేవి తన కుమారులను, కాటమరాజును కలసిమెలసి జీవిస్తూ, కష్టసుఖాలను సమంగా అనుభవించమని చెబుతుంది. కాటమరాజు, నల్లసిద్ధిరాజుతో యుద్ధం చేస్తున్నపుడు అయితమరాజు సహాయాన్ని కోరతాడు. అపుడు సిరిదేవి అయితమరాజును యుద్ధానికి పోవద్దని వారిస్తుంది. ఆ సందర్భంలో అగుమంచి తల్లిని ఎదిరించి ఈ క్రిందివిధంగా పలుకుతుంది.

"కలుకటావోయమ్మ! కడుదైన్యపడుచు
యిటువలె మూర్ఛపోనేటికి నీకు
పరగ దక్షిణముకు పంపి నీకిపుడు
పరికింప నలనన్న పగవాడు నాయ
యేరాలి కొడుకును వేరుగ చూచి
మారు భూమికి పంపమనసెట్లు నిలిచె
నీ కన్న కొడుకైతె నీవు అంపుదువ
ఆకాట భూపాలు నంపితివిగాక
పక్ష పాతివిగాక పశుపతిని నీవు
దక్షిణాదికి పంప ధర్మమా నీకు
ధరిణిపై వానికి తల్లి యుంటేను
పోరాడ రిపులపై పొమ్మనునె తల్లి"

(కాటమరాజు కథలు. 1976 : 249,250)

తొడికోడలి కొడుకు కాబట్టి కాటమరాజును నల్లసిద్ధిరాజుతో యుద్ధానికి పంపించావు, నీ కన్నకొడుకైతే పంపిస్తావా అని అగుమంచి తల్లిని నిలదీస్తుంది. కాటమరాజు కన్నతల్లి ఉంటే ఆ విధంగా పంపించేదా అని ప్రశ్నిస్తుంది. ఇక్కడ అగుమంచి ధర్మబుద్ధి గల స్త్రీ అని, ధైర్యంగా తల్లిని కూడ నిలదీసి ప్రశ్నించగల వనిత అని పై వాక్యాల వల్ల తెలుస్తుంది.

సిరిదేవి కుమారు డయిన ముమ్మయ్య అగుమంచి పెంపుడు కొడుకయిన పోచయ్య కాటమరాజుకు సహాయంగా యుద్ధానికి వెళతానన్నపుడు సిరిదేవి, కొమరక్కలు దు:ఖిస్తారు.

కొమరక్క వోయక్క కృపనందులనూక
భ్రమలు మీకేటికి వో భామలార!
దక్షిణాది భూమి ధనము కొండ నుండి
అక్షయముగ రాజు ఆవుల మేడబోయెను
కాటమరాజు మీద యింత కరుణ లేదాయె"

(కాటమరాజు కథలు. 1976 : 295)

కాటమరాజు మీద మీకు ప్రేమ లేదా దయ లేదా, అని అగుమంచి తల్లిని ప్రశ్నిస్తుంది. ఇక్కడ తల్లి సమదృష్టి చూపడంలేదని ఆమెను ఎదిరించిన స్త్రీగా అగుమంచి కనబడుతుంది. ఈ విధంగా అన్యాయం అని అనిపించినపుడు ఆమె సహించలేకపోయేదని పై వర్ణనను బట్టి తెలుస్తుంది.

### 5.1.6.2 స్వతంత్రురాలు అగుమంచి

అగుమంచి సోదరులు పాలేటి యుద్ధానికి వెళతారు. వారి యోగక్షేమాలు తెలుసుకోడానికి అగుమంచి శివరాత్రి జాగారం చేస్తానని తన అత్త అయిన కొమరక్కతో చెబుతుంది. కొమరక్క శివరాత్రి జాగారం తమ ఇంట అచ్చిరాదని తాను జాగారం చేసినపుడు తన తండ్రి అన్నలు యుద్ధంలో మరిణించారని చెబుతుంది. బ్రాహ్మణులు ఇదే మాట చెబుతారు. అయినప్పటికి అగుమంచి అత్త నెదిరించి శివరాత్రి జాగారం చేస్తుంది. ఈ సంఘటన ఆమె స్వతంత్ర భావాలకు, ఎవరినీ లెక్కపెట్టని మనస్తత్వానికి నిదర్శనం. సంప్రదాయాన్ని కాదనే ధైర్యం, అత్తను ఎదిరించగల ధైర్యం ఉన్న స్త్రీ అగుమంచి.

సిరిదేవి కుమారు డయిన ముమ్మయ్య, అగుమంచి పెంపుడు కొడుకు అయిన పోచయ్య బొంగరాలాట ఆడడానికి దేవతా బొంగరాల నిమ్మని అడుగుతారు. సిరిదేవి కొమరక్కలు బాలురకు దేవతా బొంగరాలివ్వడానికి నిరాకరిస్తారు. అప్పుడు అగుమంచి వారి నెదిరించి బాలురకు బొంగరాల నిచ్చిన వైనం ఈ కింది పంక్తులలో తెలుస్తుంది.

కంఠ సరిబాలల కదలికె జూచి
నీటైన బొంగరాలు నేనియ్య వెరతు
అగుమంచి యిస్తేను అన్నిటికిలెస్స
జాలపల్లకిలోన జన నాధు చెల్లెలు
శేషుని బోలిన జల పోత బొంగరాలు
అతి వేగమున దీవించి అగుమంచియిచ్చె
ప్రతివాదించక బాలలార పట్టుకమీరు
వోడుగెల్పులేక వుర్విపై మీరు
ఆడుడు బొంగరాలు అన్నలారమీరు

(కాటమరాజు కథలు. 1976 : 644, 645)

అని పలుకుతూ అగుమంచి పెట్టెలో ఉన్న దేవతా బొంగరాలను ముమ్మయ్య, పోచయ్యలకు ఇస్తుంది. ఇలా అత్తను తల్లిని ఎదిరించి వారిమాటను లెక్కించని వనిత అగుమంచి. దీనితోపాటు ఆమె తాననుకున్న పనిని ఎవరడ్డుచెప్పినా నిర్వహించుకోగల దక్షురాలుగా కూడా కనిపిస్తుంది.

**5.1.6.3 పాలనాదక్షురాలు అగుమంచి**

అయితమరాజు పాలేటి యుద్ధానికి వెళుతూ తిరిగి వచ్చేంత వరకూ రాజ్యాన్ని అగుమంచికి అప్పజెప్పి వెళ్ళినట్లు ఈ కింది వాక్యాలవల్ల తెలుస్తుంది.

అన్నల చెల్లెలా! అగుమంచి వినవా

అన్న మందకు మేము అరుగంగవలయు
యిది మొదలు శివరాత్రి యిటవచ్చుదాక
పదిలముగ దానకొండ పాలించు నీవు

(కాటమరాజు కధలు. 1976 : 645)

అగుమంచి కొంతకాలం రాజ్యాన్ని పాలించినట్లు పై వాక్యాలవల్ల తెలుస్తుంది. ఇది ఈమె విశిష్ట లక్షణంగా మనం చెప్పుకోవచ్చు. అగుమంచి పరిపాలనా సామర్థ్యం కలిగిన స్త్రీగా అన్నలు భావించారు. వయస్సులో అగుమంచి కంటె పెద్దవారు ఉన్నప్పటికి అయితమరాజు రాజ్యభార్యాన్ని ఆమెకే అప్పచెప్పడం వలన అగుమంచి పురుషులతో సమానమైన ధైర్యసాహసాలు, సామర్థ్యం గలస్త్రీగా కనబడుతోంది. జానపద సమాజంలో అక్కడక్కడ స్త్రీలు పురుషులతో సమానమైన అవకాశాలను కలిగిఉండేవారని చెప్పడానికి ఇది తార్కారణం.

## 5.2. స్త్రీ స్వాతంత్ర్యం

### 5.2.1. వ్యవహారదక్షతగల స్త్రీ

వెంగళరెడ్డి చెల్లెలైన తిమ్మమ్మ అన్నసత్రాలు కట్టించి బీదలందరికి అన్నదానం చేసిన వైనం ఈ కింది గేయ భాగంలో కనిపిస్తుంది.

వినవమ్మ ఈ బీద ఐతతికినెల్ల
అనువుగా నన్నంబు లమరించుటకును
ఘనురాల వీవని కడవెళ్ళు వరకు
పనివాండ్ర నిచ్చెద పదవమ్మ! యనిన
మనమున తిమ్మమ మహ దేవనీదె
ఘనపుణ్య కార్యంబు కడ తేర్చు మనుచు
బీదల కంబలుల్ ప్రేమ బోయించి
ఆదరింబున వారి యాకలుల్ మాన్పి

మ ఱుసటి దినము క్రమ్మఱ తిమ్మమాంబ
మఱువక తమ యన్న మాట నీ పేర్తు
నని ధాన్య కణజము లపుడు దీయించి
పనివాండ్ర రప్పించి పందిళ్ళ మర్చి
కొట్టముల్ శిబిరముల్ కొదువ లేకుండ
కట్టించి తడికల కప్పు లెత్తించి
అందుకుంటి కురూపు లంధుల నునిచి
కొందఱు నవమాసకులకు వేర్వేఱ
ఇంతుల నొకపాటి యిండ్లలో నునిచి
యింతయె గాదు బాలింతలకెల్లి
పొసగ శాల్యన్న మింపుగ బెట్టివారి
పసిబాలురకు గోవు పాలాదిగాను
అగ్గించి ఖరము పాలను ద్రాగ బ్రనిచి
ఉగ్గు గిజడు చువ్వలొనర బెట్టించి
ఇతర బీదలకెల్ల నిష్టంబుదీర
హిత వొప్ప భోజనం బిడుటకునపుడు
పన్నుగా సద్ధర్మ పాలనజేయ
అన్న సత్రంబుల నపుడు పెట్టించి
వివిధ ధాన్యంబులు వేర్వేఱుగాను
అవలీల సత్రంబులందుండ జేర్చి
వంటజేయను నేర్పు వారి రప్పించి
వంట పాత్రంబుల వారికిప్పించి
యింటింట కూళ్ళకు నెవరిబోనీక
వెంటనె అన్నంబు వేగ జేయించి
భక్షణల్ నలభీమ పాకమైయుండ
భక్షింప బీదల పంక్తుల నునిచి

విరివిగా పాత్రలు వేయించి యందు
అరమర లేకుండ అన్నంబు పెట్టి
- - - - - - - - - - - - - -
- - - - - - - - - - - - - -
బంధువుల్ సుజనులు పరమసంప్రీతి
బంధురముగ నీటి బండ్లు గట్టించి
చలివేంద్రలుంచి విస్తార బీదలకు
వేడుకలూర నావేంగళ రెడ్డి
పోడిమి మీఱ నేర్పున నిట్టులనియె

(బుడ్డా వెంగళరెడ్డి చరిత్ర. 1999 : 324-326)

తీవ్రమైన కరువు వచ్చినప్పుడు బుడ్డా వెంగళరెడ్డి తన చెల్లెలైన తిమ్మ మాంబకు సహాయంగా పనివారిని పంపించి పేదవారి ఆకలి తీర్చమని చెబుతాడు. అపుడామె పేదవారికి ప్రేమతో అంబలి పోయించి వారి ఆకలి తీరుస్తుంది. మరుసటి రోజు తిమ్మమాంబ పనివాళ్ళను పిలిపించి పందిళ్ళు వేయించి సత్రాలను కట్టించి అందులో కుంటివారిని అంధులను ఉంచుతుంది. గర్భిణీ స్త్రీలను ఒక ఇంటిలో ఉంచుతుంది. బాలింతలకు పథ్యపు టన్నం పెట్టిస్తుంది. పసిపిల్లలకు ఆవుపాలను, గాడిదపాలను ఉగ్గు పెట్టిస్తుంది. బీదలకు అన్న సత్రాలను కట్టిస్తుంది. నేర్పరులైన వంటవారిని రప్పించి వంట చేయించి బిక్షకోసం ప్రజలెవరు బయటకు వెళ్ళకుండా కడుపు నిండా అన్నం పెట్టిస్తుంది. రైతులందరు ప్రజలకు అన్నం వడ్డిస్తారు. కొంతమంది నీరు సరఫరా చేసి దాహం తీరుస్తారు. వెంగళ రెడ్డి భార్యలు, అతని పినతల్లి శేషమ్మ చల్లని మాటలతో సంతోషంతో కూరలు చారులు ఆవకాయ పిండివంటలు మజ్జిగతో ప్రజలకు తృప్తిగా భోజనం పెట్టిస్తారు.

ఎవరెవరికి ఏయే ఆహారం పెట్టాలో అనే నిర్ణయం తీసుకోడం, పనివారి చేత పనిని చేయించడం మొ॥ వాటిని నిర్వహించడం ద్వారా తిమ్మమ్మకు ఉన్న వ్యవహార దక్షత, నేర్పరితనం తెలుస్తున్నాయి. స్త్రీలు అన్ని పనులను నిర్వహించగలరు అని చెప్పడానికి తిమ్మమ్మ ఒక చక్కని ఉదాహరణ. పై గేయంలో తిమ్మమ్మ అన్నకు

దానం చేయమని సలహా ఇవ్వడంతోపాటు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ఆమె నొక సమర్థమైన పాలనాదక్షురాలుగా చూడవచ్చు. జానపద సమాజంలో స్త్రీకి పురుషునితో సమానమైన స్థానం ఉంది అని చెప్పడానికి ఉదాత్తమైన భావాలుగల దానశీలి అయిన తిమ్మమ్మ ఒక ఉదాహరణ.

## 5.2.2. బాధ్యతగల స్త్రీ

బుడ్డా వెంగళరెడ్డి బీదలను ఆదరించడానికి అతని చెల్లెలు భార్యలిద్దరు వారి వారి ఆభరణాలను అతనికి ఇచ్చిన వైనం ఈ కింది కథా గేయంలో కనిపిస్తుంది.

అన్నయ్య నెలనాళ్ళకా చక్రవర్తు
లన్న వస్త్రములుంచి యాదరించెదరు
ఇలమీద బీదలనిన్నాళ్ళు బ్రోచి
నెలనాళ్ళ కన్నంబు నెరవేర్చుటకును
మఱి పరవుపకార మహిధర్మమునకు
కొఱ తేల! ధాన్యంబుగొనుము నీవనుచు
తొలగక బంగారు తొడవులుదీసి
పలుమాఱునివి శివార్పణమనియిచ్చె
ఇచ్చిన గనిరెడ్డి యిరువురు సతులు
అచ్చెరు వందియు నాత్మలనలరి
సవతు లిద్దఱు నొక్క చక్కిట నిలిచి
సువినీతి దలపోసి సుదరులిట్లనిరి

\- - - - -

\- - - - -

పౌజులకమ్మలు పసిడి యడిగెలు

బాజు బందులుకాను బావిరీల్ జడలు
కత్తెర బావిరీల్కంకణంబులును
మెత్త నిబంగారు మేటి మురుక్కలును
చిలుకల కమ్మలు చిఱుత కంటియలు
పొలుపొంద గోధుమ పూసల సరులు
చాను పూల్కడియాలు చౌకడిల్జతలు
ప్రేమ పల్లెర పూలు బిల్లలడాబు
- - - - -
- - - - -
కడుసంతసించి వెంగళరెడ్డి గారు
సతులు జేసినయట్టి సాహాయ్యమునకు
మతిమంతులని తనమదియందు మెచ్చి
తన ముద్దు భార్యలంతట నిల్వజూచి
మనసు నెంజిలి తీర మఱియిట్టులనియె

(బుడ్డావెంగళరెడ్డి చరిత్ర. 1999 : 359, 362)

బీదలకు అన్నదానం చేయుమని తిమ్మమ్మ తన ఆభరణాలను తీసి అన్న వెంగళ రెడ్డికి ఇస్తుంది. అది చూసిన రెడ్డి భార్య లిద్దరు భర్త దగ్గరకు వచ్చి మేమిద్దరం ఉండగా ఆడబడుచు ఆభరణాలను తీసికోడం వలన ప్రజలు తమను చులకనగా చూస్తారు, అందుచేత తిమ్మమ్మ ఆభరణాలను తిమ్మమ్మకు ఇచ్చి వేయమని భర్తతో చెబుతారు. భర్త మనసు తెలిసిన భార్య ఉంటే ఆ భర్తకు శుభం కలుగుతుంది. మగవారికి తల్లే దైవం. భర్తే దైవమని భావించిన భార్యకు స్వర్గం ప్రాప్తిస్తుంది. భార్య పతివ్రతఐ సద్గుణవతిఐతే ఆ భర్తకు భూలోకమే స్వర్గంగా ఉంటుంది. అని తమ తల్లిదండ్రులు చెప్పినట్లు రెడ్డి భార్యలు అతనితో చెబుతారు. తర్వాత వారి

ఆభరణాలను తీసి భర్తకు ఇచ్చి అన్నదాన కార్యక్రమాలు నెరవేర్చమని చెబుతారు. ముత్యాలకమ్మలు హారాలు మొ॥ విలువైన ఆభరణాలన్ని తీసి భర్తకు ఇస్తారు. అప్పుడు వెంగళ రెడ్డి ఎంతో సంతోషించి అన్నదాన కార్యక్రమాలను నిర్విఘ్నంగా పూర్తిచేస్తాడు.

ఇక్కడ చెల్లెలు, భార్యలు వెంగళరెడ్డికి అండగా నిలబడడం ద్వారా స్త్రీలు పురుషునితో సమానంగా కుటుంబ బాధ్యతలను తీసుకున్నట్లు తెలుస్తుంది. ఆడబడుచు నగలు ఇవ్వడం చూసిన వదినలు ఆడపిల్ల నగలు తీసుకోడం మంచిదికాదని భర్తతో చెప్పి తమ అభరణాలను ఇస్తారు. ఇక్కడ భర్త చేసే కార్యాలపట్ల భార్యలకు ఉన్న గౌరవభావంతోపాటు భర్త చేసే పనులలో వారు బాధ్యత తీసుకున్నట్లు కూడా తెలుస్తోంది.

### 5.2.3. ఆడబడుచుగా స్త్రీ సామర్థ్యం

బుడ్డా వెంగళరెడ్డి చెల్లెలు తిమ్మమాంబ, ఈమె నిరుపేదల కష్టాలను చూసి వారికి అన్నదానంచేయమని తన సోదరుని ప్రోత్సహించిన వైనం ఈ కింది గేయపంక్తులలో కనిపిస్తుంది.

విని సత్వరమున సాధ్వియు తిమ్మమాంబ
తనయన్న కడకేగి తగ నిట్టుననియె
వినవన్న మీకీర్తి వెలసిలోకమున
ఘనత వహించెనిక్కము బీదజనులు
పడమర దేశంబు పైరులులేక
కుడువ నన్నములేక కొన ప్రాణములను
చెడివచ్చి మనదాపు చేరియున్నారు
పుడమి వారల బ్రోవ పుణ్యంబుగలదు
పుట్టలెక్కినవాని పూరియునోట

బట్టిన వానిని భయపడ్డవారి
ఘన విపద్దశవచ్చి కావు మటంచు
వినయమ్మునను తన్నువేడినవాని
అనిబలముడిగి నిరాయుధుండగుచు
తనుతానె పరువెత్తిదాగిన వాని
అన్నంబు లేకను అడరెడు వాని
మన్ననతో బ్రోవమతి కీర్తి గలదు
ఎన్నంగ దానంబు లెన్నిచేసినను
అన్నదానము సేయుటధిక ఫలము

(బుడ్డా వెంగళరెడ్డి చరిత్ర. 1999 : 322,323)

'పడమటి దేశంలో పేదలు పంటలు పండక తినడానికి తిండిలేక మన చెంత చేరారు. వారిని పోషింటినట్లైతే మనకు పుణ్యాం కలుగుతుంది. కష్టాలలో ఉన్నవారిని, భయపడినవారిని, కాపాడాలి. మన చెంతకు చేరినవారిని, బలంలేక నిరాయుధులై పారిపోయినవారిని ఆహారంలేక బాధపడేవారిని మన్నించిన యెడల మనకు కీర్తి వస్తుంది. ఎన్ని దానాలు చేసినా అన్నదానం మించిన దానం లేదు' అని సోదరుడైన వెంగళరెడ్డికి తిమ్మమాంబ చెబుతుంది.

పై గేయగాధలో స్త్రీ దయార్ద్రహృదయురాలని మనకు తెలుస్తోంది. పంటలు పండక తమ చెంత చేరిన ఎంతోమంది నిరుపేదలకు అన్నదానం చేయించి వారిని ఆదుకొమ్మంటుంది. ఈ సందర్భంలో ఎటువంటి వారికి సహాయంచేయాలో వివరించి చెబుతుంది. దీనివలన ఆమెలోకజ్ఞత తెలుస్తోంది. అన్ని దానాలకన్న అన్నదానం గొప్పదని చెప్పి దానిని ఆచరించమని సోదరుని ప్రబోధించడం ద్వారా కుటుంబంలో ఆమెకుగల స్థానం సోదరునిపై ఆమెకుగల అధికారం తెలుస్తున్నాయి

## 5.3 మూఢావిశ్వాసం

### 5.3.1 మూఢవిశ్వసాన్ని లెక్కచేయని స్త్రీ

పెద్దిరాజు భార్య పెద్దమ్మ పాపసంహారి నోము నోస్తుంది. అప్పుడు పాపసంహారి ప్రత్యక్షమై తాను ఆమెకు కూతురుగా పుడితే పెద్దిరాజు వంశం నాశనమవుతుందని చెబుతుంది. అయినా పాపసంహారిని కూతురుగా జన్మించమని పెద్దమ్మ కోరుతుంది. అప్పటికే పెద్దమ్మకు కొడుకు ఉంటాడు. కూతురు కోసం నోము పట్టి వంశం నాశనమై పోతుందని తెలిసీ కూతురునే కావాలంటుంది. ఈ ఘట్టాన్ని జానపద కవి వర్ణించిన తీరు ఈ కింది పంక్తులలో చూడవచ్చు.

(అంతట) కల్యాణపు సోమప్పకలలోన వచ్చి
పాపసంహారివ్రతము పరగచేయుమనెను
అంతట పెద్దిరాజు పెద్దమాదేవులు
పాపసంహారి దేవళానికి పరువునవచ్చి
జలనిధిలో జొచ్చి స్నానంబుచేసి
తడి వస్త్రాలు విడిచిపొడి వస్త్రాలు కట్టి
కుడిచెయి లోనుగా వలయంబుదిరిగి
ఆదేవి సన్నిధిని అతి భక్తితోను
ప్రార్థన జేసిరి భక్తితో నిద్దరు
"ఈశ్వరిపర! పరమేశ్వరి! అన్నపూర్ణేశ్వరి!
ఓయమ్మ! ఓతల్లి! పాపసంహారి
పాపసంహారి! ఓ పరమేశ్వరి! నీవు
తన గర్భమందున తనయవైపుట్టు"
(అనిన) పాపసంహారిఅపుడు పక్కునవ్వి
"నీ గర్భమందున నేను జన్నిస్తే
నీ వంశము పెద్దిరాజు నిర్మూలమగును"
"అయితే మేలయెగాని ఆడబడుచు పుడితేచాలు"

ఇచ్చెదననివరము ఇచ్చె అమ్మ వారు
కాంతకు రెండవ గర్భంబు నిలిచె
కాంతకు పాపనూక గ్రక్కున జన్మించె .
కల్యాణ పురోహితుడు గాంగు వర్జునుడు
జాతకంబు వ్రాసెను జనలెల్ల నెరుగ''

(కాటమరాజు కథలు. 1976 : 158,159)

సహజంగా సమాజంలో కొడుకులు పుట్టాలనే ఎక్కువమంది కోరుకుంటారు. కాని ఇక్కడ పెద్దమ్మ కూతురు పుట్టాలని కోరుకుంటుంది. ఆ కూతురు వల్ల వంశం నాశనమవుతుందని తెలిసికూడ కూతురు కావాలనడంలో ఆమెకు ఆడపిల్ల పట్ల వ్యతిరేకభావం ఏమాత్రం లేదని, ఎక్కువ ఆదరభావమే ఉందని తెలుస్తోంది. ఆమె తన పసుపు కుంకుమలు, రాజ్యం, సంపద అన్నిటికంటె సంతానానికే అందులోనూ స్త్రీ సంతానానికే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చింది. ఇదిజానపద సమాజంలోని స్త్రీ ఔన్నత్యానికి ఒక నిదర్శనం.

## 5.4 పురుష దృక్పథం

### 5.4.1 పురుషుని ఇష్టాన్నిబట్టి మరణించిన స్త్రీ

తల్లి వెంగళమ్మను, ముత్తవతల్లి నారాయణమ్మను, పెదతల్లి రాజమ్మను ఏడుగురు మేనత్తలను, పెద్దకూతురు రమణమ్మను ఇతర స్త్రీలైన అచ్చమ్మ, బుచ్చమ్మ, బాలమ్మలను, తమ్ముని భార్య సుభద్రాదేవి మొ॥ రాణివాసపు స్త్రీ లందరను రంగారావు చంపినట్లుగా బొబ్బిలియుద్ధ కథాగేయంలో ఈవిధంగా వర్ణింపబడింది.

తల్లిగారిని వెంగళమ్మనే కన్నుల చూచెను
నాచేతిలో నీకు మరణం (వ్రాసె) తల్లి వెంగళమ్మ
అందరికిన్నీ వొక్క చావుగా వ్రాసినాడు బ్రహ్మ
నారాయణ నారాయణంటూనె ప్రాణంవదిలింది

ముత్తవ తల్లి నారాయణమ్మను గొంతుకకోసెను

- - - - - - - - - - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - - - - - - - - - -

బాకు తీసిగా తెరచాటు నారాయడేసినారు

ఆబాకున గుద్దు ధరణి కొరగెను సుభద్రాదేవి.

(బొబ్బిలియుద్ధం. 1956 : 97, 98)

భార్య మల్లమ్మ మాత్రం తనను చంపమని ముందుకి వస్తుంది. మరణించిన స్త్రీలలో దాసీ జనం కూడా ఉన్నారు. రంగారావు కూతురు సుందరమ్మను ఆమె భర్త నరసయ్య చంపుతాడు. ఇక్కడ పురుషుడు స్త్రీకి బ్రతికే స్వేచ్ఛకూడా లేకుండా చేశాడు. కొడుకు వెంకట్రావుని మల్లమ్మ కోట దాటిస్తుంది. ఎందుకంటే పురుషుడు కాబట్టి వంశాభివృద్ధి జరుగుతుందని, లేదా ఎప్పటికైనా శత్రువుపై పగతీర్చుకుంటాడనే ఉద్దేశం. అల్లుడు కూతురుని బాకుతో పొడిచి చంపుతున్నప్పుడు కూడా వ్యతిరేకించినట్లుగా చెప్పలేదు. స్త్రీకి భర్తతోడిదే లోకం అతను చంపితే చావాలి, బతకమంటే బతకాలి. తన భర్త నరసయ్య తనను చంపుతున్నప్పుడు సుందరమ్మకూడా వ్యతిరేకించినట్లు కనబడదు.

ఇష్టాన్ని తెలియజేయకపోయినప్పటికి రంగారావు ఆ స్త్రీల ఇష్టాన్ని తెలుసుకోకుండా చంపినట్లు మనకు తెలుస్తుంది. తనతల్లిని పెదతల్లిని మేనత్తలను కూతురుని, మరదలు సుభద్రను రంగారావు చంపుతాడు. ఈవిధంగా కోటలోని స్త్రీలను చంపివేయడం చాలా దారుణం. ఇక్కడ పురుషస్వామ్య లక్షణం, నిరంకుశత్వం మనకు తెలుస్తున్నాయి. బహుశా రంగారావు అడిగి ఉంటే ఆ స్త్రీలు జీవించడానికి తమ సుముఖతను చూపించేవారేమో కాని రంగారావు వారికి ఆ అవకాశం ఇవ్వకుండా వరుసగా స్త్రీ లందరిని చంపుతాడు. ఇది ఎంతో హృదయవిదారకమైన సన్నివేశం. భర్త జీవించి ఉంటేనే భార్య జీవించాలి, లేకపోతే మరణించాలి అనే అభిప్రాయం స్త్రీలో

ఏర్పడడానికి పురుషుడే పరోక్షంగా దోహదపడి ఉండొచ్చని పై కథవల్ల మనకు తెలుస్తుంది. దీనికి కారణం రంగారావు తన భార్య అయిన మల్లమ్మదేవి అభిప్రాయాన్ని మాత్రమే పరిగణనలోనికి తీసుకున్నాడు. కాని వేరే స్త్రీల అభిప్రాయాలను తెలుసుకోడానికి ప్రయత్నం చేయలేదు. అలా ప్రయత్నించి ఉంటే ఒక స్త్రీ అయినా జీవించడానికి అవకాశం ఉండేది.

మన సమాజంలో ఎప్పటినుంచో పురుషుడికి స్త్రీ లోబడిఉండే భావజాలం వ్యాపించి ఉంది. స్త్రీ ఏ స్వతంత్రమైన ఆలోచనలు లేకుండా పురుషుడి చెప్పుచేతల్లో ఒక బానిసగా బ్రతుకుతుంది. పురుషస్వామ్య వ్యవస్థలో పురుషునికి అనుకూలంగా జీవించేలా స్త్రీని పురుషుడు మలిచాడు. ఈ అభిప్రాయాన్ని పై సంఘటనలో చూడవచ్చు. పురుషుడు చనిపోయినపుడు అతని భార్య బలవంతంగా చనిపోవడంగాని సహగమనం చేయడంగాని ఉంది. యుద్ధంలో రాజులు ఓడిపోయినపుడు వారి భార్యలను చెరపట్టడం కూడా ఉంది.

బొబ్బిలి రాజు తాను యుద్ధంలో ఓడిపోతే రాణివాసపు స్త్రీలను శత్రురాజు ఎక్కడ చెరపడతాడో అన్న భయంతో వారిని ముందే సంహరిస్తాడు. ఇవి పురుషాధిక్య భావజాలంలో నలిగిపోయిన స్త్రీ జాతికి నిదర్శనాలు. ఇటువంటి భావాల తీవ్రలక్షణం పైన పేర్కొన్న బొబ్బిలియుద్ధ కథాసంఘటనలో కనిపిస్తుంది. స్త్రీ తనకు తెలియకుండానే పురుషాధిక్య భావజాలానికి బలి అయిపోయే లక్షణమే ఈ ఘోరానికి కారణం.

## 5.5 ఆర్థిక సంబంధాలు

### 5.5.1 ఆస్తిలో సమానవాటా

ఆవుల వలురాజుకు సింహాద్రిరాజు, పెద్దిరాజు, యరనూక రాజు, నలనూక రాజు, పోలురాజు అనే ఐదుగురు కుమారులు, కొమరక్క అనే కూతురు ఉన్నారు. పెద్దిరాజు సంతానం కోసం కల్యాణ నగరంలోని సోమేశ్వరుణ్ని పూజించడానికి నిశ్చయిస్తారు. అప్పుడు అన్నదమ్ము లందరూ ఆస్తిని తమ చెల్లెలికి కూడ తమతో సమానంగా పంచినట్లు ఈకింది గేయంలో తెలుస్తుంది

అన్నలార రొక్కముతార్పుతెచ్చి
సొమ్ములు ధనము పంపుచేయరే

- - - - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - - - -

ధనము పెట్టెలు దెచ్చి దాయనిలుచున్న
సమముగా పెట్టెలు సోల్పుగానిల్పిరి
కొమరక్క నావేళ గొబ్బున పిలచి
పేర్చిన పెట్టెలు ఎత్తుకొమ్మనిరి
ఇచ్చిన సొమ్ములెత్తుకొమ్మనిర
కావలసిన చీరలు కట్టుకొమ్మనిరి
అన్నల మాటలు ఆలించి అనియె
ఎన్నంగ పెట్టెలు ఎత్తెత్తి చూచి
పెట్టెలెత్తిన గొప్ప పెద్దదైన పెట్టె
అయిదు పెట్టెల బరువు అణగివున్నాది
అదిత్తి కొమరగిరి ఆశపాశమున
మదిరాక్షి ఎత్తుక మగిడె కూటాలకు
కూటాల నడుముకు ఉరికెను చవికె
కూటాల నడుముకు ఉరికెను చవికె
నాటకశాలలో నప్పుడు దించి
పెట్టె మూకుడు బీగములు దీసి
అష్టమూర్తిని చూచి ఆశ్చర్యపడెను
అక్కపాలను వచ్చి ఆదిమాశక్తి
అన్నల పాలు ధనము పెట్టెలు వచ్చెను
అష్టకంకణాల దుర్గను అప్పుడు చూచి
అతివేగ కొమరక్క అన్నల సముఖానకు వచ్చెను
అన్నలార నాపాలు ఆదిమాశక్తివచ్చెను

- - - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - - -

అయిదు పెట్టెల ధనము అపుడు తీసి
ఆరోపెట్టె నిండా అమరకము చేసి
ఆరోపెట్టె చెల్లెలికి అందించినారు.

1976

(కాటమరాజు కథలు : 153,154)

పెద్దిరాజు సంతానం కోసం కల్యాణనగరానికి వెళుతున్నపుడు, ఆభరణాలు ధనాన్ని అన్నదమ్ములు పంచుకోడానికి నిశ్చయిస్తారు. అప్పుడు వారు అయిదు పెట్టెలలో ధనాన్ని, ఆరవ పెట్టెలో దుర్గాదేవి విగ్రహాన్ని ఉంచుతారు. కొమరక్కను పిలిచి ఆమెకు నచ్చిన పెట్టెను తీసుకొమ్మని, నచ్చిన చీరలు కట్టుకొమ్మని చెబుతారు. కొమ్మరక్క అన్ని పెట్టెలు ఎత్తి చూసి, అన్నింటిలోకి ఎక్కువ బరువున్న పెట్టెను తీసుకుంటుంది. దానిలో దుర్గాదేవి విగ్రహాన్ని చూచి అన్నల దగ్గరకు వచ్చి ఆవిషయాన్ని చెబుతుంది. సోదరులు తమ తమ పెట్టెలలోని ధనాన్ని తీసి కొమ్మరక్క పెట్టెనిండా నింపుతారు. జానపద సమాజంలో స్త్రీకి ఆస్తిలో పురుషులతో సమానమైన భాగం ఇస్తారని, అలాగే సమానైన గౌరవం కూడా ఇస్తారని పైన పేర్కొన్న కాటమరాజు కథాఘట్టం ద్వారా గుర్తించవచ్చు.

# సామాజికం

# 6. సామాజికం

4703

## 6.1. గృహహింస

### అత్తింటి అగచాట్లు

స్త్రీ పెళ్ళైన వెంటనే ఎన్నో ఆశలతో మెట్టినింట్లో అడుగుపెడుతుంది. ఉమ్మడి ంబంలో ఆమె అనేక కష్టాలకు గురవుతుంది. ఆటువంటి స్త్రీ పుట్టింటి కొచ్చి ష్టాలను తల్లికి చెప్పుకుంటున్న వైనం ఈ కింది గేయంలో చూడవచ్చు.

నేనుండలేనమ్మ ఈకొంపలో
నేంజేయలేనమ్మ ఈ కాపురం
దమ్మరాజు మా మామ
దగ్గుతూ ఉంటాడు
సిన్నోడు నామరిది
సిటికేలేత్తుంటాడు ॥ నేనుండ ॥
అత్త ఒకటి ఉండాది
కొత్తరేణి కంపాలె
పదిమందిలో నన్ను
పట్టుకొని తంతాది ॥ నేనుండ ॥
మామ ఒకడు ఉండాడు
మంచంకోడు మాదిరిగా
నీల్లాకు నేంబోతే
నిక్కి నిక్కి సూత్తాడే ॥ నేనుండ ॥

(మునయ్య. 1992 : 103, 104)

Indira Gandhi Memorial Library
University of Hyd-46

భర్త అసమర్థుడు, మామగారు వృద్ధుడు, మరుదులు వావి వరుస లేకుండ భ్యకరంగా ప్రవర్తిస్తారు. చివరకు పాలకోసం వచ్చే పక్కింటి పిల్లవాడు కూడా స్త్రీని

# 6. సామాజికం

4703

## 6.1. గృహహింస

### 6.1.1. అత్తింటి అగచాట్లు

స్త్రీ పెళ్ళైన వెంటనే ఎన్నో ఆశలతో మెట్టినింట్లో అడుగుపెడుతుంది. ఉమ్మడి కుటుంబంలో ఆమె అనేక కష్టాలకు గురవుతుంది. ఆటువంటి స్త్రీ పుట్టింటి కొచ్చి తనకష్టాలను తల్లికి చెప్పుకుంటున్న వైనం ఈ కింది గేయంలో చూడవచ్చు.

నేనుండలేనమ్మ ఈకొంపలో
నేంజేయలేనమ్మ ఈ కాపురం
దమ్మరాజు మా మామ
దగ్గుతూ ఉంటాడు
సిన్నోడు నామరిది
సిటికేలేత్తుంటాడు ॥ నేనుండ ॥
అత్త ఒకటి ఉండాది
కొత్తరేణి కంపాలె
పదిమందిలో నన్ను
పట్టుకొని తంతాది ॥ నేనుండ ॥
మామ ఒకడు ఉండాడు
మంచంకోడు మాదిరిగా
నీల్లాకు నేంబోతే
నిక్కి నిక్కి సూత్తాడే ॥ నేనుండ ॥

(మునయ్య. 1992 : 103, 104)

Indira Gandhi Memorial Library ★ University of Hyd-46 ★

భర్త అసమర్థుడు, మామగారు వృద్ధుడు, మరుదులు వావి వరుస లేకుండ అసభ్యకరంగా ప్రవర్తిస్తారు. చివరకు పాలకోసం వచ్చే పక్కింటి పిల్లవాడు కూడా స్త్రీని

పైటలాగి ఏడిపిస్తాడు. భర్త వెర్రివాడ వడంతో ఆమెకి కష్టాలు తప్పవు. అపు డామె చేసేదిలేక పుట్టింటికి వచ్చి తన దీనస్థితిని తల్లికి చెప్పుకొని బాధపడుతుంది. నేను మెట్టినింట్లో ఉండలేను ఆకాపుర మింక చేయలేనని తల్లితో చెబుతుంది. ఇక్కడ స్త్రీ నిస్సహాయస్థితిలో ఉంది. భర్తవెర్రి వాడైనపుడు స్త్రీకి ఇంటివారి నుంచే సమస్యలు ఎదురవుతాయి. తనని తాను కాపాడుకోలేని నిస్సహాయ స్థితిలో ఆమె ఉండిపోతుంది.

పురుషాధిక్య సమాజంలో స్త్రీ ఎదుర్కోనే సమస్యలు అనేక రకాలుగా ఉంటాయని చెప్పడానికి ఈగేయం ఒక ఉదాహరణ. ఈ గేయంలో స్త్రీ ఇంటిలోని వాళ్ళతోను పోరుగింటివారితోను లైంగిక వేధింపులకు గురవుతుంది. ఎవరికి చెప్పుకోలేని, వారిని ఎదిరించలేని దుస్థితిలో ఆ స్త్రీ ఉండిపోతుంది. స్త్రీ తనకు తానుగా బతకలేకపోవడంవల్ల ఇటువంటి సమస్యలలో చిక్కుకుంటుంది.

### 6.1.2. ఇంట్లోనే రక్షణలేని స్త్రీ

స్త్రీకి శీలమే ప్రధానం. శీలం పోయిన తర్వాత ప్రాణంతో పనిలేదు. ఈభావంతో ఉండే స్త్రీ శీలం కోల్పోయే దశలో తనకు తాను ఏవిధంగా శపించుకుంటుందో ఈ కింది పాటలో తెలుస్తోంది.

- - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - -

పాపకారి నా మరిది
పట్టిపైకొంగు
ఇడువిడువో మరిది
ఇదిరీతీగాదు
ఇడిసీనా కొంగుల్లు
ఇడియాలున్నాయి
పాట్టినా కొంగుల్లా
పగుడాలున్నాయి
పాపాలు మనయింట్ల

సిరిమల్లె గౌరమ్మ చందమామా
అయినింటికిచ్చినారు చందమామా
సుక్కురారం సూరన్న చందమామా
నిద్ర లేసె పొద్దుకాడ చందమామా
మంటికడవ తీసుకోని చందమామా
మంచినీళ్ళు బాయికొచ్చె చందమామా
పోటుకడవ సేది సేది చందమామా
సేతులు పోట్లు తీసుకుండ్యా చందమామా
వగిరిచ్చ గౌరమ్మ చందమామా
వంగి కడవ అందబాయ చందమామా
బాయి బండ కడవ తగిలి చందమామా
బల్లాన ఇచ్చుకుండ్యా చందమామా
నిండు కడవ పగలంగానే చందమామా
గుండె పగిలి నివబడిపాయ చందమామా

\- - - - -

\- - - - -

అత్త - ఉత్తసేతులు వచ్చినావె ఓయికోడలా
కొత్త కడవ ఏం జేస్తివి ఓయికోడలా
కోడలు ! నేరక తప్పు సేసినాను ఓయత్తా
దుత్త వక్కలి పోయినాది ఓయత్తా
అత్త ! కడవ నీవు తెచ్చేందాక ఓయికోడలా
నా కడపలో కాలు పెట్టొద్దు ఓయికోడలా
కోడలు ! పుట్టింటి బంగరు బిందిగె ఓయత్తా
తలుసుకొని తప్పుకాయి ఓయత్తా

\- - - - -

\- - - - -

అత్త ! బయకారి మాటలొద్దు ఓయికోడలా
ఈ గడప నీవుతొక్క వద్దు ఓయికోడలా
ఆరళ్ళత్త మాటలకు సందమామా
నాతి కండ్ల నీళ్ళు పారె సందమామా
ఏడ్పు కుంట గౌరి తల్లి సందమామా
పుట్టింటికి పయనమాయ సందమామా

(మునయ్య. 1992 : 145, 146)

కోడలు మట్టికడవ తీసుకొని మంచినీళ్ళు తీసుకురావడానికి బావికి వెళుతుంది. కడవతో నీళ్ళు చేది చేతులు పోట్లు పుట్టి ఆయాసపడుతూ వంగి కడవ అందుకోబోతుంది. కడవ బావి రాయి తగిలి పగులుతుంది. కడవ పగలగానే తన గుండె పగిలినంతగా కోడలు భయపడుతుంది. కోడలు ఉత్త చేతులతో రావడం అత్త చూసి కొత్తకడవ ఏం చేశావని అడుగుంది. తెలియక తప్పు చేశాను, మన్నించు, కడవ పగిలిందని కోడలు చెబుతుంది. నీవు కడవ తెచ్చే వరకు నా గడపలో కాలు పెట్టొద్దని అత్త అంటుంది. పుట్టింటివారిచ్చిన బంగారుబిందె తలచుకొని క్షమించ మంటుంది. నీ పుట్టింటి వారిచ్చిన బంగారు బిందె నా కొడుకు కాలిగోటికి సరికాదని అత్త అంటుంది. తర్వాత అత్త ప్రశ్నలకు, సమాధానంగా పుట్టింటివారిచ్చిన వజ్రంకడవ, ఆవులమంద, అరయెకరం పొలం చూసి తనను క్షమించమని కోడలు కోరుకుంటుంది. అమ్మవలె నా తప్పు క్షమించు, అత్తవైనా నీవే అమ్మవ నుకుంటాను అంటుంది. ఎన్ని చెప్పినా అత్త కోడలిని గడప తొక్కొద్దు అంటుంది. చేసేదిలేక కోడలు పుట్టింటికి ప్రయాణ మవుతుంది.

పై గేయంలో కోడలు సహనశీలిగాను, అత్త అహంకారిగాను కనిపిస్తున్నారు. కోడలు ధనవంతుల బిడ్డ. ఆమెకి పుట్టింటివారు ఎన్నో విలువైన కానుక లిస్తారు. కేవలం ఒక మట్టికడవ పగులగొట్టినందుకు అత్త కోడలిని నిలదీసి ఆ కడవ లేకుండా ఇంట్లోకి రావద్దంటుంది. ఈ గేయం ద్వారా అత్త చిన్న విషయానికే కోడలిని బాధించే లక్షణం కలదిగా తెలుస్తుంది. తరచుగా మన సమాజంలో చెప్పుకునే కఠినాత్ములైన అత్తను, భయంతో మెలగే కోడలిని ఈ గేయంలో చూడవచ్చు. జానపద స్త్రీలలో

కొంత మంది గయ్యాళి అత్తలున్నట్లుగాను వారి చేతిలో కొంతమంది అమాయకపు కోడళ్ళు కష్టాలు పడుతున్నట్లుగాను పై గేయంవల్ల తెలుస్తుంది.

అత్తవారింట్లో కోడలు అంటే ఒక బానిస అనే భావం బలంగా పాతుకు పోయింది. ఆ కోడలు తిరిగి అత్త అయినపుడు తన కోడలిపై అధికారాన్ని చెలాయించాలని చూస్తుంది. ఇలా అత్త గయ్యాళి అనే ముద్ర పడింది. చక్ర భ్రమణంలా కష్టాలు అనుభవించిన కోడలే తిరిగి గయ్యాళి అత్తగా మారడం వెనుక, సమాజంలో స్త్రీకి స్వతంత్ర వ్యక్తిత్వము, పురుషునితో సమానత్వము లేకపోవడం కారణం.

### 6.1.4. అత్త ఆదరణలేని కోడలు

ఒక స్త్రీ తన కూతురి చేతికి కంచుబిందెను, కోడలి చేతికి మట్టికుండను ఇచ్చి నీళ్ళకు పంపుతుంది. కోడలి చేతిలో కుండ జారిపడి పగిలిపోతుంది. అపుడు కోడలిని అత్త శిక్షించడం ఈ కింది గేయంలో కనిపిస్తుంది.

ఆడపడుచు - వరణమ్మ శరణమ్మ చందమామా
వదినాడ బిడ్లమ్మా చందమామా
వరణమ్మ చేతీకి చందమామా
మట్టి కుండయిచ్చే చందమామా
శరణమ్మ చేతీకి చందమామా
కంచు కుండయిచ్చే చందమామా
వరణమ్మ బోయెనే చందమామా
వలవా నీళ్ళకైనా చందమామా
శరణమ్మ బోయెనే చందమామా
సెరవా నీళ్ళకైనా చందమామా
- - - -
- - - -
కాల్జారి వరణమ్మ చందమామా
కడవక్క లేసినే చందమామా

-　　-　　-　　-

-　　-　　-　　-

ఆడపడుచు !　　కాల్జారి వదినమ్మ చందమామా
కడవక్కలేసెనే చందమామా
కొట్టాక తిట్టాక చందమామా
కూడైన బెట్టమ్మ చందమామా

అత్త !　　కడవెట్ట గొడితివే చందమామా
నీ కడుపు కాల్నాని చందమామా
నా ముద్దు కుమ్మారి చందమామా
చేసిన యా కడవ చందమామా
గుమ్మిడి చెట్టుకింద చందమామా
కాలీన యా కడవ చందమామా
కడవా దెచ్చేదాక చందమామా
గడపా దాటానీను చందమామా

(మునిరత్నం. 1992 : 91)

నీళ్ళు తెస్తుండగా కోడలు కాలుజారి పడిపోయినపుడు చేతిలో కడవ పగులుతుంది. అపుడు వదిన తప్పు లేదు కాలుజారి కడవ పగిలింది వదినను శిక్షించ వద్దు అని కూతురు చెబుతున్నప్పటికి వినకుండ అత్త కోడలిని దూషిస్తుంది. కడవ తెచ్చే వరకు గడప దాట వద్దని ఆజ్ఞాపిస్తుంది. కేవలం ఒక మట్టికడవ కోసం కోడలిని శిక్షిస్తుంది. ఇక్కడ మెట్టినింట్లో కోడలు పడే కష్టాలు కనబడుతున్నాయి.

అత్తకు కోడలంటే చులకనభావం ఉంటుంది. అందుకే కోడలికి మట్టి కుండ నిచ్చింది. కూతురంటే ప్రేమ ఉంటుంది. అందుకే కంచుబిందె నిచ్చింది. వదినను తిట్టవద్దు, కొట్టవద్దని కూతురు చెప్పినప్పటికి అత్త కోడలిని నిందిస్తుంది. ఈ విధంగా అత్తకు కోడలిపట్ల ఉండే దుష్టబుద్ధి తెలుస్తోంది. ఆడపడుచుకి మాత్రం వదినపట్ల ఆదరభావం ఉంది. ఆడపడుచు వదినలు సుమారుగా సమవయస్కులై ఉంటారు. ఆడపడుచు ఒక కోడలిగానో, అత్తగానో ఎదిగిఉండకపోవడం చేత వదినపట్ల ఆదరణతో

ఉంటుంది. అత్తకు మాత్రం కోడలిపట్ల ద్వేషభావం ఉండడానికి కోడలు ఒక సేవకురాలిగా తన ఇంటికి చేరిందనే భావమే కారణం. సమాజంలో స్త్రీ అస్వతంత్రురాలు అనే భావానికి కోడలు ప్రతినిధి అవడం చేత పై గేయంలో అత్త పెట్టే ఆరళ్ళకు గురువుతుంది.

### 6.1.5. కోడరికం

అత్త కోడల్ని కష్టాలకు గురిచేయడం సాధారణంగా కొన్ని జానపద కుటుంబాలలో కనిపిస్తుంది. ఇంటి పనంతా కోడలి చేత చేయించి చివరికి ఆమెకి సరిగ్గా భోజనమైనా పెట్టకుండ అత్త అమానుషంగా ప్రవర్తిస్తుంది. అయినప్పటికి కోడలు అత్తకి అణిగిమణిగి ఉంటుంది. ఈ విషయం ఈ కింది గేయంలో కనబడుతుంది.

రామా రామా రామా రామా ఓ రామ రామా
నా రక్షక గుణధామా
అత్త ఉండే అద్దాలహాలు అలికీ పుయ్యాలా
మామ ఉండే మల్లేల సావిడి మల్లెలు పరపాలా
నగరికంటే నన్నూరి కడవా నెళ్ళిత్త వల్లా
మూడు దొడ్లా పేడ కళ్ళు అరిసేతా ఎత్తే
కోటి వన్నె బట్టలైనా తన ఉతికి నాదీ
కలిలేని పానామత్తా కుములాడుతుందీ
అన్నములేని పానామత్తా అల్లాడుతుందీ
దోసెడమ్మిలి పోయెత్తమ్మా ద్రామంకాపాడు
అన్నందూడ ఎత్తంగానే పలగాకి ముండా
సెలి పాలిన సెంపలు గొట్టే మేనత్తనాకు
నా సెంపలన్నా నోయలేదత్తా నీసేతులు నొచ్చేను
మెడ బట్టీ నూకే జొన్నల గాదికాడికి
మూడు ఏండ్ల ముగ్గిన జొన్నలు మునికొంగునేశా

ఎంచె మూడు మిరపకాయలే ఎదురంగా ఏశా
ఎనమల్డీ ఎన్నపూస గోరంత యిచ్చిందీ

(మునిరత్నం. 1992 : 86)

ఇంటి పనులన్నీ చేసి మూడు దొడ్ల పేడ తీసి, చాలా బట్టలుతికి, ఆకలవుతుంది దోసె డంబలి పోయమని కోడలు అత్త నడుగుతుంది. అన్నం మాట ఎత్తగానే అత్త ఆమెని చెంపమీద కొడుతుంది. అయినప్పటికి కోడలు అత్త చేతికి నొప్పి కలిగిందేమోనని బాధపడుతుంది. అత్త కోడలిని మెడబట్టి జొన్నలు గాది దగ్గరకు నెట్టి మూడేళ్ళు మగ్గిన జొన్నలు ఆమె కొంగులో వేసి, మూడు మిరప కాయలిస్తుంది. వెన్నపూస గోరంత ఇస్తుంది.

పై గేయంలో కోడలు నిద్ర లేచింది మొదలు అన్ని పనులు చేస్తుంది. ఆకలితో అల్లాడుతూ ప్రాణం నిలుపుకోడం కోసం దోసెడు అంబలి పోయమని అత్తను అర్థించడంలో కోడలి నిస్సహాయత, అత్త రాక్షసత్వం తెలుస్తున్నాయి. కోడలు అమాయకంగా అత్త చెప్పుచేతల్లో ఇంటిడి పనీ చేస్తూ జీవితం గడుపుతుందేకాని అత్తను ఎదిరించలేదు. తనను కొట్టినపుడు తిండి దొరకనపుడు ఎదురు చెప్పకుండ కష్టాలు అనుభవిస్తుంది. ఇలా కొందరు జానపద స్త్రీలు అత్తవల్ల కష్టాలు అనుభవిస్తూ దుర్భర జీవితాన్ని గడుపుతారని పై గేయంవల్ల తెలుస్తుంది. అమాయకురాలైన కోడలు ఈ గేయంలో కనిపిస్తుంది. స్త్రీ పురుషులలో స్త్రీకి ఉన్న బలహీన స్థానానికి తోడు సమాజంలో విద్య లేకపోవడం కూడా స్త్రీ పరిస్థితికి కారణంగా చెప్పుకోవాలి.

## 6.2 ప్రతిఘటన

### 6.2.1 వేశ్యావృత్తిని తిరస్కరించిన స్త్రీ

ఒక వేశ్య కూతురు అదే వృత్తిని పాటించడానికి ఇష్టపడదు. ఆమె స్వతంత్రంగా అందరి స్త్రీలలా జీవించాలని కోరుకుంటుంది. అటువంటి స్త్రీ వ్యక్తంచేసే మనోభావాన్ని ఈ కింది గేయంలో చూడవచ్చు.

మగ : నారినారి ఓనారి సుందరి
నగూమకముదానా
ఏ మకము సూసి-నా
పానము నిలువదు
బాగుండవే బాల

ఆడ : కాంతలతో సెలగాట మ్యాటికి
కాపుల పిల్లోడ
కర్మురాలు మాయమ్మ
నేనుకాదు పోరా
- - - - - -
- - - - - -

ఆడ : కాంత దగ్గర కండకావరము
మాటలు తూలకురా
కర్మురాలు మాయమ్మ బోగుము
నేను కాదు పోరా

మగ : సిక్కినావు పిల్లా, సిక్కినావు పిల్ల
సింతవనములోన

ఆడ : తి(నాని మెట్టుదెబ్బల్ తింటవు లమ్డి
కొత్త మెట్టుతోన

(మునయ్య. 1992 : 15 -17)

పై గేయంలో ఒక పురుషుడు వేశ్య కూతురుని వేశ్యగానే భావిస్తాడు. ఆమె వెంటబడి అందాన్ని వర్ణిస్తాడు. ఆమె తిరస్కరిస్తుంది. చివరికి ఆమె చింతతోపులో ఒంటరిగా ఉన్నపుడు వెంటబడతాడు. ఆమె కోపంతో ఎప్పుడూ తినని దెబ్బలు తింటావని దూషిస్తుంది. పై గేయంలో తల్లి వేశ్యావృత్తి అవలంబిస్తుంది కాని, కూతురు మాత్రం అందరి స్త్రీలలాగే గౌరవంగా జీవించాలనుకుంటుంది. వెంటబడే పురుషుణ్ణి ధైర్యంగా వెళ్లగొడుతుంది. సమాజంలో ఉన్నంతంగా జీవించాలని కోరుకుంటుంది.

వేశ్యావృత్తిలో జీవించే స్త్రీలు ఆ వృత్తి గురించి ఉన్నతంగా భావిస్తారని అనుకోనక్కరలేదు. దానికి సమాజంలో గౌరవప్రదమైన స్థానంలేదనీ వారికి తెలుసు. ఆర్థిక సామాజిక పరిస్థితులు వారిని ఆ వృత్తిలోకి నెట్టివేస్తాయి. పురుష సమాజం తనకు అనుకూలంగా స్త్రీని వేశ్యగా మలచుకొంటుంది. కాని ఆ కుటుంబాలలో పుట్టిన స్త్రీలు ఆవృత్తిలోనే ఉండాలని కోరుకోరు. సమాజంలోని ఇతర స్త్రీలలా బతకాలనుకుంటారు. సాధారణంగా వేశ్యల కుటుంబాలలోని స్త్రీల అభిప్రాయమే పై గేయంలో వ్యక్తమయింది.

### 6.2.2 భర్తకు బుద్ధి చెప్పిన స్త్రీ

భర్త చాలాకాలం భార్యను పట్టించుకోకుండా పరస్త్రీతో గడిపి కొంతకాలానికి ఇంటికి తిరిగివస్తాడు. అపుడామె భర్తకు ఏవిధంగా బుద్ధి చెబుతుందో ఈ కింది గేయంలో చూడవచ్చు.

సిలుకు పట్టీధర చీరలు తెచ్చిన వాకిలి తీయవే భామ
సిలుకు పట్టీధర చీరలు తెచ్చిన చెంచుకిచ్చిరావోయిచెంచు నిడిచిరావోయి
చెంచునిడిచిరావోయి

యిప్పి పువ్వుల దండలు తెచ్చిన వాకిలి తీయనేలక్ష్మి
నీవుయిప్పి పూవులదండలు చెంచుకిచ్చిరావోయి స్వామి మగువ
నిడిచిరావోయి

దండిన తప్పులు చాలచేసిన దండమన్న గైకొనవేలక్ష్మి
పెండ్లి కుమారుడవయినందుకు హారతి ఇదిగో స్వామీ
ఆడెవాళ్ళ కాళ్ళకు మొక్కులేదే అరుణ జ్యోతికి మొక్కితి

(చంద్రశేఖర రెడ్డి . 2 : 11)

భర్త పరస్త్రీ వ్యామోహంలోపడి భార్యను మరచాడు. కొంతకాలాని అతనికి భార్య గుర్తుకొచ్చి సిలుకుపట్టు చీరలు విప్పపువ్వుల దండలు తీసుకొని ఇంటికి వచ్చి

తలుపు తడతాడు. అపుడు భార్య తలుపు తీయకుండ అతన్ని తిరస్కరిస్తుంది.చాలా తప్పులు చేశాను క్షమించమని అతడు అడుగుతాడు. ఒకసారి పెళ్ళిఅయినా పెళ్ళికానివాడిలా స్త్రీ వ్యామోహంలో పడినందుకు అతన్ని ఆమె కొత్త పెళ్ళికొడుకని సంబోధిస్తుంది. ఈ విధంగా బుద్ధిచెప్పి భర్తను సన్మార్గంలో పెట్టడానికి ప్రయత్నంచిన జానపదస్త్రీని పై గేయంలో చూస్తాము.

మగవాడు తిరుగుబోతు అయినప్పుడు అతన్ని సున్నితంగా మందలిస్తూ సంసారాన్ని కాపాడుకునే మహిళలు జానపద సమాజంలో ఉంటారని పైగేయం ద్వారా తెలుస్తోంది. సమాజంలో పురుషాధిక్య భావాలు బలంగా పాతుకుపోవడమే మగవాడు ఇల్లు వదలిపెట్టి బయటి స్త్రీతో గడపడానికి కారణం. స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం లేని కారణంగా స్త్రీ, భర్తనే నమ్ముకొని అతనికై ఎదురుచూస్తూ అతనినే అంగీకరిస్తుంది. పై గేయంలో ఆశ్రయంకోసమో మరో అవసరానికో ఇంటికి చేరిన భర్తను భార్య కొంచెం వివేకవంతురాలు కాబట్టి మందలిస్తూ ఆహ్వానిస్తుంది.

### 6.2.3 మెట్టినింటికి తిరిగి రానన్న స్త్రీ

తెలుగుదేశంలో "కలవారికోడలు కలికి కామాక్షి" అనే గేయం చాల ప్రసిద్ధమైంది. అటువంటి సన్నివేశమే ఈ కింది గేయంలో ఉంది. చెల్లిని పుట్టింటికి తీసికెళ్ళడానికి అన్న వస్తాడు. అప్పుడు ఆమె మామగార్ని అడిగింది. ఆయన అత్తను అడగమన్నారు. ఈవిధంగా ఒకరి నుంచి మరొకరి దగ్గరకు వెడుతుంది. చివరకు మరిది దగ్గరికి ఆ కోడలు వెళుతుంది. ఆమెను వెళ్లమని తిరిగి ఎప్పుడొస్తావని మరిది ప్రశ్నిస్తాడు. అప్పుడు ఆమె చాలా గడుసుగా సమాధానం ఇస్తుంది. ఇక మీ ఇంటికి రానని ప్రత్యక్షంగా చెప్పకుండా అటువంటి సూచన వచ్చేలా మాట్లాడుతుంది. ఇదంతా ఈ కింది గేయంలో వర్ణింపబడింది.

పన్నెండు తంబాలు పడసాలిలోన
పట్టిమంచము మీద పండిండే మామ
మాయన్నలొచ్చేరు మమ్మంపుతార

యేరేరి మీయన్నలెటువంటివారు

బంగారు శాల్వాలు పట్టుపంచల్లు

యర్రగుర్రాలమ్మ తెల్లపినిగేలు

అట్లయితేనేనెరుగ మీయత్త నడుగు "మాయన్న"

గెద్ది పీటలమీద గెలిరిదేవత్త

అట్లయితెనేనెరగ బావనడుగు

భారతము చదివేటి బావపెదబావ "మాయన్న"

అట్లయితెనేనెరగ నీ మొగున్నడగు

వాడిన్ని తమలపాకవొమొగిలిరేక

అట్లయితేనేనెరగ మీమరిదినడుగ "మాయన్న"

యెద్దుల్ల మేపేటి ముద్దుల్ల మరది

వండండి వరికూడు కట్టింక "సద్ది"

యెత్తుకో బాలున్ని యెక్కు గుర్రాన్ని

పోయేకి పోతావు యెప్పుడొత్తావు

వోవదిన యెప్పుడొత్తావు

పెట్టకోడి యింకా గుడ్డు పెట్టిన్నాడు

బండమీద 'వరి' పండిన్నాడు

బంగారి కొడవలితో కోసిన్నాడు

నేనొత్త మరిది నేనొత్త మరిది

(కృష్ణా రెడ్డి.1986.51.)

కోడలు పుట్టింటికి వెళ్ళాలంటే అందరి అనుమతి తీసుకొని వెళ్ళాలి. ఒక స్త్రీ సోదరుడు ఆమెని తీసికెళ్ళడానికి వస్తాడు. అప్పుడు ఆమె అత్తమామల నడుగుతుంది. బావని భర్తని చివరికి మరిదిని అడిగి అనుమతి తీసుకుంటుంది.

ఎప్పుడువస్తావని ప్రశ్నించిన మరిదికి. కోడిపెట్ట కూత కూసినపుడు, పుంజుకోడి గుడ్డుపెట్టినపుడు, బండమీద వరిపండినపుడు బంగారు కొడవలితో కోత కోసినపుడు తిరిగి వస్తానని సమాధానం చెబుతుంది. ఇలా మెట్టినింటికి మరల తిరిగి రానన్న విషయం ఆమె ఎంతో తెలివి సమాధానంగా చెబుతుంది. పై సంఘటనలన్నీ అసంభవమైనవే కాబట్టి ఆమె మెట్టినింటికి రావడం కూడ అసంభవమని ఆమె సూచించింది. ఉమ్మడికుటుంబంలో స్త్రీ అందరి చెప్పు చేతలకి లోబడి ఉండాలి. దీనికి తోడు భర్త అసమర్థుడు అపుడు మెట్టినింటికి తిరిగిరానని చెప్పే ధైర్యాన్ని కలిగి ఉండి ఉమ్మడి కుటుంబవ్యవస్థను ప్రశ్నించిన స్త్రీ పై గేయంలోకనిపిస్తుంది.

## 6.2.4 యజమానిని ఎదిరించిన స్త్రీ

వరి నాట్లయిన తర్వాత కలుపు తీయడానికి ఆడ కూలీలను యజమాని పిలుస్తుంటే ఎండ ఎక్కువగా ఉన్నందువల్ల మేము రామని వారు బదులు చెప్పడం కింది గేయంలో ఉంది.

సంజీవ రెడ్డి : "ముంతేడు జొన్నలిత్త
ములకపూవుదండ లిత్త
వత్తారేమె కాంతలారా
కలుపు తీయనూ
కూలీలు : రాంపో సంజీవరెడ్డి
రాపు టెండకు
సంజీవరెడ్డి : ముంతెడు కొఱ్రలిత్త
ములక పూవు దండలిత్త
వత్తారేమె కాంతలారా
కలుపుతీయనూ
కూలీలు : రాంపో సంజీవరెడ్డి
రాపు టెండకు"

(కృష్ణా రెడ్డి. 1986 : 48.)

ఆడకూలీలకు ధనాశ చూపించి ఎండలో పని చేయించాలని యజమాని చూస్తాడు. కాని వారు ఎండలో పనిచేయమని చెబుతారు. అత నిచ్చే ధనానికి ఆశించకుండా తమ వ్యతిరకతను బాహాటంగా ప్రకటిస్తారు. సాధారణంగా జానపద స్త్రీలలో యజమానికి లోబడి శ్రమను లెక్కచేయకుండ అమాయకంగా పని చేసేవారే కనిపిస్తారు. అలా కాకుండ కొందరు స్త్రీలు, పనిచేయడం తమకిష్టం లేదని యజమాని మాటను లెక్కచేయకుండ పనిలోకి వెళ్ళకపోవడం కూడ ఉంటుందని పై గేయం ద్వారా తెలుస్తోంది. జానపద స్త్రీలు తమ భావాలను ఎవరికి భయపడకుండా స్వేచ్ఛగా ప్రకటిస్తారని తెలుస్తోంది.

### 6.2.5 భూస్వామిని ధిక్కరించిన స్త్రీ

చాకలి స్త్రీ ఏటిలో బట్టలు ఉతుకుతూ ఉంటుంది. అపుడు ఒక భూస్వామి ఆమెని పిలుస్తాడు. అపుడామె అతన్ని ఎదిరించిన వైనం కింది గేయంలో ఉంది.

ఏట్లె చాకలిది - ఎన్నియాలో
ఈల బెట్టుతుకంగ ఎన్నియాలో
ఈలవిని ఆరాజు ఎన్నియాలో
బంట్ల దోలిండు ఎన్నియాలో
రావె చాకలిదాన ఎన్నియాలో
మారాజు బిలుస్తాండు ఎన్నియాలో
రాజన్న మాటలకు ఎన్నియాలో
రాదిరదయ్య ఎన్నియాలో
పోదీరదయ్య ఎన్నియాలో

(లింగారెడ్డి. 1982 :143.)

పై గేయంలో ఎంతో ఉత్సాహంతో బట్టలు ఉతుకుతున్న చాకలి పడుచును తోవవెంట వెళుతున్న భూస్వామి చూచి పనివాళ్లని పంపి ఆమెని పిలుచుకుని రమ్మంటాడు. ఆమె భూస్వామి అధికారానికి భయపడక తనకు తీరిక లేదని చెపుతుంది.

చాకలిస్త్రీ భూస్వామి ఆజ్ఞను ధిక్కరించగల ధైర్యం గలది. జానపదస్త్రీలలో కొందరు భూస్వాముల లేదా ధనవంతుల దౌష్ట్యానికి బలయ్యేవారు ఉండగా కొందరు వారి మాటను లెక్కచేయని ధైర్యవంతులుగా కూడా ఉంటారని పై గేయం ద్వారా తెలుస్తోంది.

### 6.2.6 కూలీకై భూస్వామిని నిలదీసిన స్త్రీ

స్త్రీలు పైరు నాటటానికి వస్తే తూమెడు జొన్నలు మొ॥ ఇస్తామని రైతులు ఆశ చూపినట్లు కింది గేయంలో వర్ణింపబడింది.

తూమడతూమడ జొన్నాలిస్తము
జొన్నా పువ్వుల సీరాలిస్తము
వసారే మమ్మ పైరు నాటికి నాయక్కల్లార
వస్తారేమమ్మ పైరు నాటికి

అని స్త్రీలకు భూస్వామి ఆశచూపిస్తాడు. కాని స్త్రీలు వాటికి లోబడకుండ శ్రమకు తగిన ఫలితాన్ని ఇవ్వమని కింది విధంగా అడుగుతారు.

తూమడ తూమడవడ్లా ఇచ్చి
సాలికి తగినీపైరే ఇస్తే
వస్తావన్నా పైరు నాటికినాయన్నలారా
వస్తామన్నా పైరు నాటికి - అని

(సీతారాం. 1998 : 40,41)

కూలీచేసైనా కడుపునిండా తిండి తినాలన్నదే వారి తాపత్రయం. చీరలకంటే తూమెడు వడ్లు ఇచ్చి సాలుకి తగిన వడ్లు ఇమ్మని అడుగుతారు. ఇలా జీవితం ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సాగడానికే స్త్రీ లెక్కువ ప్రాధాన్యత ఇస్తారు.

ఈ గేయం ద్వారా జానపద స్త్రీలలో కొందరు కూలి డబ్బులకోసం యజమానిని ధైర్యంగా అడగగలరని తెలుస్తుంది. యజమానులను ప్రశ్నించాలి, శ్రమకు తగిన ఫలితం తీసుకోవాలి అనే చైతన్యం స్త్రీలకి ఉన్నట్లుగా గుర్తించవచ్చు.

### 6.2.7 అత్తను ఎదిరించిన కోడలు

సాధారణంగా అత్త చెప్పుచేతుల్లో కోడలు ఉంటుంది. అత్త పెత్తనం మరీ ఎక్కువైనపుడు కూడా కోడలు తిరగబడటం చాలా అరుదుగా ఉంటుంది. మాటకు మాట చెపుతూ ఇద్దరూ వాదులాడడం అక్కడక్కడ కనబడుతుంది. ఈ కింది గేయంలో అత్తను కోడలు ఎదిరించిన సన్నివేశం కనిపిస్తుంది.

అత్త : ఉట్టిమిందానేతి దుత్తా వొరిగిందేమే కోడలా
కోడలు : పాతా నీమిండా గోళ్ళకు పోస్తినత్తమ్మా
అత్త : ఒకటంటే రెండంటావే వాదులమారి నాకోడలా
సేనికబోయిన నీ మొగుడూరాని సెప్పి సూద్దామి
కోడలు : సెప్పీ సూడత్తమ్మా నాసెయి బాడే తమాషాచూడు
సెయి బట్టీ నామొగుణ్ణి నీవు సేసేవత్తమ్మా తౌడి సేసేవత్తమా
- - - - - - - - - - - - - -
- - - - - - - - - - - - - -

(మునిరత్నం. 1992 : 89)

ఉట్టిమీద ఉన్న నేతికుండ ఒరిగిందేమని అత్త అడిగితే, నిన్నుంచుకున్న పాతవాడికి పోశానని కోడలంటుంది. ఒకటంటే రెండంటున్నావు చేనుకి పెళ్ళిన నీమొగుణ్ణిరానీ చెబుతానని అత్త అంటుంది. చెప్పి చూడు నా చేయి చెసే తమాషా చూడంటుంది కోడలు. వీధిలో తిరగొద్దని కోడలిని అత్త శాసిస్తుంది. నిన్న గోడలు దూకింది నేగాదత్తమ్మా అని కోడలంటుంది. నిన్న దెచ్చిన కొత్తకుండ ఎలా పగులగొట్టావంటుంది అత్త. కుక్క కూతలు కూయబోకు నక్క అరపులు అరవబోకు అని, కుమ్మరవాని పచ్చికుండ నిన్నెవరు తెమ్మన్నారని కోడలంటుంది.

పై గేయంంలో అత్తనుకోడలు ఎదిరించిన సంఘటన కనిపిస్తోంది. కోడలు ఇక్కడ పరిస్థితులకు తలవంచి తన స్థితి ఇంతే అని కృంగిపోకుండా, అత్తను ఎదుర్కొని ఆమెకు బుద్ధి చెప్పగల సమర్థురాలిగా చెప్పవచ్చు.

### 6.2.8. అత్తింటివారి చావు కోరిన స్త్రీ

ఒక స్త్రీ వివాహమైన తరువాత ఎటువంటి స్వేచ్ఛ లేకుండా జీవితం గడపవలసిన పరిస్థితి ఏర్పడింది. ఆమె ఏపని చేయాలన్నా అత్తమామల, తోడికోడళ్ల, బావగారల అనుమతి తీసుకోవలసివస్తుంది. చివరికి ఆమె పుట్టింటికి వెళ్ళడానికి కూడా అంతే. అటువంటి పరిస్థితులకు విసిగిపోయిన స్త్రీ మనస్తత్వం ఈకింది గేయంలో కనబడుతుంది.

దీపాలి పండుగలు దిమ్మ దిమ్మంగ్రడు - సీరామరామసెంగ్రద
సూడంగ సూడంగ ఎవ్వరొచ్చేరు - సీరామసెంగ్రద
సూడంగ సూడంగ అన్నలొచ్చేరు - కాళ్ళకు నీళ్లిచ్చి కన్నీళ్లు దీసె
ఎందుకూ కన్నీళ్ళు ఏమికష్టాలు - మీయత్తా నడిగితే తోలుకొనిపోదు
వంట శాలలున్న ఓయత్తగారు - మాయన్న లొచ్చింగ్రడూ మము దోలరమ్మా
ఏరిమీయన్నలు ఏవిగుగ్రాలు - బంకుల్లయన్నలు బయట గుగ్రాలు
పెట్టుకో సొమ్ములు కట్టుకోసీరా - పోతె పోతివిగాని మల్లెన్నడొస్తవు
ఏటిమీద ఎగ్రజొన్న పండిన్ననాడూ - ఏడుపుట్ల మనగరిసె నిండిన్న నాడూ
పాటిమీద పచ్చన్న పండిన్ననాడూ - పాదిపుట్ల మనగరిసె నిండిన్ననాడూ
నక్కల్లు నాగుండ్లు దున్నిన్ననాడూ - కుక్కల్లు గుంటుకలు కొట్టెన్ననాడూ
కుందేలు సద్దులు మోసిన్ననాడూ - వరిపొట్టు సేతాడు పేనిన్ననాడూ
మాయత్తా మామామ సచ్చిన్ననాడూ - తడిబట్ట స్నానాంకందొచ్చేను
సీరామసెంగ్రద

(వెంకటరెడ్డి. 1997 : 12, 13)

దీపావళి పండుగకు చెల్లెలిని తీసికెళ్ళడానికి ఆమె అన్నలొస్తారు. ఆ విషయం చెప్పి అత్తని, మామని, బావని, తోడికోడలిని, చివరికి మరిదితో సహా అందరిని పుట్టింటి కెళ్ళడానికి అనుమతి కోరుతుంది. వారందరు అనుమతి ఇచ్చే బాధ్యతను ఒకరిపై ఒకరు నెట్టుతూ తప్పించుకుంటారు. అపుడు ఆమె భర్త నడుగుతుంది. భర్త ఆభరణాలన్నీ అలంకరించుకొని వెళ్ళమంటాడు. మళ్ళీ తిరిగి ఎపుడొస్తావని భర్త ఆమెని

ప్రశ్నిస్తాడు. అపుడు ఆమె ఏటిమీద ఎర్రజొన్నలు పండి, ఏడుపుట్లు పట్టే మన గరిసె నిండినపుడు, పాటి మీద పదిపుట్ల పచ్చజొన్నలు పండి మన గరిసె నిండినపుడు, నక్కలు నాగలి దున్నినపుడు, కుందేలు సద్దిమోసినపుడు, వరిపొట్టుతో తాడు పేనినపుడు, మా అత్తమామలు చనిపోయినపుడు తడిబట్ట స్నానాలకు వస్తానని చెబుతుంది.

అత్తవారింట్లో వైవాహిక జీవితంలో స్వేచ్ఛలేక దుర్భరంగా ఉండడంవలన స్త్రీ విరక్తి చెంది పైవిధంగా మాట్లాడినట్లు తెలుస్తోంది. పురుషాధిక్య భావజాలం కుటుంబంలోని స్త్రీని అనేక కష్టాలకు గురిచేసింది. ఇది కుటుంబంలోని కోడలి పాత్రలో కనిపిస్తుంది. అత్తవారిల్లంటే నరకం అనే భావం పాతుకుపోయింది. ఎపుడు అత్తవారింటినుంచి బయటపడి స్వేచ్ఛగా జీవిద్దామా అని కోడలు అనుకునేటంత స్థితి ఏర్పడింది. అందువల్లనే పై గేయంలో కోడలు పుట్టింటికి వెళ్ళే అవకాశం వచ్చినప్పుడు తిరిగి అత్తవారింటికి రాకూడదనే ఆలోచనకు వస్తుంది. లదే జరిగినట్లైతే వాళ్ళ చావునే కోరుకుంటుంది. దీనివలన జానపద సమాజంలో స్వేచ్ఛగా జీవించే స్త్రీతోపాటు పురుషాహంకారానికి బందీఅయిన స్త్రీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

(చూడు

## 6.3. ప్రబోధం

### 6.3.1 భర్తను సన్మార్గంలోకి నడిపించిన స్త్రీ

ఒకస్త్రీ తన భర్త కోడిపందేలకు వేళతానంటే దానివల్ల జరిగిన నష్టాన్ని గుర్తుచేసి వెళ్ళవద్దని ఈవిధంగా హెచ్చరిస్తుంది.

మగ    కోపులేమొతగ్గినాయి
కొమ్మలేమొహెచ్చినాయి
పోయచ్చ జానకి
కోడిపందెమూ నేను
చూసెచ్చ జానకి
కోడిపందెము

ఆడ     ముక్కులోటి ముక్కర
        కోడుపుంజుల పాలాయ

మగ     - - - - - - - - - - - -

ఆడ     సెవుల్లోటికమ్మలు
        కోడుపుంజులపాలాయ

మగ     - - - - - - - - - - - -

ఆడ     మెడల్లోటి ఆరాలు
        కోడుపుంజుల పాలాయ

        - - - - - - - - - - - -

ఆడ     నడుముకున్న వడ్యాణం
        కోడి పందెంపాలాయ

        - - - - - - - - - - - -

ఆడ     కాల్లలోటి కడియలన్ని
        కోడిపుంజుల పాలాయ

        - - - - - - - - - - - -

(మునయ్య. 1992 : 104,105)

పై గేయంలో తన చెవికమ్మలు, మెడలో హారాలు, నడుముకి వడ్డాణం, కాళ్ళ కడియాలు కోడిపందాల పాలయ్యాయని చెబుతూ ఆ వ్యసనం మానమని భర్తను భార్య వేడుకుంటుంది. జరిగిన నష్టాన్ని ఆమెఏకరువు పెట్టి కోడిపందాలకు వెళ్ళవద్దని భర్తను కోరుకుంటుంది. ఇది ఈగేయంలో వర్ణింపబడింది.

పురుషాధిక్య భావజాలం కారణంగా మగవాడికి విచ్చలవిడితనం కలిగి దుర్వ్యసనాలు, కుటుంబాన్ని పట్టించుకోకపోవడం అలవడ్డాయి. అటువంటి భర్తను సన్మార్గంలో పెట్టి కుటుంబాన్ని చక్కదిద్దుకొనే స్త్రీలు ఉంటారని పైగేయం ద్వారా తెలుస్తోంది.

### 6.3.2 ఆడదాని బ్రతుకు అరిటాకువంటిది.

అత్తవారింటికి వెళుతున్న కూతురితో తల్లి అక్కడ ఏవిధంగా నడుచుకోవాలో చెప్పడం కింది గేయంలో కనిపిస్తుంది.

సెలవిచ్చెమాయమ్మ। సెలవిచ్చెనావమ్మ
చెలిగి మీ అత్తింట బుద్ధిగానుండమ్మ
యెవ్వరే మాడిన ఎదురాడకమ్మ
వీధిలో నిలిచుండి విరులవిరబోయకు
పలుమారు పలుదెరచి నవ్వబోకమ్మ
పరమాత్మ్మతో గూడి పడతి నీవుండు
ఆకలీవుంటేను అడుగబోకమ్మా
అత్తగారితో పోరు చేయబోకమ్మా
నాతోటి చేసిన మంకుపోరెల్ల
యెరుగని అత్తింట సేయబోకమ్మ
ఆడదాని బ్రతుకు అరిటాకువంటిది
అడకువతో అందరిలో మెలగిరావమ్మా

(నరసింహశాస్త్రి ప్రయాగ . 1960 : 30)

'అత్తింటిలో అణకువతో ఉండు, ఎవ్వరు ఏమన్నాసరే ఎదురు మాట్లాడవద్దు, వీధిలో నిలబడి కురులు విప్పుకోవద్దు, ఎక్కువగా నవ్వవద్దు, భర్తతో బుద్ధిగా మసలుకో, ఆకలి వేసినా సరే అడగకు, అత్తగారితో తగవులాడవద్దు, పుట్టింటిలో నన్ను అల్లరి పెట్టినట్లుగా మెట్టినింట్లో చేయవద్దు, ఆడదాని బ్రతుకు అరటాకు వంటిది'. అని ఒక తల్లి కూతురుతో చెబుతుంది. పై గేయాన్ని విశ్లేషించడం ద్వారా రెండు అంశాలు తెలుస్తున్నాయి.1. సమాజంలో స్త్రీకి ఉన్న స్థానం. 2. అత్తవాతింట్లో కోడలికున్న స్థానం. సమాజంలో పుట్టుకచేత స్త్రీ పురుషులు సమానమే అయినా జీవించే పద్ధతుల్లోను, మనుషుల మధ్య సంబంధాలలోను స్త్రీ తక్కువగా ఉండడం, పురుషు డెక్కువగా

ఉండడం చూస్తాము. స్త్రీ పురుషుడికి లోబడి ఉండవలసిన పరిస్థితి కనిపిస్తుంది. స్త్రీ పై పురుషుడికి అధికారం ఉంటుంది. ఈ విధంగా ఉండడం చేత సమాజంలో స్త్రీకి కొన్ని ఆంక్షలు ఏర్పడ్డాయి. దీనివల్ల కుటుంబంలో స్త్రీ పురుషుడి చెప్పుచేతల్లో ఉండాలి. ఆమె స్వతంత్రంగా ఏనిర్ణయం తీసుకోకూడదు. అన్నిరకాల సేవలు చేస్తూ పురుషుణ్ణి సంతోషపెట్టాలి మొ॥ స్త్రీ పాటించవలసిన నియమాలు. వీటి అన్నిటా పురుషుడిదే పైచేయి.

ఇక స్త్రీ కోడలిగా అత్తవారింటికి వెళుతున్నప్పుడు ఇంకా ఎక్కువగా ఆంక్షలకు గురవుతుంది. స్త్రీ పురుష సంబంధమైన ఆంక్షలతోపాటు అత్త ఆడపడుచులపరంగా కూడా మరికొన్ని ఆంక్షలు ఉంటాయి. అత్తవారింట్లో కోడలు స్వేచ్ఛగా మెలగలేదు. వీధి అగుగుమీద నిలబడి కురులు దువ్వుకున్నా నవ్వినా ఇంట్లో తన ఇష్టాన్ని ప్రకటించినా, అత్త ఆడపడుచు వంటివారు ఓర్వలేకపోవడం కనిపిస్తుంది. ఇటువంటి సమాజంలో స్త్రీ పట్ల ఉండే వివక్షతోపాటు కుటుంబంలో కోడలిపట్ల ఉండే వివక్షకూడ కలసి మొత్తం మీద స్త్రీ కష్టాలకు గురి అవ్వడాన్ని పైగేయం ద్వారా తెలుసుకోవచ్చు. ఆడపిల్ల అత్తవారింట్లో ఎక్కువ జాగ్రత్తగా మసలుకో లేకపోతే ఇంట్లో వారందరు పెట్టే హింసకు గురికావలసి వస్తుంది. అటువంటప్పుడు సమాజం కూడ ఆమెకు అండగా నిలవకుండా ఆమెదే తప్పు అని చెబుతుంది. ఇటువంటి భావం సమాజంలో బలంగా పాతుకుపోవడం చేత తల్లిదండ్రులు ఆడపిల్లకు అత్తవారింట అణకువతో మెలగాలని చెప్పడం, ఆడపిల్ల బ్రతుకు అరిటాకు వంటిదని సూచించడం పై గేయంలో వ్యక్తమయ్యాయి.

(చూడు

### 6.3.3 మద్యపానం వద్దని హితవు చెప్పిన స్త్రీ

ఒక స్త్రీ కుటుంబ సభ్యులకు ఏవిధంగా నీతిని బోధిస్తుందో ఈ కింది గేయంలో చూడవచ్చు.

దొండొమే దొండొమే సాదా జానొలోరా
పొండి లోరో వినొరొండయ్య

॥దొండొమె॥

రోయెతాగె సోయె రొలందరు
కొంపలొమ్మెకొనె పోవాసున్నారో
సోరోమె కొక్క రొండొమె పెట్టి
సల్లొంగొ సాగొనె నయ్య సంసారోయె

॥దొండొమె॥

బంగేతోగ తోగ మెనకొలగొరొమొ
ఏటోపోలు సేసి నోరో కొదొఅన్నో
మొనో కొన్నేటి కొరొలో సాలోకన
సెడో యెల నోటితో యెల్లుగొల్లు
గొల్లొ సేసోని బజారో పారైనోరో

(వేంకటేశ్వర్లు. 1998 : 239)

మత్తు పానీయాలకు అలవాటుపడి కొంతమంది ఇళ్ళమ్ముకొని వెళ్ళిపోతున్నారు. సారాయి మానేస్తే సంసారం చల్లగా సాగుతుంది. సారాయి తాగి తాగి ఇంటి గౌరవం ఏటిపాలు జేస్తున్నారు. ఉన్న కరువుకి చెడు అలవాట్లకి ఇల్లుగుల్ల చేసుకుని బజారుపాలవుతున్నారు. అలా అవకండని ఒకస్త్రీ పురుషులకు నీతిని బోధిస్తున్నట్లుపై గేయం వల్ల తెలుస్తుంది.

దీని ద్వారా పురుషులను మంచి మార్గంలో నడిపించే స్త్రీలు జానపద కుటుంబాలలో ఉంటారని తెలుస్తుంది. మగవాళ్లు దురలవాట్లకు బానిసలవడం ఆడవాళ్లు కుటుంబ భారాన్ని వహించడం కొన్ని జానపద కుటుంబాలలో ఉంటుంది. కొందరు వివేకవంతులయిన స్త్రీలు పురుషులను మద్యపానం నుంచి దూరం చేయడానికి చేసిన ప్రయత్నం పై గేయంలో వర్ణిపబడింది.

### 6.3.4 వేశ్యలవద్దకు పోవద్దని హితవు చెప్పిన స్త్రీ

చెడుమార్గంలో నడుస్తున్న భర్తను సన్మార్గంలో నడిపించడానికి స్త్రీ ప్రయత్నించిన వైనం ఈ కింది గేయంలో తెలుస్తుంది.

బీడీలు తాగుమన్నా
మీసాలు దిద్దుమన్నా - రాజన్నా
లంజాల మరువుమన్నా
- - - - - - - - - - - - - -
- - - - - - - - - - - - - -
బీడీలు తాగాలేనే
మీసాలు దిద్దాలేనే - కళావతి
లంజాల మరువాలేనే
సిగరెట్టు తాగుమన్నా
సినుమ్మాకెళ్ళుమన్నా - రాజనా
లంజాల మరువాలేనే
ఓటర్ల తినుమన్నా
మోటర్ల వందూమన్నా - రాజన్నా
లంజాల మరువుమన్నా
ఓటర్ల తినాలేనే
మోటార్ల వండలేనే కళావతి
లంజాలమరువాలేను

(లింగారెడ్డి. 1982 : 191)

పై గేయంలో జానపద స్త్రీ తన భర్తకి హితవునుపదేశిస్తుంది. పురుముల చెడు అలవాట్లు అన్నింటిలోకి స్త్రీలోలత్వం భరింపరానిది. అది భార్యాబిడ్డల్ని దూరం చేసి ఆరోగ్యాన్ని పాడుచేస్తుంది. ఇక్కడ భార్య భర్తనుద్దేశించి బీడీలు తాగమంది, సినిమాలు చూడమంది, హోటల్‌కి వెళ్ళమంది. కాని వేశ్యల దగ్గరకు మాత్రం వెళ్ళవద్దంది. వేశ్యలవల్ల కుటుంబం నాశనమైపోతుందని ఆమె భర్తను చక్కదిద్దడానికి చేసిన ప్రయత్నం పై గేయం వల్ల వ్యక్తమయింది.

సాధారణంగా జానపద స్త్రీలు అమాయకులు, విద్యావంతులు కారు. భర్త చెప్పు చేతల్లో ఉంటూ శ్రమిస్తూ జీవితం గడుపుతారు కాని భర్తను సరిదిద్దగల సామర్థ్యం గలవారుకాదు. అక్కడక్కడ జానపద స్త్రీలలో కూడా తమ భర్తలు చెడు మార్గంలో తిరుగుతూ ఉంటే వారిని చక్కదిద్ది సన్మార్గంలో నడచుకొనేటట్లు చేయగలవారు ఉన్నారని పై గేయం ఆధారంగా తెలుసుకోవచ్చు.

### 6.3.5 కూతురికి తల్లి హితబోధ

తల్లి కూతురికి పెళ్ళిచేసి అత్తవారింటికి పంపుతూ అత్తింట్లో ఎలా మెలగాలో బోధిస్తుంది.

పోయి రావమ్మా కూతురా పోయిరావమ్మా
పోయి మీ అత్తింటికి కీర్తి దేవమ్మా
ఈశ్వరుని కృపచేత నిన్ను గంటినమ్మా
రాముని కృపచేత అప్పగించితినమ్మా
అత్తమామల మాట అడుగుదాటొద్దు
బావలను మరుదులను భక్తితో చూడమ్మా
పొరిగింటి కాడికి పోవద్దు తల్లిరో
మతిమంతురాలవై మంచిమాటదే మాయమ్మ పోయిరా

(మునిరత్నం. 1992 : 80,81)

పై గేయంలో స్త్రీ ఈశ్వరుని కృపచేత కూతురుని కన్నానని, రాముని కృపచేత అత్తవారింటికి అప్పగించానని, అత్తింటికి పోయి కీర్తిని తెమ్మని కూతురితో చెబుతుంది. 'అత్తమామల మాటకు ఎదురు చెప్పవద్దు. బావలను, మరుదులను భక్తితో చూడు. పొరిగిళ్లకు వెళ్ళవద్దు. బుద్ధిమంతురాలవై మంచిపేరు తీసుకురా' అని చెబుతుంది. కూతురు మెట్టినింట్లో ఎపుడైనా దురుసుగా ప్రవర్తిస్తుందేమోనని తల్లి ముందుగానే కూతురిని హెచ్చరిస్తుంది. కూతురి చెడుప్రవర్తన వల్ల తల్లికి అప్రతిష్ట

మెట్టినింట్లో ఆమె చక్కగా సంసారం చేస్తే పుట్టింటి గౌరవ ప్రతిష్టలు పెరుగుతాయి. కాబట్టి తల్లి కూతురిని హెచ్చరిస్తుంది.

పెళ్లైన స్త్రీ అత్తవారింటికి వెళ్లి అక్కడ వారి చెప్పుచేతల్లో ఉండడం తరతరాలుగా వస్తున్న సంప్రదాయం. ఆవిధంగా మెలగవలసిందిగా తల్లి బిడ్డకు చెప్పడం అన్ని కుటుంబాల్లోనూ మామూలే. జానపదులలో ఉన్న ఈ లక్షణాన్ని పై గేయంలో చూడవచ్చు.

## 6.4 విజ్ఞత

### 6.4.1 భర్తకు నష్టాలను తెలియజేసిన స్త్రీ

ఒక స్త్రీకి భర్తపైన అమితమైన ప్రేమ. అతడు పొరుగూరికి వెళ్ళి డబ్బు సంపాదిస్తానంటాడు. అక్కడికి వెళితే కలిగే నష్టాలన్నింటిని భార్య ఈ కింది గేయంలో భర్తకు తెలియజేస్తుంది.

అతడు : ధర్మారం పోతానే రాజముద్దులగుమ్మా
నారాణి నారాణి నారాజ నిమ్మలపండ!
- - - - - - - - - - - - - -
- - - - - - - - - - - - - -
నీకు కాల్ల కడిల్ సేయిత్తా - రాజముద్దులగుమ్మా
నీకు కొప్పు బిల్లల్ సేయిత్తా - రాజముద్దులగుమ్మా
- - - - - - - - - - - - - -
- - - - - - - - - - - - - -

ఆమె : ధర్మారం పోతేను - ఒకటమ్మ ఈదింది
రెండమ్మ ఈదింది - మూడమ్మ ఈదింది
ఈది తటు పోయినావో - ఇట్టిట్ల సూసినావో

కన్నుగిన్ను కొడతారు - సిన్నంగ పిలుత్తారు

సీకటింట్లోనెడతారు-జేబిలోసేయేతారు

ఆత్రపడి పోయ్‌నావా

ఆసుపత్రి పాలయ్‌తావ్

అతను : - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - -

ఆమె : ధర్మారం తిరుణాల్లో - సీట్లాట అంటారు

సిత్తాట అంటారు - వత్తాట అంటారు

నక్కముట్ట అంటారు - తిప్పుడు బిళ్ళలంటారు

వత్తిపండు సేత్తారు - ఆటకు ఒప్పిత్తారు

కాసులన్ని గుంజుకోని కంట కారం కొడతారు

- - - - - - - - - - - - - -

(మునయ్య. 1992 : 153, 155)

భర్త ధర్మవరం తిరుణాళ్లకు వెళ్ళి డబ్బు సంపాదించుకొస్తానని భార్యకు చెబుతాడు. ఆ డబ్బుతో వెండి కొని కాళ్ళకు కడియాలు చేయిస్తానని అంటాడు. అప్పుడు ఆమె భర్తతో ధర్మవరంలో ఒకటమ్మ వీధి, రెండమ్మ వీధి, మూడమ్మ వీధి అని ఉన్నాయి. ఆ వీధుల్లోకి వెళితే కన్నుకొట్టి పిలిచి చీకటింట్లో పెట్టి జేబులో ధనమంతా దోచుకుంటారు. నీవు ఆత్రుతపడి పొందు కలిపితే ఆసుపత్రి పాలవుతావని చెబుతుంది. ఒకటమ్మ పిలిస్తే శుక్రవారమంటాను. రెండమ్మ పిలిస్తే పెళ్ళయ్యిందటాను. పై జేబులో డబ్బంతా లోపల జేబులోపెట్టుకుంటానని అతను అంటాడు. ధర్మవరం తిరుణాళ్ల పేకాట, సిత్తాట, వత్తాట, నక్కముట్ట, తిప్పుడుబిళ్ళ ఆటలుంటాయి. ఎలాగైనా ఆటకు ఒప్పించి డబ్బంతా దోచుకుంటారని భార్య భర్తతో చెబుతుంది. పేకాట ఆడి చింతల్లో పడలేను, సిత్తాట ఆడి చిక్కుల్లో పడలేను, నక్కముట్టి ఆడి ఒక్కపొద్దులుండలేను, తిప్పుడుబిళ్ళలాడి తిప్పలు పడలేను. వాళ్ళు చేసేమాయలకు

వళ్ళు మరిచిపోను. అనుమానపడకు నన్ను ధర్మవరం పంపించు. నీకు దండం పెడతానని భర్త భార్యతో అంటాడు.

పై గేయంలో భార్య తెలివైనది. ధర్మవరంలో ఏమేమి ఆటలుంటాయో అక్కడ వేశ్యా వాటికల్లో స్త్రీలు ఏవిధంగా మోసం చేస్తారో భర్తకు కళ్ళకు కట్టినట్లుగా తెలియజేస్తుంది. చివరకు అక్కడ ఉన్న స్త్రీలతో పొందుకలిపితే శారీరకమైన వ్యాధులొచ్చి ఆస్పత్రి పాలవుతాడని అంటుంది. డబ్బు లేకపోయినా భర్త ఎటువంటి వ్యసనాలకు లోనుకాకుండా తనకెదురుగానే ఉండాలని భార్య భావిస్తుంది.

సహజంగా స్త్రీలకు వస్తుకాక్ష ఎక్కువగా ఉంటుంది. భర్త ధర్మవరం తిరునాళ్లకు వెళ్ళి భార్యకు ఆభరణాలు తెస్తానంటే ఆమె వద్దని వారిస్తుంది. అతనికి హితవు బోధిస్తుంది. ఇలా పై గేయంలో స్త్రీ విజ్ఞురాలుగా కనిపిస్తుంది. స్త్రీ ఆర్థికపరమైన సామాజిక పరమైన సమస్యల గురించి చెబుతుంది. పరస్త్రీల వ్యామోహంలో పడితే అనారోగ్యం పాలవుతాడన్న విషయం కూడా చెబుతుంది. ఇక్కడ స్త్రీ పురుషునితో సమానమైన తెలివితేటలు, సామర్థ్యం కలిగిఉండి భర్తకు తగిన సూచనలివ్వగలిగి ఉందని తెలుస్తుంది.

### 6.4.2. భర్తకు ఉపాయం చెప్పిన స్త్రీ

జానపద స్త్రీ ఎంతో వివేకంతో ఆలోచించి భర్తకి ధైర్యాన్ని చెబుతుంది. ఏ పంట పండిస్తే ఎలాంటి నష్టం వస్తుందోనని భర్త ఆలోచిస్తున్నపుడు ఇంటిలో వస్తువు లమ్మైనాసరే వ్యవసాయం చేయవచ్చని ఆమె భర్తని ప్రోత్సహించడం ఈ కింది గేయంలో చూడవచ్చు.

భార్య : ఊరు ముంద్రాసేను దుందామా నాసామిగా
ఉర్లగెడ్డా నాటుకుందామా
నాసామిగా ఉర్లగెడ్డా నాటుకుందామా

॥నాసామిగా॥

భర్త : ఉర్లగెడ్డా నాటుకుంటేను ఓపాపా
పన్ను రూకలు పైన బడితేనూ
నాపాపా పన్ను రూకలు పైన బడతాయి

॥నాపాపా॥

భార్య : పన్ను రూకలు పైనబడితేనూ
నాసామిగా సందె బిందెలమ్మి కడదామి

॥ నాసామిగా॥

భర్త : సందె బిందెలమ్మి కడితేను
ఓపాపా మీవోళ్ళు నిన్ను దిట్టరా ॥ఓపాపా॥

భార్య : మావాళ్ళు నన్ను దిడితేను
నాసామిగా బాయిలో బడిపోయనంటా ॥నాసామిగా॥

భర్త : బాయిలో బడిపోయనంటేను
ఓపాపా పూడు నీళ్లా తోలమంటారు ॥ ఓ పాపా॥

భార్య : పూడు నీళ్ళు తోడమంటేను
నాసామిగా సేపామింగేసే నంటేనూ ॥నాసామిగా॥

భర్త : ఓపాపా సేపనైనా పట్టమంటారు ॥ ఓ పాపా ॥

భార్య : సేపనైనా పట్టమంటేనూ
నాసామిగా పూటిలో పూడిపోయనంటాను ॥నాసామిగా॥

(మునిరత్నం. 1992 : 25)

ఊరిముందు చేను దున్ని ఉర్లగడ్డ నాటుదామని భర్తతో భార్య ఉంటుంది. ఉర్లగడ్డ నాటితే పన్ను కట్టవలసివస్తుందని భర్త అంటాడు. అపుడు భార్య ఇంట్లో బిందెలమ్మి కడదామంటుంది. బిందెలమ్మితే ఆమె పుట్టింటివాళ్ళు తిడతారంటాడు. మావాళ్ళు తిడితే బావిలో పడిపోయాయి అని చెబుతానంటుంది. అపుడు మీవాళ్ళు

బావిలో నీళ్ళన్నీ తోడమంటారు అని అంటాడు. అపుడు చేప మింగేసిందని చెప్పమంటుంది. చేప మింగేసిందని చెబితే చేపను పట్టుకోమంటారని అంటారు. చేపను పట్టమంటే మట్టిలో పూడిపోయిందని చెప్పమంటుంది.

ఈవిధంగా భర్త అధైర్యవంతుడై ప్రతిపనికి సందేహాన్ని వెలిబుచ్చుతాడు. ఆమె అతని సందేహానికి చక్కని సమాధానమిస్తూ అతనికి ధైర్యం చెబుతూ ప్రోత్సహిస్తుంది. ఇక్కడ స్త్రీని ఎంతో వివేకవంతురాలుగాను సమయస్ఫూర్తి గలదిగాను భర్తని కర్తవ్యోన్ముఖుణ్ణి చేసిన ధైర్యవంతురాలుగాను చెప్పవచ్చు. ఇలా జానపద సమాజంలో స్త్రీ, పురుషునితో సమానమైన తెలివితేటలు కలిగి ఉండి, అన్ని పనుల్లోను భర్తకు తగిన సూచన లివ్వగలిగి ఉంటుంది.

### 6.4.3. స్వతంత్రమైన ఆలోచనలున్న స్త్రీ

ఒక స్త్రీ మెట్టినింట్లో పడుతున్న కష్టాల గురించి ఈ కింది గేయంలో చూడవచ్చు.

గొప్పేదో సెప్పుతారు - ఓలమ్మో
పెళ్ళంటె నూరేళ్ళ పంటని
ఆడదాని బతుకు అత్తింట్లో
సూడాలి దాని కష్టాలు
పగలురేయి కష్టం అత్తింట్లో
మొగనితో వేదింపులు అత్తింట్లో
మాటికి చాడీలు సెప్పు ఆడపడుచు
తిట్టించు బావాతో ఆడపడుచు
అత్తతో బాదలు అంతింతకాదు
అరిటాకు బతుకాయె అత్తింట్లో
తీరేది ఎప్పుడు అగచాట్లు

(వేంకటేశ్వర్లు. 1998 : 124)

వివాహమైన స్త్రీ తన కష్టాలను తనలో ఈ విధంగా అనుకుంటుంది. వివాహ వ్యవస్థ గురించి పెద్దలందరు గొప్పగా చెబుతారు. పెళ్ళంటే నూరేళ్ళ పంటని అంటారు. కాని ఆడదానికి పగలు రాత్రి కూడ అత్తింట్లో కష్టమే. భర్త వేధిస్తాడు. ఆడపడుచు చీటికి మాటికి చాడీలు చెప్పి భర్తతో తిట్టిస్తుంది. ఇలా తనది అరటాకువంటి బలహీన మయిన బతుకయింది. ఈ కష్టాలు తీరేదెపుడు అని ఒక స్త్రీ వాపోతుంది. జానపద సమాజంలో కోడలికి మెట్టినింట్లో కష్టా లెక్కువని పై గేయంవల్ల తెలుస్తుంది.

ప్రధానంగా స్త్రీ ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడం చేత భర్త చెప్పుచేతల్లో ఉంటూ అత్తవారింట్లో అత్త ఆడబడుచు మొ॥ వారివల్ల కష్టాలు పడుతూ జీవించవలసి వస్తోంది. కాని పైకి పెళ్ళి గురించి గొప్పగా చెపుతారు. కోడలికి అత్తవారిల్లే స్వర్గం, భర్తే దైవం, ఐదవతనం గొప్పది మొ॥ అభిప్రాయాలు స్త్రీని కష్టాలకు బందీని చేశాయి. స్త్రీని పురుషుడు తన అధీనంలో ఉంచుకోడానికి ఇటువంటి అభిప్రాయాలు వ్యాపింపజేశాడు. ఇవన్నీ స్త్రీకి తెలిసినా కష్టాలనుంచి బయటపడలేకపోతోంది. ఇక్కడ జానపద స్త్రీ స్వతంత్రమైన ఆలోచనతో ఈ అభిప్రాయాన్ని గేయంలో సూచించింది

## 6.5 సామర్థ్యం

### 6.5.1 స్వతంత్రంగా నిలబడి కష్టాలు ఎదుర్కొనే స్త్రీ

ఒక స్త్రీని ఆమె భర్త విడిచి పెట్టి ఎక్కడికో వెళతాడు. అతడు ఎక్కడున్నాడో తెలియక తనుపడే కష్టాలను మనసులో తలచుకుంటూ ఒక స్త్రీ బాధపడుతున్న తీరు కింది గేయంలో వర్ణింపబడింది.

నేనెట్ల సాకేది పిల్లన్ని ఓరిదేవుడ
సంసారం సూస్తే చాలపెద్దగాయె
మమ్ముల యిడిచి యేడ పోయెవో
పిల్లలతో సంసారం గంపెడాయె
ఆయనపోయి ఏండ్లు గడిసె జాడలేదు
మనసులో తలచుకుంటే బాధగుంటాది

యేడున్నాడో వస్తున్నాడో కుములుతున్న
ఆడదానికి దిక్కు దేశమొగుడేకదా
యీధిలో పిన్నెళ్ళకు సులకనాయె బతుకు
- - - - - - - - - - - - - -
- - - - - - - - - - - - - -
పిల్లలు చూస్తే నానాటారు నేనేమి చేసేది
నాయిల్లు కుదుట పడేరోజు ఏదీ

(వేంకటేశ్వర్లు. 1998 : 123)

ఒక స్త్రీని ఆమెభర్త విడిచివెళ్ళి చాలా ఏళ్ళయ్యింది. సంసారం పెద్దది. ఆమెకు పోషణభారం కష్టమయ్యింది. పిల్లలు పెద్దవాళ్ళయి తండ్రికోసం అడుగుతున్నారు. ఆమెను వీధిలో అందరూ చులకనగా చూస్తున్నారు. తన సంసారం చక్కబడే రోజు ఎపుడో అని ఆమె తనలోతానే బాధపడుతున్న వైనం పై గేయంలో కనిపిస్తుంది.

ఈ గేయం ఆధారంగా భర్తకు సంసారం పట్ల ఏ బాధ్యతా లేనట్లు, పిల్లల్ని పెంచి సంసారాన్ని చక్కదిద్దే బాధ్యత తల్లిమీదే ఉన్నట్లు తెలుస్తోంది. భర్త ఇల్లు వదిలి వెళ్ళిపోగా భార్య పిల్లల్ని పెంచే భారం వహించడంతోపాటు ఇరుగు పొరుగు వారు పెట్టే బాధలను కూడ భరించవలసివస్తుంది. ఈ విధంగా జానపద సమాజంలో కొందరు స్త్రీలు భర్తలు వదిలేసి వెళ్లిపోతే, సంసార భారాన్ని వహిస్తూ కష్టాలను ఎదుర్కొంటారు. పురుషాధిక్య భావజాలం ప్రభావం వల్ల భర్తకు కుటుంబం పట్ల బాధ్యత లేకపోవడం, వ్యసనాలు అబ్బడం, అవసరాలకోసం భార్యను హింసించడం వంటి గుణాలు కలిగాయి. దీనికి తోడు స్త్రీకి సంపాదన లేకపోవడంతోపాటు ఆమెలో కుటుంబానికి కట్టుబడి ఉండే భావాలు బలపడ్డాయి. ఈ నేపథ్యంలో భర్త ఇల్లు వదలి వెళ్ళిపోగా భార్య, బిడ్డలను పెంచుతూ కుటుంబ పోషణభారాన్ని మోయడానికి ఎన్నో కష్టాలు అనుభవించవలసివస్తుంది. భర్తలేని స్త్రీని ఇరుగు పొరుగు వారు బాధిస్తారు కూడా. ఇటువంటి లక్షణాలు జానపద సమాజంలో కూడా ఉన్నాయనడానికి ఈ గేయం ఒక నిదర్శనం.

### 6.5.2 ఆర్థికంగా నిలబడగలిగిన స్త్రీ

ఒక స్త్రీ భర్తకంటే రాట్నమే మేలని భావిస్తుంది. ఆమె పుట్టింటికి దూరమై తన దురదృష్టాన్ని తలచుకొని బాధపడుతున్న వైనం కింది గేయంలో కనిపిస్తుంది.

మొగుడెందుకే నారి - మొగుడెందుకే
అసలు మొగుడెందుకే నారి మొగుడెందుకే
రాట్నం సల్లంగుంటే - రప్పిస్త గోల్కొండ మొగుడెందుకే
ఒక స్త్రీ తన దురదృష్టాన్ని చెప్పుకునే తీరు చూడండి
కాటుక చుక్కబొట్టు కడిగినాపోదు అడ్డ చెరుగులు పెట్టి అద్దినా పోదు
నొష్టరాసినరాత తుడిచినా పోదు
పైట చెంగులు పెట్టి పులిమినా పోదు
ఇంకొక ఇల్లాలు పుట్టింటివారు రాలేదని ఎదురు చూస్తూ కాకితో
ఇలా అంటుంది.

కాకమ్మ నీకాల కట్టేము గజ్జె
రత్తమ్మ మావారిని రాగుయ్యేకాకి
కాకమ్మ కూతలు కల్లలుగావు
కన్న వాళొచ్చేటి వేళలుగావు
నేరేడు పండంటి అన్ననాయన్న
నేడు వస్తానని నెలకన్నరాడు

(రాఘురామ చక్రవర్తి. 1996 : 13,14)

పై గేయంలో స్త్రీ రాట్నం బావుంటే భర్తతో పనిలేదని పాడుతుంది. ఇక్కడ భర్త నిష్ప్రయోజకుడు అని మనకు తెలుస్తుంది. తన దురదృష్టపు రాత తుడిచినా కడిగినా పోదు అని, అడ్డ చెరుగులు పెట్టి అద్దినా, పైట చెంగులు పెట్టి తుడిచినా పోదని తనలో తాను అనుకుంటుంది. ఆమె తన పుట్టింటివారికోసం ఎదురు చూస్తుంది.

తనవారు వచ్చేలోగా కూయమని కాకితో అంటుంది. ఈరోజు వస్తానన్న అన్న నెలరోజులైనా రాలేదని ఆమె బాధ పడుతుంది. అందుచేత రాట్నం తిప్పుకుంటూ సంపాదించుకొని బతకగలనని అనుకుంటింది. సంపాదించి భార్యను పోషించలేని భర్త ఉన్నా ఒకటే లేకపోయినా ఒకటే. అటువంటి భర్తకంటే తిండి పెట్టే రాట్నమే మేలు. ఇక్కడ స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యానికి ఒక సాధనం ఉంది. అందువల్ల ఆమె బతకగలిగిన వివేకవంతురాలు. జానపద సమాజంలో ఇటువంటి స్త్రీలు కూడా ఉంటారనడానికి పై గేయం నిదర్శనం.

### 6.5.3 సమష్టి కుటుంబ భారం వహించే కోడలు

సాధారణంగా జానపదులలో ఉమ్మడి కుటుంబాలే ఎక్కువగా ఉంటాయి. స్త్రీ పురుషులు సమానంగా కష్టపడి పనిచేసి కుటుంబాన్ని నడుపుకుంటారు. ఉన్నంతలోనే అందరూ కలిసి తింటారు. ఆదాయం చాలనపుడు అర్ధాకలితో జీవించలేక విడిపోతా మంటున్న కుటుంబసభ్యుల్ని కలపడానికి ఒక కోడలు చేసే ప్రయత్నం ఈ కింది గేయంలో కనిపిస్తుంది.

పైడు రాగూలు సంగాటిగెలికీ
పాదారు ముద్దాలు జేసీ
అత్తాకొక్కా ముద్దేఏసి
ఆడబిడ్డాకు ఒక్క ముద్దేసీ
ఒకముద్దా సట్లో ఉందీ
బంట్రోతులు బలమైనారు
జవాన్లే జోరైనారు
నాయమైనా చెప్పండయ్యాన చేడిరి కచ్చేరికి
కట్టారాయీ కట్టాకు బొందాపట్టే పక్కాకు--

(మునయ్య. 1992 : 22)

పై గేయంలో కోడలు రాగులపిండి వండి పదహారు ముద్దలు చేసి అత్తకు ఆడపడుచుకు పెడుతుంది. మిగిలినవి బంట్రోతులు జవానులు వంటి పురుషులకు సరిపోదు. అపుడు వారిలో అనైక్యత వస్తుంది. దీనికోసం ఆమె న్యాయం చెప్పి తన కుటుంబం ఉమ్మడిగా ఉండేటట్లు కాపాడమని గ్రామ పెద్దల్ని కోరుకుంటుంది. సాధారణంగా కుటుంబంలో స్త్రీయేవంట చేయడంతోపాటు అందరికి భోజనం పెట్టి పోషించే భారాన్ని వహిస్తుంది. ఆమెపై అందర్నీ సమాధానపరిచే బాధ్యత కూడ పడుతుంది. ఈ విధంగా జానపదస్త్రీ బయట కష్టపడి సంపాదించడంతో పాటు, ఇంట్లోపని, అందరికి భోజనం పెట్టి సంతృప్తిపరచడం వంటి బాధ్యతలను కూడా నిర్వహిస్తుంది. కుటుంబ ఐక్యతకు కుంటుంబ జీవితం ఒడుదుడుకులు లేకుండా సాగిపోవడానికి స్త్రీయే శ్రమిస్తుంది.

## 6.6 అమాయకత్వం

### 6.6.1 మెట్టినిల్లే మేలంటున్న స్త్రీ

రాత్రంతా పరస్త్రీ చెంత గడిపిన భర్త ఉదయాన్నే ఇంటికి వచ్చి వాకిట్లో వరదలా పారుతున్న నీటిని చూసి ఆ నీరెక్కడదని తల్లిని ప్రశ్నిస్తాడు. అపుడు చిన్న చిన్న పదాల్లో కోడలి దుఃఖాన్ని స్పష్టంగా చెపుతుంది అత్త. భర్త ఏమన్నాడని అడిగిన కోడలికి నిన్ను అంగీకరించనన్నాడని చెపుతుంది. అయినా అత్త ఇల్లే తనకు సుఖమని కోడలు అంటుంది. ఈ సంఘటన కింది గేయంలో వర్ణింపబడింది.

వానాగొట్టదాయె - వరుదెల్లదాయే

అవ్వా మనవాకిట్లో వరుదెక్కడిదే

కడుపు మండిన ఆతల్లి అన్నదీ

నువు బోయి పొరుగింట్ల పంటి నాకొడుకా

నీయాలి శోకంబు వరుదలై పారే

వల్లకుంటే వలిసేది వల విగ్రమేమి

రచ్చల్ల పెదబావ మెచ్చిన చాలు

నాసాటి యారాండ్లు అక్కన్నా చాలు
నాఅత్త మామల్లు సరినన్న చాలు
నాసాటి మరదల్లు వదినన్న చాలు
యారాండ్ర పిల్లలూ అవ్వన్న చాలు

(రఘురామ చక్రవర్తి. 1996 : 15)

పురుషుడు రాత్రంతా వేరేచోట గడిపి వస్తాడు. అది తలచుకొని ఇల్లాలు దుఃఖిస్తుంది. ఆమె కన్నీళ్ళు వరదలుగా ప్రవహిస్తాయి. దానిని చూసిన అతడు వానలేకుండా ఈనీరెక్కడిదని తల్లిని ప్రశ్నిస్తాడు. అపుడు తల్లి నీవు వెళ్ళి పొరుగింట్లో గడిపితే నీభార్య శోకం వరదలా పారిందని చెబుతుంది. భర్త నిరాదరణకు గురైన కోడలి దుఃఖాన్ని కొడుక్కు కళ్లకు కట్టినట్లుగా అత్త చెబుతుంది, భర్త నిన్ను ఏలుకోడని కోడలితో చెబుతుంది. అపుడు ఆమె భర్త ఏలుకోకపోయినా ఫరవాలేదు. పెదబావ మెచ్చుకున్నా చాలు, నాతోటికోడలు అక్కా అని పిలిచినా చాలు నా అత్తమామలు కోడలన్నా చాలు, నామరదలు వదినన్నా చాలు, నాతోడి కోడళ్ళ పిల్లలు అవ్వాఅని పిలిచినా చాలు అంటుంది. భర్త ఏలుకోక పోయినా మెట్టినిల్లే స్వర్గంగా భావించి అక్కడే ఉండిపోతానంటుంది. తనకు పిల్లలు పుట్టక పోయినా ఫరవాలేదు. తోడికోడలి పిల్లలు అమ్మా అని పిలిస్తే చాలని ఆమె భావిస్తుంది.

ఇక్కడ స్త్రీ భర్త ఆదరించకపోయినా ఇంట్లోని వారి అందరి ఆదరణను కోరుకుంటుంది. ఉమ్మడి కుటుంబాలలో భర్త పరస్త్రీలోలుడైనా, అతని భార్య ఆకుటుంబానికి కట్టుబడి అందరితోను సఖ్యతగా జీవించడం మన సమాజంలో చాలా చోట్ల కనిపిస్తుంది. అటువంటి స్త్రీ మనస్తత్వం పైగేయంలో వర్ణింపబడింది. ఇక్కడ ఆమె దుఃఖం వరదలై పారిందని వర్ణించడంలో ఆమె భర్త నిరాదరణ వల్ల అనుభవించిన దుఃఖం వర్ణనాతీతమని జానపదకవి భావించినట్లు తెలుస్తోంది.

సాధారణంగా భార్యాభర్తలు కలసి ఉండడాన్నే అందరూ కోరుకుంటారు. భర్త లేకపోయినా అత్తవారింట తనని అందరూ ఆదరణగా చూస్తే చాలు అని అనుకోడంలో స్త్రీ అమాయకత్వం దాగిఉంది. ఉమ్మడి కుటుంబాలలో భర్త ఆదరించని భార్య స్థితిగతులు ఇలాగే ఉంటాయి. దీన్ని పతివ్రతాధర్మంగా చెప్పుకుంటూ పురుషులు స్వేచ్ఛగా జీవించడాన్ని పురుషాధిక్య సమాజ లక్షణంగా చెప్పుకోవచ్చు. అటువంటి పురుషాధిపత్య భావజానానికి గురైన స్త్రీలు జానపద సమాజంలో కూడ ఉన్నారని పై గేయం వల్ల తెలుస్తోంది.

### 6.6.2 కుటుంబానికి బందీ అయిన స్త్రీ

జానపద స్త్రీకి ఎన్ని కష్టాలొచ్చినా సహిస్తూ మెట్టినింట్లోనే ఉండిపోయే లక్షణం ఉన్నట్లుగా ఈ కింది గేయంలో కనిపిస్తుంది.

శ్రీరామ సింతల్ల పండు పండింది
చూసిరాపో సిలకా కోసుకుందాం
కోసుకోనవగారింటికి పంపుదాం చూసిరా
అవ్వఏమన్నావే - ఓ రామ
అవ్వ ఏమన్నావే
- - - - - - - - - - - - - -
- - - - - - - - - - - - - -
పోశమ్మా నీమొగుడోయి
పోశమ్మా నీమొగుడు దేశాపతిరాజు
దేశమెల్లెనని నిన్నల్లాడాట
పణితి నిన్నొల్లాడాటోయ్
సెడె నిన్నొల్లాదాట సెదలు మొకమాని

వొల్లకుంటెవొల్లపాయె

వొల్లకుంటె వొల్లపాయె

వాని బాగ్గమేమి

కంచారోని మెట్టిల్లోయ్

కంచరోని మట్టిలా కాలున్నా జాలు

బలిజెవారి గాజుల్లోయ్

బలిజెవారి గాజులు సేయికున్నా జాలు

బుక్కావారి కుంకుమ్మాలే

బుక్కావారి కుంకుమ్మా నొట్టున్నా జాలు

నా యేడుగూరారండ్లోయ్

నా యేడుగూరారండ్లోయ్

నాయేడుగూరారండ్ల అక్కన్నా జాలు

యారండ్లా పిల్లలోయ్

యారండ్ల పిల్లలు అవ్వన్న జాలు

(లింగారెడ్డి. 1982 : 101, 104)

పై గేయంలో ఒక జానపద స్త్రీకి పుట్టింటిలో ఆదరణ క్రమంగా తగ్గడం మగడు ఏలుకోకపోయినా అత్తింటిలోనే ఉంటే పసుపు కుంకుమలు ఉంటాయని భావించడం వర్ణించబడింది. పోశమ్మవి వంకర పండ్లని ముఖం మంచిది కాదని, వెంట్రుకలు బాగాలేవని ఆమె భర్త విడిచిపెడతాడు. అయినా పోశమ్మ ఈ వార్త విని విచార పడలేదు. స్త్రీకి మంగళ సూత్రం, మట్టెలు ముఖ్యమైనవని, అవే భర్తను కాపాడుతాయని అనుకుంటుంది. ఏడుగురు తోటికోడళ్ళు అక్కా అని పిలిస్తే చాలని, పిల్లలు అమ్మా అని పిలిస్తే చాలని చెబుతుంది. భర్త కొంతకాలం విడిచిపెట్టినా ఫరవా లేదంటుంది.

పై గేయంలో జానపదస్త్రీ పసుపు కుంకుమలు చాలా ముఖ్యమని భావిస్తుంది. అంతేగాక తోటికోడళ్ళ పిల్లలను తనపిల్లలుగా భావిస్తుంది. భర్త ఎటువంటి వాడైనా అతనితో సంసారం చేయడమే ఉత్తమమైనదని, విలువైనదని భావిస్తుంది. ఐదవతనానికి విలువిచ్చే లక్షణం జానపద స్త్రీలలో ఎక్కువ ఉన్నట్లు ఈగేయం ద్వారా తెలుస్తోంది.

సాధారణంగా సమాజంలో పురుషుడి అందం గురించి ఎక్కడా ప్రస్తావించరు. అతనెలా ఉన్నా ఫరవాలేదన్న భావం సమాజంలో జీర్ణించుకుపోయింది. పై గేయంలో స్త్రీ భర్తను ఎదిరించక పరిస్థితులకు తలవంచినట్లుగా కనిపిస్తుంది. పురుషాధిక్య సమాజపు భావజాలం బలంగా వ్యాపించడం, స్త్రీలకు ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడం, విద్య లేకపోవడం వంటివి స్త్రీని కుటుంబంలోని కష్టాలకు లోనయ్యేటట్లు చేశాయి. కొంతకాలం సంసారం చేశాకా భార్య అందంగా లేదని ఆమెను భర్త వదలిపెట్టడం, అత్తవారింట్లోనే ఉంటూ తోడుకోడళ్ళను తోబుట్టువులుగాను వారి పిల్లలను తన పిల్లలుగా చూసుకుంటూ కష్టాలున్నా సహనంతో సర్దుకుపోవడాన్ని స్త్రీ అలవాటు చేసుకోడం అనే వాటికి పైకారణాలే మూలం. ఇటువంటి పరిస్థితులు జానపద కుటుంబాలలోని స్త్రీలకు కూడా ఉన్నాయని పై గేయం వల్ల తెలుస్తోంది.

### 6.6.3 పెళ్లిలో స్వాతంత్ర్యం లేని స్త్రీ

ఆడపిల్లను ధనవంతుల కిచ్చి పెళ్ళిచేయాలని తల్లిదండ్రులు ఆశిస్తారు. అటువంటి ప్రయత్నంలో ఒక్కొక్కప్పుడు అమ్మాయి తల్లిదండ్రులు మోసపోతారు. అటువంటి వైనం ఈ కింది గేయంలో చూడవచ్చు.

ఏదేశ్శించొచ్చారయ్యా మాదేశానికి
చక్కని త్రిలోకసుందరి జానికమ్మకు
దొడ్డ దొడ్డవారలని బిడ్డ నిస్తిమి
దొడ్డి కాళ్ళ పెండ్లి కొడుకుని యెరక్కపోతిమి ॥ఏ॥
మేడలు మిద్దెలు గలవారని చేడె నిస్తిమి

దిబ్బలు గుడిసెల కాపురమని ఎరక్కపోతిమి ॥ఏ॥

గాబులు గంగాళాలు గలవారని మీ కిస్తిమి

డాబు చేసుకు చేతికి చెంబేదని యెరుగము ॥ఏ॥

దానిమ్మగింజలు పళ్లని చాలగ నిస్తిమి

గొగ్గిపళ్ళ పెళ్ళికొడుకుని యెరక్కపోతిమి ॥ఏ॥

చదువు సంధ్యలు గలవారని చాన నిస్తిమి

ఓనమాలు రాని మొద్దబ్బాయని యెరుగము ॥ఏ॥

కోటి కోట్లు గలవారని కొమ్మ నిస్తిమి

కూటికీ వాచి యున్నారను సూటి తెలియదు

ఏదేశాన్నుంచొచ్చారయ్యా మాదేశానికి

(నరసింహశాస్త్రి, 1960 : 27)

మీరు ఏదేశం వారో తెలియదు. మంచివారని పిల్లనిచ్చాము. పెళ్ళికొడుకు దొడ్డికాళ్ళవాడని తెలుసుకోలేకపోయాము. గాబులు గంగాళాలు కలవారని అనుకొన్నాము కాని ఏ వస్తువులు మీకు లేవు. పెళ్ళి కొడుకు అందగాడని చదువుకున్న వాడని అనకున్నాము. కాని అతడు అందవిహీనుడు. చదువు లేనివాడని తెలుసుకోలేకపోయాము. కోటీశ్వరులని భావించి పిల్ల నిచ్చాము. కాని తినడానికి తిండికూడా లేదని గ్రహించలేకపోయాము. అని పై గేయంలో పెళ్ళికొడుకును ఉద్దేశించి ఆడపిల్ల తల్లిదండ్రులు బాధపడతారు. సమాజంలో కొందరికి వివాహం పట్ల సరియైన అవగాహన ఉండదు. కూతురికి డబ్బున్న వరుడు దొరకాలని అతడు అందగాడు విద్యావంతుడు అయి ఉండాలని ఏ తల్లిదండ్రులయినా అనుకొంటారు. కొందరు వరుడు గురించి సరియైన విచారణ చేయకుండా అతన్ని చూడకుండా గుడ్డిగా వివాహం చేస్తారు. చివరికి పెళ్ళి అయిన తరువాత తమకూతురు పరిస్థితి తలచుకొని బాధపడతారు. అటువంటి ఒక సంఘటనలో తల్లిదండ్రుల ఆవేదన పై గేయంలో తెలుస్తోంది.

జానపద సమాజంలో స్త్రీకి తన జీవితభాగస్వామిని ఒకసారి చూడాలని కూడా అనిపించకపోవడం వెనుకబాటుతనానికి నిదర్శనం. కుటుంబ జీవితంలో స్త్రీలు చాలా అమాయకులుగా అజ్ఞాతంలోఉండి మోసపోతూ ఉంటారని పై గేయం వల్ల తెలుస్తోంది.

### 6.6.4. ఆడపిల్ల పుట్టిందని భయపడిన స్త్రీ

కొన్ని కుటుంబాలలో ఆడపిల్ల పుట్టిందని సంతోషపడేవారున్నారు. కొంతమంది దుఃఖపడేవారు కూడా ఉన్నారు. ఆడపిల్లను ప్రసవించి భర్త ఏమంటాడోనని భయపడి ఇల్లు విడిచి వెళ్ళిన స్త్రీ, ధైర్యంతో ఆడపిల్లను పెంచిన స్త్రీ, ఇద్దరు ఈ కింది గేయంలో ఉన్నారు.

గంగులూ సిన గంగూలూ - గంగులూ
యాడరాని దుఃఖమొచ్చె
యందు బోతివె గంగులూ - గంగులూ
నీవుబోయె దావలోన
గంగులూ గంగులూ
నీకు సేటు కల్గెనేమా
గంగులూ సిన గంగులూ
వాడు బిడ్డకల్గెనాని - గంగులూ
అడవిపాలై పోతివో
సంకనుండె సంటి బిడ్డ
నీకు భారమె గంగులూ - గంగులూ
పాపాలు కూలకుంటె
పాలు ధొరకవె గంగులూ
ఒంటి కూతురని నేను

గంగులూ సినగంగులూ

నాశతో నినుసాకిందానికన్

పరుపాలైపోతివో

మదనపల్లె రీమాండ్లలో

గంగులూ గంగులూ

ఆరునెలల శిక్ష నీకు

కాయం చేసింగ్రే గంగులూ

- - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - -

గంగులూ సినగంగులూ

(మునయ్య. 1992 : 25,26)

పై గేయంలో గంగులు అనే స్త్రీ తనకు ఆడపిల్ల పుట్టిందనే భయంలో ఇల్లు వదలి వెళ్ళిపోతుంది. కాని గంగులు తల్లి మాత్రం గంగులు ఆడపిల్ల అయినప్పటికి ఎంతో ఆశతో పెంచింది. అంత ఆశతో పెంచుకున్న కూతురు దూరమైనపుడు ఆ తల్లి ఆవేదన పడింది. నీ అన్న నీకోసం దుఃఖిస్తున్నాడు అని కూడా గంగులు తల్లి తన బాధను వ్యక్తం చేస్తుంది. ఈ గేయం ఆధారంగా జానపద సమాజంలో ఎక్కువగా ఆడపిల్ల పుడితే సంతోషపడకపోవడం, తల్లిని నిందించడం వంటి లక్షణాలు ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికి నాగరిక సమాజంలో కూడ ఈ లక్షణం కనిపిస్తూ ఉండడం చేత జానపద సమాజంలో ఇది ఎక్కువగా ఉండడంలో ఆశ్చర్యం లేదు. ఈ అంశం పైగేయం ద్వారా ప్రకటితమవుతోంది. అయినప్పటికి జానపద స్త్రీలలో కొందరు విజ్ఞులైనవారు కూడ ఉంటారు. మూఢవిశ్వాసాలు ఎంత బలీయంగా ఉన్నప్పటికి వాటిని లెక్కచేయనివారు కూడా కొందరు ఉంటారని గంగులు తల్లి పాత్ర ద్వారా తెలుస్తుంది. కూతురు భయపడిపారిపోగా, తల్లి ధైర్యంగా ఆడపిల్లను పెంచిన స్త్రీగా చెప్పవచ్చు.

పురుష సమాజం స్త్రీపై చూపినటువంటి కాఠిన్యానికి ఇది ఒక నిదర్శనం. ఆడపిల్లను వద్దనుకోడానికి సామాజిక పరమైన కారణాలు చెప్పుకున్నా ఆడపిల్ల పుట్టడానికి స్త్రీని కారణంగా చూపడం పురుషాధిక్యభావానికి నిదర్శనం. దీనికి విద్యలేకపోవడమే ప్రధాన కారణం. ఈ లక్షణాలు జానపద సమాజంలో ఎక్కువగా ఉంటాయని పైగేయం ద్వారా చెప్పవచ్చు. తల్లి చంటిబిడ్డను వదలిపోగా ఆపిల్ల పెంపకం భారం మరోస్త్రీ మీద పడుతుంది. ఇలా రెండువిధాలా స్త్రీయే కష్టాలను అనుభవిస్తుంది.

### 6.6.5. పెళ్లి పేరుతో బందీ అయిన స్త్రీ

వయసులో చిన్నవాడు, ఆమాయకుడు అయిన భర్తతో పడ్డ బాధలను ఒక స్త్రీ కింది పాటలో వివరిస్తుంది.

ఏమిసేద్దురో బగవంతు గురుడా
మొగుడు సిన్నోడే
తలిదండ్రిరా ధరమరాజురా
తప్పక తగిలె నా ఉసురు
అందరి మొగలు ఖమ్మం బోయి
బియ్యం తెచ్చాడే
నాలగీసు మొగుడు ఖమ్మం బోయి
నూకలు తెచ్చాడే
అందరి మొగుడు సేనుకుపోయి
సాపలు తెచ్చారే
నాలగీసు మొగుడు సేనుకు బోయి
కప్పలు తెచ్చాడే ॥ఏమి॥

అందరి మొగులు బొగ్గుట్ట బోయి
బోగ్గులు తెచ్చారే ॥ ఏమి॥
అందరి మొగుడు బొగ్గుట్ట బోయి
బోగ్గులు తెచ్చారే ॥ ఏమి॥
నాలగీసు మొగుడు బొగ్గుట్ట బోయి
కట్టలు తెచ్చాడే

( లింగారెడ్డి. 1982 : 152)

పై గేయంలో జానపద స్త్రీ, భర్త చిన్నవాడు కావడం వల్ల ఏమీ తెలియని అమాయకుడని బాధపడుతుంది. అందరి భర్తలు బియ్యం తిస్తే తన భర్త నూకలు తెస్తాడు, అంటూ తాను పడుతున్న బాధని వెళ్ళగక్కుతుంది. వయసులో చిన్నవాడు, అమాయకుడైనవాడిని తనకు భర్తగా చేసినందుకు తల్లిదండ్రులకు తన ఉసురు తప్పక తగులుతుందని అంటుంది. తల్లిదండ్రులు ఆమె ఇష్టంతో ప్రమేయం లేకుండా వివాహం చేశారు. అతనివల్ల తాను ఎదుర్కొనే కష్టాలను ఆమె ధైర్యంగా వ్యక్తం చేస్తోంది.

జానపద సమాజంలోని వివాహవ్యవస్థలో చాలా రకాల స్వేచ్ఛలు ఉన్నట్లుగా గుర్తించవచ్చు. వాటిలో భార్య కంటె భర్త చిన్నవాడుకావడం కూడ ఒకటి. దీనితో పాటు స్త్రీ అభిప్రాయాన్ని లెక్కలోకి తీసుకోకుండ ఒక అమాయకుడైన పురుషుడికి ఆమెను కట్టబెట్టడం మరొకటి. దానివల్ల ఎదురయ్యే కష్టాల్ని ఆ స్త్రీ అనుభవించ వలసిందే. మంచిచెడులు ఆలోచించుకోకుండ ఏదో విధంగా ఎవరో ఇద్దరికి పెళ్ళి చేయడం జానపద సమాజంలో అక్కడక్కడ కనిపిస్తుంది. అటువంటి ఒక సంఘటన పైగేయం ద్వారా తెలుస్తోంది. సమాజంలో చిరకాలం నుంచి ఉన్న అవిద్యే పై పరిస్థితులలో స్త్రీ చిక్కుకు పోవడానికి కారణం.

## 6.7. స్వేచ్ఛ - సాహసం

### 6.7.1. ప్రణయంలో స్వేచ్ఛ

ఒక స్త్రీ తన ప్రియుని దగ్గరకు వెళ్ళి, తను రావడానికుండే ఆటంకాలను వివరించి, తాను ధైర్యంగా ప్రేమిస్తున్న సంగతి చెప్పి, అతనిని ప్రోత్సహిస్తుంది. ఈవిషయం ఈకింది గేయంలో వర్ణింపబడింది.

అంతలింతల సీరెకడితి
అంతలక్క నిన్నుజూస్తి
కాల్లు నిలక కట్ట ఎక్కితిరా - ఓరెరుకలీ
నీజాడ కంట బెడితినిరా
అంతరంగా నాకుతోట
ఆకుతోటలో నిమ్మతోట
నిమ్మతోటలో బోమ్మలాటరా - ఓరెరుకలీ
దమ్ములుంచి కమ్ముకొనవేరా
రాచేటి చిన్నదాన్ని
రాయికంటె గట్టిదాన్ని
రార రాగి మానికిందికో - ఓరెరుకలీ
మల్లెమొగ్గల పానుపేతునూ
- - - - - - - - - - - - - - - - -
- - - - - - - - - - - - - - - - -
ఇంటి ఆల్లతో యాజ్జమాడి
ఒంటినై నిను కంటబెడితి
బావ చూసి పోరు బెట్టెనురా - ఓరెరుకలీ
ఊరి ముండల కళ్ళుగుట్టెనురా

(మునయ్య. 1992 : 69, 70)

ఒక స్త్రీ అందమైన చీరకట్టుకొని ఆమె ప్రియునికి చూపించడానికి వస్తుంది. ఆ పురుషుడు ఎప్పటికి కనిపించకపోవడంచేత గట్టు ఎక్కి చూసి అతనినికలుస్తుంది. అతనితో నిమ్మతోటలో ఏకాంతంగా కలుసుకోమంటుంది. తన శరీరం రాయికంటె గట్టిదంటుంది. రాగి చెట్టు కింద మల్లెమొగ్గల పానుపేస్తానంటుంది. తన అందాలన్ని అతని కందిస్తానంటుంది. ఆమె ప్రియుని కలవడానికి ఇంట్లోవాళ్ళని సైతం ఎదిరించానంటుంది. తమ ప్రేమను చూసి కన్నెపిల్లలందరూ ఈర్ష్యపడుతున్నారని అంటుంది. బావిలో బల్లి శకునం పలికింది కాబట్టి ఆ స్త్రీ పురుషుణ్ణి రమ్మని ఆహ్వానిస్తుంది.

ఇక్కడ స్త్రీకి పురుషుని మీద అపారమైన ప్రేమ ఉంది. ఆప్రేమలో ఎంతో నిజాయితీ ఉంది. అతనికోసం ఇంట్లోవారిని ఎదిరిస్తుంది. అతని మీద ప్రేమతో తనను తాను అర్పించుకోడానికి సిద్ధమైంది. ఇక్కడ జానపద స్త్రీలోని నిష్కల్మషమైన ప్రేమ కనిపిస్తుంది. సాధారణంగా జానపద స్త్రీలలో ప్రణయంలో స్వేచ్ఛ, నిజాయితీ రెండూ ఉంటాయి.

### 6.7.2. కులాంతర ప్రణయం

చంద్రమ్మ వెంకయ్యలు ప్రేమించుకుంటారు. చంద్రమ్మ అగ్రకులానికి చెందినది. వెంకయ్య దళితుడు. అందుచేత వెంకయ్యకి ఏప్రమాదం వస్తుందోనని ఆమె భయపడి అతన్ని హెచ్చరిస్తుంది. అతనికోసం ఊరువదిలి వెళ్ళడానికి సిద్ధపడుతుంది. ఈ సంఘటన కింది గేయంలో వర్ణింపబడింది.

నందనాల సెందరమ్మో రెంకయ్య
పాయకాని సెందరమ్మోరెంకయ్య
- - - - - - - - - - - - - - - -
- - - - - - - - - - - - - - - -
పడమటికి పోతావు - పదినెల్లకొత్తావు
వద్దకొచ్చి పండిపోరో రెంకయ్య

ముద్దుపెట్టి గుద్దిపోరో రెంకయ్య

పదిమందిలో నేను పలుసనైనానని

బాదలుంచకులేరా సిలగో రెంకయ్యా

బాస సేయర గాసగాడో రెంకయ్య

అంటుకులపోదని - అందనియ్యరు నిన్ను

జంటగా దేశాలు - పోదమో రెంకయ్య

తగులుకొని నీయెంట - వత్తురో రెంకయ్య

(మునయ్య. 1992 : 11)

ప్రియుని మీద ప్రేమతో స్త్రీ తినుబండారాలు దాచి అతనికి తినిపిస్తుంది. పరాయిదేశం వెళ్ళే ముందు తనతో గడపమంటుంది. అతనిని సమాజం చులకనగా చూస్తుందని అయినా, బాధపడవద్దంటుంది. అంటూరానివాడని అతనిని చేరనివ్వరేమోనని జంటగా ఇతర ప్రదేశాలకు వెళదామని అంటుంది. పై గేయంలో స్త్రీ ప్రేమించిన వాడికోసం తన సర్వస్వాన్ని వదులుకొని వెళ్ళడానికి సిద్ధపడుతుంది. అవసరమైతే తన వాళ్ళందరిని వదలుకుంటుంది.

జానపద సమాజంలో కులం కట్టుబాట్లు బలంగా ఉన్నప్పటికి స్త్రీ ప్రేమ విషయంలో స్వచ్ఛతతోపాటు తెగువనుకూడా ప్రదర్శిస్తుంది. పురుషుడు తక్కువ కులానికి చెందినవాడైనప్పుడు అగ్రవర్గాలనుంచి అతనికి ఏముప్పు వాటిల్లుతుందోనని స్త్రీ భయపడి తెలివిని ప్రదర్శిస్తుంది.

### 6.7.3. మెట్టినింట్లో కష్టాలు - పునర్వివాహం

కొత్త కోడలిగా మెట్టినింట్లో అడుగుపెట్టిన స్త్రీకి ఆదరణ కరువైంది. అత్త మామలు, బావా మరుదులు, తోడికోడళ్ళు చివరకు భర్తకూడ ఆమెని అర్థం చేసుకోలేదు. అపుడామెలో అత్తింటి పట్ల విరక్తి కలిగి మరో పెళ్ళి చేసుకోవాలని అనుకుంటుంది. అటువంటి స్త్రీ పడిన కష్టాలు ఈ కింది గేయంలో వర్ణింపబడ్డాయి.

పాపేటి తల్లి తండ్రి
నన్ను కొండకింద పల్లెకిచ్చిరి
నన్ను కంపలోకి తోలినారు
అగ్గి గుండంలో బేసినారు
అత్తమాటలు కొత్తసూదులు
మామ న్యాతలు గులకరాళ్ళు
మగని మల్లు ఊలబెండ్లు
మరిదికండ్లు సీపిరికండ్లు
తోత్తుముండ తోడికోడలు
ఈ మరాండ్లు నాముమొలకల్
ఈదులోల్లు ఎర్రసీమల్
ఇరుగు పొరుగు ఈటెపోట్లు
- - - - - - - - - - - -
- - - - - - - - - - - -
వానింటి ముందర ఇల్లుకడ్డు
వానిదొడ్లోకి దావబెడ్డు
ఇంటిదాన్నై పోదు
ఇండ్లలికి ముగ్గు పెడ్డు

(మునయ్య. 1992 : 143)

పెళ్లై అత్తవారింటికి వెళ్ళిన స్త్రీకి అగ్నిగుండంలో పడినట్లుగా ఉంది. ఆమెను అత్త ఈటెల్లాంటి మాటలతో బాధపెడుతుంది. ఆమెకు మామ చేతలు గులక రాళ్ళలా తగులుతాయి. భర్త ఆదరణ లేదు. మరిది కళ్ళు చీపురు పుల్లల్లా గుచ్చుకుంటాయి.

తోడికోడలు మంచిదికాదు. వీధిలో జనం ఎర్రచీమలు వంటివారు. ఇరుగు పొరుగువారు ఈటెల్లాంటి మాటలతో పొడుస్తారు. అని అత్తవారింటికి వెళ్ళిన ఒక కోడలి దీనగాథ పైగేయంలో వర్ణింపబడింది. ఆమెకు గడచిన జ్ఞాపకాలు గుర్తువచ్చి దుఃఖమొచ్చింది. గుండెదిటవు చేసుకొని తన తల్లి దగ్గరకు చేరుకోవాలనుకుంది. భర్త ఆదరణ కరువవడంచేత తనను ఆదరించే మరో మగాడిని పెళ్ళి చేసుకోవాలని భావిస్తుంది. పై గేయంలో స్త్రీ మెట్టినింట్లో ఆరళ్ళను భరించలేక పుట్టింటికి వచ్చి తల్లికి తన కష్టాలను చెప్పుకొంది. తల్లి కూతురుకి చేయూతనిచ్చి స్వేచ్ఛ నిచ్చింది. కూతురు మరోపెళ్ళి చేసుకుంటానంటుంది.

అత్తవారింట్లో రకరకాల కష్టా లనుభవించే కోడళ్లు ఉంటారని అక్కడక్కడ చెప్పుకుంటూ ఉంటారు. అటువంటి కోడలు పుట్టింటికి వచ్చినప్పుడు తల్లి ఆదుకొని కూతురుకి అండగా నిలుస్తుంది. కూతురు మరోపెళ్ళి చేసుకునే స్వేచ్ఛను కూడా ఇవ్వడం. ఇది ఈగేయంలోని ప్రత్యేకత. అత్తవారింట్లో కష్టాలు భరించలేక ధైర్యంగా ఇంటికిరావడం, తల్లి సహకారంతో మరో పెళ్ళి చేసుకోడం ఇక్కడ స్త్రీ స్వేచ్ఛకు నిదర్శనం. ఇలా జానపద సమాజంలో స్త్రీ కుటుంబ విషయాల్లో ధైర్యాన్ని స్వాతంత్ర్యాన్ని కలిగిఉంటుంది.

### 6.7.4. భర్త నిరాదరణ - పునర్వివాహం

వివాహం చేసుకున్న భర్త వ్యాపారంకోసం వేరే ఊరికి వెళతాడు. అతను ఎప్పటికి తిరిగిరాడు. భార్య యుక్తవయసులో ఉన్న పరపుషుణ్ణి తన జీవితంలోకి ఆహ్వానిస్తుంది. పెళ్ళి చేసుకోమని అడుగుతుంది. ఈ సంఘటన కింది గేయంలో వర్ణితమైంది.

మామరో కొండాలరెడ్డీ

మమిడీ పూవంటిదాన్ని

పాయముంటే ఏలుకుంటావా కొండాలరెడ్డీ

సేసుకోని సూసు కుంటావా

అంతనైతి ఇంతనైతి
తగుల్కొని నీయంట నేనొత్తి కొండాలరెడ్డీ
ముగము సాటు సేయబోకబ్బీ.
సింతమాని ఇంటిదాన్ని
సిలకలా కొమ్మాలదాన్ని
సిలుకు సీరల వాలుజడదాన్ని కొండాలరెడ్డీ
కులుకు నడకల ఎర్రసినదాన్ని
- - - - - - - - - - - - - - - - -
- - - - - - - - - - - - - - - - -

(మునయ్య. 1992 : 102, 103)

ఒక స్త్రీ భర్త వ్యాపార నిమిత్తం బయటకి వెళ్ళి ఎప్పటికీ తిరిగిరాడు. అప్పుడు ఆమె కొండలరెడ్డి అనేవ్యక్తి మీద మనసుపడి, తనను పెళ్ళి చేసుకోమని కోరుతుంది. నేను మామిడి పూవంటి దాన్ని నన్ను చేసుకొని ఏలుకుంటావా అని అడుగుతుంది. నేను వయసులో ఉన్నాను. నీకోసం వచ్చాను. ముఖం చాటు చేయకు అంటుంది. నాకూ చింతచెట్టు, ఇల్లు ఉన్నాయి. సిలుకుచీర కట్టుకొని వాలుజడతో కులుకు నడకలతో ఎర్రగా ఉన్న సౌందర్యవతిని, కోరికతో నన్ను పెళ్ళిచేసుకొమ్మని ప్రోత్సహిస్తుంది.

జానపద స్త్రీలలో వివాహం విషయంలో కుటుంబంలోని కట్టుబాట్లకు లోబడి ఉండే స్త్రీలు ఉన్నట్లుగానే, స్వేచ్ఛగా జీవించే స్త్రీలు కూడా ఉంటారని పైగేయంవల్ల తెలుస్తుంది. భర్త తిరిగి రాడని నిర్ణయించుకున్న తరువాత ఇంకొక వ్యక్తిని వివాహం చేసుకోడానికి ఆమె ముందుకు వస్తుంది. ఈ విధంగా మళ్ళీ పెళ్ళి చేసుకోడానికి చొరవ చూపే స్వాతంత్ర్యం జానపద స్త్రీలలో కొందరకు ఉంటుందని పైగేయం ద్వారా తెలుస్తోంది.

### 6.7.5. తెగువలేని పురుషుడు - సాహసవతి స్త్రీ

ఇద్దరు యువతీ యువకులు ప్రేమించుకున్నారు. ఆమెను పెళ్ళిచేసుకోడానికి అతని తండ్రి అనుమతించడు. అపు డామె ఊరువిడిచి వెళ్ళిపోదామని ప్రియుడికి ధైర్యం చెబుతున్న వైనం ఈ కింది గేయంలో కనిపిస్తుంది.

సన్నడ్ల సారిగా
సన్నె పల్లి కోడెగా
పేట సాముల పాలెగా
నీ అబ్బిడాల దాపరికం,
ల్యాకుంటె మానెలే
బొంబాయి పోదామురారో
నీలబ్బరికం కాలిపోను
ఈడు జోడయ్యింది
యంటపెట్టక పోరా
కలిసర్ల అంగట్లో
కాపు సారాయి దాగి
కమ్ముకోని పైకోచ్చి
సద్దల్ పండెసేనికాడ
ముద్దన్న పెట్టరా
సన్నడ్ల సారిగాడా
నీ అబ్బిడాల దాపరికం
ల్యాకుంటె మానెలే
యంట పెట్టకపోరా

అంటు మామిడి తోట లిడిసి
అమ్మనాయన అన్న లిడిసి
పందిరిత్తు గుర్రా లిడిసి
పాయమంత నీకిచ్చి
పట్లు తప్పిపోయినాను
పట్నం పోదాము రారో
నీ ఆబ్బతరంకాలిపోను
నీకునాకు కలిసింది
యంట పెట్టకపోరా
పెద్ద పీర్ల సావిటికాడ
పాది బార్ల గుండెత్తి
పదిమందిని పడనూకో
కట్టి వరసలో కన్ను గొట్టి
బుద్దులన్ని సెరసిన పెద్ద పిల్లోడ
ముద్దనూరు టెసన్లో
వద్దన్న పెట్టకపో
బొంబాయి పోదాము రారో
నా అబ్బడాల దాపరికం
ల్యాకుంటే మానలే
యంట పెట్టుకపోరా

(మునయ్య. 1992 : 71, 72)

ఒక స్త్రీ ఒక పురుషుణ్ణి ప్రేమిస్తుంది. ప్రాయాన్ని కూడా అతని కర్పిస్తుంది. చివరకు వివాహం చేసుకోడానికి అతని తండ్రి అనుమతివ్వలేదు. అపుడామె ప్రియునికి

ర్యం చెబుతుంది. మీ తండ్రి దాచిపెట్టిన ధనం లేకపోయినా పర్వాలేదు. మనిద్దరి మనసులు కలిశాయి. పెద్ద పీర్ల సావిటికాడ పెద్ద గుండ్రాయి ఎత్తావు. కండ బలంతో ఎంతో మందిని ఓడించావు. నీ తండ్రిని ఎదిరించి నన్ను బొంబాయికి తీసుకొనివెళ్ళు. అని ఆమె అతనికి చెబుతుంది. ప్రియుడు వెనుకాడినపుడు ఆమె అధైర్యపడలేదు, అతనికి ధైర్యాన్ని చెబుతుంది. దీని ద్వారా జానపద స్త్రీలు ఏ విషయంలో అయినా పురుషులకంటె ఎక్కువ ధైర్యంగా ఉండి సాహసంతోకూడిన నిర్ణయాలు తీసుకోగల రని తెలుస్తోంది.

## 6.8. అసహాయత

### 6.8.1. అసమర్థుడైన భర్తను భరించే స్త్రీ

అసమర్థుడైన భర్తను తలచుకొని బాధపడుతున్న స్త్రీ ఈ కింది గేయంలో కనబడుతుంది.

అందరు మొగుళ్ళు గుంటూరెళ్ళి గుడిసెలు కట్టారు.
నా మొగుడు గుంటూరెల్లి గొయ్యిలు తవ్వేడు
ఏమి చెప్పనే నాబాధ ఓ చందమామ
జిం తకనకధిమ్ జిం తకనకధిమ్ జింత కనక ధిమ్
అందరి మొగుళ్ళు భీమవరమెల్లి బిందెలు తెచ్చారు
నా మొగుడు భీమేరమెల్లి బిగుసుకుపోయాడు
ఏమి చెప్పనే నా బాధ ఓ చందమామ
జిం తకనకధిమ్ జిం తకనకధిమ్ జిం తకనకధిమ్

(ప్రకాశరావు. 1993 : 96)

తనతోటి స్త్రీ లందరి భర్తలు గుంటూరు వెళ్ళి గుడిసెలువేసి సంపాదించుకొని వచ్చారు. భీమవరం వెళ్ళి బిందెలు కొనితెచ్చారు. తన భర్త ఏమీలేకుండా ఉట్టి

చేతులతో వచ్చాడు. అని పై గేయంలో స్త్రీ బాధపడుతుంది. భర్త అసమర్థుడు, సంపాదనలేనివాడు కావడం వల్ల ఇంటికి ఏవిధంగాను పనికిరాకపోవడంతో సంసారం ఎలా గడుస్తుందా అని భార్య బాధపడుతుంది.

ఈ విధంగా జానపద సమాజంలో కొందరు మగవాళ్ళు సోమరులై ఉండడంవల్ల ఇంటి బాధ్యత అంతా వారి భార్యలపై పడుతుంది. అటువంటి స్త్రీ తన భర్తను తోటివారితో పోల్చి విచారించడం పై గేయంలో కనబడుతుంది. స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడం చేత భర్త సంపాదనపైనే ఆధారపడుతుంది. భర్త సంపాదనను పొరుగువారితో పోల్చుకొని తక్కువైతే విచారిస్తుంది. నిస్సహాయురాలుగా ఉండి పోతుంది. అటువంటి స్త్రీ జీవితానికి ఈ గేయం నిదర్శనం.

### 6.8.2. ప్రణయంలో స్త్రీ బలహీనత

ప్రేమించుకున్న స్త్రీ పురుషులలో పురుషుడు విడిచి వెళ్ళిపోతానన్నపుడు ఆ స్త్రీ పడే ఆవేదన ఈ కింది గేయంలో కనిపిస్తుంది.

నన్ను విడనాడబోకు
నీమీద మోజోయి బాబూ
నన్ను విడనాడ బోకు
నీమీద మంచోయి బాబు
నన్ను విడనాడ బోకు

అదుగదుగో నిమ్మతోట
అక్కడనే అరటితోట
నిమ్మతోట్లో బొమ్మలాట
బొమ్మాలాట బండ్లా బాట
నన్ను విడనాడ బోకు

కర్నూలు సంతలోన

కొబ్బరి బెల్లం తీసుకోని

రోటికేసి దంచేతపుడు

మనసు నీపై మల్లింది బాబు

- - - -

- - - -

(మునయ్య. 1992 : 215, 216)

పై గేయంలో దూర ప్రదేశాలకు వెళుతున్న ప్రియునిపై ఒక స్త్రీ కనబరచిన స్వచ్ఛమైన ప్రేమ తెలుస్తోంది. నన్ను విడువబోకు నాకు నీ మీద ఎంతో ప్రేమ ఉంది అని ఆమె అతనితో అంటుంది. అదుగో నిమ్మతోట, అరటితోట. నిమ్మతోట్లో బొమ్మలాట ఉంది. అని వారిద్దరు విహరించిన ప్రదేశాలను గుర్తు చేస్తుంది. కర్నూలు సంతలో కొబ్బరి బెల్లం తీసుకొని రోటికేసి దంచేటపుడు మనసు నీ మీదకు మళ్ళింది. రాయచోటి సంతలో రాళ్ళకమ్మలు తీసుకొని మరలు పెట్టేటపుడు నా మనసులో నీవే మెదిలావు. కోనంపేట సంతలో కోక రవిక తీసుకొని మడత విప్పి కట్టేటపుడు నా మనసులో నీవే మెదిలావు. అని ప్రియుడు విడిచి వెళ్లిపోతాడేమోనన్న భయంతో ఒక స్త్రీ బాధపడడం పై గేయంలో వర్ణింపబడింది.

సమాజంలో స్త్రీ పురుషుల మధ్య ఉండే ప్రేమ ఎంత స్వచ్ఛమైనప్పటికి పురుషుని కుండే స్వేచ్ఛాజీవితం స్త్రీకి లేకపోవడంచేత, పురుషుడు స్త్రీని వదిలిపెట్టి వెళ్ళడం, అతనికై స్త్రీ విలపించడం కనిపిస్తూ ఉంటాయి. దీనికి స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడం ఒక కారణం. దీనికి తోడు పురుష సమాజం స్త్రీని తనకు లోబడి ఉండేటట్లుగా చేయడం మరో కారణం.

### 6.8.3 తల్లిదండ్రుల అహంకారానికి బలైన స్త్రీ

పెళ్లయిన ఒక స్త్రీ పెద్దవారి కలహాల వల్ల భర్తకు దూరంగా ఉంటుంది. భార్యాభర్త లిద్దరికి ఒకరంటే ఒకరి కిష్టమే. పక్కవీధిలోనే అత్తవారిల్లు. కాని మానసికంగా

అందనంత దూరంలో భర్త ఉంటాడు. ఒక రోజు ఆమె తండ్రి వేరే ఊరికి వెళ్ళినపుడు తనను కలుసుకొమ్మని భర్తకు సంకేతం పంపుతుంది. ఇద్దరూ కలుసుకుంటారు. ఆ రాత్రంతా గడిచిన తరువాత అతను వెళతానంటే ఈ కింది విధంగా ఆ స్త్రీ అంటుంది.

తోడురారా సందమామా
నాకుతోడు నీవురారా
ఒంటిదాన్ని యింట్లో ఉంటే
కంటిమీద కునుకు రాదు
కొండ కింద పల్లెలోన
కోడి పందెమాడ బోయి
సందకాడ అయ్యొరాడు
సందడెల్ల మణిగిపాయ ॥తోడురారా॥
కాళ్ళకట్ట తాళ్ళు తెగిన
కుంటి కాళ్ళ కుక్కిలోన
దొల్లు చుంటె పొల్లు చుంటె
దొంగ మబ్బు తొంగి సూసె ॥తోడురారా॥
గాదెకింద కొక్క లేమో
గంపలన్ని కల్లబెట్టే
గండుబిల్లి కిందయేసె
పాలకుండ పగిలిపాయ
తలుగుతాడు పూడెనేమో
తరిపిదూడ గురుతులేదు
నాగుబాము దూరెనేమో

పిచికలన్నీ అరువబట్టే ॥తోడురా॥
పంతగించి పారిపోకు
పట్టుకుంటే కదలలేవు
ఇరుగు పొరుగు కొంపలేదు
ఇద్దరుంటే బీతులేదు

(మునయ్య. 1925 : 5)

పెద్దవారికి భయపడిన భార్యాభర్తలు విడిగా ఉంటున్నారు. ఒకరోజు ఆమె తండ్రి కోడిపందేలు ఆడడానికి వెళతాడు. ఇంటిలో ఒంటరిగా ఉన్నానని తండ్రి రాత్రికి రాడని తనను వచ్చి కలుసుకోమని భార్య భర్తకు కబురంపుతుంది. భర్త వస్తాడు. రాత్రి గడుస్తుంది. తెల్లవారేముందు భర్త ఇంటికి వెళతానంటాడు. అపుడామె భర్తతో నిండు మనసుతో నన్నెవరు ఆదరిస్తారు, పంతంపట్టి పారిపోకు ఇద్దరమే ఉన్నాము, భయంలేదు అని అంటుంది. ఇక్కడ జానపదస్త్రీకి భర్త అంటే వల్లమాలిన ప్రేమ కాని తండ్రిని ఎదిరించలేదు. అందుకే చాటుమాటుగా కలుసుకుంటుంది. కాలమే తన సమస్యకు పరిష్కారం చూపుతుందని భావిస్తుంది.

ఈ గేయం ఆధారంగా జానపద స్త్రీ తల్లిదండ్రుల మాటను కాదని వెళ్ళలేని అసహాయురాలు అని తెలుస్తుంది. రాత్రి గడిచిన తరువాత భర్త వెళతానన్నపుడు బయటి వాతావరణం భయంగొలిపేదిగా ఉంది. ఆ వాతావరణం తన భర్తకి కష్టాన్ని కలిగిస్తుంది. భర్త అనురాగానికి దూరమవడం ఆమె కిష్టం లేదు. ఈవిధంగా ఆమెకు భర్త పట్ల ఉన్న నిశ్చలమైన ప్రేమ భావం వ్యక్తమవుతుంది. కట్టుబాటులో ఉన్నప్పటికి ఆమె స్వచ్ఛమైన మనస్తత్త్వం తెలుస్తుంది. పై గేయంలో స్త్రీ తండ్రికి భయపడి భర్తకు దూరంగా ఉంటుంది. మరొకచోట స్త్రీ భర్తకు భయపడి జీవిస్తుంది. ఈ విధంగా జానపద స్త్రీలు పురుషుడి దురహంకారానికి, ఆధిక్యానికి లోబడి తమ జీవితాలను కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది.

### 6.8.4 ముసలి భర్తతో మోడువారిన స్త్రీ

భర్త ముసలివాడై నపుడు భార్య తన బాధని గేయరూపంలో ఇలా వ్యక్తం చేసింది.

నేనేం చేసేది రామచంద్రా బుడ్డ మొలగాయ
నేనేం చేసేది రామచంద్రా ముసిలోడు దొరికాడు
అందరి మొగుళ్ళు సినిమాకెళ్ళి చీరలు తెచ్చారు
నామొగుడు సినిమాకెళ్ళి చతికిలబడ్డాడు.
అందరి మొగుళ్ళు బందరుకెళ్ళి బిందెలు తెచ్చారు
నామొగుడు గుంటూరువెళ్ళి తన్నులు తిన్నాడు
అందరు మొగుళ్ళు కలకత్తాకెళ్ళి కార్లు తెచ్చారు
నామొగుడు కలకత్తాకెళ్ళి కాల్వలోపన్నాడు
అందరి మొగుళ్ళు బొంబాయికెళ్ళి బొమ్మలు తెచ్చారు
నామొగుడు బొంబాయి వెళ్ళి బోళ్ళా పడ్డాడు

(మహాలక్ష్మి.1998:148)

భర్త ముసలివాడైతే భార్యకు ఎలాంటి సరదాలు తీరవు. 'అందరి మొగుళ్ళు సినిమాకెళ్ళి చీరలుతెస్తే తనభర్త సినిమాకెళ్ళి చతికిల బడ్డాడు, తోటిస్త్రీల భర్తలు అన్ని వస్తువులు తెచ్చి ఇస్తూ ఉంటే తన భర్త ముసలివాడు కావడంచేత తనకేమీ తేలేక పోతున్నాడు' అని ఒకస్త్రీ ఆవేదన చెందుతుంది. ఈగేయం గురజాడ వారి కన్యాశుల్కాన్ని గుర్తుకి తెస్తుంది. కన్యాశుల్కానికి ఆశపడి కన్యను ముసలివానికిచ్చి పెళ్ళి చేసేవారు. బహుశ ఒకస్త్రీకి ఆవిధంగా జరిగి ఉండవచ్చు. అటువంటి సంఘటనలో స్త్రీ మనోభావం పైగేయంలో వ్యక్తమైంది.

కందుకూరి గురజాడలు వర్ణించి చెప్పినట్లుగా కన్నెపిల్లలను ముసలి భర్తలకిచ్చి వివహం చేయడం జానపద సమాజంలోను కనిపిస్తుంది. అటువంటి సందర్భాలలో

అచ్చటముచ్చట తీరని స్త్రీ జీవితం మోడువారిపోతుంది. ఈవిధంగా పురుష సమాజపు కర్కశత్వానికి బలైన స్త్రీలకు తార్కాణం పైగేయంలో కనిపిస్తుంది.

### 6.8.5. పెళ్ళిలో అంగడి వస్తువైన స్త్రీ

కొన్నిచోట్ల జానపద సమాజంలోని పెళ్లిళ్లలో స్త్రీ అంగీకారం లేకుండా ఆమెను కొనుక్కోడం ఉంటుందని ఈకింది గేయం వల్ల తెలుస్తోంది.

మాట్లాడమేమి మామిడిపొండా
డబ్బుఇచ్చి నినుగొంటి - డబ్బాలపొదిరింటి మాట్లాడ
అంటు మామిడి పొండా అందముందని - నినుగొంటి ॥మాట్లాడ॥
వెంకటగిరి అంగట్లో ఎన్ని తీరులని చూచికొంటి
నిన్ను గొన్నది మొదలు అగచాట్లాయె నాబ్రతుకు ॥మాట్లాడ॥

(మహాలక్ష్మి 1998: 144)

ఒక స్త్రీని పురుషుడు డబ్బు పెట్టి కొనుక్కొని పెళ్లి చేసుకుంటాడు. ఆమె ఇష్టంతో ప్రమేయం లేకుండా జరిగిన పెళ్ళి కాబట్టి ఆమె మౌనంగా ఉంటుంది. డబ్బిచ్చి ఆమెను కొన్నది మొదలు తన బతుకంతా కష్టాలేనని అతను వాపోతూ ఉంటాడు. అంగడిలో కొన్న సరుకులాగా ఆమెని కొనుక్కొని పెళ్ళి చేసుకున్నాడు. కాబట్టి ఆమె అలా మౌనంగా ఉంటూ అతనికి బుద్ధి చెబుతుంది. ఇలా వర్ణింపబడిన ఈగేయం జానపద సమాజంలో స్త్రీ ఒక అంగడి వస్తువుగా మారిన వైనాన్ని తెలియజేస్తోంది.

పురుషాధిక్య భావజాలం జానపద సమాజంలో కూడ ఎక్కువగా ఉందనడానికి పైగేయం నిదర్శనం. స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడం వల్ల స్త్రీ తన జీవితాన్ని తాను తీర్చిదిద్దుకోలేకపోతుంది. అందువల్ల వివాహంలో స్త్రీ అభిప్రాయానికి విలువలేకపోవడం పురుషుడు కొంత ధనమిచ్చి స్త్రీని కొనుక్కోడం వంటి పరిస్థితులు ఏర్పడ్డాయి.

### 6.8.6 భర్తను సరిదిద్దలేక ఆత్మహత్య చేసుకున్న స్త్రీ

జానపదులలో కొందరు పురుషులు జూదం, తాగుడు మొ॥ చెడుఅలవాట్లు ఉన్నవారు ఉంటారు. అటువంటి వారి కుటుంబాల్లలోని స్త్రీలు కుటుంబ భారాన్ని మోయలేక సతమతమవుతూ ఉంటారు. కొందరు ఆత్మహత్య చేసుకుంటారు. అటువంటి ఒక సంఘటన కింది గేయంలో ఉంది.

పుట్టింటి దండిగుంట - పెరిగింది యాదాయపాళెం
చదివితివయ్యా ఆగ్రాలో చినరంగారావు ॥ చదివి॥
సాధులకుసంగముకడితివో చినరంగారావు
లేబూరు ఎడారిలో ఏసేరు ఎద్దులపందెం
ఏవారు గెలిచారు చినరంగారావు ॥ ఏవారు॥
మన పందెం ఏవారుగెలిచారు చినరంగారావు
గూడూరు ఎడారిలో ఏళారేగుర్రాల పందెం
ఆపందెం ఎవరికందము చినరంగారావు ॥ ఆపందెం ॥
ఏవారు ఎర్రకారు కోవూరు పచ్చకారు ॥ఆకారు॥
ఆకారులో పో వస్తానంటివే చినరంగారావు
ఆకారులో పోతివే చినరంగారావు
నీ భార్య తిరిపతమ్మ నీమీద మోహంచేత
పోయెనే దేవలోకం భూమి మీద బిడ్డలవిడిచి

(మహాలక్ష్మి,1998! 153,154)

పై గేయంలో పురుషుడు గుర్రం పందాలు, ఎద్దుల పందాలకు వెళతాడు. కారులో వస్తానని భార్యకి ఆశచూపుతాడు. అతనెప్పటికి తిరిగిరాకపోవడం వల్ల భార్య పిల్లల్ని వదిలిపెట్టి మరణిస్తుంది. ఈ సంఘటనలో భార్య భర్తను మార్చలేక, కుటుంబాన్ని పోషించలేక, నిస్సహాయ స్థితిలో ఏమీ చేయలేక మరణించింది.

జానపద స్త్రీలలో భర్తను సరియైన మార్గంలో పెట్టగల స్త్రీలు, భర్తని ఎదిరించి స్వతంత్రంగా బ్రతక గలిగిన స్త్రీలు, ఉన్నట్లుగానే భర్తను సరిదిద్దలేక కుటుంబ కష్టాలను ఎదుర్కొనలేక ఆత్మహత్యలు చేసుకునే స్త్రీలుకూడా ఉంటారని పై గేయం వల్ల తెలుస్తుంది. కొందరకు సరైన ఆదాయంలేక ఇల్లుగడవని పరిస్థితు లేర్పడతాయి. స్త్రీ పిల్లల్ని పెంచలేకపోతుంది. దీనికి సామాజిక పరిస్థితు లనుకూలించకపోవడం, విద్య లేకపోవడం తోడుకాగా, కుటుంబ జీవితం పట్ల విరక్తిచెంది, ఏదారి తెలియక ఆత్మహత్య చేసుకుంటారు. సంసారం పట్ల పురుషుడు భాధ్యతగా ప్రవర్తించకపోవడం చేత కుటుంబ పోషణ భారమంతా స్త్రీ మీదే పడుతుంది. స్త్రీలు ఆత్మహత్య చేసుకోడానికి ముఖ్య కారణాలలో ఇదొకటి.

## 6.9. స్త్రీ ఆధిక్యం

### 6.9.1. ధనంతో గౌరవం పెరిగిన స్త్రీ

వరకట్నం తెచ్చిన స్త్రీదే పైచేయి అని కింది గేయం వల్ల తెలుస్తోంది.

కొర్రలు దంచంగ కోడికూయంగ
కోడికూసిన పల్లినాది వత్తిలు
సామాలు దంచంగ సదరు చేయంగ
సదరు నలుగొని పల్లినాది పుట్నిల్లు
వాకిలి గొని పోతి నన్నయింటికి
నన్నొక్క గెడివుండి పొమ్మనెను
నన్నయ్య సూత్తివాలన్నమాట
కనకమిచ్చిన దాని మాట కోపమేలమ్మి
వరకట్న మిచ్చిన దానిమాట తప్ప కూడదమ్మ
నన్న మజ్జిగ బువ్వతిని పొమ్మనెను

(కృష్ణా రెడ్డి. 1986 : 79)

ఆడపడుచు పుట్టింటికి వచ్చినపుడు ఒక గడియ ఉండి వెళ్ళమని వదిన అంటుంది. ఆ మాటకు కోపగించిన ఆడపడుచు అన్నకు ఒక నెపంగా చెబుతుంది. దానికి సమాధానంగా వదిన పుట్టింటినుంచి బంగారంతోను, వరకట్నంగా కొంత సొమ్ముతోను వచ్చిందని, అందువలన ఆమె మాటను వినాలని అన్న హితవు చెబుతాడు. ఆమె చెప్పినట్లుగా విని భోజనం చేసి వెళ్ళమని అంటాడు. ఇక్కడ సంపదతో వచ్చింది కాబట్టి ఆమె మాట కుటుంబంలోని అందరూ వినాలనే భావం వ్యక్తమవుతోంది. సాధారణంగా జానపదులలో అందరూ సమంగానే కష్టపడి జీవిస్తూ ఉంటారు. అయినా ధనంవలన స్త్రీకి గౌరవం కలుగుతుందనడానికి పై గేయంలోని వదిన పాత్ర నిదర్శనం.

### 6.9.2. శీలమే సంపదగా భావించిన స్త్రీ

ఒక ఎరుకల స్త్రీ వెదురుతో బుట్టలు గంపలు తయారుచేసి అమ్మడానికి వీధులవెంట వెళుతుంది. అపుడు ఒక ధనవంతుడు ఆమెని మోహించి పిలుస్తాడు. ఆ సందర్భంలో ఆ స్త్రీ ఏ విధంగా సమాధానం చెబుతుందో ఈ కింది గేయంలో కనబడుతుంది.

యేటిమీన, బొయ్యేటి యెరకల్లసానీ
యీన దీసల్లింది యిసనకఱ్ఱలు
గొడిదబ్బ నల్లింది గుండు పుటకలు
సరిదబ్బ నల్లింది శాట గంపల్లు
గుండు పుటకలన్ని గుమ్మికేసింది
శాట గంపలన్ని జల్లకేసింది
జల గుమ్మి దీసి నెత్తీన బెట్టీ
మలిగేలి పట్నాన మేదారి వచ్చె
మలిగేలి రెడ్డి కొడుకు మేడనున్నాడు
యీదీన బొయ్యేటి వోయెరుకసానీ

శాట గంపల వెల చెప్పవెరకాలీ
శాటాకు నీయాలి చెవులకమ్మల్లు
గంపాకు నీయాలి గజ్జెల్ల దావూ
గుమ్మీకి నీయాలి గొంతులో సరము
గుండు పుటకాలకు గుండ్ల అడ్డీగ
మెచ్చితిని మేదారి మేడెక్కిరావే
మేడకన్న చక్కనిది మేదారి గుడిసే
నీకన్న చక్కనోడు నామేనమామ

(రామరాజు. 1960 : 141)

ఒక యెరుకల స్త్రీ విసనకర్రలు, గంపలు, చేటలు అల్లి అవన్నీ తీసుకొని అమ్ముకోడానికి పట్నానికి వస్తుంది. ఒక రెడ్డికొడుకు ఆమె తెచ్చిన వస్తువుల వెల అడుగుతాడు. చివరకు ఆమెను అతని మేడకు పిలుస్తాడు. అపుడామె నీమేడకన్నా నా మేదర గుడిసే చక్కనైనది. నీకన్న అందగాడు నా భర్త అని సమాధానం చెబుతుంది.

ఇక్కడ స్త్రీ ధనం కంటె భర్తకి శీలానికి ఎక్కువ విలువిస్తుంది. సాధారణంగా పురుషులు ధనాశ చూపించి పేదస్త్రీలను లొంగదీసుకోవాలని ప్రయత్నిస్తారు. అయినప్పటికి పై గేయంలో స్త్రీ ధనానికి ప్రలోభపడకుండా అతన్ని తిప్పికొట్టింది.

### 6.9.3. భర్త చేత పని చేయించిన స్త్రీ

భర్తచేత వంట వండించే భార్యను ఈ కింది గేయంలో చూడవచ్చు.

ఓరోరి మగడా వయ్యారిమగడా
రోలు తేరా! రోకలి తేరా!
రోటికాడికి నన్నెత్తుకుపోరా
గుద్దిగుద్ది దంచర మగడ!
చాటాకేసీ చెరగర మగడ!

తౌడు నీకూ, బియ్యం నాకురా "ఓరోరి"
బావికీ పోరా నీళ్ళునూదేరా
బియ్యం బాగా కడగర మగడా!
ఎసరు పెట్టీ బువ్వ వండర మగడా
గంజీ నీకు, బువ్వా నాకురా "ఓరోరి"
ఏటికీ పోరా చేపలు తేరా!
బండాకేసీ తోమరా మగడా
చట్టీలో పెట్టి వండర మగడా
చేపలు నాకు చారు నీకురా "ఓరోరి"

(వెంకట్రామయ్య.1992: 21)

పై గేయంలో స్త్రీ భర్తచేత ఇంటి పనులన్నీ చేయిస్తుంది. ధాన్యం దంచమని, బియ్యం తనకు, తౌడు అతనికి అని చెబుతుంది. బావికి వెళ్ళి నీళ్ళు తెమ్మని, బియ్యం బాగా కడిగి అన్నం వండ మంటుంది. అన్నం తనకు గంజి అతనికి అని చెబుతుంది. ఏటికి వెళ్ళి చేపలు తెమ్మని కూర వండ మంటుంది. కూర తనకు చారు అతనికి అని ఆమె నిర్ణయించి చెబుతుంది.

సాధారణంగా జానపద కుటుంబాలలో స్త్రీ పురుషు లిద్దరు కలసి అన్ని పనులు చేసుకుంటూ ఉంటారు. అయినా ఇంటిలో వంటపని భారం ఎక్కువగా భార్య మీదే పడుతుంది. జానపదులలో అక్కడక్కడ స్త్రీ పై పురుషుడు అహంకారాన్ని ప్రదర్శించడం కూడ ఉంటుంది. దీనికి భిన్నంగా భర్త చేత ఇంటి పని చేయించే భార్య ఉన్నట్లుగా పై గేయం ద్వారా తెలుస్తుంది. పై గేయంలో ఉండే వర్ణనని బట్టి అన్యోన్య దాంపత్యం గల భార్యాభర్తలలో ఆటపట్టించే భార్య మాట్లాడే తీరుగా కూడా దీనిని తీసుకోవచ్చు.

### 6.9.4. భర్తతో సేవ చేయించుకునే స్త్రీ

భర్త చేత స్త్రీలు ఏ విధంగా సేవలు చేయించు కుంటారో ఈ కింది గేయంవల్ల తెలుస్తోంది.

ఎండ్రకాయ తేలు గుట్టే ఓరిమగడా
నాకు వల్లు సర్తుపోసినాది ఓరిమగడా
నాకు ఉలవ పిండి పట్టెయ్యర ఓరిమగడా
రాత్రంత మేలుకోర ఓరిమగడా ॥ఓరి॥
నాకు వరికూడు వండి పెట్టర ఓరిమగడా
నీవు రాగి సంగటి పొంకోర ఓరిమగడా
నాకు గోదుం రొట్టెలు కాల్సిపెట్ర ఓరిమగడా
నీవు జొన్న రొట్టెల్ పొంకోర ఓరిమగడా
నేను ఉంటానొ పోతానొ ఓరిమగడా
నన్ను ఉయ్యాల లూగించు ఓరిమగడా
నేను సచ్చానొ బతుకుతానొ ఓరిమగడా
నాకు సంది బిందె సేయించు ఓరిమగడా
- - - - -
- - - - -

(మునయ్య. 1992 : 9)

పై గేయంలో ఒక స్త్రీ వరినాటడానికి వెళితే తనకు తేలుకుట్టిందని భర్తతో చెబుతుంది. తేలుకుట్టడం వల్ల ఏదైనా అపాయం జరుగుతుందేమోనని ఆమె భయపడుతుంది. అందుచేత తనకిష్టమైనవన్ని వండిపెట్టమని భర్త నడుగుతుంది. తనకు తేలు కుట్టినచోట ఉలవపిండితో పట్టువేయమని, రాత్రంతా మెలకువగా ఉండమని కోరుతుంది. 'నాకు వరి అన్నం వండి పెట్టి, నీవు రాగి సంగటి తిను, నాకు గోధుమ రొట్టె పెట్టి, నీవు జొన్న రొట్టెలు తిను, నన్ను ఉయ్యాలలో ఊపించు, బిందె వంటి వస్తువులు కొనిపెట్టు. నన్ను నిజంగా అభిమానిస్తుంటె విసనకర్రతో విసురు. కోడిని కోసిపెట్టు, చేపలు వండిపెట్టు, నన్ను ఆస్పత్రికి పంపించు' అని భర్త నడుగుతుంది.

స్త్రీకి చిన్న ప్రమాదం జరగగానే చనిపోతానేమోనన్ని భయంతో తన కోరికలన్ని తీర్చుకోవాలనే తపన ఉన్నట్లు కనబడుతుంది. దీనికి విద్య లేకపోవడం, దారిద్ర్యం,

మూఢవిశ్వాసాలు వంటి వాటిని కారణంగా పేర్కోవచ్చు. పై గేయంలో భార్య భర్తను ఆయా పనులు చేయమని ఆజ్ఞాపించినట్లుగా తెలుస్తోంది. జానపద సమాజంలో భార్యాభర్తల మధ్య సమానత్వంతోపాటు ఒక్కొక్కపుడు భార్య ఆధిక్యం కూడా కనిపిస్తుంది.

## 6.10. మోసగింపబడడం

### 6.10.1. మేస్త్రిచే మోసగింపబడిన స్త్రీ

కూలికొచ్చిన యువతకి ఒక మేస్త్రీ ఇల్లు కట్టిస్తానని ఆశచూపి అందరికంటె ఎక్కువ కూలిచ్చి, ఆమెను మోసగించి వెళ్ళిపోతాడు. అది తలచుకొని ఆ స్త్రీ పడే ఆవేదన కింది గేయంలో చూడవచ్చు.

తూర్పుపడమరరోడ్డురా - నేరోడ్డు పనికిపోతిరా
అందరికీ మూడుదుడ్లు - నాకు నాల్గరదుడ్లురా
ఇల్లుకడతా నన్నపుడు - బిల్లిల్లుకడతానన్నడూ
ఇల్లుకట్లా పాడుకట్లా - యీదిలో వుండిపోతిరా
తేరుకూ రమ్మన్నడే - తిరనాలకూ రమ్మన్నడే
తేరులోనే నన్నువదిలి - తేటగావుండిపోయరా
వానెమ్మ మాట వీనడే - వానాలి మాటా వీనడే
ఎవరిమాటా వాడువీని - వాడుదానబోయారా

(మునిరత్నం. 1992 : 214)

పై గేయంలో స్త్రీ ధనానికి ప్రలోభపడి మేస్త్రీకి లొంగిపోతుంది. అతను వస్తానని తిరిగిరాకపోవడంచేత బాధపడుతుంది. అతనికి వివాహమైనట్లు కూడా తెలుస్తుంది. వివాహమైన స్త్రీకి పురుషులతో అక్రమసంబంధా లుంటాయని కూడా పైగేయంవల్ల తెలుస్తోంది. జానపద స్త్రీలలో చదువులేకపోవడం చేత ఆర్థికంగా వెనుకబడి ఉండడం చేత కూలిపనులకు వెళ్ళినపుడు మేస్త్రీల చేతిలో మోసపోవడం కన్పిస్తుంది. ఎక్కువ

కూలిడబ్బులకు మాయమాటలను నమ్మి ఆడకూలి మేస్త్రీకి లొంగిపోతుంది. తరువాత అతడు మోసగాడని తెలిసి ఆమె విచారిస్తుంది. ఈ విధమైన దోపిడీకి జానపద స్త్రీలు గురిఅవుతారు అనడానికి పైగేయం నిదర్శనం.

### 6.10.2. యజమానిచే మోసగింపబడిన స్త్రీ

కూలిపనికి వెళ్ళిన స్త్రీని లోబరచుకొని ఒక పురుషుడు మోసం చేసిన తీరు కింది గేయంలో కనబడుతుంది.

పక్కవూరి రెడ్డిగారి పొలానికి
కలుపుతీయ పనికి పోతిరా
కలుపుతీయ పనికి పోతిరా
కలుపుమాట దేవుడెరుగు
రోజంతా వాడుకున్నాడురా
బండిగింజలు యింటికి పంపుతానని
బరితిగించి నా మీద పడెరన్నా
బండిలేదు గింజలేదు రోజు
పస్తులుండె కాలమొచ్చెరా
సంతాకు రమ్మని సంతకు నేను బోతే
సందుచూసి పారిపోయెనే వాడు
సందుచూసి పారిపోయెనే వాడు
మాయమాటలు సెప్పెనమ్మా వాడు
నన్ను మోసాము చేసెనమ్మ వాడు

(వెంకటేశ్వర్లు. 1998 : 193)

ఒక స్త్రీ పక్క ఊరి రెడ్డి పొలంలో కలుపుతీయడానికి వెళుతుంది. ఆమెకు పని చూపకుండ ఆయజమాని ఆమెను లోబరుచుకుంటాడు. ప్రతిఫలంగా ఇంటికి ధాన్యం పంపుతానని అంటాడు. కాని ధాన్యం పంపడు. ఆమె కుటుంబం పస్తుండవలసి వస్తుంది. తరువాత సంతకు రమ్మని చెప్పి ఆమెను మరోమారు మోసగిస్తాడు. ఈవిధంగా మోసపోయిన స్త్రీ ఆవేదన పైగేయంలో తెలుస్తుంది.

కూలిపనికి వెళ్ళిన స్త్రీలను యజమానులు మోసంచేయడం, శీలాన్ని దోచుకోడంతోపాటు కూలిడబ్బులు కూడ ఇవ్వకపోవడం అక్కడక్కడ జరుగుతూ ఉంటుందని పైగేయంవల్ల తెలుసుకోవచ్చు. జానపద సమాజంలోని స్త్రీల అమాయకత్వానికి , బలహీనతకు, లేమిరికానికి యజమానుల దుష్టత్వానికి పైగేయం ఒక నిదర్శనం.

### 6.10.3. ధనికునిచే మోసగింపబడిన స్త్రీ

ఒకస్త్రీ ధనవంతుడైన తన ప్రియునితో ఒకరోజు కాపురం చేసినా చాలనుకుంటుంది. అందంగా అలంకరించుకొని అతనికోసం ఎదురు చూస్తున్న ఆమె దారిలో మోసపోడం కింది గేయంలో చూడవచ్చు.

కోటికి పరుగులు తీసేవాడు
నాప్రియుడు ఒక్కరోజు
నిన్నుకోరితి కోటిగాడనిన్ను
నేనుకోరితి యీరోజు
కొత్తచీర కట్టుకొని కొంగు
సవరించుకొని దారిలోన పోతె
కోమటోడు మాడిపోను కూలిపోను
కొత్తచీర పాడైనాదిరా
కొప్పుకు పూలుపెట్టుకొని

కొంటెగా నేనుపోతవుంటె

కొంటెగా వాడు సూసెనమ్మ

పూలేమో వాడిపోయెనమ్మ

(వెంకటేశ్వర్లు. 1998 : 194)

కోటీశ్వరుడైన ప్రియునితో ఒకరోజు గడిపిన చాలునని ఒకస్త్రీ భావిస్తుంది. అతనికోసం కొత్తచీర కట్టుకొని, పూలుపెట్టుకొని అలంకరించుకొని వెళుతుంది. దారిలో ఒక కోమటివాడు మోసం చేస్తాడు. అప్పుడు ఆమె అలంకరణ పోయిందని, కొత్తచీర పాడైందని, పూలు వాడిపోయాయని వాపోతుంది. కొందరు జానపదస్త్రీలు ధనానికి ఆశపడి పరపురుషునితో సంబంధం కలిగి ఉంటారని పైగేయం వల్ల తెలుస్తుంది. ఇటువంటి స్త్రీలు అపుడపుడు మోసానికి గురవుతారని కూడ తెలుస్తుంది.

జానపద సమాజంలో ఆర్థికంగా వెనుకబడినవాళ్ళే ఎక్కువగా ఉంటారు. ఆర్థిక ఇబ్బందులనుంచి బయటపడడానికి చేసే ప్రయత్నంలో ధనికులు చేసే మోసాలకు గురవుతారనడానికి పై గేయం నిదర్శనం.

### 6.10.4. భూస్వామిచే మోసగింపబడిన స్త్రీ

కొందరికి సంకటి తినడమన్నా ఆకు నమలడమన్నా చాలా ఇష్టం. ఒక స్త్రీ నాట్లువేయడానికి వస్తే సంకటి పెడతానని ఆకులిస్తానని యజమాని ఆశపెట్టి పనిచేయించుకుని మోసగించినపుడు ఆస్త్రీ అతని నెదిరించిన వైనం ఈకింది గేయంలో చూడవచ్చు.

మడిలోవ పైరంటివా అన్నయ్యా

పూడ్సే వాళ్ళు లేరంటివా

నమ్మించి రమ్మంటివా అన్నయ్యా

నామాలుపెట్టిస్తివా

మక్కరలో సంకటంటివా అన్నయ్యా

తినేవాళ్ళు లేరంటివా
నమ్మించి రమ్మంటివా అన్నయ్యా
నామాలు పెట్టిస్తివా
సేతిలో వక్కాకంటివా అన్నయ్యా
వేసేవాళ్ళు లేరంటివా
నమ్మించి రమ్మంటివా అన్నయ్యా
నామాలు పెట్టిస్తివా

(సీతారాం. 1998 : 43)

పొలంలో పైరు ఊడ్చాలి, నువ్వు ఆపని చేయడానికి వస్తేనీకు సంకటి పెడతాను, ఆకువక్కా ఇస్తాను, అని ఒక పొలం యజమాని కూలి పని చేసుకుని బతికే ఒక స్త్రీతో అంటాడు. ఆమె అతని మాటలు నమ్మి సంకటికి ఆకువక్కకు ఆశపడి అతని పొలంలోకి వెళ్ళి పనిచేస్తుంది. చివరకు అతడు ఏమీ ఇవ్వకుండా ఆమెను మోసం చేస్తాడు. అప్పుడు ఆ స్త్రీ అన్నయ్యా అని సంబోధిస్తూ యజమానిని ఎదిరించి తనకు జరిగిన మోసాన్ని వివరిస్తుంది.

ఈ విధంగా వర్ణింపబడిన పైగేయంద్వారా జానపద స్త్రీలు మెసానికి గురి కావడం, వారు ధైర్యంతో ఎదిరించి యాజమానిని నిలదీయడం అనే రెండు లక్షణాలు కనిపిస్తున్నాయి.

## 6.11 మూఢవిశ్వాసాలు

### 6.11.1 అపశకునాలు

భర్త కోడి పందానికి బయలుదేరినపుడు అపశకునాలు ఎదురవుతాయి. అపుడు భార్య వాటివల్ల నష్టం కలుగుతుందనే భయంతో భర్తని వెళ్ళవద్దని వారించడం ఈకింది గేయంలో చూడవచ్చు.

భార్య : ఊరు మొగసాలెల్లగానే ఊరి బిల్లడ్డమాయ
పోవద్దు నాయుడో కోడిపందెం

నువ్వాడొద్దు నాయుడో కోడిపందెం

భర్త : మనకేమి సగినాలు - మన్నెవారి బిడ్డలాకు
పోయొస్తా జానకీ కోడిపందెం
నేనెళోస్తా జానకీ కోడిపందెం

భార్య : ఊరుమొగ సాలెల్లగానే కొత్తకుండెదురాయె
నువ్వాడద్దు నాయుడో కోడిపందెం
నువ్వెళ్ళద్దు నాయుడో కోడిపందెం
- - - - - - - - - - - - - - - -
- - - - - - - - - - - - - - - -

(వెంకట్రామయ్య. 1992 : 198, 199)

భర్త కోడిపందెం ఆడడానికి బయలుదేరతాడు. అపుడు పిల్లి, కొత్తకుండలు, ఒంటి బ్రాహ్మణుడు ఎదురుగా వస్తారు. అలాగే ఒక ఇల్లాలు తుమ్ముతుంది. వాటన్నింటిని దుష్శకునాలుగా భావించిన భార్య, భర్తని కోడిపందెం ఆడడానికి వెళ్ళ వద్దని వారిస్తుంది. అప్పుడు తాను మన్నెందొర కాబట్టి తనకి కీడు జరగదని భర్త అంటాడు.

పై గేయంలో స్త్రీ ద్వారా సమాజంలో ఉండే మూఢనమ్మకాలు తెలుస్తున్నాయి. భర్త పట్ల ప్రేమా, అభిమానం వల్ల  ఆమె పై విధంగా ప్రవర్తించినట్లుగా అనుకోవచ్చు.

స్త్రీ, పురుషులిద్దరికి ఉన్న, అర్థంలేని విశ్వాసాలు ఆర్థిక అసమానతలు, అవిద్య స్త్రీల పై ఎక్కువగా ప్రభావం చుపడం వల్ల స్త్రీలకే మూఢవిశ్వాసాలు ఎక్కువ అనే అభిప్రాయం వ్యాపించింది. ఇవి జానపద సమాజంలో ఇంకా ఎక్కువగా ఉంటాయి.

**6.11.2 మందుపెట్టడం**

భర్త పరస్త్రీతో తిరుగుతున్నపుడు అతనికి ముందుపెడితే తనతోటే ప్రేమతో ంటాడనేది కొందరు జానపద స్త్రీల నమ్మకం. ఎల్లారెడ్డి బావకు మరదలు నీలమ్మ ందుపెట్టి మంచిచేసుకున్న విధం ఈకింది గేయంలో ఉంది.

అత్తా పత్తిరి ఆకు
మరుల మామిడితీగె
వసా వస్తానాని
మోస మిస్త్రివి పోరి
గుణాసుందరి నీలా
ఎడమ సేతుల బెల్లము
కుడిచేతుల కుడుక
కూడితిందాము రావే
గుణాసుందరి నీలా
సిన్నది బీడీలకట్ట
గుణాసుందరి నీలా
తెల్ల సీరలుదెస్తా

(లింగారెడ్డి. 1982 : 90, 91)

ఇక్కడ భార్య అత్తాపత్తిరి ఆకు, నల్లి మామిడితీగ వస కిలిపి తయారైన మందును భర్తకు పెట్టింది. అపుడు అతడు తనకు విధేయుడై ఉంటాడని ఆమె నమ్మకం. అలా మందు పెట్టి నీలమ్మ బావను తనకు అనుకూలంగా చేసుకున్నట్లు పైగేయం ద్వారా తెలుస్తోంది జానపదులలో ఉండే నమ్మకాలకు ఇదొక ఉదాహరణ.

## 6.12 శ్రమైకజీవనం

### 6.12.1 భర్తను పోషించే భార్య

భార్య కష్టపడి పనిచేయగా భర్త కూర్చుని తింటుంటే, ఆ భార్య పడే ఆవేదన ఈకింది గేయంలో చెప్పబడింది.

అచ్చమునల్లచీరె
కొంగున మల్లెపూలు
మొగని మీద మన్ను
కూలికి పంపెనన్ను

కారపు శెనిగెలంట
కాణికి గిద్దెడంట
కొంటడు తింటడేమొ
చేతుల పెట్టడే మొ
సుంక కొండ కూను
సున్నము దంచబోతె
రోకలి జారె నేమొ
గాజులు పలిగె నేమొ

(రామరాజు. 1960 : 161)

పై గేయంలో భార్యను భర్త కూలికి పంపి. కాణీకి గిద్దెడు శెనగలు కొనుక్కొని ఇంట్లో కూర్చుని తింటూ ఉంటాడు. సున్నం దంచడానికి వెళితే తన చేతి గాజులు కూడా పగిలాయని భార్య బాధపడుతుంది. సాధారణంగా శ్రామిక కుటుంబాలలో స్త్రీ పురుషులిద్దరు కష్టపడినా సంసారం గడవడం కష్టంగా ఉంటుంది. కాని పై గేయంలో స్త్రీ కష్టపడుతుంది. పురుషుడు కూర్చుని తింటూ ఉంటాడు.

జానపదులలో కొందరు పురుషులు సోమరులులా ఇంట్లో కూర్చుని తింటూ ఉంటారు. భార్య బయటికి వెళ్ళి శ్రమ చేసి సంపాదిస్తూ ఉంటుంది. అంటే భార్య సంపాదన మీద భర్త ఆధారపడి జీవిస్తూ ఉంటాడు. స్త్రీ శ్రమజీవి కావడం. పురుషుడు విలాసంగా గడపడం, కొన్ని కుటుంబాల్లో కనిపిస్తుంది. దీనికి సంకేతంగా జానపదులు పై గేయాన్ని సృష్టించుకున్నారు. భర్త శనగలు తినడం పురుషుడు శ్రమించక పోవడానికి భార్య రోకలితో దంచగా గాజులు పగలడం స్త్రీ శ్రమైక జీవితానికి సంకేతాలు. ఈ విధంగా జానపద స్త్రీలు ఎపుడూ శ్రమ జీవులుగానే మిగిలి పోతూ ఉంటారు అని అనుకోడానికి పై గేయం ఒక ఉదాహరణ.

### 6.12.2 మెట్టినింట్లో స్త్రీ కష్టాలు

ఒక జానపదస్త్రీ మెట్టినింట్లో కలిగిన కష్టాలను తలచుకొని బాధపడుతున్న వైనం ఈ కింది గేయంలో చూడవచ్చు.

అమ్మమ్మ ఓయమ్మ సేతి బొబ్బాలు
కారాని సీమకు నన్నిస్తివమ్మ
ఎండీన బండమీద కలబోసినట్లాయ
అమ్మమ్మ ఓయమ్మ సేతి బొబ్బాలు
పులుగూరాకు తినక మూన్నెల్లుంటీ
అగనికూరే తినక ఆర్నెల్లుంటీ
పనస పండు తినక పదినెల్లుంటీ
తూగేటి సీమాకు నన్నిస్తివమ్మా
సూడవే నాయమ్మ సేతి బొబ్బాలు

(సీతారాం. 1998 : 63)

ఒక స్త్రీ పనికిరాని సీమకు తననిచ్చి పెళ్ళి చేశారని కన్నవారిపై నిష్ఠూరం వేస్తుంది. రాగులు విసరడం తనకి చాలా కష్టంగా ఉందని, భర్త కూడా తనపట్ల సానుభూతి చూపడని ఆమె దుఃఖిస్తుంది. పులుగూరాకు తిని మూడు నెలలయ్యిందని, అగని కూరతినక ఆరు నెలలయ్యిందని, పనసపండు తినక పదినెలలయ్యిందని, మెట్టినింట్లో ఇష్టమైన ఆహారం లభించదని, రాగులు విసరగా తన చేతులు బొబ్బలెక్కాయని, చూడమని తల్లికి చూపిస్తుంది. మెట్టినింట్లో స్త్రీకి సరైన ఆహారం కూడా పెట్టకుండ ఎపుడూ పనిచేయిస్తుంటారనే విషయం పైగేయంలో తెలుస్తుంది. ఇక్కడ స్త్రీ పరిస్థితి ఎంతో హృదయవిదారకంగా ఉంది. పంటలు పండని రాతిప్రదేశంలోని గ్రామంలోనివారికి తననిచ్చి పెళ్ళి చేశారని తల్లితో తన కష్టాలు చెప్పుకుంటుంది. చేతులు బొబ్బలుకట్టాయని చూపిస్తుంది. తినడానికి కూరలు, పళ్ళు లేవని వాపోతుంది. పంటలు లేని ప్రదేశంలో తిండికి ఎంతో కష్టపడవలసి వస్తుందని తల్లితో చెబుతుంది. ఈవిధంగా పైగేయం ద్వారా ఏఊర్లో అయినా భోజనం తయారు చేయవలసిన విషయంలో కష్టాలు స్త్రీయే అనుభవించాలని తెలుస్తోంది.

ఒక ప్రాంతంలో జీవించే స్త్రీ పెళ్ళి మూలంగా భౌగోళికంగా మరో ప్రాంతంలోను ఆర్థికంగా వేరైన కుటుంబంలోను జీవించవలసివస్తే పడే కష్టాలు పైగేయం ద్వారా తెలుస్తున్నాయి. సాధారణంగా అత్తవారింట్లో స్త్రీ ఎక్కువ చాకిరీ చేయవలసి వస్తుంది. దీనికితోడు మెట్టప్రాంతంలో జీవించవలసివస్తే మరికొన్ని కష్టాలు ఎక్కువగా ఉంటాయి. ఈవిధంగా స్త్రీ కష్టాలు అధికం అవుతున్నాయని పై గేయం ద్వారా తెలుస్తున్నాయి.

### 6.12.3 కుటుంబానికి అంకితమైన స్త్రీ

పుట్టింటిలో సన్నబియ్యం, మధురమైన పిండివంటలు తినే స్త్రీ మెట్టినింట్లో రాగిపంగటి జొన్నరొట్టెలు తినవలసి వస్తుంది. ఈ కష్టంతోపాటు కొంతకాలం భర్త ఇంటికి రాకపోవడాన్ని సహించలేని ఆమె స్థితి ఈకింది గేయంలో వర్ణింపబడింది.

బండమీద జిల్లాడాలే
మల్లెలాని - నేముడుసుకుంటి
జాజులని నేతల్సుకుంటి
మల్లెలన్ని జిల్లాడల్లె
మనసే విధమాయా
మాడు గిద్దలు రాగూలిసిరి
మూడుముద్దల సంగటిసేసి
వత్తాడని ఒక ముద్ద తింటె
రాలేదని ఒక ముద్ద తింటె
ఇన్ని యాలలు మీరిపాయ
సామీ రాడాయా
- - - - - - - - - - - - -
- - - - - - - - - - - - -

(మునయ్య. 1992 : 35)

పై గేయంలో స్త్రీ జిల్లేడుపూలనే మల్లెపూవులుగాను జాజి పూవులుగాను భావించి కొప్పులో పెట్టుకుంటుంది. రాగులు విసిరి మూడు ముద్దలు చేసి ఒకటి తిని, మిగిలినవి భర్తకు ఉంచి ఎదురు చూస్తుంది. అతను ఎంతకీరాడు. ఒకరోజున ఐదు జొన్నరొట్టెలు చేసి భర్త కోసం ఎదురు చూసి చూసి చివరికి ఆమె తింటుంది. ఒకనాడు భర్త ఆలస్యంగా వచ్చినపుడు ఉట్టిమీద బెల్లముందని, ప్యాలపిండి కొట్టిపెట్టమని అడుగుతుంది. ఇల్లు గడవడానికి ఐదు వరహాలిచ్చి ఇంటి దగ్గరుండి తనముచ్చట తీర్చమని భర్తకు చెబుతుంది. మెట్టినింట్లో ఎంతో సహనంతో కష్టాలు భరిస్తుంది. భర్తను నిందించక అన్నింటికి సర్దుకుపోతుంది. ఈవిధంగా ఈ గేయంలో స్త్రీ భర్తకు అనుకూలవతిగాను సహనశీలిగాను వర్ణించడం కనిపిస్తుంది.

ప్రతిరోజా భర్తకోసం ఎదురుచూడడం ద్వారాను అతనితో సర్దుకొని పోవడం ద్వారాను జానపదస్త్రీలలో కూడ భర్త ఆధిక్యానికి లోబడి అతనిని ప్రశ్నించలేని స్త్రీలు ఉంటారని తెలుస్తోంది. పురుషుడు వివాహం చేసుకొని బిడ్డల్ని కని తరువాత సంసారం పట్ల ఏమాత్రము బాధ్యత వహించకుండ కుటుంబాన్ని వదలి జులాయిగా వీధులు పట్టుకొని తిరుగుతాడు. స్త్రీ బిడ్డలను పెంచుకుంటూ భర్తరాక కోసం రోజూ ఎదురు చూస్తుంది. మానసికంగా అతనిపై ఆధారపడి జీవిస్తుంది. అటువంటి స్త్రీని సహనశీలిగా ఈసమాజం గుర్తిస్తుందే కాని ఇల్లు వదలిపెట్టిపోయిన భర్తకు బాధ్యతను తెలియజెప్పదు. పురుషాధిక్య భావజాలం ప్రభావం చేత పురుషుడికి బాధ్యత లేని లక్షణం అబ్బగా, స్త్రీ కుటుంబంకోసం తనజీవితాన్ని త్యాగం చేయడం అలవడింది. ఇలా స్వేచ్ఛలేని సేవాజీవితాన్ని గడిపే స్త్రీలు జానపద సమాజంలో ఉంటారని పైగేయం వల్ల తెలుస్తుంది.

### 6.12.4. భర్తకంటే బతుకు ముఖ్యమనుకున్న భార్య

భర్త జైలుకి వెళతాడని తెలిసి అతనేమైనా ఫర్వాలేదు గాని తనకు కావలసిన ఆభరణాలను కొని ఇవ్వమని భార్య కోరడం ఈ కింది గేయంలో కనిపిస్తుంది.

ఉంటే ఉన్నావుగాని పోతేపోయావుగా ఖైదుకో జైలుకో
నాకు లక్కిలీసు పంపించు ఇంటికి
యాయిరా దైవమా జాబిలిలా వస్తాయి ఖైదుకో జైలుకో
నీకు జైలులోనే కావాలి మరణం
నీవు వత్తెవచ్చావుగాని పోతేపోయావుగాని ఖైదుకో జైలుకో
నాకు పట్టుచీర కొని పంపించు ఇంటింకి

(ప్రకాశరావు. 1993 : 107)

పై గేయంలో స్త్రీ తన భర్త జైలుకి వెళతాడని తెలిసి ఏమాత్రం బాధపడకుండ తన మెడలోకి నక్లీసు కొని పంపించమంటుంది. భర్త జైలులో మరణించినా ఫరవాలేదు అని అనుకొని తనకు పట్టుచీర, బియ్యం బస్తా పంపించమని భర్తతో చెబుతుంది. భర్తను చూడడానికి కూడా జైలుకి రాలేనని చెబుతుంది.

సాధారణంగా భార్యా భర్తలలో ఎవరు జైలుకి వెళ్ళినా మరొకరు బాధపడతారు. వారిని జైలునుండి బయటికి తీసుకు రావడానికి ప్రయత్నం చేస్తారు. కాని ఇక్కడ దానికి భిన్నంగా భార్య ప్రవర్తించింది. భర్త జైలుకి వెళుతున్నా భార్య ఏవిచారం లేకుండా ఆభరణాలు, చీరలు, బియ్యంబస్తా మొ॥వాటిని ముఖ్యమైనవిగా తలచుకొంటుంది. చివరికి అతన్ని చూడడానికి జైలుకి వెళ్ళలేనని చెబుతుంది.

బహుశః భర్త వ్యసనాలకు బానిస కావడం వల్ల అతనుపెట్టే బాధలకు గురై భార్య విసుగుచెంది ఉంటుంది. ఇక్కడ ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవటం వల్ల అన్నిటికి భర్తపైనే ఆధారపడి నిస్సహాయస్థితిలో ఉన్న భార్య కనబడుతుంది. అందుచేత అతను జైలుకి వెళ్ళినాసరే మరణించినాసరే తనకు అవసరమైన వస్తువులు కావాలని అతనితో చెప్పినట్లు భావించవచ్చు. జానపద సమాజంలో భర్త వ్యసనపరుడై భార్యను బాధించడం తరచుగా కనిపిస్తుంది. అలాగే భార్యకి సంపాదన లేకపోవడం అన్నిటికీ భర్తపైనే ఆధారపడి ఉండడం కూడా కనిపిస్తుంది. ఇటువంటి కారణాల వల్ల భర్తపట్ల విసుగుచెందిన భార్య తనకు బతుకే ముఖ్యమని తలుస్తుంది. అటువంటి స్త్రీ పైగేయంలో కనిపిస్తుంది.

## 6.13. ఆర్థిక సంబంధాలు

### 6.13.1. కూరలు వ్యాపారం చేసే స్త్రీ

ఈనాటి సమాజంలో మధ్యతరగతి కుటుంబానికి చెందిన కొందరు స్త్రీలు ఏదో ఒకపని చేస్తూ భర్తకు సహాయపడతారు. కాని జానపదులలో భార్యాభర్తలు కలిసి శ్రమపడతారు. వారిలో కొందరు స్త్రీలు స్వతంత్రంగా కూరగాయల అమ్మకం వంటి వ్యాపారం చేయడం కింది గేయం ద్వారా తెలుస్తోంది.

పచ్చిమిరపకాయలగంప అరెరే అరెరే
పామిడిలో దించా ఓమ్మా
నెనెట్లా చేతునమ్మ ఈకాపురం తల్లి
ఎన్నాళ్ళు అమ్ముదమ్మా ఈగంపనెత్తుకొని
టమోటా పండ్ల గంప అరెరే అరే
తాడిపత్రిలోదించ ఏమిటి ఓమ్మో
నేనెట్లుజేతునమ్మ ఈకాపురముతల్లి
ఎన్నాళ్ళు అమ్ముదమ్మ ఈ గంపనెత్తుకొని
గురుగింజల గంపఅరెరే అరే
రాముడికి లోదించ ఓమ్మో ఏంటివమ్మ
చిక్కుడుకాయల గంప అరెరే
చింతల చెర్వులో దించ ఏంటివి బామ్మా ॥నేనెట్లు॥
ఆపిరి పండ్లగంప అరెరే
తొండపాడు తిరునాలలో దించఏమ్మో ॥నేనెట్లు॥

(చంద్రశేఖర రెడ్డి. : 43)

ఇంటింటికి, ఊరూరికి తిరుగుతూ కూర లమ్మినా కుటుంబం గడవక పోవడంవల్ల ఒక స్త్రీ తన ఆవేదనను వ్యక్తం చేస్తుంది. జానపదులలో కేవలం కూలి పనే కాకుండా కూరలమ్ముతూ వ్యాపారం చేసే స్త్రీలు కూడ ఉంటారు. ఇలా ఏదో విధంగా డబ్బు సంపాదించి కుటుంబాన్ని ఆదుకోవడం జానపద స్త్రీలలో సర్వ సాధారణంగా ఉంటుంది.

## 6.13.2. పాలవ్యాపారం చేసే స్త్రీ

పల్లెల్లో ఇంటింటికి తిరిగి పాలమ్మడం ఈకింది గేయంవల్ల తెలుస్తోంది.

పాలోయమ్మ పాలు పాలమ్మ నేబోతే రానియ్యడే
మజ్జిగోయమ్మ మజ్జిగ మజ్జిగమ్మ నేబోతే రానియ్యడే
పెరుగోయమ్మ పెరుగు పెరుగమ్మ నేబోతే రానియ్యడే
కూరోయమ్మ కూర కూరమ్మ నేబోతే రానియ్యడే
చారోయమ్మ చారు మజ్జిగ చారమ్మ నేబేతే రానియ్యడే

(మహాలక్ష్మి.FPB.86)

పై గేయంలో స్త్రీ పాలు, పెరుగు, కూర, చారు అమ్మి తన సంసారాన్ని గడుపుతుందని తెలుస్తోంది. ఈవిధంగా జానపద స్త్రీ కూలిపనే కాకుండా పాలు, పెరుగు వంటి వాటిని అమ్మడం ద్వారా డబ్బు సంపాదిస్తూ కుటుంబ ఆర్థికవ్యవస్థకు మూలస్థంభంగా నిలుస్తుందని తెలుసుకోవచ్చు.

## 6.13.3. వ్యవసాయం చేసే స్త్రీలు

స్త్రీలు కలుపు మొక్కలు తీయడానికి వెళతారు. ఈపని చాలా నేర్పుతో చేయాలి. నాట్లు మీద కాలు పడకుండా నిలబడి కేవలం కలుపు మొక్కల్ని మాత్రమే తీసేయాలి.

పొలాల గట్టుకాడ పోచవ్వకు మొక్కి
కలుపుదీయ దిగుతాము కామాక్షిలాయే
చేలోకి పోవాలె చింగులు చెక్కి
కలుపులు తీయాలెకామాచ్చిరాయే

వరిపంట పండిన తరువాత పక్వానికి వచ్చినపుడు కోతకోస్తారు. స్త్రీలు ఆపనిని పురుషులతో సమానంగా చేస్తారు. ఆవిధంగా కోతకోస్తూ పాడిన కింది పాటలో పనిలో వారికున్న అవగాహన తెలుస్తోంది.

కోతకొయ్యకుండమ్మలాలా సేలూకోరకున్నా అమ్మలారా
ఆరు మూడుకాలమైన అసరుకి మరి కొసరులేదు
సోడిసేలు ఎన్నులేసి సోలెడు గింజలైతే
పాలేర్ల బత్తాలకు పనికొచ్చునూ కొయ్యండి
దసరా బోగా లంటే ఆసరా తీరుస్తాయి
పసరానిక్కసవుంటే భాగ్యాలే పండ్తాయి
సాలొచ్చిన దొరవారు సెయములుగాయిస్తారు
కాసుసేత పడితేను గగన మందేను సేను

(తిరునలరావు. 1998 : 17-19)

పై గేయంలో పండిన పంటను జాగ్రత్తగా కొయ్యమని, పండిన ధాన్యం వల్ల, పాలేర్ల జీతం లభిస్తుందని, దసరా పండుగ అవసరాలు తీరుతాయని పనికిరాని గడ్డి ఉంటే భూమికి ఎరువుగా మారి పంట బాగా పండుతుందని స్త్రీలు పాడుతారు. యజమాని చేతినిండా డబ్బుఉంటే పంట బాగా పండుతుందని వారు పాడుతారు. పై గేయంలో స్త్రీలకు వ్యవసాయం గురించి పూర్తి అవగాహన ఉన్నట్లు తెలుస్తుంది.

ఇదేవిధంగా కింది గేయం ద్వారా వ్యవసాయం పనులకు వెళ్ళే స్త్రీలకు ఆపనిలో ఎటువంటి నేర్పు ఉందో తెలుస్తుంది.

కొయ్యండల్లా కొయ్యండి
కోసి ఒణుపూలేయ్యండి
వానల వరదల వంగిన సేను
తిన్నగదీసి మొదలు కోసి
పనలన్నీని పంజెట్టావా

గింజలు బందలు పడిపోకుండా
పొందుగ వెన్నులు కోయండల్లా
కాలం సూత్తె శీతాకాలం
కొడవలి పాటు జాగ్రత్త
కాలూ సెయ్యీ ఆడితేనే
కుండలో కూడు కనిపిస్తాది

(తిరుమలరావు. 1998 : 17-19.)

పై గేయంలో పంట వృధా కాకుండా కోత ఏవిధంగా కోయాలో స్త్రీలు వివరంగా పాడుతారు. వాన వరదలకు వంగిన చేనును సరిగ్గా మొదలుకోసి ధాన్యం బురదలో పడకుండా జాగ్రత్తగా వెన్నుకొయ్యమని, కత్తి జాగ్రత్తగా పట్టుకొని కొయ్యమని, శీతాకాలం కాబట్టి కాళ్ళు, చేతులు తెగితే తొందరగా గాయం మానదని, పనిచేస్తేనే వారికి రోజు గడుస్తుందని వారు పాడుకుంటున్నారు. దీని ద్వారా జానపద స్త్రీలు వ్యవసాయ సంబంధమైన అన్ని పనులలోను ఆరితేరిఉంటారని వ్యవసాయరంగం అభివృద్ధికి, దాని మూలంగా ఆర్థికరంగం బలపడడానికి జానపద స్త్రీలే ప్రధాన ఆధారంగా నిలుస్తున్నారని తెలుస్తుంది.

### 6.13.4. ఆభరణాలపై వ్యామోహం

సహజంగా స్త్రీలకు నగలపై వ్యామోహం ఎక్కువని అంటారు. ఒక స్త్రీ నగల మీద వ్యామోహంతో భర్తతో అప్పులు చేయించిన వైనం కింది గేయంలో కనిపిస్తుంది.

గువ్వకు జొరమమ్మా రాతికి
బువ్వే తినలేదూ - రామ
సెవులకు కమ్మలు కావాలంటది
సెవులకు కమ్మలు కావాలంటది
సెవులు తిప్పుతూ తిరగాలంటది ॥గువ్వకు॥

- - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - -

అప్పుసప్పు సేయాలంటది
అన్ని సొమ్ముల పెట్టాలంటుంది
అందరిలోన తిరగాలంటది
వింటికి పోతే విల్లాలు బాధ
పొద్దు గూకితె - భజనోల్ల బాధ'' ॥గువ్వకు॥

(ప్రకాశరావు. 1993 : 94)

ఒకస్త్రీ తనకు నగలు కావలసినపుడు, తనకు జ్వరం వచ్చిందని భోజనం చేకుండా భర్తను సాధించి కావలసిన వస్తువులు చేయించుకుంటుంది. చెవులకు కమ్మలు పెట్టుకొని తిరగాలనుకుంటుంది. మెడలోకి గొలుసులు, నడుముకి అలంకారాలు కాళ్ళకు గజ్జెలు కావాలనుకుంటుంది. అప్పులు చేసి అయినా సరే అన్ని నగలు చేయించుకుని అందరిలోను తిరగాలనుకుంటుంది. ఆమె భర్త ఇంటికి వెళితే ఇల్లాలు, బయటికి వెళితే అప్పులవారి బాధ అని పొద్దుగూకితే భజనవాళ్ళ బాధ అని వాపోతాడు. చివరికి భర్త భార్య కోరిక తీర్చలేక ఇంటికి వెళ్ళడానికి కూడ భయపడతాడు. అప్పులవాళ్ళు కనిపిస్తారని బయటికి వెళ్ళడానికి భయపడుతాడు. పై గేయంలో స్త్రీకి తన ఆభరణాలపైనే శ్రద్ధగాని భర్త పరిస్థితి ఆలోచించలేదు. ఇటువంటి స్త్రీలున్నపుడు సంసారజీవితంలో కష్టాలు కలుగుతాయి.

పురుషుడు స్త్రీని సౌందర్యవంతురాలుగాను, తనకు అనుకూలంగా ఉండేవిధంగా మలచుకున్నాడు. క్రమంగా ఆమె విద్యనుంచి, సామాజిక వ్యవహారాల నుంచి దూరం అయిపోతుంది. అందువల్ల స్త్రీ ఎప్పుడూ భర్తకోసం అలంకరించుకోవాలి అనే భావాన్ని పెంచుకొంది. ఇటువంటి కారణాల వల్ల స్త్రీకి ఆభరణాలపైన ఇతర వస్తువులపైన విపరీతమైన కాంక్ష పెరిగింది. ఇదేవిధంగా నగలు, పట్టుచీరలు మొ॥న వాటిని అలంకరించుకోవాలని భర్తను బాధించే భార్యలు ఉన్నట్లుగా కొన్ని జానపద

ీయాలలో కనిపిస్తుంది. ఇవి కుటుంబంలోని ఆర్థిక పరిస్థితులపై ప్రభావం చూపి వారిని కష్టాలపాలు చేస్తాయి.

### 5.13.5. ఓలి తిరిగి ఇవ్వవలసి రావడం

భర్త పెట్టే హింసను భరించలేక అతని నుంచి విడిపోవాలని స్త్రీ కోరుకుంటుంది. ఈ సంఘటన ఈకింది గేయంలో వర్ణింపబడింది.

ఓలి తిరిగి ఇచ్చి వేయాలనుకునే స్త్రీ
అమ్మాడి అక్కాడి మమ్మేలకంటివీ - జాజి పూరేకులపూలమ్మా
మమ్మేలకంటివీకన్నోనీకిస్తీవీ - జాజి పూరేకులపూలమ్మా
కన్నోడు నాబట్టా కన్నెత్తి చూడ్లేదే - జాజి పూరేకులపూలమ్మా
కన్నోణ్ణి నమ్మలేను కసికసిగా కొడతాడు - జాజి పూరేకులపూలమ్మా
పక్కింటి నాసవితి పకపకా నవుతుందే - జాజి పూరేకులపూలమ్మా
ఎదురింటి నాసవితి పకపకా నవుతుందే - జాజి పూరేకులపూలమ్మా
మాయమ్మాను రమ్మాను సూసేసిపొమ్మాను - జాజి పూరేకులపూలమ్మా
మానాయనాను రమ్మాను వాళ్ళ సొత్తూ తెమ్మాను
మాయన్నాను రమ్మాను వద పొమ్మాను - జాజి పూరేకులపూలమ్మా

(మునిరత్నం. 1992: 82.)

వివాహమైన దగ్గర నుంచి భర్త సంసారం చేయకుండా భార్యను కొడుతూ ఉంటాడు. ఇది చూచి చుట్టుపక్కల స్త్రీలు, సవతులు నవ్వుతారు. అప్పుడు ఆమె తల్లి వచ్చి చూస్తే బావుండును, తండ్రి వచ్చి అత్తవారి కివ్వవలసిన సొమ్ము తిరిగిఇస్తే బావుండును, అన్న వచ్చి తనకు అత్తవారితో తెగతెంపులు చేస్తే మంచిది అని భావిస్తుంది. దీనిని బట్టి జానపద సమాజంలో డబ్బిచ్చి స్త్రీని కొనుకున్నట్లుగా తెలుస్తుంది. ఇది ఓలి, కన్యాశుల్కం పేర్లతో వాడుకలో ఉంది. భర్తనుంచి విడిపోవాలనుకున్నప్పుడు అది ఆడపిల్ల తల్లిదండ్రులు తీసుకున్న ఓలి తిరిగి ఇచ్చివేస్తేనేగాని సాధ్యపడదు. అంతవరకు

ఆమె అత్తవారింట్లో కష్టాలనుభవించవలసిందే. పైగేయంలో స్త్రీ తనవారు వచ్చి ఓలి ఇచ్చివేసి తనను పుట్టింటికి తీసుకుపోవాలని కోరుకుంటుంది. ఇలా కుటుంబంలో స్త్రీ జీవితం ఆర్థిక సంబంధాలపై ఆధారపడి ఉండడం, స్త్రీ కష్టాలకు కారణమవుతోంది.

## 6.14. పురుషాహంకారం

### 6.14.1. భర్త చేతిలో బందీ అయిన స్త్రీ

జానపద సమాజంలో స్వేచ్ఛగా జీవించే స్త్రీలు ఉన్నట్లుగానే భర్త చెప్పుచేతలకు లోబడి ఉండే స్త్రీలు కూడా ఉంటారు. కోరిన చీర, బొట్టు ధరించడానికి కూడా స్వేచ్ఛ లేకుండా భర్త అదుపాజ్ఞలలో ఉండే స్త్రీ గురించిన వర్ణన ఈ కింది గేయంలో ఉంది.

సుక్కబొట్టు పెట్టనీడు
సుట్టాల సూడనీడు
ఎన్నాల్లు కాయిలుంటడో ఈనాకు సించ
ఎలాల్లు కాయిలుంటడో
ఎర్రబొట్టు పెట్టనీడు
ఎర్రసీరెకట్టనీడు
ఎన్నాల్లుకాయిలుంటడో ఏనాకుసించ
ఎన్నాల్లు కాయిలుంటడో ఏనాకుసించ

(మునయ్య. 1992 : 140)

వివాహిత అయిన స్త్రీ తన భర్త చుక్కబొట్టు పెట్టుకోనివ్వడని, చుట్టాలను చూడనివ్వడని అనుకుంటుంది. 'పచ్చబొట్టు పెట్టుకోనివ్వడు, పసుపు చీరకట్టనివ్వడు, ఎర్రబొట్టు పెట్టుకోనివ్వడు, ఎర్రచీర కట్టుకోనివ్వడు, నల్లబొట్టు పెట్టుకోనివ్వడు నలుగురిలోకి వెళ్ళనివ్వడు, అడ్డబొట్టు పెట్టుకోనివ్వడు, అద్దంలో చూడనివ్వడు ఎన్నాళ్ళు తన కలా కాపలా ఉంటాడో' అని వాపోతుంది.

పై గేయంలో స్త్రీకి కోరిన చీరకట్టుకుని, అలంకరించుకునే స్వాతంత్ర్యం లేదని తెలుస్తుంది. దానికి కారణం ఆమెను భర్త అనుమానించడమే. ఆమెను నలుగురులోకి వెళ్ళనివ్వకుండా ఎప్పుడూ కాపలావానిలా ఉంటాడు. పురుషాధిక్య భావజాలం మూలంగా పురుష అహంకారం ఎక్కువై స్త్రీకి అస్వతంత్రమైన జీవితం గడపవలసివస్తోంది. జానపద స్త్రీకి కూడా భర్త చేతిలో బందీ అయిన పరిస్థితులు ఉంటాయని పై గేయం ద్వారా తెలుస్తోంది.

### 6.14.2 అత్యాచారానికి గురైన స్త్రీ

ఒక గ్రామంలో నల్లమ్మ అనే ఆడకూలీ కోతలకు వెళ్ళినపుడు ఆవూరిలో ఒక ఆసామి ఆమెపై అత్యాచారం చేసి చంపివేస్తాడు. ఈ సంఘటనను నాట్లు వేసేటపుడు జానపద స్త్రీలు స్మరించుకోడం ఒక గేయంలో ఉంది. తమకు ఎప్పుడూ అటువంటి స్థితి కలుగకుండా జాగ్రత్తపడాలనే వారి భావం ఈకింది గేయంలో కనిపిస్తుంది.

వడ్లపూడి పొలిఎగేర పెద్దకాలువ గట్టుమీద
సర్వీతోటలో నిన్నునరికేరా - ఓకూలిరైతు నల్లమ్మ
రైతు శేషయ్య నిన్ను నరికేడా
చాక్లెటు సీరగట్టి తెల్ల సిలుకు రయికతొడిగి
కోరి రైతు కూలికెళ్ళావా - ఓకూలి రైతు నల్లమ్మ
రైతు శేషయ్య నిన్ను నరికేడా
- - - - - - - - - - - - -
- - - - - - - - - - - - -

(శాంసన్. 1992 : 25, 26)

జానపదులు కూలీకోసం ఒక ఊరి నుండి ఇంకొక ఊరికి వెళుతుంటారు. ఒక రైతు పొలంలో కోతకోయడానికి ఒక ఆడకూలీ వెళుతుంది. ఆ రైతు క్రౌర్యానికి ఆమె బలవుతుంది. ఈ సంఘటనను జానపదులు పై గేయరూపంలో పాడుకున్నారు.

జానపద స్త్రీలు అందంగా అలంకరించుకొని కూలిపనికిపోవడం వారి నిస్సహాయతను అదనుగా తీసుకొని వారిని భూస్వాములు లోబరుచుకోడం, చివరకు ఆ స్త్రీలు హత్యకు గురికావడం అక్కడక్కడ జరుగుతూ ఉంటాయని పైగేయంద్వారా తెలుస్తోంది. ఇది జానపద స్త్రీ అమాయకత్వానికి వారికి రక్షణ లేకపోవడానికి, పురషాహంకారానికి నిదర్శనం.

### 6.14.3 భర్త అనుమానానికి గురైన స్త్రీ

వ్యసనపరుడైన భర్త ఉన్నప్పుడు అతను ఇంట్లో వస్తువులన్ని తీసుకొని వెళ్ళి అమ్మివేస్తుంటాడు. అటువంటి సందర్భంలో తెలివైన ఇల్లాలు వస్తువులను దాచిపెట్టి పిల్లలను జాగ్రత్తగా చూసుకుంటూ సంసారాన్ని గడుపుతుంది. ఒక సందర్భంలో వ్యసనపరుడైన భర్త అనుకోని వేళలో ఇంటికి వచ్చినప్పుడు భార్య నగలతో ఉంటుంది. ఇంటిలో వస్తువులన్ని కనిపిస్తూ ఉంటాయి. తాను అంతకు ముందు చూడని వస్తువులను చూసి ఆశ్చర్యపడిన భర్త అవన్ని ఎక్కడివని భార్యను నిలదీసిన ఘట్టం ఈకింది గేయంలో వర్ణింపబడింది.

మగ    యాడిదే నాగొత్తు గొలుసు
      నీ పయిట సాటు నుండది సూడే
ఆడ    అంపిన్నాడు పుట్టింటమగడ
      మాఅమ్మ నాకు ఇచ్చినదిమగడ
మగ    యాడిదే సంది బిందె గొలుసు
      నీ పక్కాన ఉండాది సూడె
ఆడ    పండగ నాడు పుట్టింట మగడ
      మా అన్నా తీసి ఇచ్చినాడు మగడ
      - - - - - - - - - - - -
      - - - - - - - - - - - -
మగ    పుట్టింటి సొమ్మాని పిల్ల - ఈడ

నమ్మించలేవు ననుమల్ల

ఆడ కానిమాటలాడొద్దు మగడ

నాకండ్ల నీరుపెట్టనీకు మగడ

పాడు మాటలాడొద్దు మగడ

ఏపాపం పన్లు సేయలేదుమగడ

(మునయ్య. 1992 : 140,141)

భర్తలేని సమయంలో భార్య పుట్టింటివారిచ్చిన సొమ్ములను అలంకరించుకుంటుంది. అపుడు భర్త వచ్చి ఆకొత్త గొలుసు, బిందె వంటి వస్తువులు ఎక్కడివని అనుమానంగా అడుగుతాడు. తనను పెళ్ళి చేసి పంపించే రోజు అన్న బిందెకొనిచ్చాడని, చిన్నవాడు పుట్టినపుడు అన్న గొలుసు ఇచ్చాడని ఆమె అంటుంది. పెద్దవాడు పుట్టినపుడు పుట్టింటివాళ్ళు, సొమ్ముల మూట ఇచ్చారని వివరిస్తూ అనుమానంతో తనను అన్యాయం చెయ్యొద్దని ఆమె అంటుంది. అప్పుడు భర్త పుట్టింటి వాళ్ళిచ్చారని తనను నమ్మించలేవని ఆమెతో అంటాడు. 'నేను ఏ పాపం పన్లు చేయలేదు. కానిమాటలు మాట్లాడి కళ్ళనీరు పెట్టనీయొద్దు, అని ఆమెఅంటుంది. సర్వసాధారణంగా పెళ్లైన స్త్రీకి మెట్టినింటికి వెళ్ళేటపుడు కొన్ని ఆభరణాలుగాని, వస్తువులు గాని పుట్టింటివారు ఇచ్చి పంపుతారు. తక్కువ ఆదాయంతోపాటు వ్యసన పరుడైన భర్త ఇంట్లోని వస్తువులను అమ్మివేసి ఆడబ్బును దుర్వ్యసనాలకు ఖర్చు చేస్తాడు. అటువంటి సమయాల్లో స్త్రీ వస్తువులను దాచివేస్తుంది. అనుకోకుండా ఆవస్తువులు భర్త కంటబడితే భార్య అక్రమసంబంధంతో వాటిని సంపాదించిందని భర్త అనుమానించడం పై గేయంలో ఉంది.

పురుషుడికి కుటుంబం పట్ల బాధ్యత లేకపోవడం వల్ల స్త్రీ కుటుంబపోషణ భారాన్ని వహించి, ఇంట్లో ఉన్న వస్తువులను కూడ అమ్మివేసే వ్యసనపరుడై భర్త నుంచి కుటుంబాన్ని కాపాడుతుంది. ఇటువంటి స్త్రీ పై గేయంలో కనబడుతుంది.

### 6.14.4. భార్య సంపాదనను దండుకొనే భర్త

అసమర్థుడైన భర్తను పోషిస్తూ కుటుంబభారాన్ని తన నెత్తిన వేసుకుని సంసారాన్ని సాగిస్తున్న స్త్రీ ఆవేదన ఈకింది గేయంలో చూడవచ్చు.

కూలీకి నేనుబోయి నాలుగురూకలు
సంపాయించి నేను తెస్తినమ్మ
పండక్కు వాడికి అంగితెస్తె
సంతలోన అంగని తిడతాడు
కాయకష్టంచేసి పంచతీసుకొస్తె
పాతాది పంచని కొడతాడు
ఆవూలుకాసి జీతాము తీసుకొస్తె
తాగానీక యిమ్మనెకూరాకుయిమ్మెనె
కాదంటె నడ్డిమీద తంతాడు
ఎట్టాగ ఏగేది చేసేది సంసారమమ్మ

(వెంకటేశ్వర్లు. 1998 : 122)

పై గేయంలో స్త్రీ కూలిచేసి ఆడబ్బుతో భర్తకు పంచె తెస్తే పాతదని ఆమెని దండిస్తాడు. ఆవులను కాసి జీతం తీసుకొస్తే ఆడబ్బు సారాయి తాగడానికి ఇమ్మంటాడు. ఆమె ఇవ్వకపోతే దండిస్తాడు. అటువంటప్పుడు ఎలా సంసారం చెయ్యాలని ఆమె వాపోతుంది.

జానపద సమాజంలో భర్తను ఎదిరించే స్త్రీలున్నట్లే భర్తను పోషిస్తూ సర్దుకుని సంసారం చేసే స్త్రీలుంటారు. పై గేయం ఆధారంగా జానపద సమాజంలోని కొందరు స్త్రీలు కష్టపడి డబ్బు సంపాదిస్తూ కుటుంబభారాన్ని వహిస్తూ ఉంటే, భార్యల సంపాదనపై ఆధారపడి భర్తలు జులాయిలుగా తిరుగుతూ ఉంటారు అని తెలుస్తుంది.

ధారణంగా మన సమాజంలో పురుషుడు సంపాదిస్తే స్త్రీ కుటుంబానికి పరిమితమై ంసారాన్ని చక్కదిద్దుతుంది. దీనికి భిన్నంగా జానపద సమాజంలోని కొన్ని టుంబాలలో స్త్రీలే సంపాదించి సంసార భారాన్ని వహిస్తూ ఉంటే పురుషులు ంసారాన్ని పట్టించుకోకుండాను, ఏ సంపాదన లేకుండానూ, వ్యర్థంగా కాలం డుపుతూ డబ్బుకోసం భార్యలను బాధిస్తూ ఉంటారు. ఇటువంటి స్త్రీ పైగేయంలో కనిపిస్తుంది. ఇక్కడ స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం ఉంది. సమర్థురాలై కుటుంబాన్ని పోషిస్తోంది. అయినా పురుషాధిక్య భావజాలం పురుషుణ్ణి బాధ్యతలేవానిగాను జులాయిగాను తయారుచేసింది. భార్యను భర్త బాధించే స్థితికి తీసుకువచ్చింది.

### 6.14.5. పోషణభారం వహించి హింసకు గురయ్యే స్త్రీ

అడవిలో తేనె తీసుకొచ్చి అమ్ముతూ ఆధనంతో కుటుంబాన్ని పోషిస్తున్న స్త్రీని భర్త ఏవిధంగా బాధపెడుతున్నాడో ఈకింది గేయంలో చూడవచ్చు.

యెడె వీకె బోయె తేనె సెసితి
సెసినా తెనెనో యెలుగోటికె
తీసోనె అమ్మెసె వాడోమో
సోరోయెకె డొబులడిగెలేదొంటె
తొంతడో రేతిరికి బోదాలు
పిల్లోడినె కొడతాడో తొంతడొ
పవొలంత సోరోయె వోడికె
నేనోమె సేతానో దేమొడో
నేనోమె సేతానోదేమొడో

(వెంకటేశ్వర్లు. 1998 : 130)

ఒక స్త్రీ అడవిలోకి వెళ్ళి తేనె తెచ్చి అమ్మి ఆడబ్బుతో ఇంటిని పోషిస్తూ ఉంటుంది. ఒక రోజు ఆమె భర్త సారాయికి డబ్బులడుగుతాడు. ఆమె ఇవ్వనని

అంటుంది. అపుడు భర్త ఆమెని, కొడుకును కొడతాడు. పగలంతా అతను సారాయి తాగుతూ గడుపుతాడు. ఈవిధంగా భర్తపెట్టే కష్టాలను ఆమె తలచుకొని బాధపడడం పై గేయంలో ప్రకటితమయింది.

సాధారణంగా కొన్ని జానపద కుటుంబాలలో స్త్రీలు శ్రమపడి డబ్బు సంపాదించి కుటుంబాన్ని పోషిస్తూ ఉండగా, పురుషులు సారాకి బానిసలై భార్య సంపాదనను ఎత్తుకుపోవడమే కాకుండా, భార్యాపిల్లలను కొడతారు కూడ. ఈవిధంగా జానపదస్త్రీ పురుషులకంటే ఎక్కువగా కుటుంబ బాధ్యతను వహించి భర్త పెట్టే కష్టాలను భరిస్తుంది. ఇటువంటి కుటుంబంలోని స్త్రీని పైగేయంలో చూడవచ్చు. పురుషాధిక్య భావజాలం, స్త్రీకంటే పురుషుడు ఎక్కువ అనే అభిప్రాయాన్ని వ్యాపింపజేసింది. స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడం, స్త్రీని పురుషునికి బానిసగా జేసింది. అందువల్ల కొన్ని కుటుంబాలలో స్త్రీని పురుషుడు హింసించడం కనిపిస్తుంది. ఈ గేయంలో స్త్రీ డబ్బు సంపాదిస్తుంది. అయినా అవిద్య పురుషాధిక్యభావం కారణంగా స్త్రీ కష్టాలకు గురవుతోంది.

**6.14.6. సంపాదన ఉండి భర్త దౌష్ట్యానికి గురైన స్త్రీ**

జానపద కుటుంబాలలో భార్యాభర్త లిద్దరు కష్టించి పనిచేసి కుటుంబాన్ని పోషిస్తారు. కాని కొన్ని కుటుంబాలలో భార్య కష్టపడి భర్తని పోషించడమే కాక అతని అవసరాలను కూడ తీరుస్తుంది. అయినప్పటికి అతనామెను హింసించడం ఈకింది గేయంలో చూడవచ్చు.

అప్పు సప్పూ చేసి దుప్పాటినే దెస్తే
తలగుడ్డ లేదాని తన్ని నాడమ్మా
మొలగుడ్డ లేదాని మొత్తినాడమ్మా
కూలీనాలీ జేసికూడొండి పెడితేను
కూరాకు లేదాని కుమ్మినాడమ్మా
బిచ్చమెత్తీ నేను బీడీలు దీసిస్తే

వక్కాకు లేదాని కొట్టినాడమ్మా
పీడసెత్తా దోసి వేయింటు దీసిసే
దట్టీయి లేదాని కొట్టినాడమ్మ

(మునిరత్నం. 1992 : 80,81)

భార్య కష్టపడి అప్పుసప్పు చేసి దుప్పటి తెస్తే, తలగుడ్డ మొలగుడ్డ లేదని భర్త ఆమెని కొడతాడు. ఆమె కూలీనాలీ చేసి కూడొండిపెడితే కూరలేదని, బిచ్చమెత్తి బీడీలు తెస్తే ఆకువక్కా లేదని భర్త కొడతాడు. ఇలా భర్త పని చేయడు, భార్య పనిచేసి అతని అవసరాలను తీరుస్తుంటే ఒక వస్తువు తెస్తే ఇంకొక వస్తువుతేలేదని ఆమెని హింసిస్తాడు. స్త్రీ బయట కష్టపడి పనిచేస్తుంది, ఇంట్లో భర్తచేత హింసింపబడుతుంది. ఇలా స్త్రీ భర్త మూలంగా పడే కష్టాలు పై గేయంలో వర్ణింపబడ్డాయి.

జానపద సమాజంలో భర్తను చక్కదిద్దే స్త్రీలున్నట్లుగానే, భర్త దౌర్జన్యానికి గురయ్యే స్రీలున్నట్లు కూడా మనకు తెలుస్తోంది. పురుషాధిక్య సమాజ లక్షణాలు జానపద సమాజంలో బాగా వ్యాపించడం చేత పైగేయంలో వర్ణించినట్లు స్త్రీ ఎక్కువగా హింసకు గురవుతోంది.

### 6.14.7. భర్త హింసించిన భార్య

భర్త భార్యను హింసిస్తున్నట్లుగా ఈ కింది గేయంలో చెప్పబడింది.

మొగుడా తగుడా నన్నుకొట్టవద్దురా
మాయమ్మోలింటికి నేనుపారిపోతా
మీయమ్మోళ్ళ ఇంటికి నీవుపారిపోతే
తన్నుకొంటుగుద్దుకొంటూనేతోలుకొస్తా
తన్నుకోంటు గుద్దుకొంటు నీవు తోలుకొస్తే వండకుండ
దించకుండ నేను పండుకొంటా
ఉండకుండ దించకుండ నీవుపండుకొంటే

ఆరెద్దుల సుకాల నీకు దెగుతాదంట
ఆరెద్దుల సుకాలు నాకు దెగుతేను బాయన్న
చెరువన్న నేను చూసుకొంటా
బాయన్న చెరువన్న నీవు చూచుకొంటె
ఎత్తురోళ్ళ పిలిపించి ఎత్తిస్తానంట

(చంద్రశేఖరరెడ్డి. : 45,46)

పై గేయంలో భార్యాభర్తల సంవాదం ఉంది. భర్త కొడతానంటే ఆమె పుట్టింటికి పారిపోతానంటుంది. పుట్టింటికి వెళితే తన్నుకుంటూ గుద్దుకుంటూ తీసుకొస్తానంటాడు. అలా తీసుకొస్తే పడుకుంటానంటుంది. అలా పడుకుంటే ఎద్దులకు వాడే కొరడాతో కొడతానంటాడు. అప్పుడు బావిలోనో చెరువులోనో పడతానంటుంది. బావిలోనో చెరువులోనో పడితే పైకి తీసేవాళ్ళను పిలిచి పైకి తీయిస్తానంటాడు. ఇలా సాగిన పై గేయంలోని సంభాషణ వల్ల భర్తభార్యల మధ్య ఉండే హెచ్చుతగ్గులు వెల్లడవుతున్నాయి. భర్త క్రౌర్యం, భార్య నిస్సహాయత తెలుస్తోంది. భార్యకు పుట్టింటికి పోవడానికి గానీ, చివరకు చనిపోవడానికి గానీ స్వాతంత్ర్యం లేకపోవడం తెలుస్తున్నాయి. కుటుంబ జీవితంలో పురుషునికున్న ఆధిక్యం వల్ల అతని క్రూరత్వానికి స్త్రీ ఎటువంటి స్వాతంత్ర్యం లేకుండా ఒక మూగజీవిలా బతకవలసిరావడం జానపద సమాజంలో ఉండడం చేతనే పై గేయం పుట్టింది.

### 6.14.8 పురుషుల దౌష్ట్యానికి బలైన స్త్రీ

ఓ జానపద స్త్రీ ఊరి పెద్దల దౌర్జన్యానికి బలయిపోతూ అన్నల్లారా నన్ను మానభంగం చెయ్యొద్దు. నా ఆస్తి మాఅమ్మ ఆస్తికూడా ఇస్తాను. నన్నొదిలి పెట్టండి అని దీనంగా అరుస్తుంది. ఈ సంఘటన హృదయం ఉన్నవారికి తప్పక కన్నీరు తెప్పిస్తుంది. ఈ సంఘటన ప్రతిబింబించే గేయం ఈకిందిది.

అదికొండ ఇదికొండ దానిపేరేదనికొండ
ఆకొండపైకెళ్ళావా మరణమైపోయావా ॥అది॥

మునసబుగారి బోట్లోన ముట్టడేసినినుబట్టి
అరవక గొంతుకొయ్య అన్నయ్యలారా నీకుదండం ॥అది॥
తొక్కకురా తొక్కకురా రొమ్మిక్కితొక్కకురా
నీబిడ్డలాంటిదాన్నో అన్నయ్యలార నీకు దండం ॥అది॥
మాయమ్మనొక గదిలో నొంటరి నేనొస్తినో
పాపాయికారో నాతల్లో అన్నయ్యలార నీకుదండం ॥అది॥

(శాంసన్. 1992 : 28)

పై గేయంలో స్త్రీని గొంతుకోసి అమానుషంగా చంపినట్లు తెలుస్తోంది. కామాంధుడు ఒక స్త్రీని హింసించినపుడు ఆమె నీ బిడ్డలాంటిదాన్ని నన్ను వదిలిపెట్టు అని ప్రార్థించింది. అన్నలార ఎవరైనా కాపాడండని వేడుకుంది. అయినప్పటికి ఎవరూ ఆమెని కాపాడలేదు. ఇది ఎంతో హృదయవిదారకమైన సంఘటన. కట్టుకున్న భర్త పని చేయడు. పనిచేస్తేగాని కూడు దొరకదు. ఇలాంటి పరిస్థితిలో స్త్రీ అన్నిటికీ తెగించి పనిచేయక తప్పదు. జానపద స్త్రీలలో కొందరు శీలాన్ని కాపాడుకోడానికి తమ ప్రాణాన్ని కూడా లెక్కచేయరని పై గేయం ద్వారా తెలుస్తోంది. ఇక్కడ పురుషాధిక్య భావజాలం వలన, ఆర్థిక అసమానతలతో పాటు స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడం వలన పై గేయంలో ఉన్నటువంటి దౌర్జన్యాలకు స్త్రీలు బలైపోతున్నారు.

## 6.15 వివాహేతర సంబంధం

### 6.15.1 కప్పిపుచ్చుకోడం

భార్య చీర చిరిగి ఉండడం, తలపై దుమ్ము ఉండడం భర్త గమనించి ఆమెని ప్రశ్నిస్తాడు. అపు డామె చెప్పే సమాధానం కింది గేయంలో చూడవచ్చు.

భార్య: ఆ కొండ యీకొండ నడుమాన
సోముడేసిన నిమ్మాతోటలోన

కాయలు కోస్తవుంటేకాలూకు

ముల్లు కాటేసరా నాబావ

ముల్లు కాటేసరా నాబావ ॥ఆకొండ॥

భర్త: నిమ్మాచెట్టూ ఎక్కి కాయలు

కోస్తుంటె చెట్టూకు దుమ్ముండెరా

నామొగుడా అదేమో పడిందిరా

నాపాపిటేమో చెదిరిందిరా మొగుడా

నాపాపిటేమో చెదిరిందిరా మొగుడా

(వెంకటేశ్వర్లు. 1998 : 188)

రెండు కొండల మధ్యలో ఉన్న నిమ్మతోటలో కాయలు కోస్తుంటే కాలుకి ముల్లు గుచ్చుకుందని, నిమ్మ చెట్టెక్కి కాయలు కోస్తుంటే ఆచెట్టు మీద దుమ్ము తలమీద పడిందని, తన పాపిడ చెదిరిందని, కాయలు కోసి బయటికి వస్తుంటే ముల్లు పట్టి చీర చిరిగిందని, పైట నలిగిందని భర్తతో భార్య చెబుతుంది. ఈ గేయంలో స్త్రీ తను చేసిన తప్పు భర్తకి తెలియకుండా ఉండడానికి ఎంతో తెలివిగా సమాధానమిస్తుంది.

జానపద కుటుంబాలలో అత్తలు పెట్టే కష్టాలకు గురయ్యే స్త్రీలు ఉన్నట్లుగానే వివాహేతర సంబంధాలలో సంపూర్ణమైన స్వేచ్ఛ ఉండే స్త్రీలు కూడా ఉంటారు. భర్త ఉండి అతడు పొరుగూరు వెళ్ళినపుడు భార్య పరపురుషునితో సంబంధం పెట్టుకోడం పై గేయంలో కనిపిస్తుంది. ఆ విషయాన్ని కప్పిపుచ్చుతుంది. జానపదులలో ఎక్కువగా ఆర్థికంగా వెనుకబడి ఉండడం, స్త్రీ పురుషులు కలసి పనిచేయడం విద్యలేకపోవడం వంటి కారణాల మూలంగా వివాహితులయిన స్త్రీలకు వివాహేతర సంబంధాలు ఏర్పడతాయని భావించవచ్చు.

### 6.15.2 పశ్చాత్తాపపడడం

ఒక స్త్రీ భర్త ఉండగానే తమ ఇంటిలో పనిచేసేవాడిపై మనసుపడి అతనితో

ళ్ళిపోతుంది. ఆతరువాత కష్టపడి పనిచేయలేక భర్తను తలచుకొని ప్రియుణ్ని దూషిస్తున్న వైనం కింది గేయంలో కనిపిస్తుంది.

ఆడ: ఆకలి సెర్లకవతల
కల్లు గుడిసెలకాడ
కానిపోని మాటలు
కలి తెలిపితబ్బి
యామలెంతసుదూరమో
- - - - - - - - - - - - - - -
- - - - - - - - - - - - - - -

ఆడ : ఉడుకుడ్కు పాలిడిసి
ఉయ్యాల తొట్టిడిసి
మగ్గంటి మగనిడిసి
మరియాదనేనిడిసి
మొగిలి పూవాసనకు
మోసపోతినబ్బి
యామవెంత దూరమో

మగ: - - - - - - - - - - - - - - -
- - - - - - - - - - - - - - -

ఆడ: ఎక్కరాని కొండలు
ఎక్కించినావు
రేనపండ్లేమో
కోయించినావు
పట్టువేసుట్ట
ఎత్తవేగంపయని
పరివారి వీధిలో
పండమ్ముతుంటే

సరివారికినేను
సాక కయితినబ్బి
యామమెంత దూరమో
- - - - - - - - - - - - - - -
- - - - - - - - - - - - - - -

(మునయ్య. 1998 : 188)

పై గేయంలో ఒక స్త్రీ భర్త ఉండగానే తమ ఇంటిలో పనిచేసే వాడిమీద వ్యామోహంతో భర్తను విడిచి అతనితో వెళ్లిపోతుంది. తరవాత కష్టపడి పనిచేయలేక బాధపడుతుంది. కన్నతల్లిని అత్తమామల్ని విడిచి వచ్చానని, ఎక్కరాని కొండలన్ని ఎక్కిస్తున్నాడని వీధులన్ని తిప్పుతున్నాడని ఎంత కష్టపడినా రాగిపిండి సంగటికి కూడా గతి లేకుండా పోయిందని బాధపడుతుంది. సాధారణంగా జానపద స్త్రీలలో కనిపించే అమాయకత్వం పై గేయంలోని స్త్రీలో కనిపిస్తుంది. అందువల్లే ఆమె కోరికలతో భర్తని వదలి మరొక వ్యక్తితో వెళ్ళిపోతుంది. అతనితో కష్టాలు వచ్చినపుడు భర్తతో ఉండడమే మేలనుకుంటుంది. ఈ విధమైన అమాయకత్వంతో కూడిన చాంచల్య భావం ఉన్న స్త్రీ పై గేయంలో వర్ణింపబడింది.

కుటుంబంలో స్త్రీ పురుష సంబంధాలు సరిగ్గా లేకపోవడం, విద్య లేక పోవడం వంటి కారణాల వల్ల, ప్రపంచం గురించి అంతగా అవగాహనలేని కొందరు స్త్రీలు తాత్కాలిక ఆవేశాలకు లోనై పొరపాట్లు చేస్తారు. తర్వాత కష్టాలు అనుభవించ లేక పశ్చాత్తాపడతారు.

### 6.15.3 గోప్యంగా జీవించడం

భర్త పోయిన స్త్రీ అక్రమ సంబంధం కలిగిఉన్న వైనం. ఈ కింది గేయంలో తెలుస్తుంది.

సైకిలు మీద నేనేవస్తా
జూజే సుంచావో
గంగసరిలో బంగారి బొమ్మా

సైకిలి మీదా నువ్వే వస్తే
జాజే సుంచుతారా
తెల్లాటంగీ గీతాలలుంగా
నేను ముండారాలనురా
మోటారు మీదా నేనే వస్తా
మోరి మీదుండావో
గంగసరిలో బంగారి బొమ్మా
మోరిమీదుంటారా
- - - - - - - - - - - - - - - -
- - - - - - - - - - - - - - - -

(లింగారెడ్డి. 1982 : 170)

పై గేయంలో ఒక స్త్రీకి పురుషునితో గల సంబంధం వ్యక్తమవుతోంది. వారిద్దరు కలుసుకోడానికి చేసే ప్రయత్నం వారి సంభాషణల ద్వారా తెలుస్తోంది. అతను సైకిలు మీద వెళితే ఆమె బస్సులో వెళ్ళి ఇద్దరూ సంకేత స్థలంలో కలుసుకుంటారు.

చిన్నతనంలో భర్తపోయి మళ్ళీ పెళ్ళికాకుండ ఉన్న స్త్రీలు పల్లెల్లో కనబడుతుంటారు. వారు రహస్యంగా అక్రమ సంబంధాలు పెట్టుకొని జీవితాన్ని వెళ్ళబుచ్చుతూ ఉండవచ్చు. అటువంటి ఓ సంఘటన పైగేయంలో వర్ణితమైంది. పురుషుని కుండే పునర్వివాహ స్వేచ్ఛ స్త్రీకి లేకపోవడం ఆర్థిక పరిస్థితులు సంతృప్తికరంగా లేకపోవడం పైవిధమైన ప్రవృత్తికి కారణాలుగా చెప్పుకోవచ్చు.

### 6.15.4 పసిబిడ్డ అడ్డును తొలగించుకోడం

రాయలరెంబ అనే స్త్రీకి బాలన్న అనే పురుషునితో అక్రమ సంబంధం ఉంటుంది. ఆమె ఆరు నెలల పసిబాలుణ్ని బావిలో పడేసి చంపి, పరపురుషునితో వెళ్ళిన వైనం ఈకింది గేయంలో చూడవచ్చు.

కట్లకట్ల కడవెత్తుకోని మెట్లబాయి నీళ్లాకెళ్ళి

మెట్టులిడిచి మెట్టూ దిగినోయి రామాలరెంబ

జలజలన కడవా కడిగెనోయి

బుడబుడన నీళ్ళు ముంచెనోయి రోమాలరెంబ

గట్టమింద కదెవచ్చెనోయి

సుత్తముత్తు పారసూసెనోయి సుత్త ముత్తూ ఎవ్వారు లేరోయ్

బాయి గడ్డన బాలన్న ఉండాడోయ్

కడవట్లా ఎత్తరబాలన్నా

నీపేరు నాకి సెప్పవే పాపా

నాపేరే రామలరెంబ నాకడవపేరే కస్తూరికడవ

బువంగి కడవాలెత్తే తచుడు ఒళ్ళంతా పారాసూసే

"బాలన్న చూపుల్లో ఇంకెంత మత్తుచల్లినాడో పూర్ణంగా అతనిపై మరులుగొంది. పండంటి సంసారాన్ని పాడుచేసుకోడానికే తీర్మానించుకుంది".

కడవ నీళ్ళు కాగబెట్టెనోయిరామాలరెంబ

ఆరునెల్లా బాలునికి పోసీనోయే

ఒళ్ళు సూసిపాలు పోసీనోయే

కడుపు సూసిపాలుతాపెనోయి

ఆరునెల్లా బాలునెత్తెనోయి

ఆబాలునెత్తి బాయిల ఏసెనోయి

బాలనెన్నింట అదీ వెళ్ళెనోయి

(సీతారాం. 1998 : 327-329)

ఆమె పరపురుష వ్యామోహంలో పడుతుంది. అతనితో వెళ్ళిపోవడానికే నిశ్చయించుకుంటుంది. అందు కామెకు ఆరునెలల కొడుకు అడ్డు అనిపిస్తాడు. ఆ బాలుణ్ని బావిలో పడేస్తుంది. ఈ సంఘటన ఎంతో హృదయవిదారకమైనది. కేవలం ప్రియుని పొందుకోసం, తన సంసారాన్ని వదులుకోడమేకాక, తన సంతానాన్ని కూడ చంపుకున్న క్రూరత్వం ఇక్కడ స్త్రీలో కనిపిస్తోంది.

పై గేయం ఆధారంగా స్త్రీ పురుష వ్యామోహం మాతృప్రేమల మధ్య నలిగిపోయి ఎటువంటి ఘాతుకానికి ఒడిగడుతుందో తెలుస్తుంది. ఇంట్లో కొడుకుకి నీళ్ళుపోసి అలంకరించి కడుపార పాలిచ్చి తనవితీరా మాతృహృదయాన్ని ప్రకటిస్తుంది. ఆమెలోని పరపురుషుని పట్ల ఉన్న వాంఛ, కొడుకు పట్ల ఉన్న ప్రేమను మింగివేసింది. అడ్డు తొలగించుకోవాలని కొడుకుని బావిలో పడేసి ప్రియుడితో వెళ్ళిపోతుంది. ఇక్కడ మానవ జీవలక్షణమైన లైంగిక సంబంధం ముందు, అంతే సహజమైన తల్లీబిడ్డల సంబంధం తక్కువ అయిపోయింది. అందువల్ల ఇది మనస్తత్వ శాస్త్రం ఆధారంతో పరిశీలించవలసిన అంశంగా భావించవచ్చు.

### 6.15.5 కొడుకుని హత్యచేసి భయంతో ప్రవర్తించడం

కొందరు జానపద స్త్రీలు తాము ప్రేమించిన వ్యక్తి కోసం ఏదైనా చేయడానికి సిద్ధపడతారు. ఒక స్త్రీ పరపురుషునితో ఉన్నపుడు తన కొడుకు చూస్తాడు. తన భర్తకు ఎక్కడ చెబుతాడోనని భయపడి కొడుకుని చంపి, భర్తకే కూరవండి పెడుతుంది. ఈ సన్నివేశం కింది గేయంలో చూడవచ్చు.

పొద్దు పొద్దునలేచి కలవట్లదోసి తమాషా
కసుకోర పుల్లలతో కసుపట్లదోసి తమాషా
ఇంట్లోటి దేవుడు పాలమెళ్ళినాడు
ఇంట్లోటి బాలుడు బడికెళ్ళినాడు
మంగళోడు ఆదేవి సొందులో తొంగారు

బడికెళ్ళిన బాలుడు ఇంటికొచ్చాడు
ఇటురారా కొడుకా ఇటురాడ కొడుకా
కుడిచెంప చూస్తూనెకురులు దువ్వింది
ఎడమ చెంప చూస్తూనే ఏడుస్తున్నాది.
మేలుమేలు అంటూనే మెడుద్దరించె
శిరసు ఉద్దరించెను బాలుడని చూడక
పాలమెళ్ళిన దేవుడు ఇంటికొచ్చెను
కాళ్ళు చేతులు కుందికూరవండింది

(మహాలక్ష్మి1998: 142)

పై గేయంలో స్త్రీ భర్త ఉండగానే పరపురుషునితో సంబంధం కలిగి ఉంటుంది. బడికి వెళ్ళిన కొడుకు ఇంటకి వచ్చి తల్లి అక్రమ సంబంధాన్ని చూస్తాడు. దీనిని భర్తకు చెబుతాడేమోననే భయంతో ఆమె కొడుకుని చంపుతుంది. అంతేగాక అతని కాళ్ళు చేతులు నరికి కూరగావండి భర్తకు పెడుతుంది. భర్త భోజనం చేస్తూ ఇదేమి కూర ఇంత రుచిగా ఉంది అని అడుగుతాడు. అప్పుడు వండిన కూర రూపంలో ఉన్న కొడుకు తల్లి అక్రమసంబంధం గురించి చెబుతాడు. ఆమె ఏది జరుగుతుందని భయపడి కన్న కొడుకుని సైతం చంపిందో అదే జరిగింది. ఇది ఎంతో అమానుషమైన చర్య. ఇటువంటి సంబంధాలు పెట్టుకోడానికి కొందరికి ఆర్థికపరమైన కారణాలుంటాయి. మరి కొందరికి ఇంట్లో స్త్రీపురుష సంబంధాలు సరిగ్గా లేకపోవడంవంటి కారణాలుంటాయి. జానపద సమాజంలో ఇటువంటి సందర్భాలలో బయటపడకుండా ఉండడంకోసం కొడుకుని చంపడానికి కూడా వెనుదీయరు.

పిల్లవాడిని చంపిన తర్వాత భయాందోళనలతో రహస్యాన్ని తామే బయట పెట్టుకొనే బలహీన మనస్తత్వం ఉన్నవారు ఉంటారు. అలాంటి వ్యక్తి పై గేయంలోని స్త్రీ. ఈగేయం ఆధారంగా మనిషిలోని తీవ్రలక్షణాలూ, జానపదులపై పురాగాధల

ప్రభావము తెలుస్తున్నాయి. వాస్తవానికి కొడుకుని చంపడం ఉంటుంది. కాని చంపినవానిని కూరగా వండడం, ఆమాంస ఖండాలు తిరిగి మాట్లాడడం అవాస్తవమైనవి. దీనిని జానపదుల కల్పనలకు పురాగాథల ప్రభావానికి నిదర్శనంగా చెప్పవచ్చు.

### 6.15.6 కొడుకుని హత్యచేయడం

ఒక వివాహిత పరపురుషునితో సంబంధం కలిగి ఉంటుంది. భర్త లేనపుడు అతను ఇంటికి వచ్చిపోతూ ఉంటాడు. అతణ్ని గురించి బయటకు తెలియకుండా ఆమె అబద్ధాలాడడానికి అలవాటుపడుతుంది. దీనిని కొడుకు గుర్తించినపుడు భయపడి అతణ్ని హత్య చేస్తుంది. ఈ సంఘటన కింది గేయం వల్ల తెలుస్తుంది.

పండ్లోయమ్మపాలపండ్లు
బలుసాపండ్లు
బాడీలకొయే పిల్లగాడ్లు
తల్లీ తల్లీ మముగన్న తల్లీ
పండ్ల శాలలచ్చినే తల్లీ
పండ్లాషాల లొస్తనే కొడుకా
పైసాలిస్తాకొనుక్కోరా కొడుక - పైసా
- - - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - - -

పెద్దకాపు భూమారెడ్డి
అగ్గికంటే వచ్చేనేమో
సోక్కులొచ్చీ పండేనేమో
సోక్కులొచ్చీ పంటేనే తల్లీ
వాకిట్లేవరుగులేలేవా

పోయికాడా బడుకాలేలేవా

పోడాపోడా పాపిష్టిపోడా

ఎంతమాట అంటివిపోడా

బంగులాకునిచ్చె నేసినాది

ఉక్కుబల్లెము తీసినాది

రొండూ తుకడాలు సేసినాది

(లింగారెడ్డి. 1982 : 213)

వివాహేతర సంబంధాన్ని చూసి కొడుకు భర్తకు చెబుతాడనే భయంతో ఒక స్త్రీ కొడుకుని బల్లెంతో పొడిచి రెండు ముక్కలుగా చీల్చి చంపుతుంది. ఇదిచాలా అసాధారణమైన ఘోరమైన సంఘటన. జానపద స్త్రీలో విద్యలేకపోవడం వల్ల లేమిరికం వల్ల సామాన్యంగా పైకి కన్పించే అజ్ఞానం ఎంతటి పనినైనా చెయిస్తుందనడానికి దీనిని నిదర్శనంగా చూపవచ్చు.

### 6.15.7 ఆర్థిక సహాయం పొందడం

కొందరు జానపద స్త్రీలు తమ నిత్యావసరాలను తీర్చుకోడానికే వివాహేతర సంబంధం కలిగిఉన్నట్లుగా కొన్ని గేయాల ద్వారా తెలుస్తుంది. ఒక వివాహిత తన అవసరాలను తీర్చనపుడు ఆమె ఎలా ప్రవర్తిస్తుందో ఈకింది గేయంలో చూడవచ్చు.

సాయిబో నువ్వు చావరాదంటరా

పోయిమీద గోంగూర పొంగిపోయెరా ॥సాయిబో॥

పొంగితే పొంగింది వగిచూడరా

తెచ్చిన సెనగ బెల్లం సందులో తింటుంది

నేగొందిలో తింటుంది సాయిబో నువ్వు చావరాదుటరా

(మహాలక్ష్మి.(1992:134)

పై గేయంలో స్త్రీ తన కూతురుకి కుచ్చులు, కొడుకుకి ఎర్రటోపి తెమ్మని ప్రియుణ్ని కోరుతుంది. పొయ్యిలోకి కట్టెలు, రోలు, రోకలి తెమ్మని చెబుతుంది. ఆమె కోరినవన్నీ తేలేదని అతణ్ని చావుమని దూషిస్తుంది. ఆమె కుటుంబంలో ఆర్థిక పరిస్థితులు బాగా లేకపోవడం వల్ల ఒక సాయిబుతో సంబంధం పెట్టుకొని అతని ద్వారా అవసరమైన వస్తువులను తెప్పించుకుంటూ జీవితాన్ని కొనసాగిస్తుంది.

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలలో స్త్రీలు కూడ కష్టించి పనిచేస్తూ ఉంటారు. అయినా ఆదాయం అంతంత మాత్రంగా ఉన్నపుడు పిల్లల అవసరాల వంటివి కొన్ని తీరవు. ఆసందర్భంలో తమతోపాటు సమానంగా పనిచేస్తూ చనువుగా ఉండే వ్యక్తులతో సంబంధాలు పెట్టుకుంటారు. అలా తమ ఆర్థిక అవసరాలను తీర్చుకుంటారని పైగేయం ద్వారా తెలుస్తుంది.

### 6.15.8 హత్యకు దారితీసిన సంబంధాలు

పురుషుణ్ని మోసగించి హత్య చేయించిన ఒక స్త్రీ కథ కింది గేయంలో వర్ణింపబడింది.

కూరగాయలమ్ముతానని రామనర్సయ్యా
నువు సైకిలు కొంటివి కొడుక రామనర్సయ్యా
బుడ్డా బుడ్డా బెడ్డలతోని రామనర్సయ్యా
నీభుజముకు కొట్టిరికొడుకో రామనర్సయ్యా
కామారెడ్డి కామానుమీద రామనర్సయ్యా
గనాపతుల పండుగనాడు రామనర్సయ్యా
రాతిరికి రమ్మని సెప్పె రామనర్సయ్యా
లంజెబాలమ్మ నీ పానము దీసె గదరా

(లింగారెడ్డి. 1982 : 75)

తల్లికి ఒక్కగానొక్క కొడుకైన రామనర్సయ్య సైకిలు కొనుక్కుని కూరగాయల వ్యాపారం చేస్తూ కాలం గడుపుతున్నాడు. వినాయకచవితినాడు రామనర్సయ్యను బాలమ్మ రాత్రికి రమ్మని పిలిచి లేని నిందవేసి అతన్ని బెడ్డలతో కొట్టి చంపించింది. అతణ్ని కొట్టేటపుడు బంధువులు చూశారు. తనకు ప్రమాదం లేదని వాళ్ళతో రామనర్సయ్య అంటాడు. తర్వాత మరణించాడు. బాలమ్మపై కేసు పెట్టగా ఆమె ఖర్చులకి గొర్రెలన్నీ అమ్ముకుంది. ఆమె బంధువులు ఆమెను విడిపించడానికి చాలా ప్రయత్నించారు. కాని ఆమెను పోలీసులు విడిచిపెట్టలేదు. అమాయకుడైన రామనర్సయ్య మరణం ప్రజల హృదయాలను కలచివేసింది. స్త్రీలు ఏపని చేయడానికైనా, పురుషులకు ఏమాత్రం తీసిపోరని ఈ సంఘటన వల్ల తెలుస్తుంది. జానపద స్త్రీలలో మంచివాళ్ళు అమాయకులు ఉన్నట్లుగానే హత్య చేయించడానికి వెనుకాడని స్త్రీలుకూడ ఉంటారు. ఎవరి ప్రవర్తనకైనా వాళ్ళు ఉండే పరిస్థితులే కారణమని దీనివల్ల తెలుస్తుంది.

## 6.16. మచ్చుపడిన స్త్రీ

### 6.16.1. సవతి

సవతులలో ఒకరిపై మరొకరికి అసూయా ద్వేషాలుంటాయని చెప్పుకోడం పరిపాటి. సవతులు ఉండడం ఒక సామాజిక లక్షణంకాగా అటువంటు ఒక స్త్రీకి తోటి సవతిపై అసూయా ద్వేషాలుండడం స్త్రీ స్వభావంగా చెబుతారు. ఇటువంటి సవతి స్వభావాన్ని ఈ కింది గేయంలో చూడవచ్చు.

ఆ తొట్టుయీ తొట్టు సేమంతి గాజూలూ
నడుమ బొంబాయి గాజులే నాసవతీకి
ఎంత యీనము లేదమ్మా నా సవితీకి
- - - - -
- - - - -

(మునిరత్నం. 1992 : 104)

పై పాటలో భర్త పూలను, గాజులను సవతికే ఇస్తున్నాడని భార్యలలో ఒకర్తె అసూయ ప్రకటిస్తుంది. ఏ సిగ్గూ లేకుండా తీసుకుంటుందని ఆమెను నిందిస్తుంది.

దే విధంగా సవతు లున్నప్పుడు వారిమధ్య ఎప్పుడూ విరోధం ఉన్నట్లుగానే సమాజంలో నిపిస్తుంది. ఈ లక్షణమే సవతులకు సంబంధించిన జానపద గేయా లన్నిట ్యక్తమవుతుంది.

పై గేయంలో జానపద స్త్రీలలో భర్త పట్ల ఉండే అచంచలమైన ప్రేమ కనిపిస్తుంది. భర్త తనపట్ల చూపుతున్న ప్రేమలో భాగంగా తన అలంకరణకోసం ఇచ్చే పువ్వులు, గాజులు మొ॥ తనకే చెందాలనే భావం ఉంటుంది. వాటిని భర్త సవతికి ఇవ్వడం ఆమెకి ఇష్టంలేకపోవడంతో సవతిని చూసి అసూయ చెందుతుంది. సవతే లేకపోయినట్లైతే భర్త అనురాగం పూర్తిగా తనకే ఉంటుందన్న భావంతో సవతిపట్ల అసూయను పెంచుకుంటుంది. జానపద స్త్రీలలో తరచుగా తనకు కావలసిన వస్తువులన్నీ భర్తే తెస్తాడు, అవన్నీ తనకే దక్కాలి వంటి భావాలు ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడం వలన, బహుభార్యాత్వం వలన కలుగుతాయని అనుకోవచ్చు. దీనివలన సవతిపట్ల ద్వేషం కలదిగా స్త్రీ చిత్రింపబడింది.

### 6.16.2. కోడలు

ఒక స్త్రీకి మెట్టినింట్లో, అత్త, భర్త బావమరుదుల వలన బాధలుంటాయి. అయినా ఆమె భయపడవలసినపనిలేదు అని ప్రబోధించడం ఈ కింది గేయంలో ఉంది.

గోపాలకృష్ణ ముద్దులిచ్చె మోము చూపర
అత్తగారి పోరు యిందిర గోపాలకృష్ణ
మడుగులిచ్చి దారి చూపరా
అత్తగారు పోరుయింటె నాకు యేమె
భయమె భామ"అత్త"
బాణ పగలుగొట్టె సూడరె ఓ భామలార
ముద్దులిచ్చి మోము చూపరె
తల్లి దండ్రిపోరు యింటెనాకు ఏమి భయమె

భామ ॥ తల్లి॥

బావగారి పోరు యిందిర గోపాలకృష్ణ
మడుగులిచ్చి దారి చూపరా
బావగారి పోరు యింటె నాకు ఏమి
భయమె భామ ॥బావ॥

- - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - -

బాణపగలగొట్టె సూడరె ఓ భామలార
ముద్దులిచ్చె మోము చూపరె

(వెంకటేశ్వర్లు. 1998 : 214)

సాధారణంగా ఆడపిల్లలకు అత్తవారింటికి వెళ్ళి కాపురం చేయడమే జీవిత పరమావధిగా చాలామంది భావిస్తారు. ఇది జానపద సమాజంలో ఎక్కువగా కనిపిస్తుంది. దీనికి ఆడపిల్లలకు విద్యలేకపోవడం ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడం అవేవాటిని ప్రధానమైన కారణాలుగా చెప్పుకోవచ్చు. ఈ అభిప్రాయం బలంగా వ్యాపించడంచేత గ్రామీణ ప్రాంతాలలోని ఆటపాటలలో ఆడపిల్ల అత్తవారింటికి వెళ్ళడం, వంటపని, బిడ్డలను పెంచడం వంటి సన్నివేశాలే కనిపిస్తాయి. ఇలా ఆడపిల్ల పడే కష్టాలు సమాజంపై చెరగని మచ్చగా నిలిచిపోయాయి.

పై గేయంలో గోపికా కృష్ణుల మీద పాడుకునే నెపంతో ఆడపిల్లకు అత్తవారింటిలో అత్త, బావ, మరుదుల వల్ల ఎదురయ్యే కష్టాలు దానికి ధైర్యంగా నిలబడగలిగే నేర్పు వర్ణించబడ్డాయి. ఈ విధంగా జానపద గేయాలకు వస్తు వయిన అత్తవారింట్లో ఆడపిల్లపడే కష్టాలు ఆధారంగా జానపద సమాజంలో కోడలి పాత్రలో స్త్రీ స్థానాన్ని తెలుసుకోవచ్చు.

### 6.16.3. అత్త

అత్తవారింట్లో బతికే కంటె అడవిలో మానైనా చాలని కోడలు భావిస్తున్న వైనం ఈ కింది గేయంలో చూడవచ్చు.

రాగులిసర లేనూ రాయెత్తలేను

రాజ్యాలు ఏలేటి రాజు బిడ్డాను

వడ్లు దంచాలేను వాయెత్త లేను

వాకిట్లో కూచోని వాదులాడేను

కోడలా కోడలా కొత్త కోడలా

పచ్చి పాలలోన మీగడేదమ్మా

అత్తమ్మ నీ చేతి ఆరడికన్న

అడవిలో సిరిపన్న మానైన చాలు

- - - - - - - - - - - - - - -

- - - - - - - - - - - - - - -

కూర్చోనే అన్నలకూ నీడైన చాలు

పచ్చి పసుపు గొమ్మా బంగారి బొమ్మా

పడతినిన్నెవరూ ఏమనినారు

చింపిరీతలాదీ చీమిడి ముక్కు నీ

చతిరీది మీయమ్మ ఏరే బొమ్మనా

సంప్రదాయ సాహిత్యంలో కనిపిస్తున్న జానపద రచనల ప్రస్తావన, జానపద గేయ లక్షణాలు, దానిలోని భేదాలు మొ॥నవి వివరింపబడ్డాయి.

అధ్యాయం 3 :

స్త్రీవాద దృక్పథంతో సంప్రదాయ సాహిత్యంలో స్త్రీ గురించిన పరిచయం సంగ్రహంగా చేయబడింది.

రెండవ భాగం

ముద్రితమై లభిస్తున్న జానపద గేయాలను విశ్లేషించి దానిలోని స్త్రీని స్త్రీవాద కోణంలో పరిశీలించి చెప్పడానికి చేసిన ప్రయత్నం ఈభాగంలో ఉంది. పురుష స్వామ్య భావజాలంతో నిండిపోయిన సమాజంలోను కుటుంబంలోను ఒత్తిడికి గురియైన స్త్రీ ప్రకటించిన భావాలను విశ్లేషించి చూపడానికి చేసిన ప్రయత్నం ఈ అధ్యాయంలో ఉంది. జానపద గేయాలలో కనిపిస్తున్న స్త్రీ చేసిన తిరుగు కారణాల ఆధారంగా తరగతులుగా విభజింపబడి సోదాహరణంగా వివరింపబడ్డాయి.

లభిస్తున్న జానపదగేయాలు పౌరాణికం చారిత్రకం సామాజికం అని మూడు తరగతులుగా విభజించబడ్డాయి. వీటిలో స్త్రీ ప్రకటించిన నిరసనలు, ప్రతిఘటనలు, స్వేచ్ఛగాను విజ్ఞతతో ప్రవర్తించడం వంటివి కొన్ని శీర్షికల కింద విశ్లేషించబడి పరిశీలించబడ్డాయి.

అధ్యాయం 4:

పౌరాణిక :

ధర్మరాజు జూదం, ఊర్మిళాదేవి నిద్రి, సంక్షిప్త రామాయణము కుశలవ యుద్ధము మొ॥న పాటలలోని స్త్రీ వర్ణింపబడింది.

అధ్యాయం 5:

చారిత్రకం:

వాస్తవంగా జరిగిన సంఘటనలు చారిత్రక దశను పొందినపుడు అవి చారిత్రక విభాగం కింద గ్రహింపబడ్డాయి. పల్నాటి వీరచరిత్ర, బొబ్బిలియుద్ధం, కాటమరాజుకథలు, బుడ్డా వెంగళరెడ్డి చరిత్ర మొ॥న చారిత్రక గాధలలోని స్త్రీ గ్రహింపబడింది.

అధ్యాయం 6:

సామాజికం:

జానపద పరిశోధకులు సేకరించి ముద్రించిన గ్రంధాలలో వివిధ సందర్భాలలో జానపదులు పాడుకునే పాటలు ఉన్నాయి. ఇవి ఎక్కువగా శ్రామిక గేయాలుగాను, స్త్రీలపాటలగాను ఉన్నాయి. లభిస్తున్న ఈగేయాలలో జానపద స్త్రీలు వివిధ సందర్భాలలో ప్రకటించిన స్వతంత్ర భావాలు వర్ణింపబడ్డాయి.

ఈవిధంగా జానపద గేయాలలో కనిపిస్తున్న స్త్రీల స్వభావాన్ని ప్రవర్తనను విశ్లేషించి చూపడానికి చేసిన ప్రయత్నం ప్రస్తుత పరిశోధనా రచనగా రూపొందింది.

ఈపరిశోధనకు ముద్రితాలైన జానపద గేయ సంకలనాలు స్త్రీల పాటల సంకలనాలు జానపద పరిశోధన గ్రంథాలు, పల్నాటి వీర చరిత్ర కాటమరాజు కధలు బొబ్బిలి యుద్ధం మొ॥న చారిత్రక నేపథ్యం ఉన్న గేయరచనలు, స్త్రీవాద దృక్పథంతో వచ్చిన పరిశోధన రచనలు ఉపకరించాయి.

# ఉపయుక్త రచనల సూచి


అనసూయాదేవి 1983 జానపదగేయాలు ఆంధ్రప్రదేశ్ సాహిత్యఅకాడమి హైదరాబాదు

ఆదిశేషువు 1967 జానపద గేయవాఙ్మయం పరిచయం, నవ్యవిజ్ఞాన ప్రచురణలు, గుంటూరు

ఈదారెడ్డి. 1980 చలంనవలలు-సామాజిక చైతన్యం మయూరి ప్రింటింగ్ ప్రెస్, హన్మకొండ.

ఈరన్న 1999 జానపదగేయాలు కమలాకళానికేతన్, సాహితీసంస్థ, పత్తికొండ

ఎల్లోరా 1982. జానపదసాహిత్యం దీప్తి పబ్లికేషన్స్, హైదరాబాదు.

కాత్యాయనీ విద్మహే 1998 సంప్రదాయసాహిత్యం-స్త్రీవాద దృక్పథం, అశోకకృష్ణ ఆఫ్‌సెట్ ప్రింటర్స్, వరంగల్

----------------------2003 20శతాబ్ది రాజకీయార్థిక పరిణామాలు-తెలుగులో స్త్రీల సాహిత్యం, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్

కుశలాయకము యస్ అప్పలస్వామి అండ్ సన్స్, రాజమండ్రి

కృష్ణశ్రీ 1986 (ప్ర ము 1955) స్త్రీల రామాయణపు పాటలు, పద్మావతీ ఆర్ట్స్‌ప్రింటర్స్, హైదరాబాదు

కృష్ణకుమారి 1974 జానపదగేయాలు-సాంఘిక చరిత్ర మురళీ పవర్‌ప్రెస్, హైదరాబాదు

కృష్ణారెడ్డి 1986 దర్మవరం తాలూకా జానపద గేయాలు జానపద కళాభారతి, అనంతపురం

-------- 1987 గ్రామీణ సంస్కృతి-అనంతపురం జిల్లా జానపద గేయాలు శ్రీనివాస ప్రింటింగ్ ప్రెస్, అనంతపురం

కోటేశ్వరమ్మ 1992 లము వీరగాదల్లో స్త్రీవిలువలు క్రాంతికార్తీక ప్రచురణలు, హైదరాబాదు

గంగప్ప 1985 జానపదగేయాలు కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ

----------1976 తెలుగుదేశపు జానపదగీతాలు ప్రభుత్వ కేంద్ర ముద్రణాలయం, హైదరాబాదు

గంగాధరం 1960. జానపద గేయ సాహిత్యం ప్రాచీన గ్రంథావళి, రాజమహేంద్రవరం.

------------1968. మిన్నేరు ప్రాచీన గ్రంథావళి, రాజమహేంద్రవరం

------------1976. మున్నీరు ప్రాచీన గ్రంథావళి, రాజమహేంద్రవరం

గురుప్రసాద్ 1982. కర్నూలు మండల జానపద గేయగాథల అనుశీలన, తెలుగు అధ్యయనశాఖ

చంద్రశేఖరరెడ్డి గుత్తి మండలం జానపద గేయాలు కల్పన ప్రింటర్స్, అనంతపురం.

జయప్రద 2000. సిద్ధాంతాల మధ్య స్త్రీ, వంశీ పబ్లికేషన్స్, నెల్లూరు

తిరుమలరావు 1988 తెలంగాణ రైతాంగ పోరాటం, హైదరాబాదు ప్రింటర్స్, హైదరాబాదు.

---- ----------1994 జానపద చారిత్రక గేయాలు, హైదరాబాదు ప్రింటర్స్, హైదరాబాదు

దేవకి 1999 తెలుగునాట జానపద వైద్య విధానాలు, శ్రీబాలాజీ ప్రింటర్స్, రాజమండ్రి

దేశింగురాజుకథ. 1923 వావిళ్ళరామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, చెన్నపురి

ధర్మరాజుజూదం 1970 స్త్రీలపాటలులో

నరసమాంబ. 1991 తూర్పుగోదావరి జిల్లా జానపద కథలు - ఒకపరిశీలన బి వి అండ్‌కో ప్రెస్, రాజమండ్రి

నరసింహ శాస్త్రి. 1960 తెలుగు పల్లె పదాలు, కవిత పబ్లికేషన్స్, విజయవాడ

నరసింహులు. 2000 కర్నూలుజిల్లా - జానపదగేయాలు గరుడ ప్రింటర్స్, హైదరాబాదు

పల్నాటివీరచరిత్ర 1961 (సంపా పింగళి లక్ష్మీకాంతం)విశాలాంధ్ర ప్రచురణలు, విజయవాడ

ప్రకాశరావు 1993 తూర్పుగోదావరి జిల్లా పల్లెపాటలు - పరిశీలన(అముద్రితం), పి హెచ్‌డి, సిద్ధాంతవ్యాసం కేంద్రవిశ్వవిద్యాలయం, హైదరాబాదు

ప్రేమలత.1991 తెలుగు స్త్రీల చిత్రలిపి, ఉదయ్‌ప్రింటర్స్, నారాయణగూడ, హైదరాబాదు.

----------1996 జానపద విజ్ఞానంలో స్త్రీ, ఉదయ్ ప్రింటర్స్, నారాయణగూడ, హైదరాబాదు

బాలకృష్ణారెడ్డి.1986 జానపద పారమార్థిక గేయ సాహిత్యం చైతన్య ప్రచురణ, శ్రీశైలం ప్రాజెక్టు.

బాలస్వామి 1987. మహబూబ్ నగర్ జిల్లా జానపద కథలు, మాస్టర్ ప్రింటర్స్, హైదరాబాదు.
బొబ్బిలియుద్ధం. 1956. (సంపా సోమశేఖర శర్మ)
మహాలక్ష్మి కె 1998. లేబూరు జానపద గేయాలు - సంస్కృతి సాయిప్రచురణలు, తిరుపతి
మునయ్య 1992 రాయలసీమ రాగాలు, తెలుగు అకాడమి హైదరాబాదు.
మునిరత్నం. 1992 చిత్తూరుజిల్లా జానపదగేయాలు సాంఘిక - సాంస్కృతిక పరిశీలన, సాహితీ ప్రచురణ, తిరుపతి.
మోహన్.జి ఎస్ 1981 తెలుగు జానపద విజ్ఞాన వ్యాసావళి శ్రీనివాస పబ్లికేషన్స్, మలయనూరు
------- ---------1982 స్త్రీల పాటలు - అనంతపురం మండలం, శ్రీనివాస పబ్లికేషన్స్, మలయనూరు
----- -----------2001 జానపద విజ్ఞానాధ్యయనం శ్రీలక్ష్మి ఆర్ట్స్ ప్రింటర్స్, బెంగుళూరు
మౌలాన 1989 చిత్తూరు తిరునాళ్ళ గేయాలు పైడాల పబ్లికేషన్స్, తిరుపతి
యాదయ్య 1990 జానపద విజ్ఞానంలో బవనీలు ఒకపరిశీలన, పద్మావతిఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాదు
రఘురామచక్రవర్తి 1996 జానపదుల గుండెచప్పుళ్ళు, యుగం ఆఫ్‌సెట్ ప్రెస్, హైదరాబాదు
రామరాజు 1958 తెలుగు జానపదగేయ సాహిత్యం, ఆంధ్ర రచయితల సంఘం, హైదరాబాదు
--------------1960 త్రివేణి, సంగీతనాటక అకాడమి, హైదరాబాదు
- -------- --1968 తెలంగాణ పల్లెపాటలు జానపద విజ్ఞాన ప్రచురణ, హైదరాబాదు
--------------1983 ఉయ్యాలపాటలు, తెలుగుశాఖ, ఓ యు హైదరాబాదు
రామసుబ్బారెడ్డి 1990 పల్లెపదాలలో శ్రీరామకథ, కృష్ణకథ శ్రీశౌరీస్ ప్రచురణలు, కడప
లింగారెడ్డి జి 1982 తెలంగాణా శ్రామికగేయాలు, సుష్మపబ్లికేషన్స్, కరీంనగర్.
వసుందరారెడ్డి సి 1986 తెలుగు జానపద సాహిత్యం - స్త్రీలగేయాలలో సంప్రదాయము, మలక్‌పేట, హైదరాబాదు
వెంకట్రామయ్య 1992 రాయలసీమ వేడుక పాటలు, ఓం ప్రింటర్స్, చిత్తూరు

----------------1992 జానపదగేయాలలో పురాగాథలు, శారదా ప్రింటర్స్, తిరుపతి.

వేంకటేశ్వర్లు. 1998 కర్నూలు జిల్లా గిరిజనుల జానపద గేయాలు, విమర్శనాత్మక పరిశీలన, లక్ష్మీ గ్రాఫిక్స్, మద్రాసు

వేంకటనర్సయ్య 1989 రైతుసామెతల సమీక్ష. బాలాజీ ప్రింటర్స్, విజయవాడ

శంకరయ్య 2001. తెలుగు లంబాడీల గేయ సాహిత్యం, ఓం సాయి గ్రాఫిక్స్, హైదరాబాదు.

శంకరరావు 1975 పొడుపు కథలు. లలితా ప్రెస్, హైదరాబాదు

శ్యామల 1983 బసవపురాణంలో స్త్రీలు (అముద్రితం) పి హెచ్‌డి. సిద్ధాంతగ్రంథం ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాదు

శ్రీనివాసులురెడ్డి 1989 జానపద శృంగారగేయాలు, శారదా ప్రింటర్స్, తిరుపతి

--------- -- -- --1991 చిత్తూరుజిల్లా పల్లెపదాలు. బాలాజీ ప్రింటర్స్, తిరుపతి

శ్రీరామరాజు ఎన్ 1985 తెలుగులో ఛందోవిశేషములు శ్రీసత్యప్రచురణలు, హైదరాబాదు

సర్వోత్తమరావు. 1990 ప్రాచీనాంధ్ర కవయిత్రుల స్త్రీ స్వభావచిత్రణ, విద్యార్థి ప్రచురణలు, కర్నూలు

సాంబశివరావు. 1983 జానపదగేయాలు జనంపాటలు, మైత్రీ బుక్‌డిపో, విజయవాడ

సీతారాం 1998 తెలుగు జానపదకవిత్వం కోలారు జిల్లా కర్ణాటక

సుందరం ఆర్వీయస్ 1976 జానపద సాహిత్య స్వరూపం, జానపద విజ్ఞాన సమితి, బెంగళూరు

---------- ----------- 1971 తెలుగు-కన్నడ జానపదగేయాలు, జానపదవిజ్ఞాన భారతి, మైసూరు

సుబ్బారావు.టి వి 1975 జానపద సాహిత్యము వీరగాథలు నాట్యకళాప్రెస్, హైదరాబాదు

- ---------------1976 కాటమరాజు కథలు. నాగలక్ష్మి ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాదు.

------ ---------- 1983 తెలుగు వీరగాథా కవిత్వము శ్రీపతి ఆర్ట్ ప్రింటర్స్, గుంటూరు

----------------1999 రేనాటి సూర్యచంద్రులు శ్రీలక్ష్మి ఆర్ట్స్ ప్రింటర్స్, బెంగుళూరు

సురేందర్‌రావు.1991 మహబూబ్‌నగర్ జిల్లా కోలాటం పాటలు, కల్యాణ్ ప్రింటర్స్, బెల్లంపల్లి.

స్త్రీలపాటలు (27పాటలు). 1970 ఎన్ వి.గోపాల్.అండ్‌కో. 63, కృష్ణప్ప నాయక గుంటవీధి, మద్రాసు

Alan Dandes 1965. The study of folklore. University of California, Berkeley

Bhuyan B C 1993 The Tribal Women Efficient Offset Printers, Delhi.

Deep Punier 1993 Social Values in Folklore Nice Printers Press, NewDelhi

Indra Deva 1989 Folk Culture and Peasant Society in India, Efficient offset Printers, Delhi

Maithile Vishwanathan 1994 Women&Society Rupa Offset Printers, Jaipur

Munruddin Qureshi 2003 Social Status of India Women Anmol Publications Pvt Ltd New Delhi

Pal B.K. 1987 Problems and Concern of Indian Women ABC Publishing House, New Delhi.